22-5Pg1exHMNWJQE.qxd ok:22-5Pg1exHMNWJQE.qxd 1/1/02 9:22 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

22-5-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 110 పేజీలు: 16 వెల: 6.50

కన్నడ రచయిత్రి భానుముస్తాక్‌కు బుకర్ ప్రైజ్

స్కూలు బస్సుపై ఉగ్రదాడి, నలుగురు మృతి

5లో

# 'మాఢ్'లో భారీ ఎన్‌కౌంటర్

## అగ్రనేత నంబాల కేశవరావు సహా 27 మంది నక్సల్స్ హతం

## గణపతి రాజీనామా తర్వాత ఉద్యమ సారథిగా ఉన్న కేశవరావు.. అతడిపై కోటిన్నర రివార్డు

## కేశవరావు మృతిని స్వయంగా ప్రకటించిన అమిత్‌షా

## భారీగా ఆయుధాలు, మందుగుండు సామాగ్రి స్వాధీనం

## 2026 మార్చిలోగా మావోయిస్టుల అంతం తథ్యం: కేంద్ర హోంమంత్రి

## ఘటనలో డిఆర్జీ జవాన్ మృతి, పలువురికి గాయాలు



**చర్ల, మే 21,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌లో భాగంగా ఆపరేషన్ బ్లాక్ హిల్స్ చేపట్టి నేటికి నెలరోజులు కావస్తుంది.ఈ నెల రోజుల వ్యవధిలో వేల మంది బలగాలు బ్లాక్ హిల్స్ (కర్రిగుట్టల)ను చుట్టు ముట్టి భారీ ఆపరేషన్ చేపట్టింది ఈ క్రమంలో భారీగా ఆయుధాలు మందుగుండు సామాగ్రి ఇతర రాకెట్ లాంఛర్లను స్వాదీనం చేసుకొని మావోయిజానికి భారీ నష్టం చేకూర్చారు. కరిగుట్టల ఆపరేషన్ 36 మంది మావోయిస్టులు హతమైయ్యారు.అనుకోకుండా పహల్గా ఉగ్రదాడి నేపధ్యంలో కేంద్రం ఆపరేషన్ సింధూర్ చేపట్టింది.అందులో భాగంగా కేంద్ర బలగాలను వెనక్కి పిలిపించింది. దీంతో ఆపరేషన్ బ్లాక్ హిల్స్ కొంత బ్రేక్ పడిందని సర్వత్రా భావించారు. అయితే సింధూర్ ఆగిపొవడంతో సెర్చ్ ఆపరేషన్ మరింత ఉధృతం చేసారు.ఈ క్రమాంలో భారీఆపరేషన్ చేపట్టారు భద్రతా బలగాలు. ఛత్తీస్‌ఘడ్ నారాయణ్ పూర్ జిల్లా ఓర్చా పోలీస్ స్టేషన్ పరిధిలోని మాడ్ అడవులలో పెద్ద ఎత్తున మావోల ఉన్నట్లు నిఘా వర్గాలకు సమాచారం అందటంతో మావోలే లక్ష్యంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు.ఈ క్రమంలో బుధవారం ఉదయం భారీ ఎన్ కౌంటర్ జరిగింది.ఈ ఎన్ కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ కేంద్రకమిటీ కార్యదర్శి >>2

### ఐదు దశాబ్దాల ఉద్యమ యాత్ర..




మరణించిన కేశవరావు

మాఢ్ ఏరియాలో జరిగిన ఎన్ కౌంటర్‌లో మృతిచెందిన నంబాల కేశవరావు (70) ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియన్న గుడెం గ్రామంలో 1955లో జన్మించారు. ప్రాధమిక స్వగ్రామం లోనే సాగింది.తాతగారి ఊరైన టెక్కలి మండలం తలగాంలో హైస్కూల్ విద్య ఇంటర్ టెక్కలి జూనియర్ కళాశాలలో చదివారు.డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతుండగా వరంగల్ బిటెక్ సీటు రావడంతో అక్కడ (ఆర్ఈసి) రీజనల్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ చదువుతుండగా రాడికల్ విద్యార్థి సంఘం >>2

మావోయిజం మూలాలను చెరిపేస్తున్నాం: ప్రధాని మోడీ

2లో

మావోయిస్టుల నిర్మూలనలో కీలక మైలురాయి: అమిత్‌షా



బుధవారం 'యోగాంధ్ర' వెబ్ సైట్‌ను మంత్రి సత్యకుమార్‌తో కలిసి ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

# నెలరోజులు 'యోగాంధ్ర'

## జూన్ 21న విశాఖ వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

## ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు 5 లక్షల మందితో కార్యక్రమం

## యోగాంధ్ర వెబ్‌సైట్‌ను ప్రారంభించిన సిఎం చంద్రబాబు

## రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్లమంది యోగాలో పాల్గొనేలా సంకల్పించామన్న సిఎం

**విజయవాడ మే 21,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచానికి భారతదేశం అందిస్తున్న గొప్ప వరం యోగా అని, యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని సిఎం చంద్రబాబు అన్నారు. యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఘనత ప్రధాని నరేంద్రమోడీకే దక్కుతుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 21న విశాఖలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కార్యక్రమానికి ప్రధాని మోడీ హాజరవుతారని చెప్పారు. నేటి నుంచి నెలరోజుల పాటు యోగాంధ్ర 2025 నిర్వహిస్తామన్నారు. జూన్ 21న ఆర్కే బీచ్‌నుంచి భోగాపురం వరకూ 5 లక్షల మందితో కార్యక్రమం జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా యోగాంధ్ర వెబ్ సైట్‌ను సిఎం చంద్రబాబు ప్రారంభించారు.

**యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఘనతే మోడీదే**

యోగాఅనేది మన దేశానికి వారసత్వంగా వస్తోంది. భారతీయ జీవన విధానంలో ఒక భాగం. దీనికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిందిప్రధాని మోడీయే. ఒకప్పుడు ప్రపంచంలో ఎక్కడెక్కడి నుంచో వచ్చి మన దేశంలో చదువుకునేవారు. రానురాను విదేశీ దాడులతో అంతా కనుమరుగైంది. మళ్లీ ఇప్పుడు యోగా విలువ ప్రపంచానికి తెలిసేలా ప్రధాని మోడీ చేశారు. 2014 డిసెంబర్‌లో యునైటెడ్ నేషనన్ జనరల్ అసెంబ్లీ ఆమోదించి ప్రపంచమంతా యోగాదినోత్సవం జరపా >>2



అగ్నిప్రమాదానికి గురైన నిధిభవన్

# 'నిధిభవన్'లో అగ్ని ప్రమాదం

## ప్రాణభయంతో పరుగులు తీసిన ఉద్యోగులు

**విజయవాడ,మే21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఆర్థిక శాఖకు కీలకమైన మంగళగిరి శివారుల్లో నిధిభవన్‌లో బుధవారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ భవనంలో ఖజానా, వర్క్ అకౌంట్స్, పే అండ్ అకౌంట్స్, స్టేట్ ఆడిట్, ఎపిసిఎఫ్ఎస్ఎస్, ఎంఎపిజిఎల్ఐ విభాగాలున్నాయి. ఐదంతస్తులున్న నిధి భవన్‌లోని రెండో అంతస్తులోని విద్యుద్ఘాతంతో క్షణాల్లో దట్టమైన పొగ వ్యాపించింది. అప్పటికే విధులకు వచ్చిన సుమారు 500 మంది ఉద్యోగులు ప్రాణభయంతో కిందకు పరుగులు తీశారు. ప్రమాద విషయాన్ని తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది సకాలంలో వచ్చి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. భవనం అద్దాలు పగలగొట్టి పొగ బయటకు వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. నిధిభవన్‌లో ఫైర్ సేఫ్టీ >>2

# అక్టోబర్ 1నుంచి మెట్రో పనులు

## వచ్చే ఏప్రిల్‌కు భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తి

## ఈ దసరాకు లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు: మంత్రి నారాయణ



**విశాఖపట్నం, మే 21 ప్రభాతవార్త:** మెట్రో రైల్ ప్రాజెక్ట్ అక్టోబర్ 1 నుండి ప్రారంభిస్తున్నామని, భోగాపురం ఎయిర్ పోర్ట్ వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి అయ్యేలా పూర్తిస్థాయి చర్యలు చేపట్టాలని అధికారులను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖమంత్రి పి.నారాయణ ఆదేశించారు. బుధవారం ఉదయం విఎంఆర్డీఏ కార్యాలయం తొమ్మిదవ ఫ్లోర్‌లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ, రాష్ట్ర ఎంఎస్ఎంఇ. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, నగర మేయర్ పీలా శ్రీనివాస్, విఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్‌లతో కలసి నగర అభివృద్ధి, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు సమీక్ష సమావేశ అనంతరం నగర అభివృద్ధి, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్షా సమావేశంలో చర్చించిన పలు అంశాలకు సంబంధించిన వివరాలను పత్రికా ప్రతినిధుల సమావేశంలో పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ భోగాపురం ఎయిర్ పోర్ట్ వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి అవుతుందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను అనుసంధానం చేస్తూ 22 రోడ్లు ప్రతిపాదించామని, వాటిలో 15 రోడ్లు పూర్తి అవుతున్నాయని తెలిపారు. మిగిలిన ఆరు రోడ్లుకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. జాతీయ రహదారి సంస్థతో సమన్వయం చేసుకుని నూతన రోడ్లు నిర్మిస్తామని స్పష్టం చేశారు. టిడ్కో ఇల్లు 2014-2019 మధ్య 7లక్షల ఇళ్లు ప్రతిపాదించామని, గత ప్రభుత్వం 2 లక్షలు ఇల్లు కూడా పూర్తి చెయ్యలేక పోయిందని చెప్పారు. టిడ్కో ఇల్లు పూర్తి చేయాలిఅంటే సుమారు ఏడు వేల కోట్లు కావాలని, ఎంతటి ఖర్చయినా మహిళలకు టిడ్కో ఇల్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పించారన్నారు. ఈ దసరాకి లబ్ధి దారులకు టిడ్కో ఇల్లు అందిస్తామని తెలిపారు. ప్రతి ఇంటికి మంచి నీరిచ్చేలా 2021లో అమృత పథకం కోసం కేంద్రం నిధులిస్తే, గత ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేనందున ఆ నిధులు వెనక్కి వెళ్లి పోయాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రంతో మాట్లాడి మళ్ళీ నిధులు వచ్చేలా చేశారని, 834 కోట్ల పనులు అమృత్ పథక కోసం నిర్దేశించామని చెప్పారు. విశాఖ మెట్రో కు సంబంధించి అక్టోబర్ నెలలో పనులు మొదలుపెడతామని స్పష్టం చేశారు. డబుల్ డెక్కర్ మెట్రో కింద డిపిఆర్ ఇచ్చామని తెలిపారు. కోటి మంది ప్రజానీకం ఉన్న హైదరాబాద్ కు రింగ్ రోడ్డు ఉంది. అదే తరహాలో విశాఖలో సెమీ రింగ్ రోడ్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు. విఎంఆర్డిఏ ఇన్ఫ్రాస్ట్రక్చర్, విఎమ్ఆర్డిఏ అండ్ వి కె పిసిపిఐఆర్‌యుడిఎ విశాఖపట్నం కాకినాడ పెట్రోలియం, కెమికల్స్ అండ్ పెట్రో కెమికల్స్ ఇన్వెస్ట్మెంట్ రీజన్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ మెట్రోపాలిటన్ జర్సిడిక్షన్ మ్యాప్, రీ విజిటింగ్ మాస్టర్ ప్లాన్ 2041 సంబంధించి అంశాలు , ఎక్స్టెండెడ్ ఏరియా కీలక అంశాలు, ప్రతిపాదిత వి.ఎం.ఆర్.డి.ఏ కొత్త లేఔట్స్ అంశాలు, మాస్టర్ ప్లాన్ ప్రయారిటీ రోడ్స్, తీర ప్రాంత కోత ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలు, కైలాసగిరి ,ఋషికొండ సమగ్ర అభివృద్ధి, వాల్యూ క్యాప్చర్ ఫైనాన్స్ ద్వారా భోగాపురం నుండి రాంబిల్లి వరకు ఇంప్లిమెంటేషన్ ఆఫ్ 4/6/8 రోడ్డు లెన్స్ యాక్సిస్ సెమీ రింగ్ రోడ్డు అంశాలుపై చర్చించడం జరిగిందని మంత్రి తెలిపారు.

ప్రజా సమస్యలపై డి.సిఎం పవన్ వినూత్న కార్యక్రమం

# 'మన ఊరు మాటా మంతి'

**విజయవాడ,మే21,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సమస్యల పరిష్కారానికి ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ 'మన ఊరు మాటా మంతి' పేరిట ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఈ నెల 22 నుంచి ప్రారంభించనున్నారు.ఆయన నేరుగా వెండితెర మీద కనబడుతూ ప్రజల సమస్యలు వింటారు.ఇందుకు శ్రీకాకుళం జిల్లా టెక్కలిలోని భవానీ థియేటర్ వేదిక కానుంది. ఇందుకోసం టెక్కలి సమీపంలోని రావివలస నుంచి 300 మంది ప్రజలను గురువారం ఉదయం 9 గంటలకు థియేటర్‌కు తీసుకెళ్లనున్నారు.

**పవన్‌కల్యాణ్ వినూత్న కార్యక్రమం :**

మంగళగిరిలోని క్యాంప్ కార్యాలయం నుంచి పవన్ కల్యాణ్ ప్రత్యక్ష ప్రసారం ద్వారా వారితో మాట్లాడతారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలివ్వనున్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అమలుచేస్తున్న వివిధ అభివృద్ధి పనులపైనా అభిప్రాయాలు తెలుసుకుంటారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ దశల వారీగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించ >>2

# టీచర్ల బదలీలకు ఉత్తర్వుల జారీ

**విజయవాడ, మే 21,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులు బదిలీలకు కూటమి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు మంగళవారం అర్ధరాత్రి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో ప్రధానోపాధ్యాయులు ఐదేళ్లు, ఉపాధ్యాయులు ఎనిమిదేళ్లు సర్వీసు పూర్తయితే తప్పనిసరిగా బదిలీ కావలసిఉంటుందని ఇందులో పేర్కొంది. ఏపీలో ఉపాధ్యాయ బదిలీల నియంత్రణ నిబంధనలు 2025 నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రభుత్వ యాజమాన్యంలోని ఫౌండేషన్, ప్రైమరీ స్కూళ్ల నుంచి హైస్కూల్ వరకు జెడ్పీ, మున్సిపల్ స్కూళ్లలోని ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి కొత్తగా మార్గదర్శకాలు ఇచ్చింది. గ్రేడ్ 2 హెడ్ మాస్టర్లు, స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్లు ఇతర కేడర్ బదిలీల్లో హేతుబద్ధీకరణ >>2

# కార్యకర్తల బాధ్యత నాది..



బుధవారం టిడిపి అధ్యక్షుడు వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మంత్రి మంత్రి లోకేష్

## పార్టీకోసం కష్టపడిన వారి ఇంటి పెద్ద కొడుకులా ఉంటా

## ఇక కార్యకర్తలను నేరుగా కలుసుకుంటా: మంత్రి లోకేష్

**విజయవాడ,మే21,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం అని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల బాధ్యత తాను తీసుకుంటానని, ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటానని పునరుద్ఘాటించారు. కార్యకర్తల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తున్న మంత్రి నారా లోకేష్.. తన నియోజకవర్గ పర్యటనలో ముందుగా కార్యకర్తల సమావేశమై వారిసమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరిస్తున్నారు. ఇకపై ఉండవల్లి నివాసంలో కార్యకర్తలను నేరుగా కలుసుకుని వారికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో వైఎస్సార్సీ గూండాల చేతిలో హత్యకు గురైన పల్నాడు జిల్లా రొంపిచర్ల మండల టిడిపి అధ్యక్షుడు, మాజీ ఎంపిపి వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

కార్యకర్తే అధినేత హామీని నిలబెట్టుకుంటున్న మంత్రి లోకేష్ అలవాల గ్రామానికి చెందిన వెన్నా బాలకోటిరెడ్డి నాలుగు దశాబ్దాలుగా పార్టీ పటిష్టత, ప్రజా సంక్షేమ కోసం పనిచేశారు. దీనిని ఓర్వలేని వైఎస్సార్సీ గూండాలు అప్పటి వైఎస్సార్సీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అండతో ఇంట్లో నిద్రిస్తున్న వెన్నా బాలకోటిరెడ్డిని తుపాకీతోకాల్చి చంపారు. హత్యకు ఆరునెలల ముందు కత్తులతో దాడికి యత్నించగా ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. రక్షణ కోసం పోలీసులకు పలుమార్లు ఫిర్యాదుచేసినప్పటికీ పట్టించుకోలేదు. >>2



బుధవారం కర్ణాటక సిం సిద్ధరామయ్య, డిప్యూటీ సిఎం డికె శివకుమార్‌లు ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు కుంకి ఏనుగుల అప్పగింత పత్రాలను అందజేస్తున్న దృశ్యం

## పంటలను ధ్వంసం చేసే ఏనుగులపై

# 'కుంకీ' అంకుశం

## ఏనుగుల అప్పగింత పత్రాలను ఎపి డి. సిఎం పవన్‌కు అందజేసిన కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, డి.సిఎం శివకుమార్


## బెంగళూరు విధాన సౌధలో అట్టహాసంగా కార్యక్రమం

## ఆరు కుంకీ ఏనుగులు ఎపికి అప్పగింత

**విజయవాడ,మే21,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపికి ఎట్టకేలకు సుదీర్ఘ సంప్రదింపులు అనంతరం కర్ణాటక ప్రభుత్వం కుంకీ ఏనుగులను అప్పగించింది.రాష్ట్రంలో జనావాసాల్లోకి వచ్చేసి పెద్ద ఎత్తున పంటల విధ్వంసంతో పాటు ప్రాణ, ఆస్తినష్టం కలిగిస్తున్న గజరాజుల గుంపును అటవీ ప్రాంతా >>2



బుధవారం పలమనేరు చేరుకున్న 'కుంకీ' ఏనుగులు



బుధవారం విశాఖలో ఆమరణ దీక్ష ప్రారంభించిన పిసిసి అధ్యక్షురాలు షర్మిల

# కార్మికులకోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం

## ఆమరణ దీక్షకు దిగిన పిసిసి అధ్యక్షురాలు షర్మిల

## విశాఖ ఉక్కును కాంగ్రెస్ పార్టీ కాపాడుతుందని భరోసా

**విశాఖపట్నం (గాజువాక),మే 21,ప్రభాతవార్త:** విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కూర్మన్నపాలెం వద్ద ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చేస్తున్న దీక్షా శిబిరాన్ని బుధవారం పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సందర్శించి ఉక్కు దీక్షకు సంఘీభావాన్ని ప్రకటించి ఆమరణ దీక్ష చేపట్టారు. ఈ సందర్బంగా వైఎస్ షర్మిల మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా ఏర్పడిన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టాలనేఉద్దేశ్యంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయివేటీకరణ అంశాన్ని తెరపైకి తెచ్చిందని ఆరోపించారు. నిమిషానికో ప్రకటనతో ప్రస్తుత పాలకులు ప్రకటనలు చేస్తూ కార్మికులను మోసం చేస్తున్నారని విమర్శించారు. గత ఆరు నెలలకాలంలో పెద్ద సంఖ్యలో కాంట్రాక్టు కార్మికులను తొలగించారని, విఆర్ఎస్ పేరుతో చాలామందిని ఇంటికి పంపుతున్నారని ఆరోపించారు. ప్లాంట్‌ను కాపాడి తీరుతానని >>2

22-5pg2exHMNWJQE.qxd:22-5pg2exHMNWJQE.qxd 1/1/02 9:09 AM Page 1





బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా న్యూఢిల్లీలో నివాళులర్పిస్తున్న రాహుల్ గాంధీ

# పలమనేరు చేరుకున్న కుంకీ ఏనుగులు

**పలమనేరు,మే 21,ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రం నుండి 4 కుంకీ ఏనుగులు బుధవారం రాత్రి చిత్తూరు జిల్లా పలమనేరుకు చేరుకున్నాయి. కర్ణాటక రాష్ట్ర బెంగళూరు విదానసౌదా నందు బుధవారం కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఎపి ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో 6 కుంకీ ఏనుగులను మన రాష్ట్రానికి ఇవ్వడం జరిగింది. అందులో 4 ఏనుగులను పలమనేరు మండలంలోని ముసలమడుగు వద్ద నూతనంగా నిర్మించిన కుంకీఏనుగుల శిబిరానికి చేరుకున్నాయి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగా పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి నియోజకవర్గంలో ప్రధాన సమస్య అటవీ ప్రాంత రైతులకు ఏనుగులనుండి ఎదురౌతున్న సమస్యలపై ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రితో ప్రస్తావిస్తూ పలమనేరు మండలంలో ఏనుగుల నియంత్రణకు కుంకీ ఏనుగుల అవసరం ఉందని, కుంకీ ఏనుగుల నిర్వహణకు ముసలమడుగు వద్ద 50 ఎకరాల అనువైన స్థలంఉందని, కుంకీ ఏనుగుల ఏర్పాటుతో పాటు ఆ ప్రాంతం పర్యాటక ప్రాంతంగా సైతం అభివృద్ధి చేపట్టవచ్చని తెలపడంతో ఉపముఖ్యమంత్రి మరియు అటవీశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ తక్షణం నిధులను ఆమోదించడంతో పాటు కర్నాటక రాష్ట్రం నుండి శిక్షణ పొందిన కుంకీ ఏనుగులను పలమనేరు తీసుకువస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ క్రమంలో గత 3 నెలలుగా ముసలమడుగు వద్ద 50 ఏకరాలలో కుంకీ ఏనుగుల నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లను పలమనేరు ఎఫ్ఆర్ఓ నారాయణ చేపట్టారు. ఎప్పటికప్పుడు స్థానిక ఎమ్మెల్యే సూచనలు సలహాలతో అభివృద్ధి పనులను ఆయన చేపట్టారు. ఈ క్రమంలో మొట్టమొదట పలమనేరులో కుంకీ ఏనుగుల నిర్వహణ శిబిరంమరియు పర్యటక ప్రాంతంగా అభివృద్ధి దిశగా చర్యలు చేపట్టారు.

# 'కుంకీ' అంకుశం

>> ల్లోకి తరిమికొట్ట గలిగే కుంకీ ఏనుగులు రానున్నాయి. బుధవారం ఎపికి కర్ణాటక కుంకీ ఏనుగులను అప్పగించింది. బెంగళూరులోని విధానసౌధలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, కర్ణాటక అటవీశాఖా మంత్రి ఈశ్వర్ ఖండ్రే చేతుల మీదుగా వీటి అప్పగింత కార్యక్రమం జరిగింది. ఇందుకు సంబంధించి అప్పగింత ధృవీకరణ కీలక డాక్యుమెంట్లుతో కూడిన బ్యాగ్‌ను కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్‌లు పవన్ కల్యాణ్‌కు అందించారు. ఈ అప్పగింత ప్రకారం ఆరు కుంకీ ఏనుగులను ఎపికివస్తున్నాయి. ఎపిసరిహద్దుల్లోను, పలు జిల్లాల్లో, గజరాజులు చేస్తున్న పంటపొలాల ధ్వంసాన్ని ఇవి కట్టడి చేయనున్నాయి.

ఈ సందర్భంగా కుంకీ ఏనుగుల అప్పగింత ఒప్పందం ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల మధ్య పరస్పర సహకారానికి ఓ కీలక ముందడుగని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. పొరుగు రాష్ట్రాలనడుమ రాజకీయాలకతీతంగా సత్సం బంధాలు ఉండాలన్నారు, ఈ విషయంలో కర్ణాటక ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం బాగుందన్నారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల మధ్య సహకారం ఇలాగే కొనసాగాలని ఆకాక్షించారు. ఏపీలో కుంకీ ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశామని పవన్ వెల్లడించారు. కుంకీ ఏనుగుల రక్షణను తాను స్వయంగా పర్యవేక్షిస్తానని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. ఎపి, కర్ణాటక మధ్య 9 ఒప్పందాలు కుదుర్చుకున్నామని తెలిపారు. కుంకీ ఏనుగులు కావాలని స్థానిక ప్రజలు 21 సంవత్సరాలుగా అడుగుతున్నారని చెప్పారు. స్థానిక గజరాజుల వల్ల గ్రామాలు, పంటలు ధ్వంసం కాకుండా కుంకీ ఏనుగులు రక్షిస్తాయని పవన్ పేర్కొన్నారు. జనావాసాల్లోకి వచ్చేసి పెద్ద ఎత్తున పంటల విధ్వంసం, ప్రాణ, ఆస్తినష్టం కలిగిస్తున్న ఏనుగుల గుంపును అటవీ ప్రాంతాల్లోకి తరిమికొట్ట గలిగేవి కుంకీ ఏనుగులు. అటవీ ఏనుగులను మచ్చిక చేసుకోవడం, తరిమేయడం, మదమెక్కి ఉన్నవాటిని శాంతింపజేయడం ఇలా అన్ని రకాలుగా ఉపయోగపడే కుంకీ ఏనుగులను పట్టుకోవడం మొదలు వాటి శిక్షణ, ఆపరేషన్లలో వినియోగం వరకూ ప్రతి దశ ఆసక్తికరమే. అడవిలో తిరిగే గజరాజుల గుంపు నుంచి వేరుపడి ఒంటరైన, కొన్ని ప్రత్యేక లక్షణాలున్న ఏనుగులను గుర్తించి వాటిని బంధిస్తారు. ఇందుకోసం తక్కువ వయసున్న, మగ ఏనుగులనే ఎంపిక చేసుకుంటారు. పట్టుకున్నవాటికి శిక్షణ అందిస్తారు. వాటిని గుర్తించేందుకు ప్రత్యేక పేర్లు పెడతారు. కేరళ, తమిళనాడు, కర్ణాటక, రాష్ట్రాల్లో కుంకీ ఏనుగుల శిక్షణ కేంద్రాలున్నాయి. ఈ కార్యక్రమంలో కర్ణాటక సిఎం సిద్ధరామయ్య మాట్లాడుతూ ఎపి, కర్ణాటకల నడుమ పరస్పర సహకారంతో పరిష్కరించుకునే సమస్యలున్నాయన్నారు. వీటిని పరిష్కరించుకుందామన్నారు.

# భారీ ఎన్‌కౌంటర్

>> నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతో సహా 27మంది మావోయిస్టులు మృతిచెందారు. మృతిచెందిన కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు కోటిన్నర రివార్డు కలిగి ఉన్నాడు. మృతుల్లో వివిధ కేడర్‌లకు చెందిన అగ్రనాయకులు మరికొందరు ఉండే అవకాశం ఉందని ఊహగానాలు వినిపిస్తున్నాయి. మృతుల వివరాలను పోలీసులు వెల్లడిస్తే వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. కాగా ఎదురు కాల్పుల్లో డిఆర్జీ జవాన్ మృతి చెందగా మరి కొంత మంది జవాన్లలకు గాయాలైనట్లు తెలిసింది. వీరిని హుటాహుటిన నారాయణ్ పూర్ జిల్లా వైద్యశాలకు తరలించి చికిత్స అంద చేస్తున్నారు. ఈ ఉదయం నుండి జరిగిన ఎన్‌కౌంటర్‌లో సంఘటనా ప్రాంతం నుండి మృత దేహాలతో పాటు పెద్ద మొత్తంలో ఆయుదాలు, పేలుడు పదార్థాలు, నిత్యావసర సరుకులను భద్రతా బలగాలు స్వాదీనం చేసుకున్నాయి. సెర్చ్ ఆపరేషన్‌లో బీజాపూర్ దంతెవాడ జిల్లాలకు చెందిన డిఆర్జీ ఎస్టీఎఫ్ సిఆర్పీఎఫ్ బలగాలు పాల్గొన్నారని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఆపరేషన్ కగార్ చేపట్టిన దగ్గర నుండి నేటి వరకు జరిగిన వివిధ ఎన్ కౌంటర్లలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు పొలిట్ బ్యూరో సభ్యులు మృతి చెందినప్పటికీ కేంద్ర కమిటీ కార్యదర్శిని హతమార్చడం మావో ఉద్యమంపై పట్టు సాధించినట్లైంది. ఈ ఎన్‌కౌంటర్ ఘటన దేశ వ్యాపితంగా సంచలనం సృష్టించింది. 2026 మార్చి 31 నాటికి దేశంలో మావోయిజాన్ని నిర్మూలిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. దేశ వ్యాపితంగా లక్షల మంది భద్రతా బలగాలను మోహరించి మావోయిస్టుల కొరకు కూంబింగ్ నిర్వహిస్తున్న నేపథ్యంలో జరిగిన నారాయణ్ పూర్ ఎన్‌కౌంటర్ మావోయిస్టు ఉద్యమానికి కోలుకోని దెబ్బగా చెప్పవచ్చు. మరోవైపు మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ ప్రభుత్వంతో చర్చలకు సిద్ధమని ఇప్పటికే రెండు ధపాలుగా లేఖ విడుదల చేసారు. అదే విధంగా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి బూపేష్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిది జగన్ చర్చలకు ఆరు నెలలపాటు కాల్పులకు సిద్ధం అని ప్రకటించిన నేపథ్యంలో మావోలతో ఎటువంటి చర్చలు జరిపేది లేదని ఆయుధాలు వీడి లొంగిపోవాలని చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి హోంశాఖ మంత్రి విజయ్ శర్మలు పలుమార్లు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో భారీ ఎన్‌కౌంటర్ జరగడం అందులో కేంద్ర కమిటీ కార్యదర్శి చనిపోవడంతో మావోయిస్టుల్లో మరింత అలజడి నెలకొంది.

## మావోయిజం మూలాలను చెరిపేస్తున్నాం: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మే 21:** ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్ జిల్లాలో బుధవారం ఉదయం జరిగిన ఎదురుకాల్పుల్లో 27 మంది మావోయిస్టులు మృతిచెందారు. ఈ ఎన్‌కౌంటర్‌పై ప్రధాని నరేంద్రమోడీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఆపరేషన్‌లో పాల్గొన్న భద్రతా బలగాలను ప్రశంసించారు. మీ అద్భుత విజయాన్ని చూసి గర్విస్తున్నా అని మావోయిజం ముప్పును నిర్మూలించి ప్రజలకు శాంతి పురోగతితోకూడిన జీవితం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని అన్నారు. మావోయిజం మూలాలను చెరిపేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత సంబాల కేశవరావు(70) అలియాస్ బసవరాజు మృతిచెందినట్లు ఎక్స్ వేదికగా హోంమంత్రి అమిత్‌షాప్రకటించిన సంగతి తెలిసిందే. నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలురాయి. 2026 మార్చి31నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోడీ సర్కారు ధృఢసంకల్పంతో ఉందని పోస్టులో వెల్లడించారు. మాథ్ ప్రాంతంలో పెద్ద ఎత్తున మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం రావడంతో భద్రతా బలగాలు ఆపరేషన్‌చేపట్టాయి. ఈ ఆపరేషన్‌లో బీజాపూర్, నారాయణపూర్, దంతెవాడ, డిఆర్జీ బలగాలు పాల్గొన్నాయి. ఇటీవల ఛత్తీస్‌గఢ్ తెలంగాణ సరిహద్దుల్లోని కరెగుట్ట పర్వతాల్లో 24 రోజులపాటు జరిగిన ఆపరేషన్‌లో 31 మంది మావోయిస్టులు మరణించారు. వీరిలో 16మంది మహిళలు కూడా ఉన్నారు.

## మావోయిస్టుల నిర్మూలనలో కీలక మైలురాయి: అమిత్‌షా

**న్యూఢిల్లీ, మే 21:** ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. ఎన్‌కౌంటర్‌లో నంబాల కేశవరావు మృతి చెందాడంటూ అమిత్ షా ట్వీట్ చేశారు. మావోలపై మూడు దశాబ్దాల పోరాటంలో ప్రధానకార్యదర్శి స్థాయినేత చనిపోవడం ఇదే ప్రథమమన్నారు. ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టుల మృతి చెందారని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ట్విట్టర్‌లో తెలియజేశారు. నక్సలిజాన్ని నిర్మూలించే పోరాటంలో ఒకమైలురాయి విజయం. ఈరోజు, ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో మనభద్రతాదళాలు 27 మంది మావోయిస్టులను మట్టుబెట్టాయి. సిపిఐ మావోయిస్ట్ ప్రధాన కార్యదర్శి, అగ్రనాయకుడు నక్సల్ ఉద్యమానికి వెన్నెముక అయిన నంబాల కేశవ్‌రావు అలియాస్ బసవరాజుఉన్నారు. నక్సలిజంపై భారత్‌చేసిన మూడు దశాబ్దాల పోరాటంలో ప్రధాన కార్యదర్శి హోదా కలిగిన నాయకుడిని మన దళాలు మట్టుబెట్టడం ఇదే మొదటిసారి. మావోయిస్టులను హతమార్చిన మన ధైర్యవంతులైన భద్రతా దళాలు, ఏజెన్సీలను అభినందిస్తున్నాను. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ పూర్తయిన తర్వాత 54మంది నక్సలైట్లను అరెస్టు, 8మంది నక్సలైట్లులొంగిపోయారని తెలియజేయడం సంతోషంగా ఉంది. మార్చి 31, 2026లోపు నక్సలిజాన్ని నిర్మూలించాలని మోదీ ప్రభుత్వం సంకల్పించింది అంటూ అమిత్ షా ట్వీట్ చేశారు.

## ఐదు దశాబ్దాల ఉద్యమ యాత్ర..

>> వైపు అడుగులు వేసారు. ఈయన తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు కాగా ఇతనికి ఓ సోదరుడు ముగ్గురు అక్కా చెల్లిళ్ల ఉన్నారు. నలభై మూడేళ్ల ఉద్యమంలో ఏనాడు ఇంటికి వచ్చిన దాఖలాలు లేవని చెప్పవచ్చును. యుక్త వయస్సు నుండే విప్లవ భావాలు గల కేశవరావు శ్రీకాకుళంలో గిరిజన రైతాంగ సాయుధ పోరాటం ద్వారా పోరుబాట పట్టారు. 1974లో వరంగల్ నీట్ లో ఇంజనీరింగ్ విద్యను ముగించారు. 1975 లో పీపుల్స్ వార్ పార్టీలో చేరి తన ఉద్యమ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1980 సంవత్సరంలో జరిగిన విద్యార్థుల ఘర్షణలో కేశవరావు పేరు ప్రముఖంగా వినపడింది. గెరిల్లా పోరాటాలు అత్యాధునిక పేలుడు పదార్ధాల వినియోగంలో సిద్ధహస్తుడిగా పేరుంది. ఆయుధ శిక్షణలోనూ దిట్టగా పేరుగాంచారు. 1990 నుండి 2018 వరకు దాదాపు 30 సంవత్సరాల పాటు మావోయిస్టు పార్టీ మిలటరీ మిషన్ కు నేతృత్వం వహించారు.

2018 లో మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి పదవి నుండి గణపతి తప్పుకోవడంతో కేశవరావు కేంద్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ ఒడిషా ఛత్తీస్‌ఘడ్ ఆంధ్ర తెలంగాణా రాష్ట్రాలపై ఆయనకు గట్టి పట్టుంది. 2003 లో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై అలిపిరిలో బాంబులు పేల్చిన సంఘటనతో పాటు ఛత్తీస్‌ఘడ్ ప్రతిపక్షనేత కాంగ్రెస్ నాయకులు సల్వాజుడుం సృష్టికర్త మహేంద్రకర్మ నవీన్ పటేల్ ఆంధ్రప్రదేశ్ మాజీ ఎంఎల్ ఏ లు కిడారి సర్వేశ్వరావు సోము బలిమెల సంఘటన 2010 లో ఛత్తీస్‌ఘడ్ లో 76 మంది సి ఆర్ పి ఎఫ్ జవాన్ల ఊచకోతలో కేశవరావు కీలకంగా వ్యవహరించారని సమాచారం. ఇతని పై దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాలలో 35 కు పైగా కేసులు నమోదయ్యాయి.

# నెలరోజులు 'యోగాంధ్ర'

>> లని నిర్ణయించింది. యోగా అనేది ఒక ప్రాంతానికో, ఒక మతానికో సంబంధించినది కాదు. ప్రపంచంలో అన్ని దేశాల్లో, మన దేశంలోని అన్ని ప్రాంతాల్లో జరుపుకునే కార్యక్రమం. మనిషి జీవితంలో మెరుగైన జీవన ప్రమాణాలకు నాంది యోగా. నేటి ఆధునిక యుగంలో అందరూ పరుగులు పెడుతున్నారు. టెక్నాలజీతో ఒత్తిడికి గురవుతున్నారు. ప్రతి దానికీ టెన్షన్ పడుతున్నారు. లైఫ్ మెకానికల్‌గా మారుతోంది. వీటన్నంటిని నుంచి ఉపశమనం రావాలంటే యోగా ఒక్కటే మార్గం. ప్రధాని మోడీ దీక్షతో, పట్టుదలతో ఈ కార్యక్రమం చేస్తున్నారు కాబట్టి మనవంతుగా ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉంది.

**ఎపి చరిత్రలో నూతన అధ్యయనం**

రికార్డు సృష్టించేలా నేటి నుంచి నెలరోజుల పాటు యోగాంధ్ర2025 నిర్వహిస్తాం. ఫోటోల కోసమో, ఈవెంట్ల కోసమే చేసే కార్యక్రమం కాదు. నెల మొత్తం పలు కార్యక్రమాలు నిర్వహించి యోగాపై ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకురావాలని నిర్ణయించాం. విశాఖ ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు 5 లక్షల మందితో ఉదయం 7 నుంచి 8 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తాం. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్లమందికి తగ్గకుండా కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం. 10 లక్షలమందితో యోగా కోర్సులు చేయించి వారికి సర్టిఫికెట్లు కూడా అందజేయాలని నిర్ణయించాం. సముద్రం పక్కన ఇలాంటి యోగా నిర్వహించడం అరుదైన విషయం. సముద్ర తీరాన, ప్రకృతి ఒడిలో జరిగే ఈ కార్యక్రమం ఎప్పటికీ గుర్తుండిపోతుంది. యోగాపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాం. జూన్ 21న యోగా దినోత్సవానికి ప్రధాని మోడీ హాజరవుతున్నందున మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని మంత్రుల బృందం దిశానిర్దేశం చేస్తుంది. పలు యూనివర్సిటీలు, పబ్లిక్, ప్రైవేటు సంస్థల్లోని వాలంటీర్లు, మహిళలు, వృద్ధులు, పోలీసులు, ఉద్యోగులు యోగా దినోత్సవంలో భాగస్వాములు కావాలి. అలాంటివారికి ధ్రువపత్రాలు కూడా అందజేస్తాం. పట్టణాలు, నగరాల నుంచి గ్రామస్థాయి వరకూ యోగాభ్యాసన కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మన రాష్ట్రంలో రూ. 5 కోట్ల కంటే ఎక్కువ ఆదాయం వచ్చే ఆలయాలు 21 ఉన్నాయి. అమరావతి బుద్ధ స్థూపం, లేపాక్షి శిల్పారామం, గండికోట, అరకు, లంబసింగి, కోనసీమ, అఖండ గోదావరి ఇలా 100 పర్యాటక, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో యోగా ప్రాముఖ్యతను వివరించే ఏర్పాట్లు చేశాం. ప్రధాని మోడీ ప్రపంచమంతా యోగాను ప్రమోట్ చేస్తున్నప్పుడు మనకూ బాధ్యత ఉంటుంది కదా. ఎలక్ట్రానిక్, ప్రింట్, సోషల్ మీడియా కూడా చొరవ తీసుకుని యోగాను ప్రమోట్ చేయాలి. మంచి కంటెంట్‌తో ఆర్టికల్స్ రాయాలి. మంచి వీడియోస్ తయారుచేయాలి. మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగాతో అసోసియేట్ చేసుకుని 2వేలమంది యోగా శిక్షకులను తయారుచేస్తాం. పాఠశాలలో రెండు వేల మందినితయారుచేస్తాం. యోగా ప్రాముఖ్యత తెలిపేలా స్కూల్ సిలబస్‌లో పెడతాం. స్కూళ్లు మొదలవగానే గంట సేపు విద్యార్థులకు యోగా శిక్షణ ఇప్పిస్తాం. యోగా గురించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన వాలంటీర్లకు జూన్ 21న ప్రధాని సభలో పాల్గొనే అవకాశం కల్పిస్తాం.

## 'మన ఊరు మాటా మంతి'

>> న్నారు.

**గ్రామాల ప్రజలతో విడియో కాన్ఫరెన్సు :**

గ్రామీణ ప్రజలతో నేరుగా మాట్లాడేందుకు స్థానిక సినిమా థియేటర్లు వాడుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్థానిక ప్రజలతో మాట్లాడేందుకు డిప్యూటీ సిఎం వినూత్న ఆలోచన చేస్తున్నారు. పబ్లిక్ ప్రైవేట్ పంచాయితీ పార్టనర్ షిప్‌తో గ్రామీణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టారు. మొదటి దశలో రాష్ట్రంలో కొన్ని గ్రామాల ప్రజలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించనున్నారు. గ్రామంలో తాగునీరు ఆసుపత్రి, విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై చర్చించాలని నిర్ణయించారు.

'మన ఊరు మాటా మంతి' పేరిట మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి విడియో కాన్ఫరెన్సు ద్వారా ప్రజలతో మమేకం కావాలని నిర్ణయం తీసుకున్నారు. గ్రామాల ప్రజలతో దగ్గరగా ఉన్న సినీ థియేటర్‌లో వీడియో కాన్ఫరెన్సులో సమావేశం అవ్వనున్నారు. 175 నియోజకవర్గాల్లో గ్రామాల ప్రజలతో ఇదే తరహాలో మాట్లాడాలని పవన్ భావిస్తున్నారు.

## ఉత్తర్వుల జారీ

>> కోసం మార్గదర్శకాలతో కూడిన నోటిఫికేషన్ జారిచేసింది. ప్రతీ విద్యా సంవత్సరంలో మే 31 తేదీ నాటికి సదరు పాఠశాలలో 5 ఏళ్ల సర్వీసు పూర్తి అయిన గ్రేడ్ 2 హెడ్ మాస్టర్లు, 8 ఏళ్ల సర్వీసు పూర్తి అయిన ఉపాధ్యాయులకు బదిలీ వర్తించనుంది. కేటగిరి 1కి ఒక పాయింట్, కేటగిరి2కి రెండు పాయింట్లు, కేటగిరి3కి మూడు పాయింట్లు, కేటగిరికి ఐదు పాయింట్లు, ఐదు స్టేషన్ పాయింట్లు ఇవ్వనున్నట్లు వెల్లడించింది. సర్వీస్ పాయింట్లు ఏడాదికి 0.5గా పేర్కొంది. మే 31 నాటికి ఖాళీలు, పదవీ విరమణ చేసే స్థానాలు, హేతుబద్ధీకరణ ఖాళీలు, తప్పనిసరిగా బదిలీ అయ్యే స్థానాలు, ఏడాదికిపైగా గైర్హాజరైన టీచర్ల ఖాళీలు, స్టడీ లీవ్ ఖాళీలను చూపించనున్నట్లు ప్రభుత్వం వివరించింది! ఉపాధ్యాయులకు మే నెలలో బదిలీలు చేపట్టేందుకు పాఠశాల విద్యాశాఖ కసరత్తు చేస్తోందని అధికారులు ముందుగానే తెలిపిన సంగతి విదితమే.

## వారం - వర్జ్యం

తేది : 22-05-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
దశమి రా. 1.11
పూర్వాభాద్ర సా. 5.46
వర్జ్యం రా. 7.03-9.22
దు.ఉ.9.55-10.47, మ.3.07-3.59
శుభసమయం: ఉ.7.45-8.20
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** సన్నిహితులతో కలిసి కష్టసుఖాలని పంచుకుంటారు. ఇంటా బయటా అనుకూలంగా వుంటుంది.

**వృషభం :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు. ఋణబాధలు తప్పవు.

**మిథునం:** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తిచేస్తారు. ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**కర్కాటకం :** మిత్రులే శత్రువులుగా మారి సమస్యలు సృష్టిస్తారు. జాగ్రత్త అవసరం. ఖర్చులు పెరుగుతాయి.

**సింహం:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. పెట్టుబడుల విషయాలలో తొందరపాటు వద్దు.

**కన్య :** వ్యవహారాలలో విజయం సాధిస్తారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు. ఆధ్యాత్మిక చింతన.

**తుల :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. వస్తులాభం.

**వృశ్చికం:** పనులలో ప్రోత్సాహం లభిస్తుంది. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు. తీర్థయాత్రలు. వస్త్రలాభం.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. వాహనయోగం.

**మకరం:** ఋణబాధలు ఎదురై చికాకులు పెడతాయి. పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తిచేస్తారు. మానసిక అశాంతి.

**కుంభం:** గృహ నిర్మాణ ఆలోచనలు నిదానంగా కార్యరూపం దాలుస్తాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**మీనం:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. పనులు మధ్యలో నిలిచిపోతాయి. శ్రమాధికం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



బుధవారం కుప్పంలో తిరుపతి గంగమ్మ అమ్మవారిని దర్శించుకున్న సిఎం చంద్రబాబు దంపతులు

# గంగమ్మ తల్లి జాతరకు సిఎం చంద్రబాబు దంపతులు హాజరు

## అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ

**కుప్పం, మే 21 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన సతీమణి నారా భువనేశ్వరితో కలసి ఒక్కరోజు పర్యటన నిమిత్తం కుప్పం విచ్చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన కుప్పం గ్రామదేవత శ్రీ తిరుపతి గంగమ్మ అమ్మవారి జాతరలో భాగంగా అమ్మవారి జాతర చివరి రోజు అమ్మవారి విశ్వరూప దర్శనం కోసం సిఎం దంపతులు కుప్పం వచ్చారు. బెంగళూరు నుంచి హెలికాప్టర్‌లో సిఎం దంపతులు ద్రవిడవర్సిటీలోని హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడ నుంచి రోడ్డు మార్గాన కుప్పం పాతపేటలో ఉన్న శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయానికి విచ్చేయగా ఆలయం వద్ద ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, గంగమ్మ గుడి ఛైర్మన్ బిఎంకె రవిచంద్ర, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, పూజారులు పూర్ణకుంభంతో స్వాగతించారు. అనంతరం ముఖ్యమంత్రి దంపతులు అమ్మవారికి, రాష్ట్ర ప్రభుత్వం, తిరుమల తిరుపతి దేవస్థానం తరపున సారె, పట్టు వస్త్రాలు సమర్పించారు. రాష్ట్రానికి మంచిజరగాలని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని సిఎం చంద్రబాబునాయుడు దంపతులు ప్రార్థించారు. అనంతరం సిఎం దంపతులకు ఆలయం తరపున అమ్మవారి వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందించారు. వేదపండితులు వారికి ఆశీర్వచనం చేశారు. అనంతరం అమ్మవారి హుండీలో కానుకలు వేశారు. అనంతరం ఆలయం వెలుపలకు వచ్చి ప్రజలకు, భక్తులకు సిఎం చంద్రబాబునాయుడు అభివాదం చేసారు. అక్కడ నుంచి మరలా ద్రవిడ వర్సిటీకి రోడ్డుమార్గంలో చేరుకున్నారు. కొంతసేపు కుప్పం టిడిపి ముఖ్యనేతలు, జిల్లా ఉన్నతాధికారులతో అభివృద్ధి అంశాలపై చర్చించిన అనంతరం హెలికాప్టర్‌లో బెంగళూరుకు పయనమయ్యారు.

# 'నిధిభవన్'లో అగ్ని ప్రమాదం

>> లేకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ఉద్యోగులు చెప్పారు. విద్యుద్ఘాతంతో ఏర్పడిన పొగతో కంప్యూటర్లు పాడవుతాయని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమైన చెల్లింపులకు సంబంధించిన దస్త్రాలన్నీ ఈ కార్యాలయంలోనే ఉన్నాయని ఉద్యోగులు చెప్పారు. ఎపిఎఫ్ సివి రమణ ఘటన సమాచారం తెలుపుతూ 5 ఫ్లోర్లలో ఉన్న ఉద్యోగులను వెంటనే అప్రమత్తం చేసాం. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బందికి వెంటనే సమాచారం అందించాం. అగ్నిమాపక దళం మంటలను అదుపుచేశారు. కొన్ని ఫైళ్లు కాలిపోయే ఆస్కారం ఉందని అనుకుంటున్నాం. సోమవారం ఎజి వర్క్ షాప్ నడిచింది. దానికి సంబంధించిన ఫైళ్లు అక్కడే ఉన్నాయి. ఎటువంటి ప్రాణానష్టం జరగలేదు. కానీ కంప్యూటర్లు, హార్డ్ డిస్క్‌లు, సిపియూలు, మానిటర్లు ఎంతమేరకు డ్యామేజ్ అయ్యాయో తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదం ఉదయం 10:40 గంటలకు జరిగింది. మేము ఉదయం 10 గంటలకు ఆఫీసుకు వచ్చాం. పనిలో అందరూ నిమగ్నమై ఉండగా, పిఇఇ ఛాంబర్ నుంచి మంటలు వచ్చాయని ఉద్యోగులు తెలిపారు.. ఆపై మంటలు వ్యాపించాయి. అన్ని ఫైళ్ల ఆన్‌లైన్‌లు ఉండడం వల్ల మాన్యువల్‌గా ఎంత నష్టం జరిగిందో తెలియడం లేదు. ఫైర్ సేఫ్టీ మేథడ్స్ ఉంటే బాగుండేది. అవి లేకపోవడం వల్లే ఇంతటి ప్రమాదం జరిగింది. ప్రమాదం ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# కార్యకర్తల బాధ్యత నాది

>> దివంగత వెన్నా బాలకోటిరెడ్డి సతీమణి వెన్నా నాగేంద్రమ్మ, బాలకోటిరెడ్డి సోదరుని కుమారులు వెన్నా నరసింహారెడ్డి, వెన్నా రామకృష్ణారెడ్డిలను కలుసుకున్న మంత్రి లోకేష్.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హత్య కేసు నిందితులు స్వేచ్ఛగా సంచరిస్తున్నారని, కేసును పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. ఆర్థికంగా చాలా నష్టపోయామని, ఉపాధి హామీ, గృహనిర్మాణం బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో పాటు తాము నివసిస్తున్న ఇల్లు తాకట్టులో ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతంఅండగా ఉంటానని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

# ప్రాణ త్యాగానికైనా సిద్ధం

>> ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తోబాటు బిజెపి నేతలు విశాఖ ఉక్కు భవిష్యత్తు పై ఎందుకు స్పందించడం లేదని సూటిగా ప్రశ్నించారు. చంద్రబాబు విశాఖ ఉక్కును ఎందుకు కాపాడలేకపోతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్ భూములపై కన్ను పడటం మూలంగానే బిజెపి ప్రభుత్వం విశాఖ ఉక్కును నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తుంతోందని విమర్శించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ విశాఖ ఉక్కు కర్మాగారం ప్రయివేటుపరం కావడానికి కాంగ్రెస్ పార్టీ ఒప్పుకోదన్నారు. గత 6 నెలల్లో 2 వేల మంది కాంట్రాక్ట్ కార్మికుల్ని అన్యాయంగా తొలగించారని, రానున్న రోజుల్లో మరో 3 వేల మందిని తొలగించచడానికి కుట్రజరుగుతోందని ఆరోపించారు. తొలగించిన కాంట్రాక్ట్ కార్మికుల్ని తిరిగివిధుల్లోకి తీసుకునేవరకూ దీక్షనుకొనసాగిస్తానని హెచ్చరించారు.

# పిఎస్ఆర్ ఆంజనేయులు రిమాండ్ పొడిగింపు

**విజయవాడ,మే21,ప్రభాతవార్తప్రతినిధి:** ముంబయి నటి కేసులో సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ ఆర్ ఆంజనేయులు రిమాండ్ గడువును జూన్ 4 వరకు పొడిగిస్తూ విజయవాడ కోర్టు ఉత్తర్వులు జారీచేసింది. రిమాండ్ గడువు ముగియనుండటంతో పోలీసులు పీఎస్ఆర్ ను విజయవాడ జిల్లా జైలు నుంచి విజయవాడ కోర్టుకు తీసుకువచ్చారు. అనంతరం న్యాయమూర్తి ముందు హాజరుపర్చారు. విచారణజరిపిన న్యాయస్థానం ఎస్ఆర్ రిమాండ్‌ను జూన్ 4వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ముంబయినటి కేసులో అరెస్టైన పిఎస్ఆర్ విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

# సుంకేశుల ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత

## ఎగువన కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టుకు భారీ వరద

## మూడు గేట్లు ఎత్తి శ్రీశైలం జలాశయానికి నీటి విడుదల

**కర్నూలు, మే 21, ప్రభాత వార్త :** కర్ణాటక, ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు తుంగభద్రా నదికి భారీగా వరద నీరు చేరుతుంది. హగరి, వేదవతి నదుల మీదుగా వర్షపు నీరు కర్నూలు జిల్లాలోని సుంకేసుల రిజర్వాయర్ చేరుకోవటంతో ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరింది. అంతేగాక మరింతగా ఎగువనుంచి నీటి వరద వస్తుంది. దీంతో సుంకేసుల ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయాలని అధికారులు నిర్ణయించారు. ఆ మేరకు ప్రాజెక్టు 3 గేట్లు ఎత్తి నీటిని శ్రీశైలం జలాశయానికి వదిలేశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1.20 టిఎంసిలు కాగా... ఎగువ నుంచి 13,236 క్యూసెక్కులు వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో మూడు గేట్ల ను ఎత్తి 13,236 నీటిని దిగువకు వదిలివేస్తున్నారు. అదే క్రమంలో కెసి కెనాల్ కు 159 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఈ సీజన్లో మే నెల మూడో వారం నాటికే ప్రాజెక్టుకు ఎగువనుంచి వరద నీరురావటం విశేషం. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టనికి చేరుకోవటం గమనార్హం.

# మరో రెండు రోజులు భారీ వర్ష సూచన

**విజయవాడ,మే21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో బుధవారం వర్షాలు దంచికొడుతున్నాయి. పశ్చిమ మధ్య బంగాళాఖాతం ఆనుకుని ఉన్న దక్షిణ కోస్తా, రాయలసీమ మీదుగా ఉపరితల ఆవర్తనం ఉంది. దీనిపై ఆగ్నేయ బంగాళాఖాతం నుండి ఉత్తర ఇంటీరియర్ కర్ణాటక వరకు ద్రోణి విస్తరించింది. వీటి ప్రభావంతో బుధవారం రాష్ట్రంలో ఆకాశం మేఘావృతమైన వాతావరణంతోపాటు భారీ వర్షాలు కురిసాయి. పంట చేలు వాన నీట మునిగాయి, అయితే ఈ వానలు మరో రెండు రోజులు కురిసే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణసంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో చాలా చోట్ల మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. గంటకు 4050 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని రోణంకి కూర్మనాథ్ వివరించారు. అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ, ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు.

22-05Pg3fV.qxd:22-05Pg3fV.qxd 1/1/02 7:52 AM Page 1



# తిరుమల సమాచారం

## శ్రీవేంకటేశ్వర ఆపన్న హృదయం పథకానికి

### రూ.లక్ష విరాళాల సేకరణ - నిరుపేద పిల్లవాడికి ఉచిత ఆపరేషన్ సదుపాయం



**తిరుమల, మే 21ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానం విద్య,వైద్య రంగాల్లోనూ అందిస్తున్న సేవలకు ధీటుగా తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో నిరుపేద పిల్లలకు ఉచిత గుండె శస్త్రచికిత్సలు నిర్వహిస్తోంది. ఇందుకోసం అయ్యే ఖర్చును టిటిడి దాతల నుండి సేకరించే దిశగా ఆలోచన చేసింది.గుండె శస్త్రచికిత్సల కోసం దేశవ్యాప్తం నుండి కూడా తిరుపతిలోని టిటిడి పద్మావతి చిన్నపిల్లల హృదయాలయలకు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. ఇప్పటికే దాదాపు 2వేలకుపైగా ఉచిత గుండె శస్త్రచికిత్సలు, గుండె మార్పిడి చేసింది. ఇప్పటికే పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో అమలవుతున్న శ్రీవేంకటేశ్వర ఆపన్న హృదయం పథకం క్రింద ఒకలక్ష రూపాయలు(1లక్ష)దాత విరాళం అందిస్తే , నిరాదరణకు గురైన నిరుపేద వర్గాలకు చెందిన ఒక పిల్లవాడికి ఉచితంగా అవసరమైన ఆపరేషన్ చేసే సదుపాయం ఉంది. నూతనంగా చిన్నపిల్లల వైద్యసేవల కోసం ప్రత్యేక ట్రస్టు ఏర్పాటుకు సంబంధించి కూడా టిటిడి ఆలోచన చేస్తోంది. చిన్నపిల్లలను దైవసమానులుగా భావించి, ఆస్పత్రికి వైద్యం కోసం వచ్చే చిన్నారులకు చక్కటి వైద్యసేవలు మెరుగుపరిచేందుకు ఈ పథకం దోహదపడుతుంది. చిన్నపిల్లలకు సంబంధించి గుండె చికిత్సలతోబాటు చిన్నపిల్లల గుండె సర్జరీల సంఖ్యను పెంచేందుకు అవసరమైన వైద్యపరికరాలు, మౌళిక సదుపాయాలు, అత్యవసర మందులు ఏర్పాట్లుకు దాతలు విరాళాలందించేలా టిటిడిప్రోత్సాహిస్తోంది. దక్షిణభారతదేశంలోనే చిన్నపిల్లలకు ఉచిత గుండె శస్త్రచికిత్సలు, గుండె మార్పిడి చికిత్సలందించేందుకు గతంలోని వైసిపి ప్రభుత్వం తిరుపతిలో టిటిడి ఆధ్వర్యంలో పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంను నెలకొల్పింది. ఈ ఆస్పత్రికి పక్కాభవనాల నిర్మాణం, అత్యాధునిక వైద్యపరికరాలు, ఆపరేషన్‌కు అవసరమైన యంత్రాలు సమకూర్చునేందుకు కోటిరూపాయలు,కోటిన్నర రూపాయలు విరాళాలు ఇస్తే దాతలకు ఉదయాస్తమానసేవ టిక్కెట్ భాగ్యం కల్పించారు. ప్రస్తుతం టిటిడి అధికారులు, పాలకమండలి కూడా పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంను మరింత మెరుగ్గా నిర్వహించేందుకు దాతల నుండి ప్రోత్సాహం కోరుతోంది. లక్ష రూపాయల నుండి అంతకుపై భారీ మొత్తంలో విరాళాలందిస్తే దాతలకు టిటిడి తగిన విధంగా దర్శనం, వసతి కల్పించనుంది.

## హనుమజ్జయంతికి ఆలయాలు ముస్తాబు

**తిరుమల,మే 21 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలలో నేడు హనుమజ్జయంతి వేడుకలకు ఆలయాలు ముస్తాబయ్యాయి. తిరుమలలో మరో ప్రసిద్ధ క్షేత్రం అంజనాద్రిలోని "బాలాంజనేయ స్వామి ఆలయంలో బాలాంజనేయునికి, అంజనా దేవికి" విశేష అభిషేకాలు నిర్వహించ ˘నున్నారు. పాప వినాశనం మార్గంలో జపాలి తీర్థంలో కొలువైన ఆంజనేయస్వామికి హనుమజ్జయంతిని వేడుకగా జరిపిస్తారు. టిటిడి తరపున పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. ఇక్కడి స్వామివారిని, స్వామి జన్మస్థలం అంజనాద్రిని భక్తులు దర్శించుకునేలా టిటిడి ఏర్పాట్లు చేశారు. మొదటిఘాట్‌లో 7వ మైలువద్ద ప్రసన్నాంజనేయస్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు జరగనున్నాయి.

## తిరుమలలో ఆధ్యాత్మికత ఉట్టిపడుతోంది

### - కొండపైనే దేవుడున్నాడు - తిరుమలలో నీరారాడియా



**తిరుమల, మే 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఆధ్మాత్మికత ఉట్టిపడుతోందని, దేవుడు ఇక్కడే కొలువై ఉన్నాడనే భావన కలుగుతుందని పారిశ్రామికవేత్త నీరారాధియా విశ్వాసం వ్యక్తం చేశారు. దేవుని దర్శనం అద్భుతంగా జరిగిందని, ఇక్కడ వ్యవస్థ బాగుందన్నారు.తిరుమలలో భక్తుల సదుపాయాలు సంతోషం కలిగిస్తోందన్నారు. తాను చేసిన ఆధ్యాత్మిక యాత్రలో కంటే తిరుమలలో దేవుడు కొలువై ఉన్నాడనేలా మనసు ఆనందంగా ఉందన్నారు. బుధవారం వేకువజామున శ్రీవారి అర్చన సేవలో ఆమె పాల్గొన్నారు. టిటిడి అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి దర్శనంతో మనసు సంతోషం

### తిరుమలలో ప్రముఖులు



**తిరుమల, మే 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు సంతోషపడుతుందని, స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రముఖులు ఆకాంక్షించారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌లో టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖర్, మ్యూజిక్ దర్శకుడు తమన్, నటుడు ఆశ్విన్ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో మెరుగైన వైద్యసేవలు

### - పిల్లల వైద్యసేవలకు నూతనంగా ట్రస్ట్ అవసరం - టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల, మే 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో చిన్నారులకు మెరుగైన వైద్యసేవలందించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు టిటిడి ఇఒ జె.శ్యామాలరావు తెలిపారు. ఇందుకు చిన్నపిల్లల హృదయాలయంలో పిల్లల ఆరోగ్యసంరక్షణ, వైద్యసేవలదృష్ట్యా కొత్తగా ఓ ట్రస్టును ఏర్పాటుచేయాలని ,ఇందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ఇఒ అధికారులను ఆదేశించారు. పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం నిర్వహణపై బుధవారం మధ్యాహ్నం హృదయాలయం ఆస్పత్రి సమావేశం మందిరంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మాం, సిఇ టివిసత్యనారాయణ, ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ ఎన్.శ్రీనాధరెడ్డి, ఆర్ఎంఒ డాక్టర్ భరత్, ఎస్ఇలు వెంకటేశ్వర్లు, మనోహర్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఇఒ సమీక్షించారు. చిన్నపిల్లల హృదయాలయంలో ఐసియు బ్లాక్, జనరల్‌వార్డు, ఓపిబ్లాక్‌లోని పిల్లలకు అందుతున్న వైద్యసేవలను పిల్లల తల్లిదండ్రులను కలసి పలకరించి అభిప్రాయాలు సేకరించారు. తల్లిదండ్రులు ఆస్పత్రి వైద్యసేవలు, వైద్యుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నపిల్లల ఆరోగ్యసంరక్షణకు టిటిడి అధిక ప్రాధాన్యతనిస్తుందని ఇఒ తెలిపారు.

## బిసి విద్యార్ధుల సంక్షేమానికి పెద్దపీట వేయాలి:కేసన శంకరరావు

**విజయవాడ, మే 21, ప్రభాతవార్త :** రానున్న 2025-26 విద్యాసంవత్సరంలో ముందుగానే తల్లికి వందనం అమలు, రాష్ట్రంలోని విద్యార్ధులందరికి యూనిఫాం, పాఠ్యపుస్తకాలందించడం, అన్ని వర్గాల విద్యార్ధులతోపాటు వసతిగృహాల్లోని బిసి విద్యార్ధుల సంక్షేమానికి పెద్దపీట వేయాలని, ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన పలువురు బిసి నేతలతో కలిసి బిసి సంక్షేమశాఖ రాష్ట్ర సంచాలకులు డా ఎ మల్లికార్జునకు వినతిపత్రం అందజేశారు. బిసి హాస్టళ్ళన్నింటిని స్వంతభవనాలుగా మార్చాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ సత్వరం చేయాలని, ఫీజు రీయింబర్స్, హాస్టల్ విద్యార్ధుల బిల్లులు, ఎన్‌టిఆర్ విదేశీ విద్యాధరణ తదితర పథకాలకు పెండింగ్ లేకుండా వెంటనే చెల్లింపులు చేయాలంటూ విజ్ఞాపనను అందించారు. కార్యక్రమంలో ఎంబిసి మూర్తి, గుంటుపల్లి ఉమామహేశ్వరరావు, మేకా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## జూన్‌లో స్మార్ట్ రేషన్‌కార్డులు

**విజయవాడ,మే21,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త రేషన్‌కార్డుల కోసం గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పౌరసంబంధాల శాఖ అధికారులు తెలిపారు. ఈ నెలాఖరు వరకు గడువు ఉందని స్పష్టం చేసారు.జూన్ నెలలో స్మార్ట్ రేషన్‌కార్డులను ప్రభుత్వం జారీ చేస్తుందని వెల్లడించారు. ధరఖాస్తుదారుని చిరునామా మార్పు, ఆధార్ సరిచేయడం, అదనపు సభ్యులను చేర్చుట, సభ్యుల తొలగించడం, కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు, విభజన కార్డుకు, స్వాధీనం చేసే కార్డులకు సంబంధించి అప్లికేషన్ లు స్వీకరిస్తున్నారు. అందులో ప్రధానంగా రేషన్‌కార్డులో కొత్తవారిని చేర్చడానికి ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయి. సచివాలయాల్లో డిజిటల్ సహాయకుల లాగిన్‌లో ఈ వివరాలు నమోదు చేస్తారు. తర్వాత వాటిని వీఆర్వో లాగిన్‌కు పంపుతారు. రేషన్‌కార్డుకు దరఖాస్తు చేసే ప్రతి వ్యక్తికి ఈకేవైసీ చేస్తారు.



ఖరీఫ్ సాగుపై సమీక్షా సమావేశంలో వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు

## వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత ప్రభుత్వానిదే

### - వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు

విజయవాడ, మే21,ప్రభాతవార్తప్రతినిధి: వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించే పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని ఖరీఫ్ సంసిద్ధతపై వ్యవసాయ వ్యవసాయశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్ననాయుడు స్పష్టం చేసారు., అనుబంధ శాఖల ఉన్నత స్థాయి అధికారులతో పాటు అన్ని జిల్లాల అధికారులతో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధకం , మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రాష్ట్ర సచివాలయం నుండి సమీక్ష నిర్వహించారు.ఖరీఫ్ పంట సాగు విషయంలో రైతులు ఎటు వంటి ఇబ్బం దులు, సమస్యలను ఎదుర్కొనేందుకు ఏ మాత్రం అవకాశం లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేసే విషయంలో రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి అధికారులు వరకూ ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయానికి అనుగుణంగా వ్యవసాయ అనుబంధ రంగాల్లో 15 శాతం వృద్ధి రేటును సాదించాలనే లక్ష్యంతో అధికారులు అంతా సమైఖ్యంగా కృషి చేయాలన్ని ఆదేశించారు. ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్, వాల్యూమ్ అండ్ మార్కెటింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలిఎరువుల వాడకాన్ని తగ్గిస్తూ ప్రకృతి సేద్యాన్ని, సాంప్రదాయ పంటల సాగును క్రమంగా తగ్గిస్తూ ఉద్యానమన పంటల సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహించాలివ్యవసాయ యాంత్రీకరణ క్రింద 50 శాతం రాయితీ సొమ్మును ముందుగానే అందజేస్తున్నాము, రైతుల వాటా సొమ్ము బ్యాంకు ఋణాలు ద్వారా అందజేసే అంశంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. వ్యవసాయ అనుబంధ శాఖల్లో పనిచేసే ఉద్యోగుల బదిలీల ప్రక్రియను ఎంతో పారదర్శకంగా నిర్వహిస్తాము, ఏ ఒక్కరూ మధ్యవర్తులను ఆశ్రయించ వద్ద, డబ్బులను దుర్వినియోగం చేయవద్దఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయ శాఖ స్పెషల్ సిఎస్ బి.రాజశేఖర్, సంచాలకులు ఎస్.డిల్లీరావు, ఉద్యానవ న పట్టుపరిశ్రమ శాఖ సంచాలకులు కె.శ్రీనివాసులు, మార్కెటింగ్ శాఖ సంచాలకులు ఎమ్.విజయసునీత, సహకార శాఖ కమిషనర్ అహ్మద్ బాబు, పశుసంవర్ధక శాఖ సంచాలకులు దామోదర్ నాయుడు, మత్స్యశాఖ కమిషనర్ రామశంకర్ నాయక్,

రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎం.సుబ్బారెడ్డి, ఆర్.వై.ఎస్.ఎస్. ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ మరియు వ్యవసాయ సహకార శాఖ సలహాదారులు

టి.విజయ కుమార్ తదితరులతో పాటు అన్ని జిల్లాల వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎపి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎఐ హ్యాకథాన్ : డిజిపి హరీష్‌కుమార్ గుప్తా



ఎఐ హ్యాకథాన్ పోస్టరును ఆవిష్కరిస్తున్న డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా

**విజయవాడ, మే 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ జాతీయ స్థాయిలో ఎఐ హ్యాకథాన్‌ను నిర్వహించనుంది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. ఈ వినూత్న కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం పోలీసింగ్.ప్రజాసేవలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాలను అన్వేషించడమే లక్ష్యంగా ఈ ఎఐ హ్యాకథాన్ నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమం జూన్ 27,28, 29వ తేదిలలో ఆర్వీఆర్,జెసీ ఇంజినీరింగ్ కాలేజీ(గుంటూరు)లో నిర్వహిస్తామని డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా వివరించారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన అధికారిక పోస్టర్‌ను డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్ నేడు తన కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎఐ హ్యాకథాన్ ఈవెంట్‌కు ఆర్వీఆర్,జెసీ ఇంజినీరింగ్ కాలేజీ అధికారిక హోస్టింగ్ పార్టనర్ గా వ్యవహరిస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఉన్నతాధికారులు, దేశవ్యాప్తంగా ఉన్న ఐటీ రంగ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. నారా చంద్రబాబు నాయుడువిజన్ కు అనుగుణంగా, పరిపాలనలో ఆధునిక సాంకేతికతను అమలు చేయాలనే సంకల్పంతో ఈ హ్యాకథాన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాస్త్రీయంగా. ఆచరణాత్మకంగా ఉండే ఎఐ పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి ఇది ఒక వ్యూహాత్మక వేదికగా నిలవనుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ విభాగం 4సైట్ఎఐ సంస్థతో భాగస్వామ్యం చేసుకుంది. 4సైట్ఎఐఈ హ్యాకథాన్‌కు నాలెడ్జ్ పార్టనర్ గా వ్యవహరిస్తోంది. హ్యాకథాన్ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన ప్రత్యేక సింపోజియం నిర్వహించబడుతుంది. ఇందులో ప్రభుత్వ నిర్ణయాధికారులు, పరిశ్రమ నాయకులు, పెట్టుబడిదారులతో నేరుగా మంతనాలు జరిపే అరుదైన అవకాశం పాల్గొనేవారికి లభిస్తుంది. ఈ ప్రెస్టీజియస్ హ్యాకథాన్‌లో దేశీయ, అంతర్జాతీయ ఐటీ సంస్థలు, స్టార్టప్స్, విద్యాసంస్థలు పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఆహ్వానిస్తోంది. అవార్డుల ఎంపిక కమిటీలో సీనియర్ ఐపిఎస్ అధికారులు, పరిశ్రమ నిపుణులు, అకడమిక్ పరిశోధకులు సభ్యులుగా ఉంటారు. అభివృద్ధి చేయబడే పరిష్కారాల సాంకేతిక నైపుణ్యం మరియు వాస్తవ ప్రయోజనాలను పరిగణలోకి తీసుకుని విజేతలను ఎంపిక చేయడం జరుగుతుంది.

## నగదు రహిత వైద్యానికి రూ.5లక్షలకు సీలింగ్ పెంచండి!

### - తెలుగు రాష్ట్రాలతోబాటు తమిళనాడు, కర్ణాటకలో ప్రముఖ ఆస్పత్రులను ఇహెచ్‌ఎఫ్‌లో చేర్చాలి : టిటిడి ఉద్యోగులు

**తిరుమల, మే 21ప్రభాతవార్తప్రతినిధి:** దాదాపు 6,800మందివరకు శాశ్వత ఉద్యోగులు వివిధ విభాగాల్లో, వివిధ హోదాల్లో సేవలందిస్తున్నారు....రోజువారీగా లక్ష మంది వరకు వస్తున్న భక్తులకు సకల సౌకర్యాలు కల్పించి, సంతృప్తికర సేవలందిస్తున్న ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లో ఉద్యోగులు ఏదేని అనారోగ్యంబారిన పడితే నగదు రహిత వైద్యసేవలందడం గగనంగా మారిందని ఉద్యోగ సంఘాలనేతలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే వయసుమీరిన ఉద్యోగులు ,పలురకాలుగా అనారోగ్యంతో బాధపడుతున్న వాళ్ళు చిన్నచిన్న జబ్బులు బారిన పడితే వారికి తిరుపతిలోని కేంద్రీయ ఆస్పత్రి, స్విమ్స్,బర్డ్ ఆస్పత్రుల్లో వైద్యం అందుతుంది. ఆపై ఏదేని తీవ్రమైన వ్యాధుల బారినపడితే ఈ ఆస్పత్రుల్లో మెరుగైన నాణ్యమైన వైద్యం అందకపోగా తెలుగురాష్ట్రాల్లోని కార్పొరేటర్ ఆస్పత్రులు, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లోని కార్పొరేట్ ప్రముఖ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకోవాలంటే ఉద్యోగులు సొంత డబ్బులు వెచ్చించుకోవాల్సిన పరిస్థితి వస్తోందని చెబుతున్నారు. పైగా ప్రస్తుతం టిటిడిలో నగదు రహిత వైద్యసేవలకోసం 3లక్షల రూపాయలు మాత్రమే పరిమితం ఉన్న సీలింగ్‌ను 5లక్షల రూపాయల వరకు పెంచాలని ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తి చేస్తోంది. ఇహెచ్‌ఎఫ్‌లో ఉన్న ఆస్పత్రుల సంఖ్యను పెంచాలని, నగదు రహిత వైద్యసేవలకు తిరుపతిలోని అమర ఆస్పత్రి, అంకుర, డిబిఆర్, మదర్ ఆస్పత్రి, సంకల్ప, రష్, కెఆర్ ,రమాదేవి తదితక ఆస్పత్రులను ఇహెచ్‌ఎఫ్‌లోకి అందుబాటులోకితీసుకురావాలని ఉద్యోగులు కోరుతున్నారు. అంతేగాక స్విమ్స్,బర్డ్ ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్యసేవలనుండి మినహాయించి గతంలోలాగా ఉచిత వైద్యసేవలందించాలని విజ్ఞప్తిచేస్తున్నారు. టిటిడి పాలకమండలి, అధికారులు ఉద్యోగుల సంక్షేమంపై దృష్టిపెట్టాలని ఇటీవల ఉద్యోగుల సంఘాలనాయకులు కలసి విజ్ఞప్తిచేశారు. శాశ్వత ఉద్యోగులతోబాటు మరో 12వేలమంది వరకు ఔట్‌సోర్సింగ్,సొసైటీ క్రింద సేవలందిస్తున్న ఉద్యోగులకు వైద్యసేవలను స్విమ్స్,బర్డ్‌లో నగదు రహితంగా అందించాలని కూడా తెరపైకి తీసుకువస్తున్నారు. రోజురోజుకూ పెరుగుతున్న లక్షలమంది భక్తుల సంఖ్యకు తగ్గట్లు అంకితభావంతో, సేవాభావ సేవలందిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వడం లేదని ఆవేదన వెలిబుస్తున్నారు. ఇదే విషయంగా గతంలో ఉన్న టిటిడి పాలకమండలిని ,అధికారులను కలసి పలు దఫాలుగా విన్నవించినా ఇప్పటికీ సరైన సమాధానం లేదనేది ఉద్యోగవర్గాల ఆవేదన.



తీవ్రవాద వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయిస్తున్న డిఆర్ఎం గుప్తా

## తీవ్రవాదానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసిన రైల్వే

**గుంతకల్లు రైల్వే,మే 21,ప్రభాతవార్త** తీవ్రవాదానికి వ్యతిరేకంగా రైల్వే సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. తీవ్రవాద వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డిఆర్ఎం చంద్ర శేఖర్ గుప్తా రైల్వే సిబ్బందిచే తీవ్రవాదానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయ ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో డిఆర్ఎం గుప్తా తమ సిబ్బందిచే భారతదేశ ప్రజలమైన మేము దేశం పట్ల సంపూర్ణ విశ్వాసంతో విధేయులై ఉంటామని, దేశానికి అవరోదం కలిగించే ఎలాంటి తీవ్రవాద చర్యలకు, సంఘ విద్రోహక కార్యకలాపాలకు పాల్పడబోమని తీవ్రవాదానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. మానవతా దృక్పథంతో అందరిని సహృదయంతో అర్థం చేసుకొని సామాజిక సామరాస్యంతో ప్రజలకు ఎలాంటి భయాందోళనలకు గురిచేయకుండ అవరోధాలు, అంతరాయం కలిగించనని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సుధాకర్, సంబంధిత అధికారులు జీ వాలి, రంజిత్ కుమార్, రాజశేఖర్ నాయక్, ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లు రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల బదలీలకు రంగం సిద్ధం

**విజయవాడ,మే21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్నా నేపథ్యంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలకు రంగం సిద్ధమైంది. ఆయా నియోజకవర్గాల్లోను, జిల్లాల్లోనూ అధికారుల పనితీరుపై నిఘా వర్గాల ద్వారా పూర్తి సమాచారం సేకరించిన ప్రభుత్వం తదనుగుణంగా చర్యలు తీసుకోనుంది. అన్ని కోణాలలో అధికారుల వ్యవహారశైలీలపై పూర్తి సమాచారం సేకరించారు. గత ప్రభుత్వ హయాంలో పలు ఆరోపణలపై ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల సస్పెన్షన్స్, కేసులు నమోదు, అరెస్ట్ లు జరిగి పోయాయి. తాజాగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొంతమంది సివిల్ సర్వీసెస్ అధికారులు హైదరాబాదులో రహస్య సమావేశమయ్యారనే దానిపై కూడా ప్రభుత్వం పూర్తి సమాచారం సేకరించింది. కానీ ప్రభుత్వ అధినేత ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోలేదు. ఈ పరిణామాల నేపథ్యంలో ఈసారి ఐఏఎస్, ఐపీఎస్ బదిలీల్లో సమర్ధులకు స్థానం కల్పించాలని సీఎం నిర్ణయించారు. ఆ మేరకు పలు వడపోతల అనంతరం ఒక ప్రాథమిక జాబితా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోని దాదాపు 12 నుంచి 14 మంది ఎస్పీలు బదిలీ అయ్యే అవకాశం ఉంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం 6గురు డిఐజిలకు కూడా బదిలీ జాబితాలో ఉన్నారు. నలుగురు ఐజిలకు కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే సమాచారం. గుంటూరు, ఏలూరు రేంజ్ లకు కొత్త పోలీస్ బాస్ లు రానున్నారని తెలుస్తోంది. అదేవిధంగా విశాఖపట్నం కమీషనర్ మార్పు కూడా ఉండనున్నట్లు సమాచారం. ఈ బదిలీల ప్రక్రియలో ఒక రిటైర్డ్ డిజిపి చక్రం తిప్పుతున్నారు. దీంతో మంచి పోస్టింగులు ఎవరికి దక్కుతాయి, లూప్ లైన్ లోకి వెళ్లేది ఎవరు అనే దానిపై చర్చలు జరుగుతున్నాయి. అయితే వ్యవస్థను గాడిలో పెట్టాలనే ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా ఈ బదిలీలు ఉంటాయని సమర్ధులైన అధికారులకు తమ ప్రభుత్వంలో స్థానం ఉంటుందనే మెస్సేజ్ ఇవ్వటానికి ప్రభుత్వాధినేత ప్రయత్నిస్తున్నారు.

## వేరుశనగ విత్తనాల రాయితీపై

### అచ్చెన్నాయుడుతో ఆరోగ్య మంత్రి సత్యకుమార్ చర్చ



**అనంతపురం, మే 21 ప్రభాతవార్త బ్యూరో** ఖరీఫ్ సాగు కోసం రైతులకు పంపిణీ చేసే వేరుశనగ విత్తన కాయలకు ప్రభుత్వం అందించే సబ్సిడీ విషయంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ బుధవారం చర్చించారు. వేరుశనగ, కంది, సబ్సిడీ, సరఫరాలో ఏర్పడే సమస్యలపై అచ్చెన్నాయుడును వ్యక్తిగతంగా కలిసి ఈ సమస్యను వివరించారు. ఈ సమావేశంలో మంత్రి సమస్యలపై సమగ్రంగా చర్చించగా, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు కొన్ని సమస్యలు పరిష్కారమయ్యాయని తెలియజేశారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న అంశాలపై అధికారులతో తక్షణమే చర్చించి తగిన నిర్ణయాలు తీసుకుంటామని సత్యకుమార్ హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సత్యకుమార్ శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్, డిఏఓతో కూడా మాట్లాడారు. కలెక్టర్‌కు, డిఏఓకు సంబంధిత అంశాలను వివరించి, సబ్సిడీ పంపిణీలో లోపం లేకుండా త్వరితగతిన రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేరుశనగ కాయల కోసం పంపిణీ కేంద్రాల వద్దకు వచ్చే రైతుల కోసం అన్ని సౌకర్యాలను కల్పించాలని, నాణ్యతలో రాజీ లేకుండా నాణ్యమైన విత్తన కాయలను పంపిణీ చేయాలన్నారు. పంపిణీలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు.

## ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి : మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్టణంలో అర్బన్ హెల్త్ కేంద్రానికి శంకుస్థాపన చేసి,శిలా ఫలాకాన్ని ఆవిష్కరించిన మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ, మే21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొలు రవీంద్ర పేర్కొన్నారు.బుధవారం ఉదయం నగరంలోని 38వ వార్డులో రూ.80 లక్షల వ్యయంతో నిర్మించనున్న పట్టణ ఆరోగ్య కేంద్రం భవనానికి రాష్ట్ర మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రధానంగా ప్రజల ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందన్నారు.ఈ ఆరోగ్య కేంద్రం నిర్మిస్తున్న ప్రదేశం 500 గజాల ప్రభుత్వ స్థలమని, గతంలో అన్యాక్రాంతం అయ్యే పరిస్థితి ఉన్నప్పుడు పెద్ద ఎత్తున అడ్డుకున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆరోగ్య కేంద్రం నిర్మాణం చేపట్టామని, ఈ కేంద్రం నిర్మాణం పూర్తయితే ఇక్కడ పరిసర ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికి ముఖ్యంగా డయాలసిస్ రోగులకు చాలా ఉపయోగపడుతుందన్నారు. ఆర్ మచిలీపట్నంలోని వైద్య కళాశాల అనుసంధానంగా ఆసుపత్రి నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నామన్నారు. వైద్య కళాశాలలో ఫిజికల్ ఫిట్నెస్ కేంద్రం ఏర్పాటుకు 12 కోట్ల రూపాయల వ్యయంతో టెండర్లు పిలిచామని త్వరలో పనులు మొదలవుతాయన్నారు. పేద ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఉందని బందరు పట్టణం ప్రముఖ ఆరోగ్య కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుండి 3 కోట్ల రూపాయలను ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు అందజేశామన్నారు.ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ఈ ఆరోగ్య కేంద్రం నిర్మాణం పూర్తయ్యాక పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, డిఎం హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ట, మునిసిపల్ డి.ఈ. కుబియా నాయక్, ఏఈ రాజేశ్వరరావు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ,జిల్లా కేంద్ర సహకార మార్కెటింగ్ కమిటీ చైర్మన్ బండి రామకృష్ణ. మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, బ స్థానిక ప్రముఖులుబుల్లయ్య , పీవీ గజేంద్రరావు, ఆనంద్ తదితర అధికారులు, అనధికారులు, వైద్య ఆరోగ్య మున్సిపల్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ బివి రమణకు గ్రీన్ జర్నలిస్టు అవార్డు

**తిరుపతి, మే 21ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం అడవిలో తిరుమల కొండల్లో ఎన్నో జీవవైవిధ్య ఫోటోలు తీసి,వ్యాసాలు రాసిన సీనియర్ జర్నలిస్ట్ బివి రమణకు గ్రీన్‌జర్నలిస్ట్ అవార్డుకు ఎంపికయ్యారు.

రాష్ట్ర జీవవైవిధ్య బోర్డు గ్రీన్‌జర్నలిస్ట్ అవార్డును ప్రకటించింది. ప్రకృతి పరిరక్షణ,ట్రెక్కింగ్, కళలు, గిరిజన సంస్కృతి తదితర రంగాల్లో చేసిన విశేష కృషిని గుర్తించి ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారు.

VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY
'e' Procurement Tender Notice
VMRDA Visakhapatnam invites the following tender on "e" Procurement Platform for 1 No. of work with a total ECV of Rs. 9.36 Lakhs with last dates varying from 03-06-2025 for further details is login www.apeprocurement.gov.in
For METROPOLITAN COMMISSIONER

22-5Pg6exHMNWJQE.qxd ok:22-5Pg6exHMNWJQE.qxd 1/1/02 9:18 AM Page 1



# నాటు సారా రహిత రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్

## రాష్ట్ర అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా



ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ అధికారుల సంఘం రూపొందించిన డైరీకమ్ హ్యాండ్బుక్‌ను ఆవిష్కరిస్తున్న అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ , మే 21, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాటుసారా నుండి పూర్తిగా విముక్తం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (ఎక్సైజ్, జిఏడిరాజకీయం) ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. నవోదయం 2.0 కార్యక్రమం అమలులో భాగంగా మంగళగిరిలోని ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (ఎక్సైజ్) ముఖేష్ కుమార్ మీనా రాష్ట్రంలోని అన్ని ఎక్సైజ్ అధికారులకు కీలక సూచనలు చేశారు. సెప్టెంబర్ 30 నాటికి రాష్ట్రం మొత్తాన్ని నాటు సారా రహితంగా మార్చాలని తుదిగడువు విధించారు. అధికారులు తక్షణ చర్యలకు దిగాలని ఆదేశించారు. కాకినాడ, తూర్పు గోదావరి, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో గత అనుభవాల ఆధారంగా ప్రత్యేక వ్యూహాలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. అలాగే, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ప్రవాహాన్ని నిరోధించేందుకు గతంలో తీసుకున్న చర్యలు ఫలప్రదంగా ఉన్నా, మరింత నిఘా అవసరమని అభిప్రాయపడ్డారు. రూ.99 మద్యం బ్రాండ్లు ప్రవేశపెట్టడం వల్ల కట్టడి పక్కాగా జరిగిందని ఆయన పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి, అనంతపురం, కర్నూలు, నంద్యాల, అన్నమయ్య జిల్లాల నుంచి వచ్చిన నివేదికలను సమీక్షించారు. మద్యం విక్రయాల్లో ఎంఆర్పీకి కట్టుబడి ఉండటం, నిర్ణీత సమయాల్లో మాత్రమే అమ్మకాలు జరగడం తప్పనిసరిగా పాటించాలన్నారు. జిల్లాల అధికారులు తమ కేంద్రాలలోనే ఉండి ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు వెంటనే స్పందించాలన్నారు. రాత్రిపూట సీనియర్ అధికారుల పహారా తప్పనిసరిగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఎక్సైజ్ డైరెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ అధికారులు ప్రజలతో సంబంధాలు మెరుగుపరచాలని, సమస్యలపై వెంటనే స్పందించేలా వ్యవస్థను సజావుగా నడిపించాలని సూచించారు. రాష్ట్రాన్ని అక్రమ మద్యం నుంచి పూర్తిగా విముక్తం చేయాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు సమన్వయంతో, కట్టుదిట్టమైన చర్యలతో ముందుకు సాగాలని పునరుద్ఘాటించారు.

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ రాష్ట్రవ్యాప్తంగా నమోదైన ఐడి లిక్కర్ కేసులు, ఎన్డీపీఎల్ కేసులు , పెండింగ్ అరెస్టులపై సమీక్ష నిర్వహించారు. తీవ్రమైన కేసులను అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్లు దర్యాప్తు చేయాలని, చార్జ్‌షీట్లు వేగంగా దాఖలు చేయాలని, అవసరమైతే పీడీ చట్టం ప్రయోగించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ మీనా రాష్ట్ర ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ అధికారుల సంఘం రూపొందించిన డైరీకమ్ హ్యాండ్బుక్‌ను ఆవిష్కరించారు.

# వైరింగ్ పటిష్టత ఆధారంగా విద్యుత్ ఉపకరణాలు వినియోగించాలి

## - రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్



**విజయవాడ,మే21,ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిలో అగ్నిప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటుందని ప్రజలు కూడా అగ్ని ప్రమాదాల నివారణలో భాగస్వామ్యం కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన. అగ్నిమాపక సేవల శాఖ డైరక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ డి.జి. మాదిరెడ్డి ప్రతాప్ మాట్లాడుతూ రాష్ట్రం లోని పెద్ద పెద్ద నగరాల్లోని ఓల్డ్ సిటీల్లో అనుకోని అగ్నిప్రమాదం సంభవిస్తే ప్రమాద స్థాయి ఎక్కువగా ఉంటుందని, రహదారులు ఇరుకుగా ఉండటం, షాపుల పై అంతస్థుల్లో నివాస గృహాలు ఉండటం ఇలా పలు కారణాలు ఉంటున్నాయన్నారు. ఉదాహరణకు ఇటీవల హైదరాబాద్ ఛార్మినార్ వద్ద జరిగిన అగ్ని ప్రమాదంలో మృతుల సంఖ్య అధికంగా ఉండటానికి కూడా ఇవే కారణాలుగా స్పష్టమవుతున్నాయన్నారు. మన రాష్ట్రంలోనూ విజయవాడ, విశాఖ, తిరుపతి తదితర పెద్ద పట్టణాల్లో సైతం ఈ ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. కావున ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే ప్రమాదాలను నివారించిన వారిమవుతామని వివరించారు. పాత భవనాల్లోని విద్యుత్ వైరింగ్ ఇప్పుడు మనం వాడుతున్న విద్యుత్ ఉపకరణాల లోడ్ ను తట్టుకునే విధంగా మార్పు చేసుకోవాలని కోరారు. దీంతో షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలను సగానికి పైగా తగ్గించవచ్చన్నారు. నూతన భవనాల్లో, పాత భవనాల్లో ఎఫ్ఆర్ఎల్ఎస్ వైర్ ను వాడటం వల్ల అధిక ప్రయోజనం ఉంటుందన్నారు. అలాగే ప్రతి గదికి మైక్రో సర్క్యూట్ బ్రేకర్స్ (ఎంసీబీ)లను ఏర్పాటు చేసుకోవాలని, ఏసీలను బిగించే సమయంలోనే వైర్ కెపాసిటీని ఒక సారి పరిశీలించాలని, అలాగే ప్రతి భవనానికి ఎర్తింగ్ చేయించుకోవాలని కోరారు. తక్కువ ఖర్చుతో వీటిని అమర్చుకుంటే నిశ్చింతగా ఉండచ్చని తెలిపారు. షార్ట్ సర్క్యూట్ లేదా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎక్కువగా పొగ కమ్ముకోవడంతో ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్నారని, కావున ప్రతి గృహంలో స్మోక్ మేనేజ్ మెంట్ లో భాగంగా స్మోక్ డిటెక్టర్లు, ఎగ్జాస్ట్ ఫ్యాన్ లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి గృహానికి బ్రీతింగ్ బాల్కాని ఏర్పాటు చేసుకుంటే అధిక ఫలితం ఉంటుందన్నారు. మన రాష్ట్రంలోని శ్రీకాకుళంలో ఓ షాపింగ్ మాల్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో అగ్నిమాపక సిబ్బంది లోపలకు వెళ్లడానికే ఆరుగంటల సమయం పట్టిందని, లోపల ఉన్న దుస్తులు కాలడంతో అధిక పొగ కమ్మేసిందని, దీంతో చాలా మంది ఊపిరాడక ఇబ్బంది పడ్డారన్నారు.

# యోగా సాధనతో మానసిక ప్రశాంతత

## - కృష్ణా జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ



యోగాంధ్ర కార్యక్రమంలో మాట్లాడుతున్న కృష్ణా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ

**విజయవాడ,మే21,ప్రభాతవార్తప్రతినిధి:** యోగా సాధనతో ప్రతి ఒక్కరు మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని కృష్ణా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు. యోగ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యులై ఆరోగ్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. రానున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో బుధవారం ఉదయం నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగాంధ్ర 2025 ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే జూన్ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ రోజు బుధవారం యోగాంధ్ర 2025 కార్యక్రమం ప్రారంభించామని, జూన్ 21వ తేదీ వరకు నెలరోజులపాటు జిల్లాలో యోగా పోటీలు తదితర పలు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. తొలుత జాతీయ, అంతర్జాతీయ యోగా పోటీలలో బంగారు పతకం సాధించిన శిరీష ఆధ్వర్యంలో నిర్ణీత ప్రోటో కాల్ ప్రకారం వజ్రాసనం, తాడాసనం, వృక్షాసనం, త్రికోణాసనం, ఉష్ట్రాసనం, శశాంకాసనం, మకరాసనం, భుజంగాసనం, సేతుబంధాసనం, ఉత్థాన పాదాసనం, పవనముక్తాసనం, అమృతాసనం వంటి ఆసనాలు, కపాల భాతి, నాడీ శోధన, శీతలి, భ్రామరి ప్రాణాయామాలు అందరిచేత చేయించారు. యోగా సాధన వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ముఖ్యంగా మనసుతో శరీరం అనుసంధానం కావడం వలన సంపూర్ణ ఆరోగ్యంతో ఆనందంగా ప్రశాంతమైన జీవనం సాగించవచ్చున్నారు. యోగ కార్యక్రమాలను ఆయుష్ శాఖ వివిధ యోగా సంఘాల సహకారంతో జిల్లా స్థాయిలోనే కాకుండా మండల, గ్రామస్థాయిలో కూడా నిర్వహిస్తామని, యోగ గురువులు వారి శిష్య బృందంతో జిల్లా వ్యాప్తంగా ప్రజలందరికీ యోగ పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. వేసవి సెలవులు అయ్యాక కళాశాలలు, పాఠశాలల్లో కూడా ఈ యోగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు

# ఉద్యోగులను తొలగించం, అపోహాలు వద్దు

## మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి



**విజయవాడ,మే21,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ, వార్డు సచివాలయాలను రేషనలైజేషన్‌లో మూడు కేటగిరీలుగా విభజన చేశామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఈ విషయంపై చాలామంది సిబ్బందిలో అపోహాలున్నాయని.. ఏ ఒక్క ఉద్యోగిని తొలగించమని స్పష్టంచేశారు. ఉద్యోగుల మధ్య పని విభజనపై కూడా ఇప్పటికే స్పష్టత ఇచ్చామని అన్నారు. రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తి అయ్యాకే.. అవసరాన్ని బట్టి ఉద్యోగుల బదిలీలు చేస్తామని స్పష్టం చేశారు. సాధారణ బదిలీల ప్రక్రియ మాదిరిగా వారి బదిలీలు ఉండవని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ కోసం జిల్లాలో మూడంచెల వ్యవస్థ తెస్తామని ప్రకటించారు. ఉద్యోగుల సీనియారిటీతో పదోన్నతికి ఒక ప్రత్యేక చానల్ తెచ్చామని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి గుర్తుచేశారు. ఒషనలైజేషన్ వల్ల పని భారం తగ్గుతుందని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి చెప్పారు. సచివాలయాల సంఖ్య పెరుగుతాయి...అంతే గాని తగ్గించమని స్పష్టం చేశారు. ఇవాళ(బుధవారం) వెలగపూడి సచివాలయంలో ఎస్సీ సబ్‌ప్లాన్ యాక్షన్ ప్లాన్‌పై మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి ఎస్సీ కుటుంబానికి ప్రభుత్వం నుంచి లబ్ధి జరుగుతుందని అన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను వందశాతం ఎస్సీలకే వినియోగించాలని సూచించారు. నోడల్ ఏజెన్సీ అనుమతి లేకుండా ఎలాంటి పనులు చేపట్టవద్దని ఆదేశించారు. ఎస్సీల విద్య, వైద్యం ఆరోగ్యం తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఎస్సీ యువతకు స్వయం ఉపాధి, ఎస్సీ కాలనీల్లో మౌలిక సదుపాయాల గురించి మాట్లాడారు. నోడల్ ఏజెన్సీ అనుమతి లేకుండా ఎలాంటి పనులు చేపట్టవద్దని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

## పేదలకు న్యాయం జరిగేలా ఫ్రీ హోల్డ్ భూములపై నిర్ణయం - మంత్రి అనగాని సత్యప్రసాద్

**విజయవాడ,మే21,ప్రభాతవార్తప్రతినిధి:** పేదలకు న్యాయం జరిగేలా ఫ్రీ హోల్డ్ భూములపై నిర్ణయం తీసుకుంటామని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేసారు, రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన భూపరిపాలనలో సంస్కరణలపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం వెలగపూడిలోని సచివాలయంలో జరిగిన భేటికి మంత్రులు పయ్యావుల కేశవ్, పి.నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, ఎన్ఎండి ఫరూక్, టిజె భరత్ హాజరయ్యారు. ఫ్రీ హోల్డ్ భూములు, 22 ఏ నుండి భూముల తొలగింపు, నాలా రద్దు, సాదాబైనామాలపై చర్చించిన మంత్రివర్గ ఉపసంఘం పేదలకు న్యాయం జరిగేలా ఫ్రీ హోల్డ్ భూములపై నిర్ణయం తీసుకుంటామన్న మంత్రి అనగాని సత్యప్రసాద్ ఫ్రీ హోల్డ్ భూములను 10 కేటగిరీలుగా విభజించగా 8 కేటగిరీలకు మంత్రివర్గ ఉపసంఘం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాదాపు 3 లక్షల ఎకరాల భూములు పూర్తిగా నిబంధలకు విరుద్దంగా...గత ప్రభుత్వం తన అనుయాయులకు ఫ్రీ హోల్డ్ చేసింది. ఈ భూములపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఎలాంటి చర్యలు తీసుకోవాలో సీఎం చంద్రబాబు నాయుడి గారితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. ఒక వేళ చట్టవిరుద్ధంగా పేదల భూములను ఫ్రీ హోల్డ్ చేసినప్పటికీ వాటిని తిరిగి లాక్కొవడం ఉండదు. అటువంటి పేదలకు మళ్లీ ఆ భూములను మళ్లీ అసైన్ చేస్తాం. మళ్లీ 20 ఏళ్ల తర్వాతనే ఆ భూములు ఫ్రీ హోల్డ్ చేయబడతాయి.



# దుర్గమ్మ ఆలయంలో మంత్రి అచ్చెన్నాయుడు

**ఇంద్రకీలాద్రి, మే 21, ప్రభాతవార్త** అమ్మలగన్నమ్మ బెజవాడ కనకదుర్గమ్మవారిని దర్శించుకునే భక్తులకందిస్తున్న సౌకర్యాలను బుధవారం ఇఒ వికె శీనానాయక్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెప్పుల స్టాండ్, లగేజ్ కౌంటర్లు, మొబైల్ కౌంటర్లను పరిశీలించారు. అక్కడ భక్తులతో ముచ్చటిస్తూ వారివద్ద అధిక ధరలు వసూలు చేస్తున్నారా అనే విషయాన్ని తెలుసుకున్నారు. ఎక్కడికక్కడ చెప్పులు గుట్టలు వుండడం గమనించి చెప్పులను దేవస్థానం కౌంటర్లలోనే వుంచాలని మైక్‌ద్వారా ప్రచారం చేయాలని ఆదేశించారు. ఘాట్‌రోడ్డులో దుకాణాలు పరిశీలించి ఎంఆర్పి ధరలకే విక్రయించాలని ఆదేశాలిచ్చారు. లేకుంటే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. భక్తులతో గౌరవంగా మెలగాలన్నారు. ప్రోటోకాల్ ఆఫీస్ వరకు వాహనాలు వస్తుండటంతో భక్తులకు ఇబ్బంది కాబట్టి జాగ్రతలు వహించాలని ప్రోటోకాల్ పర్యవేక్షకులు లక్ష్మణ ్‌కు ఆదేశాలిచ్చారు. ప్లాస్టిక్ వ్యర్థాలు ఇంద్రకీలాద్రికి భారంగా మారుతుండడంతో ప్లాస్టిక్ వాడకం నియంత్రించాలని ఆదేశించారు. తడి, పొడి చెత్త వేరు చేసే ప్రక్రియను పరిశీలించారు. దేవస్థానంలో ఉపయోగంలోలేని గదులు పరిశీలించి శుభ్రం చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన సామాన్య భక్తునివలే క్యూలైన్ ద్వారా దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఇఇ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు హనుమజ్జయంతి ప్రత్యేక పూజలు: అమ్మలగన్నమ్మ బెజవాడ కనకదుర్గమ్మవారి ఆలయంలో నేడు హనుమజ్జయంతి సందర్భంగా ప్రత్యేక పూజాదికాలు నిర్వహిస్తామని ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. మెట్లమార్గంలోని క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారికి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ ఆంజేయస్వామివారికి అభిషేకాదులు, నాగవల్లీ దళార్చన తదితర కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు పాల్గొన్నారన్నారు.

- దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి అచ్చంనాయుడు: దుర్గమ్మవారిని బుధవారం రాష్ట్ర మంత్రి అచ్చం నాయుడు బుధవారం దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి మెమంటో ప్రసాదం, శేషవస్త్రం ఇఒ వికె శీనానాయక్ అందించారు. వేదాశీర్వచనాలను పండితులు పలికారు.

- స్వర్ణగోపురంకు విరాళం: దుర్గమ్మవారి ఆలయంలో జరుగుతున్న స్వర్ణగోపురం పనులకు విజయవాడకు చెందిన ఎన్ గోపాలరావు దంపతులు రు.1లక్ష 116ల విరాళాన్ని బుధవారం ఆలయాధికారులకు అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



జడ్పి సిఇఒపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యేలు

## ప్రభుత్వం మారినా మాజీ సిఎం ఫోటో తొలగించరా?

### - జడ్పి సిఇఓపై ఎమ్మెల్యేల ఆగ్రహం

**అనంతపురం సిటీ, మే 21 ప్రభాతవార్త** రాష్ట్రంలో ప్రభుత్వం మారి ఏడాది గడుస్తున్నా జిల్లా పరిషత్‌లో మాజీ సీఎం జగన్‌మహన్‌రెడ్డి ఫోటో తొలగించరా అని జడ్పి సిఇఒ రామచంద్రారెడ్డిపై ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్‌లో జరిగిన సర్వ సభ్య సమావేశానికి ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, ఎంఎస్.రాజులు హాజరయ్యేందుకు వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్‌లోని జడ్పి చైర్మన్ ఛాంబర్‌లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటం ఉండటం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫోటోకు సముచిత స్థానం లేకపోవడాన్ని గమనించి సిఇఒను పిలిపించి తక్షణమే మాజీ సీఎం ఫోటో తొలగించాలని పట్టుబట్టారు. అదే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫోటోను సైతం సీటుకు ఎదురుగా కాకుండా వెనుకవైపు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీంతో అప్పటికప్పుడు మాజీ సీఎం వైఎస్.జగన్ చిత్రపటాన్ని తొలగించి సీఎం చంద్రబాబు చిత్రపటాన్ని చైర్మన్ వెనుకవైపు ఏర్పాటు చేయించడంతో సమస్య సర్దు మనిగింది.

## రాష్ట్రంలో భయపెట్టి అరాచక పాలన సాగిస్తున్నారు

### హంద్రీ నీవా లైనింగ్ విషయంలో పునరాలోచించాలి

### వైఎస్సార్సీఎంపి మిథున్ రెడ్డి ధ్వజం

**అనంతపురం, మే 21, (ప్రభాతవార్త బ్యూరో)** రాష్ట్రంలో భయపెట్టి పాలన సాగించాలని చూస్తున్నారని ఈ అరాచక పాలన ఎక్కువ రోజులు ఉండదని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఎంపీ మిథున్‌రెడ్డి అన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్లో ఉన్న ఒక హోటల్ లో ఉమ్మడి అనంతపురం జిల్లా లో పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గాల సమన్వయకర్తలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా కమిటీ నాయకులతో ఎంపీ మిథున్ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాబోయే కాలంలో ఉమ్మడి అనంతపూర్ జిల్లాలో పార్టీ తరఫున చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. సందర్భంగా విలేకరులతో ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డిలను పార్టీ తరఫున ఉమ్మడి అనంతపూర్ జిల్లా కి పార్టీ అధిష్టాన వర్గం పరిశీలకులను నియమించింది. ఈ సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఆర్డిటికీ ఎఫ్‌సిఆర్ ఏ నిలిపివేయడం వలన అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయని దీనిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాడుతున్నారు. ఇంటింటికీ రేషన్ సరఫరా వాహనాలు రద్దు చేయడం సరికాదన్నారు. జగన్ పాలనలో మద్యం కుంభకోణం జరగలేదని.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కట్టుకథలు అందుతుందన్నారు. ప్రశ్నించే వారిని అరెస్టులు చేస్తూ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శలు చేశారు. తమను తాత్కాలికంగా ఇబ్బంది పెట్టవచ్చు కానీ ఈ ప్రభుత్వంపై పోరాటం మాత్రం ఆపేది లేదని మిథున్ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ఆపడం దారుణం అన్నారు. హంద్రీనీవా లైనింగ్ పనులపై ప్రభుత్వం పునరాలోచన చేయాలి.

# ఉమ్మడి అనంతపురం జిల్లా వైఎస్సార్సీ సమన్వయకర్తలతో మిథున్ రెడ్డి భేటీ

## - పార్టీ పరిశీలకులుగా రమేష్ రెడ్డి, నరేష్ కుమార్ రెడ్డి

**అనంతపురం, మే 21 ప్రభాతవార్తబ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఒకవైపు కూటమి ప్రభుత్వ చర్యలను ఎండ కొడుతూ మరోవైపు వైసీపీ బలోపేతం కోసం నియోజకవర్గ సమన్వయ కర్తలతో వైసీపీ రాయలసీమ ఇంచార్జి, ఎంపీ మిథున్ రెడ్డి బుధవారం అనంతపురంలో సమావేశం నిర్వహించారు. స్థానిక సప్తగిరి సర్కిల్‌లోని ఒక ప్రైవేట్ హోటల్లో నిర్వహించే ఈ సమావేశానికి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అని నియోజకవర్గాల పార్టీ సమన్వయకర్తలు, జిల్లాలో పార్టీ తరఫున రాష్ట్రస్థాయి పదవులు పొందిన వారు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మీడియాను అనుమతించకుండా పార్టీ నేతలతో అంతర్గతంగా మిథున్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. రాయలసీమ జిల్లాల్లో హంద్రీ ఒక పథకం కింద ఎక్కువ సాగునీరు భవిష్యత్తులో తీసుకొని వచ్చేందుకు వీలు లేకుండా కాలువ లైనింగ్ పనులు ప్రస్తుతం చేయడాన్ని సమావేశంలో పలువురు తప్పు పట్టినట్టు తెలిసింది. ఇందులో భాగంగా హంద్రీనీవా విషయంలో రైతులను సమీకరించి రాబోయే కాలంలో ఆందోళన కార్యక్రమాలు చేయాలని, ఇందులో భాగంగా వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని కూడా జిల్లాకు రప్పించే విషయం చర్చకు వచ్చింది. అదేవిధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్డిటికీ విదేశీ నిధులు నిలుపుదల చేయడంపై వైసీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇందులో భాగంగా హంద్రీ నీవాపైన, ఆర్డిటి విషయంలో వైసీపీ తరఫున రాబోయే కాలంలో ఏం చేయాలన్నది త్వరలో యాక్షన్ ప్లాన్ ప్రకటించాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిసింది. ఇదే సమయంలో హిందూపురం పార్లమెంటుకు మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డిని, అనంతపురం పార్లమెంటుకు మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డిని వైసిపి పరిశీలకులుగా పార్టీ అధిష్టాన వర్గం నియమించిందని, వారితో సమన్వయం చేసుకొని పార్టీ కార్యక్రమాలు ముందు తీసుకెళ్లాలని నియోజకవర్గాల సమన్వయకర్తలకు ఎంపీ మిథున్ రెడ్డి దిశా దశను తెలియజేసినట్లు సమాచారం.

# జగ్గయ్యపేటలో పిడుగుపాటుతో పాక్షికంగా దెబ్బతిన్న జామియా మసీదు మినార్



**జగ్గయ్యపేట, మే 21, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో పిడుగుపాటుతో జామియా మసీదు మినార్ పాక్షికంగా దెబ్బతింది. బుధవారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో వర్షం కురిసిన సందర్భంలో జగ్గయ్యపేట పట్టణం పరిసర ప్రాంతాల్లో పిడుగుపాటు సంఘటనలు చోటుచేసుకున్నాయి. పట్టణంలోని జామియా మసీదు మినార్ చంద్రవంకపై భారీ శబ్దంతో పిడుగు పడింది. దీంతో ఆప్రాంత వాసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. మినార్ పైభాగంలో స్వల్పంగా బీటలువారాయి. కాగా జగ్గయ్యపేట మండలంలోని మల్కాపురం గ్రామంలో పిడుగు పాటుకు రెండు గొర్రెలు మృతిచెందాయి.

పెనుగంచిప్రోలుకు చెందిన జిడుగు రాణి (18)ని ఆమె భర్త జిడుగు వెంకటనారాయణ (22) హత్యచేసినట్లు సాక్షా ్యధారాలతో రుజువు కావటంతో నందిగామ జడ్జి జీవితఖైదు, జరిమాన విధించినట్లు స్థానిక సిఐ వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. 2016 ఏప్రిల్ 24న వీరికి వివాహం కాగా రెండు నెలల కాలంలోనే వెంకటనారాయణ తన భార్య రాణిని శారీరకంగా హింసిస్తూ, మానసికంగా వేధించేవాడని, మరొక స్త్రీతో ఫోన్‌లో మాట్లాడుతూ తనపట్ల దారుణంగా ప్రవర్తిస్తున్నాడని రాణి తన తండ్రికి తెలియజేయగా ఆయన సరిచేస్తానని అన్నట్లు నాటి ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే 2016 జూన్ 8వ తేదీన రాణి తన పిన్ని ఇంటి నుండి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగినట్లు ఆమె మామ శ్రీనివాసరావు ఫిర్యాదిదారుడైన ఆమె తండ్రి దేవరకొండ బ్రహ్మంకు తెలియజేశాడు. ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి చూసేసరికే రాణి మృతి చెందివుంది.

# యువ శాస్త్రవేత్తలను తయారు చేయడమే ఇస్రో లక్ష్యం

## ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్



**శ్రీహరికోట (తడ), మే 21 ప్రభాతవార్త** యువ శాస్త్రవేత్తలను తయారు చేయడమే యువికా కార్యక్రమం లక్ష్యమని ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ పేర్కొన్నారు. వర్చువల్‌గా ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీహరికోటతో పాటు మరో ఆరు కేంద్రాల్లో యువికా కార్యక్రమాలు జరుగుతున్నాయి. యువికా అంటే యువ విజ్ఞాన కార్యక్రమం. కొన్నేళ్లుగా ఈ కార్యక్రమాన్ని ఇస్రో రూపొందించింది. పలు ఇస్రో కేంద్రాలలో యువ శాస్త్రవేత్తలను మమేకం చేసి వారికి అంతరిక్ష పరిశోధన రంగంలో మెళకువలు నేర్పడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. యువికా 2025 కార్యక్రమం దేశంలోని ఏడు ఇస్రో ప్రధాన కేంద్రాల్లో నిర్వహిస్తున్నారు. ఈ నెల 19న ఈ కార్యక్రమం మొదలవగా, యువ శాస్త్రవేత్తలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు మాట్లాడారు. ఏడు కేంద్రాలకు సంబంధించి ఒక్కో కేంద్రంలో 50 మంది చొప్పున ఔత్సాహికులను ఎంపిక చేశారు. శ్రీహరికోటలో ప్రస్తుతం 49 మందితో ఈ కార్యక్రమం జరుగుతోంది. అంతరిక్ష పరిశోధనకు సంబంధించి వివిధ అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించడం, టెలిస్కోప్ ద్వారా నక్షత్రాలను వీక్షించడం, చిన్న రాకెట్లను తయారు చేయడం వంటి కార్యక్రమాలతో పాటు చిన్నప్పటి నుంచే యోగా అభ్యాసంపై ఉత్సాహం కల్పించడం కూడా యువికలో ఒక భాగంగా ఉంది.

# నిధి భవన్ అగ్ని ప్రమాద ఘటనలో ఎలాంటి దస్త్రాలు కాలిపోలేదు - మంత్రి పయ్యావుల కేశవ్

**విజయవాడ,మే21,ప్రభాతవార్తప్రతినిధి:** నిధి భవన్ అగ్ని ప్రమాద ఘటనలో ఎలాంటి దస్త్రాలు కాలిపోలేదని మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. గుంటూరు జిల్లాలోని మంగళగిరిలో అగ్ని ప్రమాదానికి గురైన నిధి భవన్ ని మంత్రి పరిశీలించారు. అగ్ని ప్రమాదం ఎలా జరిగిందనే విషయాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు. పే అండ్ అకౌంట్స్ సంచాలకులు పద్మజ కార్యాలయంలోని వ్యక్తిగత గదిలో ఉన్న ఫ్రిడ్జ్ లోని కంప్రెసర్ కాలిపోవడం వల్లే అగ్ని ప్రమాదం జరిగిందని అధికారులు మంత్రికి వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే ఉద్యోగులను క్షేమంగా కిందకి పంపించామని అధికారులు మంత్రికి తెలియజేశారు. నిధి భవన్ లో ఫైర్ సేఫ్టీ పరికరాలు పనిచేయకపోవడంతో దట్టమైన పొగ వ్యాపించిందని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. తన కార్యాలయంలో సమాచారం అంతా భద్రంగానే ఉందని పే అండ్ అకౌంట్స్ సంచాలకులు పద్మజా తెలిపారు. ఈ ఉదయం నిధిభవన్ లో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ భవనంలో ఖజానా, వర్క్ అకౌంట్స్, పే అండ్ అకౌంట్స్, స్టేట్ ఆడిట్, ఏపీసీఎఫ్ఎస్ ఎస్, ఎంపీజీఎల్ ఐ విభాగాలున్నాయి.

# ఆ 33 దేశాలకే అఖిలపక్ష బృందాలు ఎందుకు?



## మిత్రదేశాలతోపాటు భద్రతా మండలి సభ్యదేశాలు ఎంపిక

**న్యూఢిల్లీ, మే 21:** పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదంపై తాము జరుపుతున్న పోరు గురించి ప్రపంచ దేశాలకు వివరించేందుకు భారత్ దౌత్య యుద్ధం షురూచేసింది. ఇందుకోసం భారత ప్రభుత్వం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఈ అఖిలపక్ష బృందాల విదేశీ పర్యటన ఈనెల 19న ప్రారంభమై 24 (శనివారం) నాటికి అన్ని అఖిలపక్షబృందాలు భారత్‌నుంచి బయలు దేరి వెళ్తాయి. ఏడు అఖిలపక్ష బృందాలు 33 దేశాల్లో పర్యటించి ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ప్రోత్సహిస్తున్న తీరు గురించి వివరిస్తాయి. ఉగ్రవాద సంస్థలు, ఉగ్రవాదులకు పాక్ నిలయంగా మారిన అంశాన్ని తెలియజేస్తాయి. ఇంతకీ పాకిస్థాన్‌పై దౌత్య యుద్ధం కోసం 33 దేశాలనే భారత్ ఎందుకు ఎంపిక చేసిందనే చర్చ ఇపుడు తెరపైకి వచ్చింది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌పై దౌత్య యుద్ధం కోసం ఆ 33 దేశాల సహకారానికి భారత్ ఎందుకు ప్రాధాన్యత ఇస్తోందనే అంశంపై ఇప్పుడు అంతటా చర్చ జరుగుతోంది. అఖిలపక్ష బృందాల పర్యటన కోసం 33 దేశాల ఎంపిక వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటనేది తెలుసుకునేందుకు అందరూ ఆసక్తితోఉన్నారు. అసలు విషయం ఏమిటంటే ఈ 33దేశాల్లో 15 దేశాలు ప్రస్తుతం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత, తాత్కాలిక సభ్యదేశాలుగా వ్యవహరిస్తున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో శాంతిభద్రతలు, ఉగ్రవాదం, ఆర్థిక ఆంక్షలు వంటి వ్యవహారాల్లో కీలక నిర్ణయాలను ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీసుకుంటుంది. ఐక్యరాజ్యసమితి నిర్ణయాలు, తీర్మానాలలో భద్రతా మండలిలోని దేశాలే కీలక పాత్ర పోషిస్తాయి. అందుకే ఆయా దేశాలకు తన వైఖరిని తెలియజేయడానికి భారత్ ప్రాధాన్యం ఇచ్చింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ఐదు దేశాలకు శాశ్వత సభ్యత్వం ఉంది. మిగతా 10 దేశాల తాత్కాలిక సభ్యత్వం రెండేళ్లకోసారి రొటేషన్ అవుతుంటుంది. భద్రతా మండలిలోని తాత్కాలిక సభ్య దేశాలకూ తాత్కాలిక అధ్యక్ష హోదాలభిస్తుంది. ప్రస్తుతం భద్రతా మండలి తాత్కాలిక సభ్యదేశంగా పాకిస్థాన్ ఉంది. మరో 17 నెలల పాటు పాక్‌కు ఆ హోదా ఉంటుంది. అప్పటివరకు భారత్‌పై పాకిస్థాన్ విష ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగించే అవకాశం ఉంది. దీన్ని తిప్పికొట్టేందుకే భద్రతా మండలిలోని అన్ని ఇతర దేశాలకు అఖిలపక్ష బృందాలను భారత్ పంపుతోంది. త్వరలోనే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో తాత్కాలిక సభ్యత్వం పొందనున్న మరో ఐదు దేశాలకు కూడా భారతదేశ ఆల్ పార్టీ టీమ్‌లు వెళ్లనున్నాయి. ఈ పర్యటనలో భాగంగా ఆయా దేశాల ప్రధానులు, విదేశాంగ మంత్రులు, ఎంపీలు, ప్రతిపక్ష నాయకులు, మేధావులు, జర్నలిస్టులు, ప్రవాస భారతీయులు, ప్రముఖ రాజకీయ నాయకులను అఖిలపక్ష బృందాలు కలుస్తాయి. భారత్‌తో బలమైన వాణిజ్య, స్నేహ సంబంధాలుకలిగిన దేశాలనుకూడా అఖిలపక్ష బృందాల పర్యటన కోసం ఎంపిక చేశారు. ఈ జాబితాలో సౌదీ అరేబియా, జర్మనీ,యూరోపియన్ యూనియన్, ఇటలీ, మలేషియా, దక్షిణ కొరియా, జపాన్, సింగపూర్, యూఏఈ, బ్రెజిల్, ఈజిప్ట్, ఖతర్, దక్షిణాఫ్రికా వంటి దేశాలు ఉన్నాయి. పనామా, గయానా, కొలంబియా, లాత్వియా, స్లొవేనియా లాంటి చిన్న దేశాలలోనూ భారత ఆల్ పార్టీ టీమ్‌లు పర్యటిస్తాయి. ఎందుకంటే ఆయా దేశాలతో భారత్‌కు మంచి దౌత్య సంబంధాలు ఉన్నాయి.



# కన్నడ రచయిత్రి భానుముస్తాక్‌కు 'బుకర్' ప్రైజ్

## 'హార్ట్ ల్యాంప్' కథా సంకలనానికి పురస్కారం

**లండన్, మే 21:** ప్రతిష్ఠాత్మక బుకర్ ప్రైజ్ 2025ను కన్నడ రచయిత్రి బాను ముస్తాక్ గెలుచుకున్నారు. హార్ట్ ల్యాంప్ అనే చిన్న కథల సంకలనానికి గాను ఈ అవార్డ్‌ను అందుకున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక బహుమతి అందుకున్న తొలి కన్నడ రచయిత్రిగా బాను రికార్డ్ సాధించారు. దీపా భస్తి రాసిన 'హసీనా అండ్ అదర్ స్టోరీస్' అనే పుస్తకాన్ని బాను ముస్తాక్ అనువాదం చేశారు. లండన్‌లోని టేట్ మోడరన్‌లో జరిగిన జరిగిన ఓ కార్యక్రమంలో దీప్తి భస్తితో కలిసి బాను ముస్తాక్ ఈ అవార్డును అందుకున్నారు. దీనికింద 50వేల పౌండ్ల నగదును బహుమతి లభించగా, దీప్తితోకలిసి బాను ముస్తాక్ ఈ మొత్తాన్ని పంచుకోనున్నారు. గీతాంజలి శ్రీ, అనువాదకురాలు డైసీ రాక్‌వెల్ 2022లో టూంబ్ ఆఫ్‌సాండ్‌కు అవార్డు గెలుచుకున్నారు. ఆ తర్వాత అంటే మూడు సంవత్సరాల్లో బుకర్ ప్రైజ్ గెలిచిన రెండవ భారతీయ పుస్తకం ఇది.దీప్తి భస్తి, బాను ముస్తాక్ 'హార్ట్ ల్యాంప్' అనేది 12 చిన్న కథల పుస్తకం. ఈ కథల్ని ఆమె 30 ఏళ్లలో రాశారు. పితృస్వామ్య సమాజంలో మహిళల రోజువారీ జీవితాల్ని గురించి వివరించారు. ఇందులో ఉన్న కథలు ఏదీ కూడా చిన్నది కాదని ముస్తాక్ అన్నారు. ఇది మానవ అనుభవాల వస్త్రంలో ప్రతి దారం ప్రత్యేక బరువును కలిగి ఉంటుందని అన్నారు. తన అందమైన భాషకు ఇది గొప్ప విజయమని దీప్తి భస్తి అన్నారు. ఇక ఆంగ్ల పాఠకులకు ఇది నిజంగా కొత్త అనుభవం అని బుకర్ ప్రైజ్ 2025 జ్యూరీ ఛైర్‌మాక్స్ పోర్టర్ అభివర్ణించారు. వివిధ రకాల భాషల్లో కొత్త భావనలను సృష్టించే ఒక గొప్ప అనువాదమని తెలిపారు. కర్ణాటకకు చెందిన బాను ముస్కాక్ రచయిత్రి, కార్యకర్త, న్యాయవాది. ముస్లిం కుటుంబంలో జన్మించిన బాను పాఠశాల విద్యను అభ్యసిస్తోన్న సమయంలోనే తొలిసారి ఒక షార్ట్‌స్టోరీ రాశారు. అయితే, 26 ఏళ్ల వయసులో తన కథ పత్రికలో ప్రచురితమైంది. తనతండ్రి ప్రోత్సాహంతో చదువులో రాణించారు.

ఉర్దూలోనే విద్యభసించిన బాను, కన్నడ భాషపై పట్టు సాధించారు. ఆ తర్వాత ఆమె రిపోర్టర్‌గా, లాయర్‌గా వృత్తి జీవి తాన్ని కొనసాగించారు. బాను ఒక రచయితగానే కాకుండా మహిళల హక్కుల కోసం గళమెత్తారు. మహిళలు ప్రశ్నించకుండా మతం, సమాజం వారిని ఎలాంటి కట్టుబాట్లలో ఉంచుతాయో తన కథల రూపంలో వ్యక్త పరిచారు. హార్ట్‌ల్యాంప్‌తో పాటు ఆరు చిన్న కథల సంకలనాలు, ఒక నవల, మరికొన్ని రచనలు చేశారు. ఆ సాహితీ సేవలకు గుర్తుగా బాను ముస్తాక్ కర్ణాటక సాహిత్య అకాడమీ, దాన చింతామణి అతిమబ్బె అవార్డులు అందుకున్నారు.

# బెంగళూరు ఎస్‌బిఐలో భాషా వివాదం

## స్థానిక భాషను తిరస్కరించిన బ్యాంకు మేనేజర్ బదలీ!

**బెంగళూరు, మే 21:** బెంగళూరులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కన్నడ భాషపై జరిగిన వివాదంపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. బ్యాంకు మేనేజర్ పౌరులతో నిర్లక్ష్యంగా ప్రవర్తించిన తీరు సరైనది కాదని విమర్శించారు. స్థానిక భాషను బ్యాంకు ఉద్యోగులందరూ గౌరవించాలని, కస్టమర్లను గౌరవిస్తూస్థానికభాషలోనే మాట్లాడాలని సూచించారు. సూర్యనగరలో కన్నడ మాట్లాడటానికి నిరాకరించిన ఎస్‌బిఐ మేనేజర్ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో ఎస్‌బిఐ ఆ మేనేజర్‌ను బదలీ చేసిందని ఇంతటితో ఈ సమస్య సద్దుమణిగినట్లుగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి ఘటనల పునరావృతం కాకుండా చర్యలుతీసుకోవాలని అధికారులకు సూచించారు. దేశంలోని అన్ని బ్యాంకుల సిబ్బందికి ఆయా ప్రాంతాల సంస్కృతి, భాష వంటి విషయాల్లో శిక్షణ ఇవ్వాలని కేంద్ర ఆర్థిక సేవల విభాగాన్ని కోరారు. భాషా వివాదం కొనసాగుతున్న వేళ ఇటువంటి వ్యాఖ్యల వల్ల ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# స్కూలు బస్సుపై ఉగ్రదాడి



## నలుగురు మృతి, 38 మందికి గాయాలు

**క్వెట్టా(పాక్),మే 21:** భారత్‌తో కయ్యానికి కాలుదువ్వుతున్న దాయాది దేశం పాకిస్థాన్‌లో తాజాగా ఆత్మాహుతి దాడి జరిగింది. ఉగ్రవాదులు మరోసారి అమాయక ప్రజలపై దాడులకు పాల్పడ్డారు. ఈ బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో ఒక స్కూల్ బస్సును లక్ష్యంగాచేసుకుని బాంబుదాడి చేశారు. ఈ ఘటనలో నలుగురు పిల్లలు అక్కడికక్కడే మరణించగా, మరో 38 మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న స్థానికఅధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ పేలుడును అక్కడి హోంమంత్రి మొహ్సిన్ నఖ్వీ తీవ్రంగా ఖండించారు. మరోవైపు అధికారులు ఈ దాడి ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు. స్కూల్ బస్సు పిల్లలను తీసుకెళ్తున్నప్పుడు ఈ దాడి జరిగింది. పేలుడు జరిగిన వెంటనే సహాయ, రక్షణ చర్యలు ప్రారంభమయ్యాయి. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. తీవ్రంగా గాయపడిన పిల్లలను క్వెట్టా, కరాచీలోని పెద్ద ఆసుపత్రులకు తరలించారు. పాకిస్థాన్ హోం మంత్రి మొహ్సిన్ నఖ్వీ ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ పిల్లలను లక్ష్యంగా చేసుకునే ఉగ్రవాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమన్నారు. దేశంలో భయాన్ని, అస్థిరతను వ్యాప్తి చేయడమే వారిదాడి ఉద్దేశమని, అయితే ప్రభుత్వం, భద్రతా దళాలు వీటిని విజయవంతం చేయనివ్వవని వెల్లడించారు. బలూచిస్థాన్ చాలా కాలంగా పాకిస్థాన్‌కు అత్యంత సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతంగా ఉంది. ఇక్కడి వేర్పాటువాద శక్తులు పాకిస్తాన్ నుంచి విడిపోయి స్వతంత్ర దేశాన్ని కోరుతున్నాయి.

ఈ క్రమంలో అనేకసార్లు పాకిస్థాన్ సైన్యాన్ని, పలువురుని లక్ష్యంగాచేసుకుని దాడులుచేస్తున్నాయి. ఇటీవలేఈ ప్రాంతంలో ఉగ్రవాద ఘటనల సంఖ్య భారీగా పెరగడం విశేషం. ఈ క్రమంలోనే బలూచిస్థాన్‌లో జరిగిన ఈ ఆత్మాహుతి దాడి పాకిస్థాన్ అంతర్గత భద్రతపై మరోసారి ప్రశ్నలను లేవనెత్తింది. భారత ఉపఖండానికి పశ్చిమదిక్కుగా ఉండే బలూచిస్థాన్ ప్రాంతం ప్రకృతి సౌందర్యం, ఖనిజ సంపదలతో ఉంది. ఈ నేలపై ఇప్పుడు పేలుళ్ల శబ్దం వినిపిస్తోంది. గత కొద్ది సంవత్సరాలుగా ఈ ప్రాంతం బలూచ్ వేర్పాటువాదుల కదలికలతో దద్దరిల్లిపోతోంది. ముఖ్యంగా బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బిఎల్‌ఎ) పేరుతో విప్లవకారులు పదే పదే పేలుళ్లు, కాల్పుల ద్వారా ప్రభుత్వాన్ని గడగడలాడిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం కిల్లా అబ్దుల్లా నగరంలోని మార్కెట్ వద్ద కార్ బాంబ్ పేలుడులో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ఇది ఒక్కటే కాదు, మార్చిలో జరిగిన ఘోర ఘటనలో, ఓ రైలు పై దాడి చేసి 33 మందిని, ప్రధానంగా సైనికులను బిఎల్‌ఎ హతమార్చింది.

# పాకిస్థాన్‌లో భారీగా ట్రెండింగ్ అవుతున్న రాహుల్ గాంధీ

## ఆయన విడియోలు, పోస్టులను పాక్ మీడియాలో విస్తృత ప్రచారం



**న్యూఢిల్లీ, మే 21:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు పాకిస్థాన్‌లో పెద్ద చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ గురించి ఆయన లేవనెత్తిన ప్రశ్నలను పాకిస్థాన్ మీడియా తమకు అనుకూలంగా మలచుకుంటూ భారీగా ప్రచారం చేసుకుంటున్నది. ఈ పరిణామం భారత రాజకీయ వర్గాల్లోనూ, మాజీ సైనికాధికారుల్లోనూ తీవ్ర చర్చకు దారితీసింది. గతంలో జరిగిన ఆపరేషన్ సిందూర్‌ను ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీ సోమవారం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. ఈ ఆపరేషన్ గురించి పాకిస్థాన్ ఆర్మీకి ముందే సమాచారం అందించారని ఆరోపిస్తూ, విదేశాంగమంత్రి ఎస్. జైశంకర్ గతంలో మాట్లాడిన ఓ వీడియోను కూడా ఆయన పంచుకున్నారు. అంతేకాకుండా, ఈ ఆపరేషన్‌లో భారత్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిందో చెప్పాలని డిమాండ్ చేశారు. సైనిక చర్యకు సంబంధించిన సమాచారాన్ని ముందుగానే పాకిస్థాన్‌కి తెలియ జేయడం నేరమని కూడా ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చేసిన ఈ వ్యాఖ్యలను పాకిస్థాన్ మీడియా అందిపుచ్చుకుంది. ఆపరేషన్ సిందూర్ విఫలమైందని, ఈ ఆపరేషన్‌లో పాకిస్థాన్ భారత్‌ను ఓడించిందని ఇప్పటికే విస్తృతంగా ప్రచారం చేసుకుంటోంది. భారత దాడుల్లో తమ వైమానిక స్థావరాలు దెబ్బతిన్నప్పటికీ, వైమానిక రక్షణ వ్యవస్థలు దెబ్బతిన్నప్పటికీ, పాకిస్థాన్ మాత్రం తమ ఓటమిని అంగీకరించడం లేదు. పైగా, భారత్‌కు చెందిన ఐదు యుద్ధ విమానాలను, ముఖ్యంగా రాఫెల్ జెట్‌ను కూల్చివేశామని గొప్పలు చెప్పుకుంటోంది. ఇప్పుడు రాహుల్ గాంధీ కూడా భారత్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిందని ప్రశ్నించడంతో, పాకిస్థాన్‌కు ఇది మరింత ఊతమిచ్చినట్లయింది. రాహుల్ ప్రశ్నలు తమ వాదనలకు బలం చేకూర్చేలా ఉన్నాయని భావిస్తూ, పాక్ మీడియా ప్రత్యేక చర్చా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తోంది. అయితే, రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. ఇవి నిరాధారమైన ఆరోపణ లని కొట్టిపారేసింది. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా ఉగ్రవాద స్థావ రాలను విజయవంతంగా ధ్వంసం చేసిన తర్వాత, పాకిస్థాన్ ఆర్మీ ప్రతిదాడికి దిగిన సందర్భంలోనే విదేశాంగ మంత్రి జైశంకర్ ఆ వ్యాఖ్యలు చేశారని విదేశాంగ శాఖ స్పష్టత ఇచ్చింది. ఆపరేషన్ మొదలైన తర్వాత, మేము కేవలం ఉగ్రవాద స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నామని పాక్ ఆర్మీకి తెలియజేశాము. ఈ విషయంలో వారు జోక్యం చేసుకోవద్దని సూచించాము. కానీ, పాక్ ఆర్మీ మా సూచనను పాటించలేదని జైశంకర్ చెప్పినట్లు విదేశాంగ శాఖ వివరించింది. మరోవైపు, పలువురు మాజీ సైనికాధికారులు కూడా రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తప్పుబడుతున్నారు. ఒకవేళ దాడుల గురించి పాకిస్థాన్‌కు ముందే తెలిసి ఉంటే, మురిడ్కే, బహవల్పూర్ వంటి ప్రాంతా ల్లోని ఉగ్రవాద శిబిరాల్లో ఉగ్రవాదులను ఎందుకు ఉంచుతారని వారు ప్రశ్నిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్‌లో వంద మందికి పైగా ఉగ్రవాదులు హతమైన విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. గతంలో అబోటాబాద్‌లో ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన తర్వాత అమెరికా సైతం పాకిస్థాన్‌కు సమాచారం అందించిందని, అలాగే 2019 బాలాకోట్ దాడుల అనంతరం కూడా భారత డిజిఎంఓ ఆపరేషన్ వివరాలను పాకిస్థాన్‌కు తెలియజేశారని, ఇది ఒక సాధారణ సైనిక ప్రక్రియ అని వారన్నారు. సున్నితమైన విషయా లపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వారు సూచిస్తున్నారు.

# బిజెపి అమిత్ మాలవీయ, రిపబ్లిక్ టివి చీఫ్‌లపై కేసునమోదు



**న్యూఢిల్లీ,మే 21:** తప్పుడు సమాచారం వ్యాప్తిచేస్తున్నారన్న అభియోగాలపై బిజెపి ఐటిసెల్ చీఫ్ అమిత్ మాలవియ, రిపబ్లిక్ టివి ఎడిటర్ ఇన్ చీఫ్ అర్నబ్ గోస్వామిలపై అభియోగాలునమోదుచేసారు. హైగ్రౌండ్స్ పోలీస్ స్టేషన్‌లో ఇందుకు సంబంధించి యువజన కాంగ్రెస్ లీగల్‌సెల్ చీఫ్ శ్రీకాంత్ స్వరూప్ బిఎన్ ఫిర్యాదుచేయడంతో కేసులు నమోదు చేసారు. విద్వే షాలను రెచ్చగొట్టే లక్ష్యంతో వ్యాఖ్యలుచేయడం, శాంతియువత వాతావరణం భగ్నం కలిగించే విధంగా కొందరిని అవమానించడం వంటి సెక్షన్లను నమోదుచేసారు. మాలవీయ, గోస్వామిలు ఒకనేరపూరిత ప్రచారం ప్రారంభించారని,టర్కీలోని ఇస్తాంబుల్ కాంగ్రెస్ కేంద్రం భారత జాతీయ కాంగ్రెస్‌కు అంతర్జాతీయ కార్యాలయం అని వ్యాఖ్యలు చేసారని ఆరోపించారు. ఇలాంటి విషప్రచారం విద్వేషాలను మరింత రెచ్చగొట్టేవిధంగా ఉందని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. భారత ప్రజాస్వామిక పునాదులపై అనూహ్య దాడి జరుగుతున్నదని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, కేంద్ర సమాచార ప్రసారాల మంత్రిత్వశాఖ, సిబిఐలు వెంటనే దర్యాప్తును చేపట్టి అందకు కారకులైనవారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

# రన్యారావు కేసులో కీలక పరిణామం..

## సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌పై ఇడి దాడులు!

**బెంగళూరు, మే 21:** బంగారం అక్రమ రవాణా కేసులో అరెస్టయిన కన్నడనటి రన్యారావుకు న్యాయ స్థానం ప్రత్యేక షరతులతో బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బంగారం అక్రమరవాణా కేసుకు సంబంధించి కర్ణాటక హోంమంత్రి జి.పరమేశ్వరతో సంబంధం ఉన్న శ్రీ సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌పై బుధవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు చేసింది. ఈ కళాశాలకు ఆయన ఛైర్మన్‌గాఉన్నారు. ఈ కేసులో రన్యారావుకు, కళాశాలకు మధ్య ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు గుర్తించామని ఇందులో భాగంగానే కళాశాలకు చెందిన ఆర్థిక రికార్డులను పరిశీలిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు.

# అఫ్ఘానిస్థాన్ వరకు చైనా-పాకిస్థాన్ ఆర్థిక కారిడార్!



## బీజింగ్‌లో మూడుదేశాల విదేశాంగ మంత్రుల భేటీ

**బీజింగ్, మే 21:** భారత్ పొరుగు దేశాలైన చైనా, పాకిస్థాన్ కీలక నిర్ణయం తీసుకున్నాయి. చైనా పాకిస్థాన్ ఆర్థిక నడవా (సిపెక్) ప్రాజెక్టును అఫ్గానిస్థాన్ వరకు విస్తరించడానికి అంగీకరించాయి. బీజింగ్‌లో జరిగిన మూడు దేశాల త్రైపాక్షిక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఇస్లామాబాద్‌లోని పాక్ విదేశాంగ కార్యాలయం ఓ ప్రకటనను విడుదల చేసింది. పాకిస్థాన్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీ, అఫ్గానిస్థాన్ తాత్కాలిక విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ బీజింగ్‌లో అనధికారిక త్రైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో చైనాపాకిస్థాన్ ఆర్థిక కారిడార్‌ను అఫ్గానిస్థాన్ వరకు విస్తరించాలని నిర్ణయించారు. అలాగే మూడు దేశాల అగ్ర నాయకులు త్రైపాక్షిక సహకారాన్ని మరింతగా పెంచుకోవడానికి అంగీకరించారు. పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్రవాద స్థావరాలే టార్గెట్‌గా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టిన తర్వాత పాక్ విదేశాంగమంత్రి ఇషాక్ దార్ తొలి చైనా పర్యటన ఇదే కావడం గమనార్హం. మూడు రోజుల పర్యటన నిమిత్తం ఆయన చైనా వెళ్లారు. ఈ క్రమంలో బీజింగ్‌లో జరిగిన త్రైపాక్షిక సమావేశంలో పాల్గొన్నారు. పాకిస్థాన్, చైనా, అఫ్గానిస్థాన్ ప్రాంతీయ శాంతి, స్థిరత్వం, అభివృద్ధి కోసం కలిసి నడుస్తాయని దార్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ముగ్గురు నాయకులు కలిసి ఉన్న ఫొటోను షేర్‌చేశారు. ముగ్గురు విదేశాంగ మంత్రులు ప్రాంతీయ భద్రత, ఆర్థిక అనుసంధానాన్ని ప్రోత్సహించడానికి త్రైపాక్షిక సమావేశాన్ని కీలకమైన వేదికగా అభివర్ణించారు. ఈ మూడు దేశాల విదేశాంగ మంత్రులతో మరో సమావేశాన్ని కాబుల్‌లో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. దౌత్య సంబంధాలు కొనసాగించడం, కమ్యూనికేషన్లను బలోపేతం చేసుకోవడం, వాణిజ్యం, మౌలిక సదుపాయాలు, అభివృద్ధి వంటివే కీలకమైనవి. వీటి గురించే చర్చించాం. బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ సహకారాన్ని మరింతగా పెంచడానికి చైనాపాకిస్తాన్ ఆర్థిక కారిడార్‌ని అఫ్గానిస్థాన్ వరకు విస్తరించడానికి అంగీకరించారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి, ఈ ప్రాంతంలో స్థిరత్వం, అభివృద్ధిని పెంపొందించడానికి ఉమ్మడిగా కృషి చేస్తామని ముగ్గురు నాయకులు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. కాగా, 60 బిలియన్ డాలర్లతో చేపట్టినసీపెక్‌ను భారత్ తీవ్రంగా వ్యతిరేస్తూ వస్తోంది. ఈ ప్రాజెక్టులో పాక్ ఆక్రమిత కశ్మీర్ భూభాగం కూడా ఉండటం అందుకు ప్రధాన కారణంగా చెప్పొచ్చు.

## వక్ఫ్ అనేది దాతృత్వం మాత్రమే..

# ఇస్లాంలో భాగం కానేకాదు

## సుప్రీంలో కేంద్రం వాదనలు

**న్యూఢిల్లీ, మే 21:** వక్ఫ్ అనేది దాతృత్వం తప్ప మరొకటి కాదని, అది ఇస్లాంలో ముఖ్యమైన భాగం కాదని కేంద్ర ప్రభుత్వం బుధవారం సుప్రీంకోర్టుకు తెలిపింది. వక్ఫ్ బోర్డులు లౌకిక విధులను మాత్రమే నిర్వహిస్తాయని చెప్పింది. వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం విచారణ చేపట్టగా, కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. వక్ఫ్ అనేది ఇస్లామిక్ భావన. కానీ అది ఇస్లాంలో ముఖ్యమైన భాగం కాదు. వక్ఫ్ అనేది దాతృత్వం తప్ప మరొకటి కాదు. దానధర్మాలు ప్రతి మతంలో భాగం. హిందువులకు దాన ధర్మాలు అనే వ్యవస్థ ఉంది. సిక్కులు కూడా దానిని కలిగి ఉన్నారు. ప్రభుత్వ భూమిపై ఎవరికీ హక్కు లేదు. ప్రభుత్వానికి చెందిన ఆస్తిని వక్ఫ్‌గా ప్రకటిస్తే ప్రభుత్వం ఆ ఆస్తిని కాపాడుకోగలదని సుప్రీంకోర్టు తీర్పు చెబుతోందని తుషార్ మెహతా వ్యాఖ్యానించారు. ఉపశమన ఉత్తర్వులకు సంబంధించి ముందుగా నిర్ణయించిన మూడు అంశాలకే పరిమితమై విచారణ జరగాలని మరోసారి సుప్రీంను మెహతా కోరారు. బ్రిటిష్, వరుస భారత ప్రభుత్వాలు పరిష్కరించలేని సమస్యలను తాజా వక్ఫ్ చట్ట సవరణలు పరిష్కరించాయని తెలిపారు.

# ఉగ్రవాదులే మనకు ఆధారాలిచ్చారు!

## అందుకే ఆపరేషన్ సిందూర్ విజయవంతం

### గోవాలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్

**పనాజి, మే 21:** ఆపరేషన్ సింధూర్‌కు ఉగ్రవాదులే స్వయంగా ఆధారాలిచ్చారని, అందువల్లనే స్పష్టమైన లక్ష్యంతో ఉగ్రవాద శిబిరాలను ధ్వంసంచేసి ప్రపంచానికి ఆపరేషన్ సింధూర్ సామర్థ్యం చాటిచెప్పిందని భారత ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌ఖడ్ అన్నారు. శిబిరాలు ధ్వంసం చేసిన తర్వాత ఉగ్రవాద మృతుల శవపేటికలకు పాకిస్తానీ మిలిటరీ అధికారులు, రాజకీయ నాయకులు రక్షణగా వెళ్లడమే ఇందుకు నిదర్శనమన్నారు. దక్షిణ గోవాలోని వాస్కోలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో మాట్లాడిన ధన్‌ఖడ్ జైషే ముహ్మద్, లష్కరే తాయిబాలకు ఆపరేషన్ సింధూర్ సరైన గుణపాఠం చెప్పిందని, అంతేకాకుండా ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా తుదముట్టిస్తామని ప్రపంచానికి సందేశం పంపించిందని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీజీ ఇచ్చిన సందేశానికి అనుగుణంగానే ఉగ్రవాదం ఎంతోకాలం శిక్షార్హం కాకుండా కొనసాగలేదని రుజువుచేసారని ఉపరాష్ట్రపతి అన్నారు. ఉగ్రవాదులను శిక్షించడం అనివార్యమన్నారు. అంతర్జాతీయ సరిహద్దుకు అత్యంత దూరంగా ఉన్న ఈ ఉగ్రశిబిరాలను సాహసోతపేతంగా ధ్వంసంచేయగలిగామని, అదేపహల్గాంవ్ మృతులకు అసలైన నివాళిఅని అన్నారు. ఈ సాహసోపేతమైన చర్యలు తర్వాత ఏ ఒక్కరు కూడా ఆధారాలు అడగలేదని, ఇపుడు ఉగ్రవాదులే ప్రపంచానికి ఆధారాలు చూపించినట్లయిందన్నారు. ఎందుకంటే పాకిస్తాన్‌లో ఉగ్రవాదుల శవపేటికలకు అక్కడి రాజకీయ నాయకులు, మిలిటరీ అధికారులే రక్షణగా పెరేడ్ చేసారని గుర్తుచేసారు. భారత్‌ప్రపంచంలోనే ఒక శక్తివంతమైన ఆర్థికవ్యవస్థగా మారుతున్నదని మారిటైమ్ పవర్‌హౌస్‌గా నడుస్తున్నదన్నారు. గోవా గవర్నర్ పిఎస్ శ్రీధరన్ పిళ్లై, ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, శ్రీపాద్ నాయక్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆమె హత్యచేయలేదు.. డ్రగ్స్ స్మగ్లర్‌కూడా కాదు!

## మాజీ ఐఎఎస్ పూజా ఖేద్కర్‌కు బెయిల్ మంజూరుచేసిన సుప్రీం



**న్యూఢిల్లీ, మే 21:** ఆమె ఏమీ హత్యలుచేయలేదు కదా, దేశద్రోహం నేరాలకు పాల్పడిందా లేదు కదా అంటూ సుప్రీంకోర్టు దర్యాప్తు అధికారులకు చురకలువేసి మాజీ ఐఎఎస్ ప్రొబేషనరీ అధికారి పూజా ఖేద్కర్‌కు బెయిల్ మంజూరుచేసింది. ఒబిసి కుల ధృవీకరణను తప్పుడు మార్గంలో దాఖలుచేసి ప్రయోజనాలు పొందిందని, సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ఒబిసిద్వారా అనుచిత లబ్ధిని పొందారని ఆమెపై అభియోగాలు నమోదయ్యాయి. జస్టిస్ బివినాగరత్న, సతీష్ చంద్రశర్మలు బెయిల్ మంజూరు చేస్తూ ఖేద్కర్ దర్యాప్తు అధికారులకు సహకరించాలని ఆదేశించారు. ఏమంత తీవ్రమైన తప్పులు చేసింది, ఆమేమీ డ్రగ్స్ స్మగ్లరు కాదు, ఉగ్రవాది అంతకంటే కాదు. ఆమె ఏమీ సెక్షన్ 302 కింద నిందితురాలుకూడా కాదు. ఆమె ఎన్‌డిపిఎస్ కేసుల్లో ఉన్న నిందితురాలుకూడా కాదు. మీకు ఇలాంటి కేసుల్లో స్పష్టమైన సాఫ్ట్‌వేర్ ఉండాలి. దర్యాప్తును పూర్తిచేయండి. ఆమె అన్నీ పోగొట్టుకుంది. మరోచోట ఎక్కడా కూడా ఆమెకు ఉద్యోగం కూడా లభించదని బెంచ్ మౌఖికంగా దర్యాప్తు అధికారులను ఆదేశించింది. కేసు పూర్వాపరాలను పరిశీలించిన తర్వాత ఢిల్లీకోర్టు ఈ నిందితురాలికి బెయిల్ మంజూరుచేసి ఉండాల్సిందని అభిప్రాయపడింది.

## వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన
# 'వీసం' సోదరులు..
### కుమారుడు వివాహానికి ఆహ్వానం.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ సి పి అధినేత, డాక్టర్ వైయస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో ఆ సోదరులు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వీసం శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ అచ్చి రాజు లు విజయవాడ తాడేపల్లి ప్యాలెస్ లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామకృష్ణ రెండో కుమారుడు మణికంఠ వివాహం జూన్ 7వ తేదీన హైదరాబాదులో జరుగుతుందని, పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి లో జూన్ 15న రిసెప్షన్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమానికి వచ్చి తన కుమారుడుని ఆశీర్వదించాలని కోరుతూ వివాహ ఆహ్వానం అందజేశారు. సంతోషం వ్యక్తం చేసిన జగన్మోహన్ రెడ్డి తప్పనిసరిగా వస్తానని మాట ఇచ్చినట్లు రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు రామకృష్ణ సోదరులు మాసిన డాక్టర్ వైయస్ జగన్మోహన్ రెడ్డి వారందరినీ అభినందిస్తూ రానున్న మంచి రోజులని ఇప్పటి నుంచే కష్టపడాలని, పార్టీకి మీలాంటి కార్యకర్తలు దొరకడం సంతోషంగా ఉందని ,వారి భుజం తట్టి అభినందించారు.

# జాతీయ జెండాలతో భారీ ర్యాలీ
### టిడిపి ర్యాలీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్

గొలుగొండ మే 21, (ప్రభాతవార్త)

ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకొని, భారత సాయుధ దళాల పట్ల పౌరుల కృతజ్ఞతా భావాన్ని తెలియజేస్తూ రాజకీయేతర ఉద్యమంగా దేశవ్యాప్తంగా చేపట్టిన తిరంగా యాత్ర ప్రజల్లో దేశభక్తిని రగిలిస్తోంది. నర్సీపట్నం నియోజకవర్గంలోని గొలుగొండ మండలంలో ఈ యాత్రకు సంపూర్ణ మద్దతుగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. వందలాది మంది కార్యకర్తలు, ప్రజలు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు ఈ యాత్రలో పాల్గొన్నారు. 'జై భారత్', 'వందే మాతరం' నినాదాలతో మిన్నుమిన్ను మోగింది. అదేవిధంగా సింధూర్ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన వీర జవాన్లకు నివాళులర్పించారు. గొలుగొండ మండలంలోని ఎల్లవరంలో బుధవారం జరిగిన ఈ ర్యాలీలో చింతకాయల విజయ్ మాట్లాడుతూ %-% దేశాన్ని రక్షించే బాధ్యతను భుజాలపై వేసుకున్న నేతలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారు కూటమిని అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు అమాయక ప్రజలపై దాడి చేసిన ఘటనకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు 'ఆపరేషన్ సింధూర్' ద్వారా దీటైన సమాధానం ఇచ్చారన్నారు. పాకిస్తాన్ సైన్యం ఎన్ని కుట్రలు చేసినా భారత సైనికులు ధైర్యంగా ఎదిరించి పోరాడిన తీరును విజయ్ కొనియాడారు. జనసేన ఇన్‌ఛార్జ్ మరియు వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ సూర్యచంద్ర మాట్లాడుతూ %-% ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గార్ల పిలుపు మేరకు ఈ యాత్ర నిర్వహించామన్నారు. సైనికుల రక్షణ నిధికి గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు తన వంతు సహకారం అందించడం ప్రశంసనీయమన్నారు. ప్రతి పౌరుడు ముందుకు వచ్చి విరాళాలు ప్రకటించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిప నేతలు చింతకాయల పద్మావతి, చింతకాయల రాజేష్, దనిమిరెడ్డి మధు, అడిగర్ల అప్పలనాయుడు, కొత్త యల్లవరం సర్పంచ్ కొల్లు రాంబాబు టిడిపి ముఖ్య నాయకులు, భారీగా తరలివచ్చిన ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఖ్యాతిని రెట్టింపు చేసేలా
## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

(7వ పేజీ నుంచి తరువాయి)

మద్దతు ఇస్తున్నాయని గుర్తు చేశారు. యోగా ఎన్నో మానసిక రుగ్మతలకు, సమస్యలకు విరుగుడుగాంటిందని, అందరికీ మంచి ఆరోగ్యాన్ని అందించడానికి దోహదపడుతుందని అన్నారు. దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జూన్ 21న జరిగే ఈ మహోత్తర కార్యక్రమాన్ని మనమంత కలిసికట్టుగా నిర్వహించి విజయవంతం చేయాల్సిన ఆవశ్యకత ఉందని, ఈ విజయం ఒక్క విశాఖకు, రాష్ట్రానికే కాదు దేశానికి ప్రపంచ స్థాయి రికార్డును అందిస్తుందని పేర్కొన్నారు.

**విశాఖకు ప్రపంచ పటంలో చెరిగిపోని ముద్ర సొంతం : గణబాబు**

ప్రపంచ నగరాల్లో విశాఖకు ఇప్పటికే ప్రత్యేక స్థానం ఉందని, జూన్ 21న జరగబోయే వేడుకల ద్వారా ప్రపంచ పటంలో ఈ నగరానికి చెరిగిపోని ముద్ర సొంతమవుతుందని ప్రభుత్వ విప్ గణబాబు పేర్కొన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రోజూ యోగా చేస్తారని, అందుకే వారు ఆరోగ్యంగా ఉంటున్నారని, ఉదయం నుంచి రాత్రి ఉత్సాహంగా ఉంటారని, ప్రజలందరూ కూడా ఈ ప్రక్రియను అనుసరించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అంతర్జాతీయ యోగా వేడుకలకు విశాఖను వేదికగా చేసిన అందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాని గణబాబు అన్నారు.

**అందరినీ భాగస్వామ్యం చేస్తూ నెల రోజుల పాటు యోగా వేడుకలు : జిల్లా కలెక్టర్**

వేడుకను రికార్డు స్థాయిలో నిర్వహించేందుకు అందరినీ సిద్ధం చేస్తున్నామని, దీనిలో భాగంగా టీచర్లకు, వారి ద్వారా మిగిలిన వారికి యోగా శిక్షణలు అందించేందుకు, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా ద్వారా సర్టిఫికెట్లు అందజేసేందుకు, తదుపరి ప్రక్రియలు నిర్వహించేందుకు ప్రణాళికలు తయారు చేశామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ప్రజలంతా ఈ నెల రోజులు జరిగే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని, అంతర్జాతీయ యోగా వేడుకలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అందరూ యోగా ఆవశ్యకతను తెలుసుకోవాలన్నారు. ప్రజలు, వివిధ సంస్థలు, మీడియా సహకారంతో రికార్డును సొంతం చేసుకోగలమని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు యోగా ఆంధ్ర లో భాగంగా శిక్షణలు, ప్రత్యేక యోగాలు.. జల యోగా, అంధులకు నిర్వహించే యోగా వంటి ప్రక్రియలు నిర్వహిస్తామని, స్వర్ణాంధ్ర లక్ష్యాల్లో భాగంగా హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధనకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

**షెడ్యూల్ ఇలా....**

ఏమే 21 నుంచి జూన్ 21వ తేదీ వరకు మాసోత్సవాలు జరుగుతాయని, జూన్ 21న ప్రధాన కార్యక్రమం జరుగుతుందని, దానిలో దేశ ప్రధాని, రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు, ప్రముఖులు భాగస్వామ్యం అవుతారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మందిని, ఉత్తరాంధ్ర జిల్లాల పరిధిలో సుమారు 5 లక్షల మందిని భాగస్వామ్యం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సాగర తీరంలో ఆర్కే బీచ్ నుంచి భీమిలి, భోగాపురం మీదుగా శ్రీకాకుళం వరకు వేడుక సాగుతుందని వివరించారు. మే 21 నుంచి జూన్ 15 వరకు శిక్షణ శిబిరాలు నిర్వహిస్తామని, జూన్ 16 నుంచి 21వ తేదీ వరకు గుర్తించిన ప్రాంతాల్లో డెమానిస్ట్రేషన్ ఉంటుందని స్పష్టం చేశారు. సాధారణ పరిపాలనా శాఖ అధికారులు, విద్యా, సచివాలయ, టూరిజం, ఐటీ, క్రీడా, ఆయుష్ తదితర ప్రముఖ శాఖల కీలక భాగస్వామ్యం ఉంటుందని వెల్లడించారు. ప్రత్యేక వెబ్ సైట్, యాప్ రూపొందించి అందుబాటులోకి తీసుకొస్తామని, రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతామని వివరించారు. ప్రాథమిక దశలో అనగా మే 21 నుంచి 27వ తేదీ వరకు జిల్లాస్థాయిలో టీవోటీలను గుర్తించి శిక్షణ అందిస్తామని, 28వ తేదీ నుంచి మండల లెవెల్ లో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఉంటుందని, జూన్ 04 నుంచి 16వ తేదీ వరకు గ్రామ, వార్డు స్థాయిల్లో శిక్షణలు అందిస్తామని కలెక్టర్ వివరించారు. మే 28 నుంచి జూన్ 03వ తేదీ వరకు జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని, దానిలో భాగంగా వివిధ స్థాయిల్లో పోటీలు నిర్వహించి విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. జూన్ 16న ఫ్యామిలీ యోగా, 17న ప్రత్యేక యోగా, 18, 19వ తేదీల్లో ప్రత్యేక పోటీలు ఉంటాయని వివరించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు వీలుగా జిల్లా, మండల, గ్రామ, వార్డు స్థాయిల్లో కమిటీలు నియమించామని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తెలిపారు.

# టీడీపీ వర్సెస్ జనసేన

(7వ పేజీ నుంచి తరువాయి)

జరిగిన వాగ్వివాదాలు చూస్తే ఇరుపార్టీల మధ్య ఏ మేరకు సమన్వయం ఉందో బయటపడింది. ఈ సమీక్షా సమావేశానికి టీడీపీ సమన్వయకర్త గండి బాబ్జీ ని ఎందుకు పిలిచారని జనసేన ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ను ఎందుకు పిలిచారని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ బాహాటంగానే విరుచుకుపడ్డారు. తమ వ్యవహారాలలో టీడీపీ సమన్వయకర్త ల జోక్యం ఏంటని జనసేన ఎమ్మెల్యే లు మండిపడుతున్నారు. నియోజకవర్గాలలో సమన్వయ కర్తలను కలుపుకు వెళ్లాలని పార్టీ అధినేతలు చెప్పినప్పటికి క్షేత్ర స్థాయిలో ఎందుకు అమలు కావడం లేదు ? టీడీపీ సమన్వయకర్తలకే విలువ లేనప్పుడు ఇక టీడీపీ నాయకులు, కార్యకర్తల పరిస్థితి ఏంటి ? ముఖ్యంగా అనకాపల్లి జిల్లాలో పెందుర్తి, ఎలమంచిలి నియోజకవర్గాలలో పరిస్థితి అందోళనకరంగా ఉంది. ఎలమంచిలి నియోజకవర్గం లో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కు, టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త ప్రగడ నాగేశ్వరరావు కు అసలు పొసగడం లేదు. ఈ నియోజకవర్గంలో టీడీపీ లో రెండు వర్గాలు ఉన్నాయి. ఒక వర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తో కలిసి పనిచేస్తుంది. ఈ నేపథ్యంలో జరిగిన సంస్థాగత ఎన్నికలు కూడా దేశం పార్టీ ప్రతిష్ఠను దిగజార్చే విధంగా మారాయి. నియోజకవర్గంలో మునగపాక మండలంలో పార్టీ పెద్దలు అంతా కలిసి పెంటకోట విజయ్ ను మండల పార్టీ అధ్యక్షుడు గా ఎన్నిక చేసారు. మరోవైపు పార్టీ సంస్థాగత ఎన్నికలను నియమ నిబంధనలు ప్రకారం జరుగలేదని, కనుక మండల పార్టీ అధ్యక్షులు గా ఉన్న దొడ్డి శ్రీనివాసరావు ను మేం తిరిగి ఎన్నుకుంటున్నామని ఒక వర్గం ప్రకటించడం తెలుగు దేశం పార్టీలో పరిస్థితి ఏ విధంగా ఉందో తేటతెల్లం అవుతుంది. ఎమ్మెల్యేలు తమకు ఇష్టం ఉన్నా లేకున్నా టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్తలతో కలిసి పని చేయాల్సిందే. కానీ ఆ పరిస్థితి కనిపించడం లేదు. పార్టీ అధినేతల జోక్యం చేసుకుని టీడీపీ, జనసేన ల మధ్య ఉన్న విభేదాలు పరిష్కరించకుంటే త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలలో ఇరు పార్టీలకు భంగపాటు తప్పదు.

## ఘనంగా ప్రారంభమైన "యోగాంధ్ర - 2025" వేడుకలు
### ప్రతి రోజు యోగాకు కొంత సమయం కేటాయించండి - జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

అనకాపల్లి, మే 21, (ప్రభాత వార్త) :

ఆరోగ్యమే సంపద అని, ప్రతి ఒక్కరు వారి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని, శారీరక శ్రమకు ప్రతి రోజు కొంతసమయం కేటాయించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం జిల్లా స్థాయి ప్రారంభవేడుకలు బుధవారం బొజ్జన్నకొండ వద్ద ఘనంగా నిర్వహించారు. జిల్లా యంత్రాంగం, ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ 'విశ్వమంతా యోగాతో ఆరోగ్యం' అనే నినాదంతో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జూన్ 21వ తేదిన నిర్వహించుకుంటున్నామని, రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర-2025 పేరుతో ఎంతో ఘనంగా ఈ వేడుకలను నిర్వహిస్తుందని, ఈ వేడుకలలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించి పాల్గొనుటకు ప్రభుత్వం యోగాంధ్ర యాప్ రూపొందించిందని, యాప్ ను డౌన్ లోడు చేసుకొని రిజిస్ట్రేషను చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవ వేడుకను పురస్కరించుకొని పర్యాటక ప్రాంతమైన బొజ్జన్నకొండ వద్ద సుమారు అయిదు వందల మందితో యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, అధికారులు, ప్రజలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలియజేసారు. ప్రతి ఒక్కరు రోజులో కొంత సమయం వ్యాయామానికి కేటాయించాలని, ఆరోగ్యం బాగుంటే వ్యక్తిగతంగా, కుటుంబపరంగా, ఆర్థికంగా సంతోషంగా ఉంటారన్నారు. యోగాను అభ్యాసనం చేయడం ద్వారా తన ఆరోగ్యం కాపాడుకోగలిగినట్లు జిల్లా కలెక్టరు తెలిపారు. జిల్లాలోని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. యోగా లైఫ్ ఫౌండేషను వ్యవస్థాపకులు కె. బాబూరావు యోగాసనాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ఇంచార్జ్ ఆర్.డి.ఓ. వై. శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, జిల్లా ఆయుష్ మెడికల్ అధికారి డా. శిరీష, అనకాపల్లి మెడికల్ అధికారి ఎల్.లావణ్య, ఆయుష్ శాఖ డాక్టర్లు, సిబ్బంది, యోగాలైఫ్ ఫౌండేషను యోగా శిక్షకులు, సాధకులు, జిల్లా క్రీడా సాధికార సంస్థ, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## అన్ని అభివృద్ధి పనులు..
# త్వరితగతిన పూర్తి చేస్తాం

(7వ పేజీ నుంచి తరువాయి)

వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ లతో కలిసి నగర అభివృద్ధి, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు సమీక్ష సమావేశ అనంతరం నగర అభివృద్ధి, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్షా సమావేశంలో చర్చించిన పలు అంశాలకు సంబంధించిన వివరాలను పత్రికా ప్రతినిధుల సమావేశంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు పి .నారాయణ వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ భోగాపురం ఎయిర్ పోర్ట్ వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి అవుతుందన్నారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ ను అనుసంధానం చేస్తూ 22 రోడ్లు ప్రతిపాదించామని, వాటిలో 15 రోడ్లు పూర్తి అవుతున్నాయని తెలిపారు. మిగిలిన ఆరు రోడ్లు కు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. జాతీయ రహదారి సంస్థతో సమన్వయం చేసుకుని నూతన రోడ్లు నిర్మిస్తామని స్పష్టం చేశారు. టిడ్కో ఇల్లు 2014-2019 మధ్య 7 లక్షల ఇళ్లు ప్రతిపాదించామని, గత ప్రభుత్వం 2 లక్షలు ఇల్లు కూడా పూర్తి చెయ్యలేక పోయిందని చెప్పారు. టిడ్కో ఇల్లు పూర్తి చేయాలి అంటే సుమారు ఏడు వేల కోట్లు కావాలని, ఎంతటి ఖర్చయినా మహిళలకు టిడ్కో ఇల్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పించారన్నారు. ఈ దసరాకి లబ్ది దారులకు టిడ్కో ఇల్లు అందిస్తామని తెలిపారు. ప్రతి ఇంటికి మంచి నీరివ్వాలా 2021 లో అమృత పథకం కోసం కేంద్రం నిధులిస్తే, గత ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేకపోవడంతో ఆ నిధులు వెనక్కి వెళ్లే పోయాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రంతో మాట్లాడి మళ్ళీ నిధులు వచ్చేలా చేశారని, 834 కోట్ల పనులు అమృత్ పథక కోసం నిర్దేశించామని చెప్పారు. రాబోయే కొద్దినెలల్లో అమృత్ పథకం ద్వారా సర్వేస్ వాటర్ వస్తుందన్నారు. విశాఖ మెట్రో కు సంబంధించి అక్టోబర్ నెలలో పనులు మొదలుపెడతామని స్పష్టం చేశారు. డబుల్ డెక్కర్ మెట్రో కింద డీపీఆర్ ఇచ్చామని తెలిపారు. కోటి మంది ప్రజానీకం ఉన్న హైదరాబాద్ కు రింగ్ రోడ్డు ఉంది. అదే తరహాలో విశాఖలో సెమీ రింగ్ రోడ్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు విఎంఆర్డిఏ అండ్ వి కె పి సి పి ఐ ఆర్ యు డి ఏ- విశాఖపట్నం- కాకినాడ పెట్రోలియం, కెమికల్స్ అండ్ పెట్రో కెమికల్స్ ఇన్వెస్ట్మెంట్ రీజన్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ మెట్రోపాలిటన్ జుర్సిడిక్షన్ మ్యాప్, రీ విజిటింగ్ మాస్టర్ ప్లాన్ 2041 సంబంధించి అంశాలు , ఎక్స్టెండెడ్ ఏరియా కీలక అంశాలు, స్టేటస్ ఆఫ్ వి కె పి సి పి ఐ ఆర్ యు డి ఎ మాస్టర్ ప్లాన్ 2041, ఎంజిటి బీసిట్లు, ది వి.ఎం.ఆర్.డి.ఏ కొత్త లేబస్ట్ అంశాలు, మాస్టర్ ప్లాన్ ప్రయారిటీ రోడ్స్ , తీర ప్రాంత కోత ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలు, కైలాసగిరి ,ముడసర్లోవ సమగ్ర అభివృద్ధి , వాల్యూ క్యాప్చర్ ఫైనాన్స్ ద్వారా భోగాపురం నుండి రాంబిల్లి వరకు ఇంప్లిమెంటేషన్ ఆఫ్ 4/6/8 రోడ్డు లేన్స్ యాక్సెస్ సెమీ రింగ్ రోడ్డు అంశాలు పై చర్చించడం జరిగిందని మంత్రి తెలిపారు. పలుగురు శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజలు తాగునీటికి ఇబ్బంది లేకుండా జీవీఎంసీ వాటర్ పైప్లైన్లు పనులు పూర్తి చేయాలని, నీటి ట్యాంకులను ఏర్పాటు చేయాలని, కొండవాలు ప్రాంతాల్లో వర్షాలు తరలించే వాహనాలు, పుష్ కార్ట్ లు సరిపడనంతగా లేనందున పారిశుద్ధ్య పనులకు ఇబ్బంది కలుగుతున్నందున వాటి సంఖ్యను పెంచాలని, 2014 లో పేదల ఇళ్ల స్థలాలకు ప్రభుత్వం పేదల నుండి డీడీలు కట్టించుకున్నదని వారికి ఇళ్ల స్థలాలను మంజూరు చేసి వారికి అందించాలని , ఉత్తరాంధ్ర ప్రజలకు కల్పించవలసిన మౌలిక సదుపాయాలు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని మున్సిపల్ మంత్రిని శాసనసభ్యులు కోరారు. ఇది ప్రజా ప్రభుత్వమని... ప్రజా ప్రతినిధులను, అధికారులను సమావేశపరచి ఉత్తరాంధ్ర అభివృద్ధి, పలు ప్రాజెక్ట్ పై మాట్లాడడం జరిగిందని, మున్సిపల్ మంత్రిని సింహాచలం ప్రజలకు సంబంధించిన సమస్యలను, అనకాపల్లి ఎలక్ట్ పులింగ్, బీచ్ కారిడార్, స్టీల్ ప్లాంట్ 6 లైన్స్, వీఎంఆర్డిఏ ద్వారా చేపడుతున్న పలు ప్రాజెక్టులకు సంబంధించిన చర్చించినట్లు మంత్రి తెలిపారు. ఇక నుండి నెలకోసారి అయిన రివ్యూ మీటింగ్ నిర్వహించి ఉత్తరాంధ్ర అభివృద్ధి పనులపై సమీక్షించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో విశాఖ జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్, విజయనగరం జిల్లా కలెక్టర్ అంబేద్కర్, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, వీఎంఆర్డిఏ కమిషనర్ కె. ఎస్ విశ్వనాథన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ సంపత్ కుమార్, ఏపీ ఈపీడీసీఎల్ ఎండి పృథ్వి తేజ్, , విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, ప్రభుత్వ విప్ గణబాబు, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి, విష్ణుకుమార్ రాజు, గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, కొణతాల రామకృష్ణ, వంశీకృష్ణ శ్రీనివాస్, పంచకర్ల రమేష్ బాబు, అదితి గజపతిరావు, లోకం మాధవి, కె లలిత కుమారి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డిప్యూటీ మేయర్ గోవిందరాజు, జిల్లా రెవెన్యూ అధికారి భవాని శంకర్, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# నేడు జిల్లా మినీ మహానాడు..
## ఘనంగా ఏర్పాట్లు...
### పలువురు మంత్రులు రాక.!

(7వ పేజీ నుంచి తరువాయి)

కొప్పిశెట్టి వెంకటేష్, అమల కంటి అబ్బాయి ,జాకికి శ్రీను, పెద్దిరెడ్డి చిట్టిబాబు, లతోపాటు యువ నాయకులు గుర్రం రామకృష్ణ ,పార్టీ జిల్లా నాయకులు, నియోజకవర్గ బాధ్యులు ఏర్పాటులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పూర్తి చేశారు. వచ్చే ప్రతినిధులకు ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ మినీ మహానాడు అనకాపల్లి జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క పార్టీ నాయకులు ,కార్యకర్తలు, (గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్యక్షుడు చేయాలని రాష్ట్ర హోమ మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. సాయంత్రం మహానాడు ఏర్పాట్లను ఆమె పరిశీలించి స్థానిక నాయకులతో మాట్లాడారు .ఈ మినీ మహానాడుకు రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ,జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర తోపాటు సీనియర్ ఎమ్మెల్యేలు పాల్గొంటారని చెప్పారు. మినీ మహానాడు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాసరావు పర్యవేక్షణలో సిఐ లు ఎల్. రామకృష్ణ ,కే. కుమార్ స్వామి, అప్పన్న లు బందోబస్తు ఏర్పాట్లను చేశారు. పార్టీ నాయకులు వి. వినోద్ రాజు, కురందాసు నూకరాజు, గింజల లక్ష్మణరావు, కర్రి ఎరుకప్ప, వైబోయిన వెంకటరమణ, కోన నరసింహమూర్తి, చించిలపు పద్మ, గోసల శ్రీకాంత్ ,ఆయినపూడి అప్పలరాజు, కుంచె మధు, అద్దూరి భూషణం, కురం దాసు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## జిల్లాలో ప్రారంభమైన యోగాంధ్ర మాసోత్సవం

**అంతర్జాతీయ యోగా డే రోజున అవార్డులు**

**జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్**

పాడేరు,మే21, (ప్రభాతవార్త):

జూన్ 21న అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని యోగాంధ్ర 2025లో భాగంగా బుధవారం స్థానిక తలారిసింగి గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల ఇన్ డోర్ స్టేడియం లో కర్టెన్ రైజర్ ఈవెంట్ ఆఫ్ యోగను జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగా ప్రాథమిక లక్ష్యం మనస్సు, శరీరం, ఆత్మలను ఏకం చేయడం ద్వారా ఆ వ్యక్తి సమగ్ర శ్రేయస్సును సాధించడమని తెలిపారు. ఇందులో శారీరక ఆరోగ్యం, మానసిక స్పష్టత, భావోద్వేగ సమతుల్యత మరియు ఆధ్యాత్మిక వృద్ధిని ప్రోత్సహించడం ద్వారా వ్యక్తి యొక్క సార్వత్రిక స్పృహ, అంతర్గత శాంతి, ఏకత్వ భావo సాధించడమేనని వివరించారు. యోగాలో శారీరక భంగిమలు, శ్వాస పద్ధతులు, ధ్యానాన్ని ఏకీకృతం చేయడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత భావోద్వేగ సమతుల్యత, ఆధ్యాత్మిక వృద్ధి చెందుతాయన్నారు. యోగ ప్రక్రియ వల్ల విద్యార్థులలో ఏకాగ్రత పెరిగి విద్య పై దృష్టి సారించ గలుగుతారని, విధి నిర్వహణలో ఉన్నవారు పత్తిడులకు లోను కాకుండా విధులు నిర్వర్తించ గలుగుతారని తెలిపారు. యోగాను ప్రోత్సహించడం ద్వారా యోగాంధ్ర స్వాపంలో మనందరం భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. నేటి నుండి నెల రోజుల పాటు అందరూ యోగ సాధన చేయాలని, జూన్ 21 అంతర్జాతీయ యోగా దినం నాడు ఉత్తమ యోగ సాధకులకు అవార్డులు అందించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేసారు. యోగాంధ్రకు సంబంధించిన యాప్ లో ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినం సందర్భంగా జిల్లాలో నెల రోజులు యోగా సాధన చేయాలని కోరారు. ఈ యోగాలో కింది స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు ప్రజాప్రతినిధులు, సిబ్బంది, అధికారులు, విద్యార్థులు ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు. అంతర్జాతీయ యోగా డే ప్రధాన వేదికగా విశాఖపట్నం ఉంటుందని, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఆ రోజు వేడుకలలో పాల్గొంటారని తెలిపారు. సంయుక్త కలెక్టర్ మరియు పాడేరు ఐటిడిఎ ఇంచార్జ్ పిఓ డా . ఎం జె అభిషేక్ గౌడ మాట్లాడుతూ కొన్ని వేల సంవత్సరాల క్రితం యోగా సాధన మన దేశంలోనే ఉద్భవించిందని, అందులో సత్ఫలితాలు ఉన్నందునే క్రమ క్రమంగా అంతర్జాతీయ గుర్తింపు పొంది అన్ని దేశాలు యోగ సాధనకు మొగ్గు చూపుతున్నాయని తెలిపారు.ప్రపంచ యోగాకు భారత్ వేదికగా మారిందన్నారు. ఈ సందర్భంగా కొంత సమయం జిల్లా కలెక్టర్, జేసీ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, జిల్లా అధికారులు డిఆర్ఓ కె. పద్మ లత, డిఎంహెచ్ఓ డా. జమాల్ బాషా, ఆయుష్ శాఖ డిఎంహెచ్ఓ. డా.టి.ఎన్.ప్రకాష్, డిఇఓ పి. బ్రహ్మజీ రావు, డిఆర్డిఏ పిడి, హౌసింగ్ పిడిలు వి.మురళి, ఎ.బాబు, డిపిఆర్ఓ పి. గోవింద రాజులు, డిఎంఓ తులసి, ఎస్టిసి ఎంవిఎస్ లోకేశ్వర రావు, ఎపిసి స్వామి నాయుడు, డిఎస్ఓ జగన్నోహన్ రావు, పలు కార్యాలయాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు యోగ సాధన చేసారు.

## శ్రీ గరుడ అయోధ్య రామ మందిరం
# నమూనా ప్రారంభం



విశాఖపట్నం, మే 21, (ప్రభాత వార్త) :

విశాఖ ఆర్కే బీచ్ రోడ్ ఆన్ మాల్ విల్లాలో శ్రీ గరుడ అయోధ్య రామ మందిరం నమూనా ప్రారంభం అవుతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కేశినేని సురేంద్రమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఇందుకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ముఖ్యఅతిథి హాజరు అవుతారని తెలిపారు. సుమారు రెండు నెలలపాటుగా ఈ నమూనా వీక్షకులకు, భక్తులకు అందుబాటులో ఉంటుందని, 80 మంది కళాకారులు, జార్ఖండ్ ప్రాంతం నుంచి వచ్చి 45 రోజులకు పైగా ఈ నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. రోజు ఉదయము 9 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు భక్తులకు దర్శనాలు జరుగుతాయని చెప్పారు. ప్రతి ఒక్క టికెట్ 50 రూపాయలు చొప్పున రుసుము నిర్ణయించడం జరిగిందని అన్నారు. అయోధ్య రామ మందిరం వెళ్లలేని వారికి ఇది ఒక మంచి గొప్ప అవకాశమని, ఈ నమూనా చూచుటకు ప్రజాప్రతినిధులు, వీక్షకులు, పారిశ్రామికవేత్తలు, రానున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమములో నమూనా కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి దిలీప్ నాయుడు, బీజేవైఎం నగర అధ్యక్షుడు ధోని నాగరాజు, బీజేవైఎం రాష్ట్ర నాయకులు కాళ్ల అశోక్ కుమార్, దిలీప్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## భోగాపురం విమానాశ్రయం వచ్చే
# ఏడాది ఏప్రిల్‌కు పూర్తి

(7వ పేజీ నుంచి తరువాయి)

తో కలసి ఆయన నగర అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ఈ విమానాశ్రయాన్ని అనుసంధానం చేస్తూ వి ఎం ఆర్ డి ఎ 22 రహదారులు ప్రతిపాదించగా వాటిలో మొదటి ప్రాధాన్యత గా 15 రహదారులు పూర్తి చేస్తున్నామని చెప్పారు. మరో మూడు నెలల్లో మిగిలిన ఆరు రహదారులకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. జాతీయ రహదారి అభివృద్ధి సంస్థ తో సమన్వయం చేసుకుని నూతన రోడ్లు నిర్మిస్తామన్నారు. .టిడ్కో ఇల్లు పూర్తి చేయాలి అంటే రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ. 7000 కోట్లు కావాల్సి ఉందన్నారు. వైసిపి హయాంలో అప్పులు చేసి ప్రజలను పక్కదారి పట్టించారని మండిపడ్డారు. టిడ్కో ఇళ్లు 2014-2019 మధ్య 7 లక్షల ఇళ్లు ప్రతిపాదించామని, వైసిపి హయాంలోగతప్రభుత్వం కేవలం 2 లక్షల ఇళ్లు కూడా పూర్తి చేయలేక పోయారని ఎద్దేవా చేశారు. ఎంతటి ఖర్చయినా మహిళలకు టిడ్కో ఇళ్ళు పూర్తి చేసి ఇవ్వాలని సీఎం చంద్రబాబు సంకల్పించారన్నారు. ఈ దసరా కి టిడ్కో ఇల్లు లబ్ది దారులకు అందిస్తామని భరోసా ఇచ్చారు. ప్రతి ఇంటికి నీరివ్వాలా 2021 లో అమృత పథకం కోసం కేంద్రం నిధులిస్తే,వైసిపి ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వక పోవడంతో ఆ నిధులు వెనక్కి వెళ్లి పోయాయన్నారు.సిఎం చంద్రబాబు కేంద్రంతో మాట్లాడడం వల్ల మళ్ళీ నిధులు వచ్చేలా చేశారని తెలిపారు..రూ 834 కోట్ల పనులు అమృత్ పథకం కోసం నిర్దేశించామని కొద్దినెలల్లో అమృత్ పథకం ద్వారా సర్వేస్ వాటర్ వస్తుందన్నారు. విశాఖ మెట్రో కు సంబంధించి అక్టోబర్ నెలలో పనులు మొదలుపెడతామని, డబుల్ డెక్కర్ మెట్రో కింద డిపిఆర్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. కోటి మంది ప్రజానీకం ఉన్న హైదరాబాద్ కు రింగ్ రోడ్డు ఉందని అదే తరహాలో విశాఖలో ర్టీ నివారణకు సెమీ రింగ్ రోడ్ నిర్మిస్తామన్నారు. సిఆర్డిఏ లో గా రూ. 872 కోట్ల విలువైన టి డి ఆర్ లు ఇచ్చామని వెల్లడించారు. ఈ సమీక్ష సమావేశంలో విశాఖ జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్, విజయనగరం జిల్లా కలెక్టర్ అంబేద్కర్, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, వీఎంఆర్డిఏ కమిషనర్ కె. ఎస్ విశ్వనాథన్, కమిషనర్ %c% డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీ సంపత్ కుమార్, ఏపీఈపీడీసీఎల్ ఎండి పృథ్వి తేజ్, నగర మేయర్ పీలా శ్రీనివాస్, విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, ప్రభుత్వ విప్ గణబాబు, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి, విష్ణుకుమార్ రాజు, గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, కొణతాల రామకృష్ణ, వంశీకృష్ణ శ్రీనివాస్, పంచకర్ల రమేష్ బాబు, అదితి గజపతిరావు, లోకం మాధవి, కె లలిత కుమారి, ఎమ్మెల్సీ మరియు విప్ వేపాడ చిరంజీవి రావు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు గండి బాబ్జి, సీతంరాజు సుధాకర్, ప్రగడ నాగేశ్వరరావు, కె. బంగార్రాజు , డిప్యూటీ మేయర్ గోవిందరాజు, జీవీఎంసీ మరియు జిల్లా అధికారులు, వి ఎం ఆర్ డి ఎ అధికారులు పాల్గొన్నారు.


వార్త CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, HAFIZUNNISHA BEGUM W/O SHAIK MADINA WALI previously called HAFIZUNNISHA R/O 4-8, CHANAPALEM COLONY, ISLAMPETA, VIZAG now changed my name from HAFIZUNNISHA to HAFIZUNNISHA BEGUM Henceforth I will be called as HAFIZUNNISHA BEGUM for all purposes. (Ro.No. 6861)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా VEPZ బ్రాంచ్
VEPZ ADMIN BLDG, VEPZ, దువ్వాడ, దువ్వాడ-VEPZRD, విశాఖపట్నం, ఆం.ప్ర-530048. ఇ-మెయిల్ : ubin0810665@unionbankofindia.bank

[రూల్ 8(1)] స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

[illegible]

వేదిక : 19.05.2025
ప్రదేశం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



# జాతీయ జెండాలతో భారీ ర్యాలీ

టిడిపి ర్యాలీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్



- మిగతా 6 లో..



## నేడు జిల్లా మినీ మహానాడు..

### ఘనంగా ఏర్పాట్లు...

### పలువురు మంత్రులు రాక.!





( నక్కపల్లి, ప్రభాతవార్త)

టిడిపి అనకాపల్లి జిల్లా మినీ మహానాడు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు పాయకరావుపేట నియోజకవర్గం ఎస్. రాయవరం మండలం అడ్డు రోడ్డు కేంద్రంగా రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు పూర్తి చేశారు. సుమారు 15000 మంది వరకు వస్తారనే అంచనాలతో అందుకు తగ్గట్టు ఏర్పాట్లు చేశారు. విశాలమైన ప్రాంగణంలో రహదారిని ఆనుకుని ఉన్న స్థలంలో ఈ మినీ మహానాడు ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో జిల్లా పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు నాయుడు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు, పార్టీ మండల శాఖ అధ్యక్షులు

తరువాయి 6లో..

## అన్ని అభివృద్ధి పనులు..

# త్వరితగతిన పూర్తి చేస్తాం

- అక్టోబర్ 1 నుండి మెట్రో రైల్ పనులు
- భోగాపురం ఎయిర్ పోర్ట్ వచ్చే ఏడాది ఏప్రిల్ కు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలి
- భోగాపురం ఎయిర్ పోర్ట్ అనుసంధానం చేస్తూ 22 రోడ్లు ప్రతిపాదించాం, వాటిలో 15 రోడ్లు పూర్తి త్వరలో అవుతాయి.
- జాతీయ రహదారి సంస్థ తో సమన్వయం చేసుకుని నూతన రోడ్లు నిర్మిస్తాం.
- ఈ దసరా కి టిడ్కో ఇల్లు లబ్దిదారులకు అందించేలా చర్యలు.
- రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు పి .నారాయణ



విశాఖపట్నం, మే 21 ప్రభాతవార్త

మెట్రో రైల్ ప్రాజెక్ట్ అక్టోబర్ 1 నుండి ప్రారంభిస్తున్నామని, భోగాపురం ఎయిర్ పోర్ట్ వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి అయ్యేలా పూర్తిస్థాయి చర్యలు చేపట్టాలని అధికారులను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు పి .నారాయణ ఆదేశించారు. బుధవారం ఉదయం విఎంఆర్డీఏ కార్యాలయం తొమ్మిదవ ఫ్లోర్ నందు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు పి .నారాయణ, రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ. మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, నగర మేయర్ పీలా శ్రీనివాస్,

తరువాయి 6లో..

## విశాఖ ఖ్యాతిని రెట్టింపు చేసేలా

# అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

- యోగాంధ్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో విప్ లు చిరంజీవి రావు, గణబాబు, కలెక్టర్ హరేంధిర ప్రసాద్
- భాగస్వామ్యమైన నగర్ మేయర్ పీలా శ్రీనివాస్, సీపీ, జేసీ, డీఆర్వో ఇతర అధికారులు, యోగా శిక్షకులు





విశాఖపట్టణం, మే 21 :

అంతర్జాతీయ స్థాయిలో విశేషమైన గుర్తింపు కలిగిన విశాఖ మహా నగరం ప్రాశస్త్యాన్ని, విశిష్టతను, ఖ్యాతిని రెట్టింపు చేసేలా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను అందరం కలిసి కట్టుగా నిర్వహిద్దామని, విజయవంతం చేద్దామని ప్రజాప్రతినిధులు, అధికారులు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం స్థానిక ఆర్కే బీచ్ వద్ద జరిగిన యోగాంధ్ర నెలావారీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ లు వేపాడ చిరంజీవిరావు, గణబాబు, నగర మేయర్ పీలా శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జేసీ మయూర్ అశోక్, డీఆర్వో బీహెచ్ భవానీ శంకర్, ఇతర అధికారులు భాగస్వామ్యమై యోగా విశిష్టతను, ఆవశ్యకతను తెలుపుతూ వివిధ ఆసనాలు వేశారు. దీనిలో భాగంగా ముందుగా అందరూ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం తమ సందేశాలను అందించారు. అట్టహాసంగా జరిగిన ప్రారంభోత్సవ వేడుకలో చిన్నారులు వేసిన ఆసనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**విశాఖ వేదికగా ఈ వేడుక జరగటం గర్వకారణం : ఎమ్మెల్సీ చిరంజీవిరావు**

విశాఖపట్టణం వేదికగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరగటం మనందరికీ గర్వకారణమని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు పేర్కొన్నారు. 2015 నుంచి యోగాను అంతర్జాతీయ దినోత్సవంగా సుమారు 177 దేశాలు జరుపుకుంటున్నాయని,

తరువాయి 6లో..

## భోగాపురం విమానాశ్రయం వచ్చే

# ఏడాది ఏప్రిల్‌కు పూర్తి





విశాఖపట్నం, మే 21, ప్రభాత వార్త :

భోగాపురం విమానాశ్రయం వచ్చే ఏడాది ఏప్రిల్ కు పూర్తి చేస్తామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. బుధవారం ఉదయం వి ఎం ఆర్ డి ఎ కార్యాలయం సమావేశ మందిరం లో రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు , వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ప్రణవ్ గోపాల్

తరువాయి 6లో..

## వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన

# 'వీసం' సోదరులు..

### కుమారుడు వివాహానికి ఆహ్వానం.!



వివరాలు 6లో..

# టీడీపీ వర్సెస్ జనసేన

### కూటమిలో కుమ్ములాటలు

### దృష్టి సారించని అధినేతలు

అనకాపల్లి, మే 21, ప్రభాత వార్త :



కూటమి పార్టీలలో చాపకింద నీరులా ఉన్న అసంతృప్తి ఇపుడు బాహాటమౌతుంది. అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే లుక లుకలు మొదలయ్యాయి. విశాఖ మేయర్ ఎన్నికలో కనిపించిన కూటమి ఐక్యత డిప్యూటీ మేయర్ ఎన్నిక వరకూ వచ్చేసరికి తుస్సుమంది. డిప్యూటీ మేయర్ ఎన్నికకు కార్పోరేటర్లు దుమ్మా కొట్టడంతో కోరం లేక వాయిదా పడిన విషయం తెలిసిందే. దీంతో పార్టీ అధినేతలు జోక్యం చేసుకోవడంతో అపుడు తప్పనిసరి పరిస్థితుల్లో డిప్యూటీ మేయర్ ఎన్నిక జరిగింది. డిప్యూటీ మేయర్ ఎన్నికతో కూటమి పార్టీలలో ఐక్యత బయటపడింది. ఈ నేపథ్యంలో టీడీపీ కార్పోరేటర్ వైసీపీ అధినేత జగన్ సమక్షంలో ఆ పార్టీలో చేరడం సంచలనం సృష్టించింది. తాజాగా చూస్తే బుధవారం వీఎంఆర్డీయే లో జరిగిన అభివృద్ధి సమీక్షా సమావేశం లో టీడీపీ, జనసేన మధ్య

తరువాయి 6లో..



## జిల్లాలో ప్రారంభమైన యోగాంధ్ర మాసోత్సవం

అంతర్జాతీయ యోగా డే రోజున అవార్డులు

జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

వివరాలు 6లో..



## ఘనంగా ప్రారంభమైన "యోగాంధ్ర - 2025" వేడుకలు

ప్రతి రోజు యోగాకు కొంత సమయం కేటాయించండి

జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

వివరాలు 6లో..

# వివిధ రాష్ట్రాల మగ్గం వస్త్రాల ఉత్పత్తులు

**విశాఖపట్నం, మే 21, ప్రభాత వార్త :**
ఈ వివాహ మరియు వేసవి సీజన్ కొరకు భారతీయ చేనేత సాంప్రదాయ సంపూర్ణ వస్త్రాల ప్రదర్శన నేషనల్ సిల్క్ ఎక్స్‌పో విశాఖ నగరానికి వచ్చింది. వివాహాల వేడుకల కోసం సంస్కృతి సంప్రదాయత మరియు ఆధునికత కలబోసిన వస్త్ర సంపద ఒకేచోట ఏర్పాటు చేసారు. నేషనల్ సిల్క్ ఎక్స్‌పో - ఎగ్జిబిషన్ కమ్ సేల్ 21 మే నుండి 26 మే 2025 వరకు ఆరు రోజులు పాటు గ్రీన్ పార్క్ హెూటల్, వాల్తేరు మెయిన్ రోడ్, విశాఖపట్నం వద్ద నిర్వహిస్తున్నారు. ఈ ప్రదర్శనలో షాపింగ్ చేయుటలో ఒక గొప్ప మధురానుభూతిని పొందుతారని నిర్వాహకులు చెపుతున్నారు. వివాహాది వేడుకలను ఎంతో ఆడంబరంగా జరుపుకోవటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్న మీకోసం సంపూర్ణ శ్రేణి వస్త్రాల ప్రదర్శన మీ ముందుకు వచ్చేసింది. వేసవి కాలానికి కావలసిన విభిన్న నేత వస్త్రాలు అందుబాటులో ఉంచారు. దేశంలోని వివిధ ప్రాంతాల సాంస్కృతిక సంబంధాలు వెనవేసి మగ్గాల పైన నేసిన వివిధ రాష్ట్రాలకు చెందిన ఉత్పత్తులను ఈ ప్రదర్శనలో ఉంచారు. ఈ ప్రదర్శన సందర్శించటం అంటే భారతదేశ నేత సంప్రదాయాల చుట్టు ఒక యాత్ర చేసినట్లే నని నిర్వాహకులు అంటున్నారు. ఈ ప్రదర్శనలో వేలాది రకాల సిల్క్ మరియు కాటన్ వస్త్రాలు, డిజైనర్ బ్లౌజులు, కుర్తీలు మొదలైనవి అన్నీ ఒకేచోట మీకు లభిస్తాయి. నేత కార్మికులు తమ వస్త్రాల పైన 50% వరకు తగ్గింపు



ఇస్తున్నారు. ఈ ప్రదర్శనలో మహారాష్ట్ర వారి సొగసైన పైథాని సిల్క్ చీరలు, కర్ణాటక వారి బెంగుళూరు సిల్క్, సాఫ్ట్ సిల్క్ మరియు కాషిదా సిల్క్ చీరలు, పేరొందిన మధ్యప్రదేశ్ చందేరి %ఽ% మహేశ్వరి సిల్క్ చీరలు, పశ్చిమ బెంగాల్ బలూచారి, జమ్దానీ, టాంగైల్, ఢకాయ్ మస్లిన్ సిల్క్ చీరలు , లినెన్ శారీ కాంతా వర్క్ స్టిచ్ చీరలు ఎన్నో రాష్ట్రాల నుండి తయారీదారులు తెచ్చినవి నేరుగా కొనుగోలు చేయవచ్చును. ఈ ఎక్స్‌పోలో చీరలు, దుపట్టాలు మరియు సల్వార్ మెటీరియల్‌లు వివిధ డిజైన్‌లు మరియు మోడల్స్ లో లభిస్తాయి., వీటిలో బీహార్ వారి టస్సార్, మట్కా, భాగల్పూర్ సిల్క్ చీరలు, గుజరాత్ వారి సాంప్రదాయ బంధిని, కచ్ ఎంబ్రాయిడరీ %ఽ% పటోలా చీరలు, తమిళనాడుకు చెందిన కంజీవరం చీరలతో పాటుగా ఎంబ్రాయిడరీ సిల్క్ చీరలు మరియు జమ్ము %ఽ% కాశ్మీర్ తాబీ సిల్క్ చీరలు ఎన్నెన్నో ఈ ప్రదర్శనలో పొందవచ్చు. ఇంకా బనారస్ పట్టు చీరలు, జమదాని, సిఫాన్ చీరలు, లక్నవి చికాన్ వర్క్ చీరలు ఉత్తర ప్రదేశ్ నుండి వచ్చినవి మరియు రాజస్థాన్ నుండి వచ్చిన బంధిని, బందేజ్, హేండ్ బ్లాక్ ప్రింట్ చీరలు పొందవచ్చును. ఈ ప్రదర్శన 26 మే 2025 వరకు మాత్రమే. గ్రీన్ పార్క్ హెూటల్, వాల్తేరు మెయిన్ రోడ్ వద్ద ఉ.గం. 11 నుండి రా.గం. 9 వరకు ఉంటుంది. ప్రవేశం ఉచితం. అన్నిరకాల డెబిట్ %ఽ% క్రెడిట్ కార్డ్లు స్వీకరిస్తారు.

## జగన్ కలిసిన పప్పల

### పార్టీ పూర్వ వైభవం కోసం కృషి చేస్తాను.



**మాధవధార మే 21, ప్రభాతవార్త**
ఉత్తర నియోజకవర్గం వైకాపా నేతలతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంప్ ఆఫీసులో సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా ఉత్తరాంధ్ర భవన నిర్మాణ కార్మికుల నాయకుడు పప్పల లక్ష్మణరావు మర్యాదపూర్వంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిశారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రాబోయే జీవీఎంసీ ఎన్నికల్లో విశాఖపట్నం మేయర్ స్థానం వైసీపీ ఖాతాలో పడే విధంగా కృషి చేస్తానని లక్ష్మణరావు మాజీ సీఎంకు తెలియజేశారు. వాస్తవానికి సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉండే లక్ష్మణరావు కు తరచూ కూటమి నాయకుల నుంచి బెదిరింపులు వచ్చినా లెక్కచేయకుండా పార్టీ అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేయడం విశేషం. సీఎం జగన్ మోహన్ రెడ్డిని కలిసి పార్టీ అభివృద్ధి కోసం, కార్యకర్తల సంక్షేమం కోసం పలు సూచనలు చేసే విధంగా తనకు అవకాశం ఇచ్చిన నగర అధ్యక్షుడు కేకే రాజుకు, 51 వార్డ్ కార్పొరేటర్ రేయి వెంకటరమణకు పప్పల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అప్పన్న ప్రధానార్చకుడు మృతి

### రమణాచార్యులకు ఘనంగా నివాళులు



**సింహాచలం... ప్రభాతవార్త మే 21...**
శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామి వారి దేవాలయ ప్రధానార్చకుడు (2) ఇరగవరపు రమణాచార్యులు (58) గుండెపోటుతో మరణించారు.రెండు రోజుల కిందట ఆసుపత్రిలో చేరిన ఆయన చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందారు. సుమారు మూడున్నర దశాబ్దాల పాటు సింహాచలలేశుని పూజాది కైంకర్యాలలో విశేష సేవలందించిన రమణాచార్యులు అకాల మరణం పట్ల సింహాచలం దేవస్థానం ఉద్యోగులతో పాటు గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. 98 వార్డు పద్మావతి నగర్ లో నివాసముంటున్న రమణాచార్యుల ఇంటికి వెళ్ళి ఆయన మృతదేహాన్ని పలువురు సందర్శించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని సింహాద్రినాథుడు కుటుంబ సభ్యులకు ధైర్యాన్నివ్వాలని పలువురు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈయనకి భార్య కుమార్తె,కుమారుడు ఉన్నారు. రమణాచార్యుల మరణం తీరని లోటని ఆలయ వైదిక పెద్దలు, అధికారులు నివాళులర్పించారు. సింహాచలం దేవస్థానం ప్రధాన అర్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, ఏఈవో లు ఎన్ ఆనంద్ కుమార్, పిల్లా శ్రీనివాస్, మాజీ దర్మ కర్తలు గంట్ల శ్రీను బాబు, సూరిబాబు, కప్ప స్తంభము నాయుడు, ప్రసాద్ తదితరులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. రమణాచార్యులు సేవలు వీరు కొనియాడారు. అడవివరం స్మశాన వాటికలో అంత్య క్రియలు నిర్వహించారు..

## ఆరిలోవలో పారిశుద్ధ్య సామగ్రి పంపిణీ



**ఆరిలోవ, మే 21, ప్రభాతవార్త**
స్థానిక 13 వ వార్డు పరిధిలోగల ఆరిలోవ అన్నా క్యాంటీన్ వద్ద కెల్లా సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు పాత్రికొండ ధర్మారావు ఆధ్వర్యంలో వార్డులో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కొబ్బరి నూనె బాటిల్స్, సబ్బులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం శ్రమించే పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని, విధులు నిర్వహించే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు, తెదేపా నాయకులు వై. సురేష్, మజ్జి రమణి, కూటమి నాయకులు సతీష్, సంజీవరావు, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ సేవలకు ప్రోత్సాహం

### ప్రతిభ కనబరిచిన 307 మంది పోలీస్ సిబ్బందికి రివార్డులు

### క్రైమ్ రివ్యూ సమావేశంలో సిపి శంఖబ్రత బాగ్చి చేతుల మీదుగా అందజేత



**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)**
విశాఖ నగరంలోని నేరాల నియంత్రణ, నేరస్థుల అరెస్టులలో ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందికి సీపీ శంఖబ్రత బాగ్చి ప్రోత్సాహం అందించారు.. బుధవారం నిర్వహించిన క్రైమ్ రివ్యూ సమావేశంలో గత నెల ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది సేవలను ప్రోత్సహిస్తూ ఆయన 307 మందికి రివార్డ్ మంజూరు ఆర్డరును అందజేశారు. నగర పోలీసు శాఖలో హెూంగార్డు నుండి సిఐ స్థాయి అధికారుల వరకూ వారు నిర్వహిస్తున్న విధులకు తగ్గా గుర్తింపు ఇస్తూ, ప్రతి నెలా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి తగు రివార్డులను అందజేస్తున్న విషయం తెలిసిందే.. గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ నగరం గుండా రవాణా అవుతున్న గంజాయిని సీజ్ చేసిన పలు కేసులలో, చోరీ కాబడిన సొత్తు,ఇతర వస్తువులను రికవరీ చేసి, నిందితులను అరెస్టు చేసిన పలు కేసులలో, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పేరుమోసిన నేరస్తులను అరెస్టు చేయడంలో ముఖ్యపాత్ర పోషించిన కేసులో, సైబర్ క్రైమ్ కేసులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 307 మంది, హెూం గార్డు నుండి సీఐ వరకూ గల సిబ్బందికి రివార్డులు మంజూరు చేశారు. సిబ్బంది ప్రేరణ చెంది మరింత మెరుగ్గా విధులు నిర్వర్తించేలా బుధవారం క్రైమ్ మీటింగ్ లో నగర పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో సిపి రివార్డులను అందజేశారు.. ముందెన్నడూ లేని విధముగా స్వయంగా సిపి తమ ప్రతిభను గుర్తించి, ఉన్నతాధికారుల సమక్షంలో ఈ రివార్డులు అందజేయడం పట్ల సిబ్బంది మరింత సమర్ధవంతముగా విధులు నిర్వహించడానికి ఇది ఎంతో ప్రేరణగా ఉందని తెలుపుతూ సిపి డా.శంఖబ్రత బాగ్చికి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## పోలీసుల నిర్లక్ష్యం వల్ల ప్రజలకు తప్పని ట్రాఫిక్ ఇబ్బందులు





**పద్మనాభం, మే 21 , ప్రభాతవార్త :**
పద్మనాభం పోలీసుల నిర్లక్షం వల్ల మండలంలో పలు గ్రామాల కూడలిలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు.పద్మనాభం మండలంలో మద్దిగ్రామ జంక్షను,రేవిడి గ్రామ జంక్షను, పద్మనాభం జంక్షను ఉదయం, సాయంత్రం వేళలలో వాహనాలు, ప్రయాణికులతో రద్దీగా ఉండడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అలాగే ఈ జంక్షనులలో పోలీసులు లేకపోవడంతో వాహనాలు అడ్డదిడ్డంగా రావడంతో ఢీకొంటున్నాయి.ముఖ్యంగా ఆయా జంక్షనులలో ఉన్న షాపుల యజమానులు రోడ్లపై దుకాణాలు పెట్టడంతో వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. పోలీసులు ఈ షాపులను పట్టించుకోకపోవడంతో షాపుల యజమానులు వాహనదారుల మధ్య వాగ్వివాదాలు తలెత్తుతున్నాయి. ఈ జంక్షనులలో ఉదయం, సాయంత్రం వేళలలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని చాలా సార్లు స్థానిక ప్రజలు చెప్పినప్పటికీ పోలీసులు పట్టించుకోలేదని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు.రోడ్డుపై వ్యాపారులను వదిలేసి ఆయా జంక్షనుల గుండా కళ్లాలకు, పొలం పనులకు వెళ్లే రైతులను పోలీసులు ఇబ్బందిపెట్టినట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా రోడ్లపై ఉన్న దుకాణాలను తొలగించి ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## నేటి నుండి ఎన్టీఆర్ వజ్రోత్సవ వేడుకలు

### -పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్ఎల్ఏ వెలగపూడి



**విశాఖపట్నం, మే 21 ప్రభాతవార్త**
నగరానికి చెందిన 10 సంగీత, సాంస్కృతిక సంస్థలు 22 నుండి 30వ తేదీ వరకు ఎన్టీఆర్ వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా 9రోజులు పాటు సినీ సంగీత విభావరిని ద్వారకా నగర్ పౌర గ్రంధాలయంలో నిర్వహించనున్నట్టు ఆల్ ఫ్రెండ్స్ మ్యూజిక్ అసోసియేషన్, విశాఖ గాయని గాయకుల సాంస్కృతిక సంఘం అధ్యక్షులు భయ్యా శ్రీనివాస్ నటరత్న కల్చరల్ అసోసియేషన్ ,స్వరార్చన కార్యదర్శి భూపతిరావు తెలిపారు. ఈ సంధర్భాన్ని పురస్కరించుకొని తూర్పు నియోజకవర్గం ఎమ్ ఎల్ ఏ వెలగపూడి రామకృష్ణబాబు చేతులమీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేసారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ నటరత్న ఎన్టీఆర్ నటించిన చిత్ర గీతాలు రోజుకు 30 చొప్పున 300 పాటలతో స్వర నివాళి అర్పించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కృష్ణంరాజు (స్వరాంజలి), సహాయ కార్యదర్శి ఎంవీఆర్ నాగేశ్వరరావు (ఎంవీఆర్ ఈవెంట్స్ ), ఈసీ మెంబెర్ అల్లిబిల్లి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించండి

### రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచండి

### క్రైమ్ రేటు తగ్గు ముఖం పట్టేలా రాత్రి పూట నిఘా పెంచండి

### నేర సమీక్ష సమావేశంలో సీపీ శంఖబ్రత బాగ్చి



**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)**
పెండింగ్ లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి అధికారులకు ఆదేశించారు.. బుధవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో ఆయన పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ఏడీసీపీలు నుండి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు.. ఈ సందర్భంగా ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ల పనితీరును పరిశీలించారు.నగరంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టివ్ గా ఉన్న రౌడీ షీటర్లు,వారిపై పెడుతున్న నిఘా చర్యలను ఆరా తీశారు, నిన్నటి వరకూ నమోదు చేసిన ఎన్డిపిఎస్ కేసు వివరాలను సమీక్షించి, నగరం గుండా ఏటువంటి ఎన్ డి పి ఎస్ రవాణా జరగకుండా పూర్తిగా నిరోధించాలని తెలిపారు. కోర్టు తీర్పు వెలువరించిన కేసుల వివరాలు తెలుసుకున్నారు. సిపి ఇచ్చిన నంబరు కు వచ్చిన ఫిర్యాదులు ఆధారముగా పలు సమస్యాత్మక ప్రాంతాలను సిపి తెలియజేసి, ఆయా ప్రాంతాలకు సంబంధించిన స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో ఆయా సమస్యలకు పూర్తి అడ్డుకట్ట వేసేలా నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ స్టేషన్ పరిధిలో యెటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా పూర్తిగా నివారించాలని, ఆయా స్టేషన్ పరిధిలో గల నిర్మానుష్యప్రాంతాలను, సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలిస్తూ విజిబుల్ పోలీసింగ్, పికేట్, అవసరం మేరకు డికొయ్ టీంలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు పూర్తి అదుపులో ఉండాలనీ, గంజాయి ఎక్కడా ఉండరాదని, ఈవ్ టీజింగ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ వంటి ఏ స్టేషన్ పరిధిలోనూ చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, అందుకు అదనంగా వెహికల్, మెన్ ఇతర అవసరాలు ఏమైనా ఉన్నచో తనకు తెలియజేయాలని తెలిపారు.నగరంలో అన్ని పోలీస్ స్టేషన్ల లో కేసులు నమోదు చేస్తున్న తీరు, అధికారులు ఫిర్యాదుదారులతో ప్రవర్తిస్తున్న తీరు పై ఆరా తీసి, తగు ఆదేశాలు జారీ చేశారు.పోక్సో కేసుల పైన ఆరా తీశారు, నగరంలో క్రైమ్ రేటు తగ్గు ముఖం పట్టేలా రాత్రి పూట నిఘా మరింత పటిష్టం చేయాలనీ తెలిపారు. వి ఎం ఎస్(విజిటర్స్ మానిటరింగ్ సిస్టమ్) ను పూర్తిగా లా అండ్ ఆర్డర్ మరియు క్రైమ్ సిబ్బంది అందరూ వినియోగిస్తూ నిందితులను మరింత వేగముగా గుర్తించాలని తెలిపారు.సైబర్ క్రైమ్ పై మరింత బలోపేతం చేసే చర్యలపై చర్చించారు, ప్రజలకు పూర్తి అవగాహన అయ్యేలా మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు, పలు కొత్త సాఫ్ట్ వేర్ లను తీసుకొని వినియోగించాలని సూచించారు. ఉమెన్ సేఫ్టీ కు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళల పైన వేదింపులు, మహిళ మిస్సింగ్ సంబంధిత కేసులలో జాప్యం లేకుండా తక్షణమే స్పందించి ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో వారితో వ్యవహరించాలన్నారు,పోక్సో కేసుల పైన ఆరా తీశారు.కోర్టు నందు కేసులు ఎటువంటి జాప్యం లేకుండా, కన్విక్షన్ పడే కేసులు సంఖ్య పెరిగే విధముగా చేయుటకు, అధికారులు మరియు సిబ్బంది సందేహాలను నివృత్తి చేసేందుకు లోక్ అధాలత్ నందు గతంలో కంటే మరిన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఆహ్వానించి పలు న్యాయ సంబంధిత అంశాలపై పరస్పరం చర్చించి, పోలీసు అధికారులు పలు న్యాయ సంబంధిత అంశాలలో తమ సందేహాలను పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ను అడిగి నివృత్తి చేసుకున్నారు. వచ్చే నెల నిర్వహించబోవు రివ్యూ మీటింగ్ నందు ప్రతి పోలీస్ స్టేషన్ గత నెల కంటే మెరుగ్గా, క్రైమ్ తగ్గు ముఖం పట్టే విధముగా పోలీసింగ్ ఉండాలని తెలిపారు.నగర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పూర్తి పారదర్శకముగా తమ విధులు నిర్వర్తించాలని, విధులలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, అధికార దుర్వినియోగానికి పాల్పడినా, అవినీతికి పాల్పడినా తక్షణమే వారిపై కఠిన చర్యలు ఉంటాయనీ తెలిపారు.ఈ సమావేశంలో డి.సి.పి-1(ఎల్ అండ్ ఓ) అజితా వేజెండ్ల, డి.సి.పి-2(ఎల్ అండ్ ఓ) డి.మేరి ప్రశాంతి, డి.సి.పి(అడ్మిన్) కృష్ణ కాంత్ పటేల్, డి.సి.పి(క్రైమ్స్) కే.లతా మాధురి , నగర ఏ.డి.సి.పి లు, ఏ.సి.పి లు, స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు ఇతర అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన సిబ్బందికి సత్కారం

### పోస్టింగ్ ఆర్డర్లను అందజేసిన సీపీ శంఖబ్రత బాగ్చి





**( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)**
సిబ్బంది సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇస్తూ నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి విశాఖ కమిషనరేట్ నందు కొత్త ఒరవడికి శ్రీకారం చుడుతూ పదోన్నతి పొందిన సిబ్బందిని సత్కరించి, పదోన్నతి ర్యాంకులతో పాటుగా పోస్టింగ్ ఆర్డర్ అందజేయు కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం విధితమే. అందులో భాగంగా బుధవారం నగర పోలీసు కమిషనరేట్ కు చెందిన 8 మంది సిబ్బందికి పదోన్నతులు అందజేశారు. నలుగురు హెడ్ కానిస్టేబుళ్ళు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లుగా , ముగ్గురు కానిస్టేబుళ్ళు, హెడ్ కానిస్టేబుళ్ళుగా , ఒక ఆర్మడ్ కానిస్టేబుల్ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందారు. సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక ప్రాధాన్యం ఎల్లప్పుడూ ఇచ్చే సిపి పోలీసు శాఖ నందు పదోన్నతి పొందిన సదరు సిబ్బందిని వారి కుటుంబ సభ్యులతో పాటుగా నగర పోలీసు సమావేశమందిరం (టెంపుల్ ఆఫ్ లెర్నింగ్) కు ఆహ్వానించి , నూతన పదోన్నతి సంబంధించిన ర్యాంకులను, పోస్టింగ్ ఆర్డర్లను ఇతర ఉన్నతాధికారులతో కలిసి స్వయంగా అందజేశారు

## జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ కార్యదర్శి సూరకాశి నారాయణరావు మృతి



**పద్మనాభం,మే 21,ప్రభాతవార్త :**
మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ కార్యదర్శి సూరకాశి నారాయణ రావు ( 79) బుధవారం మృతి చెందారు. నారాయణరావు 1976 లో ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పనిచేసి పదవికి రాజీనామా చేసి 1977 లో ఉత్తరాంధ్రలో మొదటిసారిగా శాంతినికేతన్ పేరుమీద రెసిడెన్షియల్ కాన్వెంట్ పెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని గ్రామ పెద్దలు చెప్పారు. ఇదే పాఠశాలలలో వేలాది విద్యార్థులు విద్యనభ్యసించి విదేశాలలో ఉద్యోగాలు చేస్తున్నారు.అలాగే ఇదే పాఠశాల ఆవరణలో నారాయణరావు చొరవతో 1991లో నిర్వహించిన ఉత్తరాంధ్ర కాంగ్రెస్ ప్లీనరీ సమావేశాలకు అప్పటి పిసిసి అధ్యక్షుడు మల్లు అనంతరాములు హాజరయ్యారు.కాంగ్రెస్ పార్టీకి అనేక సేవలందించారు. గురువారం ఉదయం మృతుడు నారాయణరావుకి స్వగ్రామంలో అంత్యక్రియలు జరుగుతాయని చెప్పారు.

## ప్రజా సేవలో స్మార్ట్ పోలీసింగ్

### వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పోలీస్ సేవలు

### వాట్సాప్ నంబర్ - 95523 00009

### విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి



**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)**
ప్రజా సేవలో విశాఖ పోలీస్ స్మార్ట్ పోలీసింగ్ ను అందుబాటులోకి తీసుకొచ్చారు..కొత్త డిజిటల్ సేవల ద్వారా ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా సేవలను అందించే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు.. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పోలీస్ సేవలను అందిస్తున్నారు.. ఇకపై ఎఫ్ఐఆర్ (ఎఫ్ఐఆర్) ను వేగంగా, సులభంగా డిజిటల్ రూపంలో పొందవచ్చు అని నగర పోలీసులు పేర్కొన్నారు. ఇక పోలీస్ స్టేషన్‌కు వెళ్లే అవసరం లేదని మొబైల్ నుంచే పోలీస్ సేవలను పొందవచ్చని అంటున్నారు..ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ పోలీస్ సేవలు ప్రజలకు మరింత చేరువ చేయాలన్న లక్ష్యంతో ఈ డిజిటల్ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని లబ్ధి పొందాలని కోరుతున్నాం అన్నారు. అన్ని పోలీస్ స్టేషన్లలో సంబంధిత సమాచారం, పాంఫ్లెట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పోలీస్ సేవలను ఇలా పొందండి స్టెప్ 1: మీ మొబైల్ నుంచి 95523 00009 నెంబర్‌కు "హాయ్" అని వాట్సాప్‌లో మెసేజ్ చేయండి. స్టెప్ 2: వచ్చిన మెనూ నుంచి "సిటిజన్ సర్వీసెస్" లేదా పౌర సేవలు ఎంపిక చేయండి. స్టెప్ 3: అందుబాటులో ఉన్న సేవల నుంచి మీరు అవసరమైన సేవను ఎంచుకోండి. ఉదాహరణకు: ఎఫ్ఐఆర్ డౌన్లోడ్, ఎఫ్ఐఆర్ స్థితి తెలుసుకోవడం. స్టెప్ 4: అవసరమైన వివరాలు నమోదు చేసి సమర్పించండి. వెంటనే మీ మొబైల్‌ఫోన్‌లో ఎఫ్ఐఆర్‌ను డౌన్లోడ్ చేసుకోవచ్చు లేదా దాని స్థితి తెలుసుకోవచ్చు.

## శ్రీ యోగ సిద్ధాంజనేయస్వామికి అష్టోత్తర శత కలశాభిషేకం



**విశాఖపట్నం, మే 21 ప్రభాతవార్త**
జాతీయ రహదారి సూర్యానగర్లో వేంచేసి ఉన్న శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామి ఆలయంలో హనుమజ్జయంతి ఉత్సవంలో భాగంగా రెండవ రోజు శ్రీ పాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో ఆలయ అర్చకులు ఆరవెల్లి శ్రీకాంత్ ఆచార్యులు సహచర అర్చక బృందం మంగళధ్వని, వేద మంత్రాలతో శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామికి , ఉత్సవమూర్తికి , శ్రీ సీతారామచంద్ర పట్టాభిషేకమూర్తులకు పంచామృత అభిషేకములు, వివిధ నదీ జలాలతో, సుగంధ ద్రవ్యములతో సిద్ధం చేసిన అష్టోత్తర శతకలశ స్నపనం నిర్వహించారు. విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు . శ్రీరామ నామస్మరణతో వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు యశోద దంపతులు , జి శేషాచార్యులు , ఆలయ కమిటీ సభ్యులు , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ , అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ కు సహకరించే నిందితులు అరెస్టు



**(విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త)**
విశాఖ నగర పోలీసులు "ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్" మోసాలుపై ఉక్కుపాదం మోపి, వారి కార్యకలాపాలను నియంత్రిస్తున్నప్పటికీ సైబర్ క్రైమ్ నిందితులు అక్కడక్కడ వారి ఉనికి చాటుతూనే ఉన్నారు.. ఈ మేరకు విశాఖ నగర సైబర్ క్రైమ్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.. తాజాగా ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ఇతర గేమింగ్ బెట్టింగ్ కార్యకలాపాలను నిర్వహిస్తూ అరెస్ట్ అయిన నిందితుల స్టేట్మెంట్ ఆధారంగా పరారీలో ఉన్న నిందితులను సైబర్ క్రైమ్ పోలీసు అరెస్ట్ చేశారు.. విజయనగరం జిల్లా కి చెందిన గండి గణేశ్ , పల్లి రామకృష్ణ అలియాస్ హరీష్ ను చాకచక్యంగా అరెస్ట్ చేశారు.. నిందితుడు వద్ద నుండి 2 స్మార్ట్ మొబైల్ ఫోన్లు స్వాధీన పరుచుకున్నారు. వాటిని పరిశీలించి బెటింగ్ కోసం ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. నిందితులను రిమాండ్ కు తరలించారు. ఆన్లైన్ , ఆఫ్లైన్ బెట్టింగ్లలో తక్కువ డబ్బుల పెట్టుబడికి ఎక్కువ లాభాలు వస్తాయని ప్రజలకు ఆశ చూపించి లక్షల రూపాయలు కొల్లగొట్టడం జరుగుతుందనీ తద్వారా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.. బెట్టింగ్ గేమ్స్ జోలికి వెళ్ళకుండా ఉండాలని మనవి చేశారు.ఎవరైనా ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ బెట్టింగ్ నిర్వహించిన, నిర్వహిస్తున్న వారికి సహకరించిన, లేదా మీరు బెట్టింగ్ లో పాల్గున్న చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. సైబర్ క్రైమ్ పిర్యాదుల కొరకు సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా 7995095799 నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు..

## హనుమాన్ జయంతికి ఆలయాలు సిద్ధం



**పద్మనాభం, మే 21, ప్రభాతవార్త:**
మండలంలో పలు గ్రామాలలో ఈనెల 22 న జరగనున్న హనుమాన్ జయంతికి హనుమాన్ దేవాలయాలను ప్రజలు సిద్ధం చేసారు. ఉదయం నుండి హనుమంతుడుకి పలు రకాల పూజలు నిర్వహించనున్నట్లు అర్చకులు చెప్పారు. ఆలయాలకు రంగులు వేసి ముస్తాబు చేసారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో అన్నదానాలను ఏర్పాటు చేసారు.

## "మిరాకిల్ బేబీ" అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన మెడికవర్ వైద్యులు .



**విశాఖపట్నం, మే 21 ప్రభాతవార్త**
వైద్య నైపుణ్యం, అంకితభావానికి నిదర్శనంగా విమెన్ అండ్ చైల్డ్ జగదాంబ మెడికవర్ హాస్పిటల్స్, 550 గ్రాముల బరువున్న ఆడ శిశువును విజయవంతంగా మెడికవర్ వైద్యులు రక్షించారు. ఈ దంపతులను విమెన్ %ఽ% చైల్డ్ జగదాంబ మెడికవర్ హాస్పిటల్స్‌లోని చీఫ్ నియోనాటాలజిస్ట్ డాక్టర్ సాయి సునీల్ కిషోర్, అతని నిపుణుల నియోనాటల్ బృందానికి రిఫర్ చేశారు. అంకితభావంతో కూడిన బృందం కఠినమైన క్రిమిరహిత ప్రోటోకాల్‌లను అనుసరించింది. సంరక్షణ చర్యలను అమలు చేసిందని డాక్టర్ సాయి సునీల్ కిషోర్ వివరించారు. డాక్టర్ మౌనిక, డాక్టర్ విజయ్, డాక్టర్ శ్రీరంగ బహుళ-క్రమశిక్షణా, సాధారణ పెరుగుదల, అభివృద్ధి యొక్క ప్రోత్సాహకరమైన సంకేతాలను చూపుతూ స్థిరమైన మరియు ఆరోగ్యకరమైన స్థితిలో డిశ్చార్జ్ చేయబడింది. "ఈ విజయవంతమైన ఫలితం ఒక నిజమైన అద్భుతం,విమెన్ %ఽ% చైల్డ్ మెడికవర్ హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉన్న అధునాతన నియోనాటల్ కేర్ మౌలిక సదుపాయాలు మరియు మా అసాధారణ బృందం యొక్క అవిశ్రాంత నిబద్ధతతో ఇది సాధ్యమైంది" అని డాక్టర్ సాయి సునీల్ కిషోర్ అన్నారు.

## 50,51 వార్డులలో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం మే 21 ప్రభాతవార్త**
విశాఖ నగర అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ 5వ జోన్ పరిధిలోని 50, 51 వార్డులలో పలు అభివృద్ధి పనులకు ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పి.విష్ణుకుమార్ రాజు, ఆయా వార్డుల కార్పొరేటర్లు వావిలిపల్లి ప్రసాదు, రెయ్యి వెంకటరమణ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగర అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా 50వ వార్డు పరిధిలోని మురళి నగర్ వాకర్స్ పార్క్ అభివృద్ధి పనులకు, మాధవధార సాయిరాం నగర్ కొండం ప్రాంతాలలో జీవీఎంసీ నిధుల నుండి సుమారు రూ . 58.90 లక్షల అంచనా వ్యయంతో సిసి రోడ్లు, కాలువలు నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. అలాగే 51 వ వార్డు భీమ్ నగర్ లో జీవీఎంసీ నిధుల నుండి సుమారు రూ . 16.20 లక్షల అంచనా వ్యయంతో సామాజిక భవన నిర్మాణానికి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులతో కలిసి శంకుస్థాపన చేశామన్నారు. వార్డులలో ప్రజలకు అవసరమైన కనీస మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గం పనిచేస్తుందని ప్రజలకు సంక్షేమం తో పాటు అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం చేపడతామని, ఉత్తర నియోజకవర్గం లోని ప్రతి వార్డుపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని శాసన సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, ఉప కార్య నిర్వాహక ఇంజనీరు భరణి, సహాయక ఇంజనీర్లు సతీష్, రత్నాకర్, పలువురు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 68వ వార్డ్ పారిశుధ్య కార్మికులకు సబ్బులు కొబ్బరి నూనె పంపిణీ



**గాజువాక, మే 21,ప్రభాతవార్త :**
జీవీఎంసీ 68వ వార్డులో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికులకు వార్డ్ కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ సబ్బులు కొబ్బరి నూనెలను పంపిణీ చేసారు. బుధవారం వార్డులోని పారిశుధ్య కార్మికులను వారికి అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. వారి స్వీయ ఆరోగ్య పరిరక్షణకోసం సబ్బులను కొబ్బరి నూనెలను పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో వార్డ్ సానిటరీ ఇన్స్పెక్టర్, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## దళితులపై జరిగిన దాడి పట్ల
# నర్సీపట్నం డి.ఎస్.పి పోతిరెడ్డి విచారణ .!

నక్కపల్లి ,ప్రభాతవార్త

మండలం లోని డొంకాడ గ్రామంలో దళితుల పై ఆ గ్రామానికి చెందిన కొంతమంది దాడి చేసిన సంఘటనపై నర్సీపట్నం డిఎస్ పి పోతిరెడ్డి శ్రీనివాసరావు మంగళవారం గ్రామంలో విచారణ చేపట్టారు. ఒక పెళ్లి రిసెప్షన్ లో పెళ్లి కుమారుడు సెల్ఫోన్ పోయిన నేపథ్యంలో ఆ గ్రామంలో ఉన్న దళితులకు పెళ్లి కుమారుడు కుటుంబము మధ్య జరిగిన ఘర్షణ పై వచ్చిన ఫిర్యాదు మేరకు పద్నాలుగు మంది పైన కేసు నమోదు చేసిన విషయం పాఠకులకు తెలిసినదే.! దీని పై మంగళవారం నర్సీపట్నం డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాస్ సిఐ కె. కుమార్ స్వామి ఆధ్వర్యంలో డొంకాడ గ్రామంలో విచారణ చేపట్టారు. ముందుగా సంఘటన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఇరు వర్గాల వారిని విచారించి పలు వివరాలు సేకరించారు. దాడి జరగడానికి గల కారణాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డొంకాడ ఎస్సీ కాలనీ సందర్శించారు. ఈసందర్భంగా దళితులకు జరిగిన అన్యాయంపై ఆయన ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వారిపై తగు చర్య తీసుకోవాలని బాధితుల ఆయనను కోరారు. ఈ విచారణకు డిఎస్ పి తో పాటు సబ్ ఇన్స్పెక్టర్ సన్ని బాబు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.ఏసు, నాసా సంస్థ ప్రతినిధులు శ్రీను, శాంతి కుమారి, కూరపాటి అప్పారావు,ఈది కన్నా రావు , నొక్కి శివ,బీరా రమణ, నొక్కి అప్పారావు, సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు.



## విద్యార్థులకు గణితంలో మెలకువలు

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని చిన దొడ్డిగల్లు గ్రంథాలయములో రిసోర్స్ పర్సన్ నడిగట్ల సాంబశివరావు గణితము పట్ల మెలికవలు తెలియజేస్తూ సులభముగా లెక్కలు నేర్చుకోగలమని విద్యార్థులకు వివరించారు. నక్కపల్లి మండలం చిన దొడ్డి గల్లు శాఖా గ్రంథాలయంలో బుధవారము వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు సందర్భంగా గ్రంథాలయాధికారి కే. జనార్దన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయుడు సాంబశివరావు పాఠశాల విద్యార్థులకు గణితం పట్ల సులభ రీతిలో గణిత సూత్రాలు పజిల్స్ సుడోకో నేర్పించారు. విద్యార్థులకు గణితం సూత్రాలు తెలియజేశారు. లెక్కలు నేర్చుకుంటే మెదడు మంచి పదును గా పనిచేస్తుందని విద్యార్థులతో లెక్కలపై అవగాహన కల్పించారు. పుస్తక పట్టణము పై ఆసక్తి పెరగాలి విద్యార్థులందరూ గ్రంథాలయానికి వెళ్లి వారికి నచ్చిన పుస్తకాలు చదవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి. కవిత అన్నారు. గ్రంథాలయంలో నిర్వహించుచున్న వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థు లు పుస్తకాలు చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది వి. రమణమ్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు హనుమాన్ జయంతి.. ఉత్సవాలు ఘనంగా ఏర్పాట్లు.!

నక్కపల్లి, ప్రభాతవార్త



నక్కపల్లి పట్టణం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద గురువారం జరిగే చరిత్ర కలిగిన అభయాంజనేయ స్వామి జయంతి మహోత్సవాలకు ఆలయ కమిటీ ఘనంగా ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా గురువారం ఉదయం గణపతి పూజా కార్యక్రమాలతో ప్రారంభమవుతున్నాయని హనుమాన్ కమిటీ తెలిపారు. ఈ జయంతి సందర్భంగా వేలాది మంది భక్తులు దర్శనానికి వస్తారనే ముందస్తుగా ఏర్పాట్లు చేశారు. భక్తులు దర్శనార్థం స్వామివారిని విశేష అలంకరణతో సిద్ధం చేశారు. జయంతి సందర్భంగా ఆలయ సమీపంలో ఉన్న సుబ్బిరామరెడ్డి కల్యాణ మండపం వద్ద అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గురువారం సాయంత్రం చిన్న పల్లకిలో అభయాంజనేయ స్వామి తిరువీధి సేవను నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలని కమిటీ కోరారు.



## అన్న క్యాంటీన్ కు స్థల పరిశీలన

చోడవరం, మే 21, ప్రభాతవార్త



చోడవరం లో అన్న క్యాంటీన్ బుధవారం ఏర్పాటుకు ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న పంచాయతి స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎం ఎస్ రాజు బుధవారం పరిశీలించారు. చోడవరానికి అన్న కాంటీన్ మంజూరు అయిన సందర్భంగా స్థలాన్ని పరిశీలిస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఇక్కడ క్యాంటీన్ నిర్మాణం జరిగితే నిత్యం అనేక మంది పేదవారికి ఆహార లభ్యత చేకూరగలదన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు గూనురు మల్లు నాయుడు , వార్డు మెంబర్ తానవరపు శ్రీను ఎంపీటీసీ నాయుడు ,సకురు కోటేశ్వరరావు ,గర్ల్స్ హై స్కూల్ ఛైర్మన్ గుమ్మల సత్తిబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లి బాబు , ఈఓ నారాయణ రావు , మండల సర్వేయర్ దినేష్ , పార్థు రాజు , శ్యామ్ పాల్గొనడం జరిగింది.

## నానాజీని అభినందించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి

నక్కపల్లి, ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ,వైఎస్ఆర్ సిపి అధినేత డాక్టర్ వైయస్ జగన్మోహన్ రెడ్డి ని నక్కపల్లి మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ కలసిన సందర్భంలో మండల పరిషత్ కి సంబంధించిన పలు విషయాల ఆయన దృష్టికి తీసుకెళ్లి నేపథ్యంలో తెలుసుకున్న జగన్మోహన్ రెడ్డి నానాజీని అభినందిస్తూ అదే స్పూర్తితో మండల పరిషత్ ను ముందుకు నడిపించాలని భుజం తట్టి సంతోష్ వ్యక్తం చేశారు.

## ఉపాధి హామీ పనులపై ఎండిఓ దెందుకూరు సమీక్ష .!

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని ఉపాధి హామీ పనులపై బుధవారం సాయంత్రం ఎండిఓ దెందుకూరి సీతారామరాజు టెక్నికల్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో జరుగుతున్న పనులు విషయంలో ప్రతిరోజు ఎన్ని దినాలు చేస్తున్నారు. అనుకున్న లక్ష్యాలు సాధిస్తున్నారు లేదా అనేది అడిగి తెలుసుకున్నారు. అత్యధిక పని దినాలు నమోదు అయ్యేటట్లు కృషి చేయాలని సూచించారు. అనంతరం మండలంలోని పంచాయతీల్లో ఫారం పాంట్స్ తోపాటు హార్టికల్చర్ ప్లాంటేషన్ ఇంకుడు గుంతలు తోపాటు పెండింగ్లో ఉన్న ప్రతి పనులకు సంబంధించి చర్చించారు . ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఈ నీటి తొట్టెలను చూసి సంతృప్తి అర్థం చేశారు. ఆయనతోపాటు ఏపీవో భాగ్యలక్ష్మి కార్యదర్శి లు మూర్తి, అప్పలరాజు తదితరులు ఉన్నారు.

## వ్యక్తి అరెస్టు.!

నక్కపల్లి, ప్రభాతవార్త



తోపులాట సందర్భంగా జరిగిన ఘర్షణలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన సంఘటనపై అందుకు బాధ్యులైన నిందితుడిని సిఐఎల్. రామకృష్ణ ఆధ్వర్యంలో రిమాండ్ కు తరలించారు. రామకృష్ణ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎస్. రాయవరం మండలం తిమ్మాపురం శివారు కోనవారిపాలెం గ్రామానికి చెందిన కరక సత్తిబాబు, ధారబోయిన అప్పారావులు కలసి గొర్రెలు కాసుకుంటారని, ఈనెల ఎనిమిదో తేదీన ఇరువురి మధ్య మాట పెరిగి అప్పారావు సత్తిబాబును చేత్తో తోయడంతో రోడ్డు మీద పడి తలకు బలమైన గాయం అయిందని చెప్పారు. గాయపడిన సత్తిబాబును చికిత్స నిమిత్తం నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా 19వ తేదీ రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నారని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన అనంతరం నిందితుడైన ధారబోయిన అప్పారావును బుధవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని సీఐ రామకృష్ణ స్థానికులు లేఖలు తెలిపారు. ఇది ఇలా ఉండగా మెట్ల పైనుంచి జారిపడి తీవ్రంగా గాయపడిన ఒక వ్యక్తి బుధవారం తెల్లవారుజామున మృతి చెందిన సంఘటన.! ఎస్ .రాయవరం మండలం సైతార్ పేట గ్రామానికి చెందిన వీసం నాగేశ్వరరావు (35), ఈనెల 17వ తేదీ రాత్రి మేడ పైనుంచి బాత్రూం కోసం కిందికి దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి పడటం వలన తలకు బలమైన గాయం అయిందని, పరిస్థితి గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ ఎల్. రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## షర్మిల ఆమరణ నిరాహార దీక్ష భగ్నం
### - అరెస్ట్ చేసి తీసుకెళ్లిన పోలీసులు

గాజువాక,మే 21,ప్రభాతవార్త



విశాఖ ఉక్కు ప్రైవేటీ కరణను వ్యతిరేకిస్తూ కూర్మన్నపాలెం ఉక్కు దీక్ష శిబిరం వద్ద బుధవారం పీసీసీ చీఫ్ షర్మిల చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేశారు. తొలగించిన స్టీల్ ప్లాంట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కూర్మన్నపాలెం స్టీల్ ప్లాంటు ధర్నా శిబిరంలో మధ్యాహ్నం నుంచి ఆమె దీక్ష చేస్తున్నారు. రాత్రి 10గం కు దీక్ష ను భగ్నం చేసి అక్కడి నుంచి పోలీసులు ఆమెను తరలించే ప్రయత్నం చేయగా, ప్లాంట్ కార్మికులు, కాంగ్రెస్ కార్య కర్తలు అడ్డుకున్నారు. ఆందో ళనకారులను చెదరగొట్టి పోలీసులు ఆమెను పోలీస్ జీప్ లో తరలించారు. కాగా విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణ కోసం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నిరాహార దీక్ష చేస్తే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం. 6రోజుల వరకు వేచి ఉందని విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణ కోసం,కార్మికుల భవిష్యత్తు కోసం వైయస్ షర్మిల నిరహర దీక్ష చేబడితే కూటమి ప్రభుత్వం కొన్ని గంటల పాటు కూడా వేచి చూడాలేకపోవడం దారుణమని ఉక్కు కార్మికులు మండిపడ్డారు. మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రభుత్వాల కుట్ర అర్థం అవుతుంది అని ఆగ్రహం వ్యక్తం చేసారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రభుత్వం ఎందుకు అంత భయపడుతుందో కార్మికులు అందరూ అర్థం చేసుకోవాలని అన్నారు.

## ఉపమేయర్ దల్లి గోవిందరాజుపై దళితులు ఆగ్రహం

గాజువాక,మే 21,ప్రభాతవార్త



పెదగంట్యాడ ఫైర్ స్టేషన్ జంక్షన్ వద్ద నూతనంగా ఎన్నికైన జీవీఎంసీ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు మంగళవారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసేటప్పుడు బూట్లు వేసుకొని దండవేయడం దారుణమని బుధవారం దళిత నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు. దేశానికి దశ దిశ చూపిన మహనీయుడు, ప్రపంచం కొనియాడిన మేధావి, భారత మాత ముద్దుబిడ్డ, దళితుల ఆశాజ్యోతి, భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను అవమానించడమె నని ఆందోళన వ్యక్తం చేసారు. అంబేద్కర్ ను అవమానించిన వారు ఉప మేయర్ పదవికి అనర్హులు అని మండిపడ్డారు. దళిత నాయకులు, స్థానిక ఎస్సీ సెల్ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు కొంతమంది వ్యక్తులు బూట్లుతో వేసుకొని అంబేద్కర్ దండం వేయడం చాలా బాధాకరమైన విషయం బూట్లతో అక్కడ నిల్చడం తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఎస్సీ నాయకులు,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మేము తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగం పట్ల గౌరవం లేని వాళ్ళు పదవులు అనుభవించడానికి అనర్హులు అని మండిపడుతూ తక్షణమే బడుగు బలహీన వర్గాలకు,దళితులకు ఉప మేయర్ దల్లి గోవిందరాజు బె షరతుగా క్షేమాపన చెప్పాలని డిమాండ్ చేసారు.

## విదేశీ సిగరెట్లు విక్రయాలపై టాస్క్ ఫోర్స్ కొరడా
### - చిన గంట్యాడలోని కిరాణా దుకాణంపై దాడి పోలీస్ అదుపులో నిందితుడు...
### - పలు బ్రాండ్ల విదేశీ సిగరెట్లు స్వాధీనం

విశాఖ క్రైమ్, ప్రభాతవార్త

విశాఖ నగరంలో విదేశీ సిగరెట్లను విక్రయిస్తున్న వ్యక్తిని టాస్కోఫ్పర్స్ పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు..మంగళవారం రాత్రి విదేశీ సిగరెట్ల విక్రయాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది.. దీంతో నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రాత బాగ్చి ఉత్తర్వుల మేరకు గాజువాక పీఎస్ పరిధిలోని జగ్గు జంక్షన్, కణిత రోడ్, చిన గంట్యాడలోని చంద్రమోళి కిరాణా షాపుపై నగర దాడి చేశారు.. విదేశీ సిగరెట్లు విక్రయిస్తున్న కింతలి చంద్ర మోళి ను అదుపులోకి తీసుకున్నారు.. అతని నుండి బ్లాక్ డైరున్ 38 ప్యాకెట్లు, ఎస్సే లైట్లు 8 బ్యాండెల్స్/ 80 ప్యాకేలు ,ఎస్సే గోల్డ్ (స్పెషల్) 5 బ్యాండెల్స్ 50 ప్యాకెట్లు, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొన్నారు. తదుపరి విచారణ మొత్తం అతని గాజువాక పోలీసులుకు అప్పగించారు..

## స్వామి వారికి ఇచ్చిన
## బంగార ఆభరణాలకు రసీదులు ఇవ్వండి.!
### - ఇన్స్పెక్టర్‌ను కోరిన భక్తులు..

నక్కపల్లి, ప్రభాతవార్త

మొక్కుబడులు తీర్చుకునే సమయంలో ఉపమాక వెంకటేశ్వర స్వామికి సమర్పించిన బంగారు ఆభరణాలకు రసీదులు ఇవ్వాలని కోరుతూ బుధవారం దేవస్థానం మాజీ ఛైర్మన్, మాజీ జడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు ఆధ్వర్యంలో ఆలయ ఇన్స్పెక్టర్ కూర్మేశ్వరరావుకు పలువురు గ్రామస్తులతో పాటు ఆభరణాలు ఇచ్చిన భక్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో కొండబాబు, మరో భక్తుడు క్రరీ గురుతోజి లు మాట్లాడుతూ ఎస్. రాయవరం మండలం వమ్మ వరం గ్రామానికి చెందిన శ్రీకాకుళలపు బంగారు శెట్టి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్న సమయంలో తులం బంగారం శతమానాలు చేయించేందుకు ప్రధాన అర్చకులైన గొట్టుముక్కల ప్రసాద్ ఆచార్యులు వారికి మార్చి 9వ తేదీన అందజేయడం జరిగిందని చెప్పారు. ఆ సమయంలో ఇచ్చిన బంగారానికి రసీదు ఇమ్మని అడగ్గా ఉత్సవాలు సమయంలో ఉన్నామని తరువాత ఇస్తామని చెప్పడం



జరిగిందని వారు చెప్పారు. ఇదే కాకుండా ఉపమాక గ్రామానికి చెందిన క్రరీ గురుతోజి మార్చి 10వ తేదీన మొక్కుబడులు సందర్భంగా స్వామివారికి పావుతలం బంగారం అర్చకులైన సాయి గోపికి అందజేయడం జరిగిందని, రసీదు అడగ్గా ఉత్సవాల సమయంలో ఉన్నామని తరువాత ఇస్తామని చెప్పారని ఆయన తెలిపారు. ఇప్పటివరకు ఇచ్చిన బంగారానికి రసీదు ఇవ్వలేదని తక్షణమే రసీదు అందజేయాలని కోరుతూ ఇరువురు ఈవో కి వినతి పత్రం అందజేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ మేరకు ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులను స్థానికులు లేఖలు అడగ్గా భక్తులు ఇచ్చిన ఆభరణాలు గుడిలోనే ఉన్నాయని ఉత్సవాల సందర్భంగా రసీదులు ఇవ్వలేకపోయామని చెప్పారు. ఈ విషయంపై ఈ విషయంపై స్థానిక విలేకరులతో ఇన్స్పెక్టర్ కూర్మేశ్వరరావు మాట్లాడుతూ ఆభరణాలు ఇచ్చినట్లు ఎటువంటి సమాచారం తనకు అందలేదని ఈ విషయంపై టీటీడీ ఉన్నత స్థాయి అధికారులకు తెలియజేస్తానని తెలిపారు. వారితోపాటు ఇన్స్పెక్టర్ ని కలసిన వారిలో సర్పంచ్ ప్రగడ వీరబాబు, టిడిపి నాయకులు కొప్పిశెట్టి జగదీష్ ,తోలేటి శ్రీను, వాసు తదితరులు ఉన్నారు.

## ఆందోళన వద్దు.. అదుపులోనే జ్వరాలు..!
### - జాజులబందకు ఎంపీడీవో బృందం
### - రోడ్డుకై గ్రామస్తుల మొర

కొయ్యూరు, మే 21, ప్రభాతవార్త



ప్రస్తుతం జాజులబంద గ్రామములో జ్వరాలు అదుపు లోనే ఉన్నాయని, గ్రామస్తులు ఆందోళన చెందాల్సి న అవసరం లేదని ఎంపీడీవో జీడివి ప్రసాద్ రావు అన్నారు. మండలంలోని మారుమూల మూలపేట పంచాయతీ, జాజులబంద గ్రామంలో ఇటీవల జ్వరాలు ప్రబలి, ఒకరు మృత్యువాత పడటం, గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించడం తెలిసిందే. ఈ మేరకు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం ఎంపీడీవో ప్రసాదరావు, పంచాయతీ కార్యదర్శి రవీంద్ర, సిబ్బంది గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో జ్వరాలు పరిస్థితి పై, అందుతున్న వైద్య చికిత్స పై ఆరా తీశారు. కొన్నేళ్లుగా మారుమూల జాజులబంద, పరిసర ఆదివాసీ గ్రామాలకు ఏ సౌకర్యం అందలన్నా. రోడ్డే ప్రధానంగా ప్రధాన సమస్య అని ముందుగా మంజూరై నిర్మాణ దశలో ఉన్న రహదారిని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పిఓతో పాటు ఇంజీరినింగ్ అధికార్లు పూర్తి చేయించాలని జాజుల బంధ గిరిజనులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. మృతిరాలు బాలిక తండ్రి పాంగి రామారావు, ఇతర గ్రామస్తులతో సమావేశమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జ్వరాలతో బాధపడుతున్న పలువురు బాధితులను పరామర్శించిన ఎంపీడీవో, మలేరియా ఆఫీసర్ నీలకంఠం కార్యదర్శి రవీంద్ర లు గ్రామస్తులతో మాట్లాడారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ జాజుల బందతో పాటు పలు శివారు ఎత్తయిన కొండలపై నున్న గ్రామాలకు ఏ ప్రభుత్వ సౌకర్యం పొందాలన్నా, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నా విద్య, వైద్యం పొందటంతో పాటు ప్రభుత్వ సిబ్బంది తమ గ్రామాలకు రావాలన్న, ప్రజలు రాకపోకలు సాగించాలన్నా ప్రధానమైన సమస్య "రోడ్డు నిర్మాణమే"అని తెలిపి నట్టు ఎంపీడీవో ప్రసాద్ రావు తెలిపారు. ప్రస్తుతం గ్రామంలో జ్వరాలు తగ్గుముఖం పట్టినట్టు గ్రామస్తులు తెలిపినట్టు ఎంపీడీవో తెలిపారు. సదరు బాలిక కు ఆరోగ్యం బాగోలేదనే విషయం వైద్య సిబ్బంది ఎవరికీ ముందుగా తెలియపర్చలేదని, సొంత వైద్యం చేసుకోవటం వల్ల వికటించి వాంతులతో మరణించినట్టు తెలియ జేసినట్టు అధికార్లు ఎంపీడీవో ప్రసాద్, నీలకంఠం లు తెలిపారు. ప్రస్తుతం ఈ గ్రామంలో రెగ్యులర్ గా శానిటేషన్ మరియు డ్రింకింగ్ వాటర్ క్లోరినేషన్ చేయవలసిందిగా సంబధిత కార్యదర్శి, డిప్యూటీ ఎంపీడీవో లకు ఎంపీడీవో ప్రసాద్ రావు ఆదేశించినట్టు కార్యదర్శి రవీంద్ర తెలిపారు.

## 68వ వార్డ్ పారిశుధ్య కార్మికులకు సబ్బులు కొబ్బరి నూనె పంపిణీ

గాజువాక, మే 21,ప్రభాతవార్త



జీవీఎంసీ 68వ వార్డులో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికులకు వార్డ్ కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ సబ్బులు కొబ్బరి నూనెలను పంపిణీ చేసారు. బుధవారం వార్డులోని పారిశుధ్య కార్మికులను వారికి అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. వారి స్వీయ ఆరోగ్య పరిరక్షణకోసం సబ్బులను కొబ్బరి నూనెలను పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో వార్డ్ సానిటరీ ఇన్స్పెక్టర్, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## చింతపల్లిలో యోగాంధ్ర దినోత్సవ కార్యక్రమం

**చింతపల్లి, మే 21, ప్రభాతవార్త**




అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా రాష్ట్రంలోని రెండు కోట్ల మందిని భాగస్వాములను చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర క్యాంపెయిన్ ను మండల పరిషత్ అధ్యక్షులు కోరాబు అనూషదేవి, ఎంపీడీవో యు ఎస్ వి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధ వారం ప్రత్యేక ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే నెల 21 నుంచి 27 వరకు ట్రైనింగ్ అండ్ ట్రైనర్స్ శిక్షణ ఉంటుందన్నారు. మే 28 నుంచి జూన్ 3 వరకు మండల స్థాయిలో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఉంటుందని, జూన్ 4 నుండి 16 వరకు గ్రామ వార్డు స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవో చైర్మన్‌గా ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని ,అలాగే గ్రామపంచాయతీ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి చైర్మన్ గా మరొక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యోగాభ్యాసం వల్ల వివిధ పనులతో అలసిన మనసుకు ,శరీరానికి ప్రశాంతత దొరకడంతో పాటు ఏకాగ్రతను పెంపొందించుకొని దినచర్యను రెట్టింపు ఉత్సాహంతో పని చేయడానికి దోహదపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగా చేయడానికి కొంత సమయాన్ని కేటాయించాలన్నారు. యోగా వల్ల శరీరంలో వచ్చే చాలా రోగాలను నియంత్రించడానికి అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్య క్రమంలో చింతపల్లి ఏటీడబ్ల్యుఓ జయ నాగలక్ష్మి, మండలంలోని ఉపాధ్యాయులు ,పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు హాజరయ్యారు. అనంతరం చింతపల్లి లో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## డ్రాయింగ్ పోటీలు

**డుంబ్రిగుడ రూరల్, మే 21, ప్రభాతవార్త**




వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శాఖ గ్రంథాలయంలో చిన్నారులకు డ్రాయింగ్ పోటీలు మంగళవారం జరిగింది. గ్రంథాలయ అధికారిణి సునీత ఆధ్వర్యాన మ్యూజికల్ డ్రాయింగ్ పోటీలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఆటలు ఆరోగ్యకరంగా ఉండడానికి దోహదపడుతుందని ఆమె అన్నారు. విజ్ఞాన శిబిరంతో చిన్నారుల్లో ఉత్తేజం వస్తుందన్నారు.

## నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉన్నాయి

**- చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడిఆర్ ఆళ్ల అప్పలస్వామి**

**చింతపల్లి, మే 21, ప్రభాతవార్త**



ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం చింతపల్లిలో వరి(ఆర్‌జిఎల్ 2537 శ్రీకాకుళం సన్నాలు) రకం దాదాపు 11 టన్నుల నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉన్నాయని చింతపల్లి ప్రాంతీయవ్యవసాయ పరిశోధన స్థానం ఏ డి ఆర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. ఈ విత్తనాలు 25 కిలోల బస్తా 1075 రూపాయలకు(కిలో 43 రూపాయలకు) విక్రయించడానికి విశ్వవిద్యాలయం నిర్ధారించిందన్నారు. ఈ రకమైన విత్తనాలు 150 రోజులలో పంట చేతికి అంది వచ్చి మంచి దిగుబడిని ఇస్తుందని ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన రైతులు ఈ విత్తనాన్ని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం చింతపల్లి నుండి కొనుగోలు చేసుకోవచ్చుని తెలిపారు. మరిన్ని వివరాలకు బిఎన్ సందీప్ నాయక్ శాస్త్రవేత్త (సేద్య విభాగం) వారిని సంప్రదించాలని కోరారు. వివరాలకు 988511 2564 నెంబర్ కు సంప్రదించవచ్చు అన్నారు.

## గ్రామ సమస్యలను పరిష్కరించేదిశగా అపూర్వభరత్ అడుగులు

**మోతుగూడెం, మే 21, ప్రభాతవార్త**



చింతూరు ప్రాజెక్ట్ అధికారి అపూర్వభరత్ (ఐటిడిఏ) వారు అధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారదిశలో భాగంగా మంగళవారం నాడు మోతుగూడెం విచ్చేసారు. ఏపీ జెన్కో అతిథిగృహం మీటింగ్ హాల్ నందు ఏపి జెన్కో మరియు ఐటిడిఏ అనుబంధ శాఖలు, ప్రజా ప్రతినిధులు లోకల్ గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించడం జరిగినది. మొదట మోతు గూడెం డ్రైనేజీ వ్యవస్థ ఆర్వో ఎఫ్ ఆర్ పట్టా భూములు త్రాగు నీరు జెన్కో గెస్ట్ రూమ్స్ సమస్యలు గురించి చర్చించడం జరిగినది. తదుపరి ప్రాధమిక హెల్త్ సెంటర్ కన్స్రక్షన్ కోసం సదరు జెన్కో మరియు తహాశీల్దార్ వారితో చర్చించి వెంటనే ప్రాధమిక హెల్త్ సెంటర్ యొక్క భూమి ను గుర్తించి ప్రక్రియని వేగవంతం చేయాలని ఆదేశించారు.తదుపరి మోతు గూడెం విలేజ్ లో స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులు కోరటం జరిగినది. ఫోర్బే క్యాంప్ ఒడియా క్యాంప్ ఇంతలూరు వాగు మరియు తడికావాగు గ్రామాల్లో విద్యుత్ సదుపాయం కొరకు ప్రతిపాదనలు పంపించడం జరుగుతుంది అని చెప్పినారు. 2016 లో మంజూరు అయిన ఇళ్ళ నిర్మాణాలు ఆగి పోయిన వాటి గురించి అడగ్గా దానికి సంబంధించిన శాఖతో చర్చించి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తాము అని చెప్పినారు.ఈ కార్యక్రమంలో జెన్కో చీఫ్ ఇంజినీర్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వరప్రసాదు, తహసిల్దార్ చింతూరు ఎంపీడీవో మోతుగూడెం ఎస్సై.సాధిక్ యం.పి.టి.సి వేగి.నాగేశ్వరరావు, ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన ఆచారాలతో గంగాలమ్మ పండుగ

**రాజవొమ్మంగి, మే 21, ప్రభాతవార్త**





జడ్డంగి గ్రామంలో బుధవారం గిరిజన ఆచార సాంప్రదాయాలతో గంగాలమ్మ తల్లి పండుగ ఘనంగా నిర్వహించారు. పి.హెచ్.సి ప్రక్కనున్న ఎస్టీ కాలనీ(గిరిజన కాలనీ) వాసులు ఐక్యంగా పండుగను చేశారు. దూబాలమ్మ తల్లి, దుర్గాదేవి, ఏడూళ్లమ్మ తల్లి ఆలయాల వద్ద చేరుకొని ముగ్గురు దేవతలకు పసుపు, కుంకుమ, గాజులు, నూతన వస్త్రాలు, నైవేద్యాలను పెట్టి దీప, దూపంతో పూజలను చేసి మొక్కులను తీర్చుకొన్నారు. నంద రాట, కోలాట, డప్పులు శబ్దాలుతో పండుగ ఘనంగా జరిగింది. గ్రామ ప్రజలు అందరూ ఆరోగ్యంతో బాటు పంటలు సుభిక్షంగా పండి అనందంగా ఉండాలని అమ్మవార్లను కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, మోడిద వెంకటేశ్వర్లు, తాటికొండ సత్యనారాయణ, వంటిపల్లి పాపారావు, దబ్బకోట కాసులమ్మ, గూడెం బంగార్రాజు, తాటికొండ శ్రీనివాసు, సాగిన భీమరాజు, పొదుగు నూకరాజు, తెడ్ల లక్ష్మయ్య, తాటికొండ సత్యనారాయణ, దబ్బకోట చిన్ని, పొదుగు లక్ష్మి, తాటికొండ పార్వతి, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహన తనిఖీలు

**రాజవొమ్మంగి, మే 21, ప్రభాతవార్త**




జడ్డంగి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఎస్. ఐ. చిన్నబాబు ఆధ్వరంలో బుధవారం పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలను నిర్వహించారు. రికార్డులు లేనివారికి జరిమానాలను కూడా వేశారు. ట్రైనీ మహిళా ఎస్. ఐ.లు సత్యవతి, శ్రీలతలకు వాహన తనిఖీల్లో చేయాల్సిన విధులు పట్ల ఎస్. ఐ. చిన్నబాబు శిక్షణను ఇచ్చారు. ప్రతీ వాహనదారులు ప్రయాణ సమయంలో రికార్డులు వెంట ఉండాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్లను దరించాలని ఎస్.ఐ అవగాహనను కల్పించారు. ప్రవేటు వాహనదారులు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించు కోరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఐ చిన్నబాబు, ట్రైనీ ఎస్.ఐ లు సత్యవతి, శ్రీలత, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి,, ఏ.పి.ఎస్.పి. పోలీసులు విధులను నిర్వహించారు.

# ఆర్‌అండ్‌బి శాఖ అధికారుల నిర్లక్ష్యం..









**ముంచంగిపుట్, మే 20, ప్రభాతవార్త**

***- రోడ్డు ప్రమాదాలకు బలైపోతున్న నిండు ప్రాణాలు***
***- ఏళ్లతరబడి కానరాని జంగిల్ క్లియరెన్స్***
***- జాడలేని ఆర్ అండ్ బి శాఖ అధికారులు.***
***- కలెక్టర్ గారూ.. ఆర్‌అండ్‌బి అధికారులపై దృష్టి పెట్టండి సారూ...!***

ఆర్‌అండ్ బి శాఖ అధికారుల నిర్లక్ష్యంతో రోడ్డు ప్రమాదాల్లో నిండు ప్రాణాలు బలైపోతున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్టు మండల పరిధిలో ఆర్‌అండ్బి ప్రధాన రహదారులలో పలుచోట్ల రోడ్డుకు ఇరువైపులా భారీగా తుప్పలు పెరిగిపోవడంతో మలుపుల వద్ద ఎదురెదురుగా వాహనాలు ఢీకొన్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. రోడ్డు ప్రమాదాల్లో చాలావరకు వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారు. నిధుల లేమి ఏమో తెలియదు గానీ లేదా ఆర్‌అండ్బి శాఖ అధికారుల నిర్లక్ష్యమే కానీ తరచు ప్రమాదాలు చోటుచేసుకుని పలు కుటుంబాల్లో విషాదఛాయాలు నింపుతున్నాయి. పెదబయలు మండలం, బంగారుమెట్ట నుండి ముంచంగిపుట్టు మండలం జోలపుట్టు వరకు ప్రధాన ఆర్‌అండ్బి రహదారి విస్తరించి ఉంది. ఈ ప్రధాన రహదారులలో కొన్నిచోట్ల రోడ్ల కిరువైపులా భారీగా గోతులు ఏర్పడటంతో పాటు ప్రధాన రహదారిలో పిచ్చి మొక్కలు పెరిగిపోయి ప్రమాదభరితంగా దర్శనమిస్తుంది. దీంతో మలుపుల వద్ద వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని సమయాల్లో ద్విచక్రవాహనాలతో పాటు భారీ వాహనాలు ఎదురెదురుగా ఢీక్కొని ప్రమాదాల ఘటనల్లో అధిక శాతం వాహన చోదకులు మృత్యువాత పడుతున్నారు. నెల రోజుల వ్యవధిలో పదుల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. తాజాగా రెండు రోజుల వ్యవధిలో జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతిచెందారు. మే 19న సోమ వారం పెదబయలు మండలం అడుగులపుట్టు పంచాయితీ పరిధిలో గల కొత్తపుట్టు గ్రామ సమీపంలోని మలుపు వద్ద జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ మృతి చెందగా.. మరో సాధారణ గిరిజన యువకుడు మృత్యువాత పడ్డాడు. ఈ సంఘటన మరవక ముందే మే 20న మంగళవారం సాయంత్రం జరిగిన రెండు ద్విచక్ర వాహనాల ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాల య్యాయి. ఇలా వరుస సంఘటనలు చోటు చేసుకుంటుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. వరుస ప్రమాదాలు జరుగుతున్న సంబంధిత ఆర్‌అండ్‌బిశాఖ అధికారులు కన్నెత్తి చూడకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, పాలకులు, ప్రభుత్వ అధికారులు ముఖ్యంగా ఆర్‌అండ్బి శాఖ అధికారులు స్పందించి ఆర్‌అండ్బి ప్రధాన రహదారులలో ఏపుగా పెరిగిపోయిన తుప్పలను తొలగించి, ప్రధాన రహదారులలో గుంతలను పూడ్చి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని, ముఖ్యంగా ప్రధాన రహదారులపైన, ఆర్‌అండ్‌బి అధికారులపైన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రహదారుల భద్రతపై రోడ్డు ప్రమాదాలపై ఆర్‌అండ్బి శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిన ఉంది.

## ఆదివాసి స్పెషల్ డీఎస్సీ సాధనకై 25న భవిష్యత్ కార్యచరణ సమావేశం

**పాడేరు, మే 21, ప్రభాతవార్త**



ఆదివాసి స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వం తో దప దపాలుగా జరి గిన చర్చలలో భాగంగా ఈనెల 20న రాష్ట్ర కేబినెట్ సమావేశంలో స్పెషల్ డిఎస్సి పై 100 ఉద్యోగ రిజర్వేషన్ పై చర్చిస్తారని భావించాం కానీ అటువంటి చర్చ లేకపోవడం వలన ఈనెల 25వ తేదీన భవిష్యత్ కార్యచరణ రూపొందించి ఈ మెగా డీఎస్సీ లోనే 5 షెడ్యూల్ ప్రాంతంలో స్పెషల్ డిఎస్సీ ప్రకటించాలని లేదా 5షెడ్యూల్ ప్రాంతంలో గల పోస్టులన్నీ మినహాయింపు ఇచ్చి ప్రత్యామ్నాయ జీవో ఇచ్చిన తర్వాత ఏజెన్సీ ప్రాంతాల్లో స్పెషల్ డి ఎస్ సి నోటిఫికేషన్ విడుదల చేయాలని ఈ మా డిమాండ్ ను పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామన్నారు. ఈనెల 25న జరుగు సదస్సు లోగా అన్ని మండలాల్లో ఆదివాసి స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ ఆధ్వర్యంలో మండల సదస్సులు ఏర్పాటు చేసి అన్ని మండలాల్లో గల ముఖ్యమైన నాయకులతో ఈనెల 25వ తారీఖున ఆర్యసరణ రూపొందిస్తాం. కార్యక్రమంలో ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ జిల్లా చైర్మన్ కుడుముల కాంతారావు, జిల్లా కన్వీనర్ సాగిన ధర్మన్న పడాల్ కో కన్వీనర్ కూడా రాధాకృష్ణ, సలహాదారులు సలీం మాస్టర్ చీకటి నాగేశ్వరరావు, కోకన్వీనర్ వంతల నాగేశ్వరరావు, భాను సిహెచ్ రావు, ధనుంజయ్, ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపి జెన్‌కో సిఎస్ఆర్ సేవలు శూన్యం..!!

**మోతుగూడెం, మే 21, ప్రభాతవార్త**



సీలేరు కాంప్లెక్స్ మోతుగూడెం పొల్లూరులో 460 మెగావాట్లా విద్యుత్ ఉత్పత్తి ద్వారా వేలకొట్ల రూపాయల ఆధాయం ! నీటి వనరులు తదితర మార్గాలను వినియోగించుకుంటు వార్షికంగా కోట్లా లో లాభాలు అర్జిస్తుంది. తద్వారా సంస్ద రాష్ట్ర అభివృద్దిలో విద్యుత్ ఉత్పత్తి ద్వారా అదిక లాభాలను అర్జిస్తూ రాష్ట్ర ఖజానాను సమకూర్చుటలో భాగస్వామ్యమోవటం హర్షించదగిన విషయమే! కాని వార్షిక లావాదేవిల్లో పరిసర గ్రామాలో నివసించే గిరిజన ఇతర ప్రజలకు సోషల్ వెల్ఫేర్ సర్విస్ క్రింద వార్షికంగా సుమారుగా15 శాతం ఇండస్ట్రీయల్ యాక్ట్ నిబందనలు సూచనల అనుసరించి రోడ్లూ త్రాగునీరు విద్యా వైద్యం పారిశుద్యం తదితర మోళిక సదుపాయాలు కల్పించవలసిన భాద్యతకూడా ఉంది. కానీ!! పేరు గొప్పా! ఊరు దిబ్బా! అన్న చంధంగా ఉంది. ఇక్కడ ప్రాజేక్ట్ అధికారులు ప్రజాప్రతినిదుల పనితీరు! కారణం తూతూ మంత్రంగా ఆరోగ్యరధం వైద్యసేవలు !కొద్దిమందికే త్రాగునీరు సరపరా మరియు అరకొర వీధికుళాయిలు!!ఇక ప్రవేటు వ్యక్తుల నివాస ప్రదేశాలకైతే శానిటేషన్ నిర్వాహణ గాని ఫాగింగ్ గాని అందని ద్రాక్షే!! తియ్యనా అన్నట్లు ఉంది" ఏపి జెన్ కో సిఎస్ఆర్ సేవాలు!! ఇలాంటి సేవలతో జెన్ కొ ఇక్కడ అధికారుల పెత్తనం వారి ఇష్టరాజ్యంగా పాడుబడ్డ అద్దెఇల్లలు మరమ్మత్తులు చేసుకుంటానికికూడా మోకాలు అడ్డుతు ఇబ్బందులకు గురిచేస్తున్నారు.50 సంవత్సరాలుగా నివసించే వారికి కని సమానవత విలువలను ప్రక్కనబెట్టి ఉంటే ఉండండి లేకపోతే పోండి అనే ధోరణి ఇక్కడ నెలకొనటనంతో వీళ్ళా జీవనగమనానికి సంస్ద ఏవిధంగా పనిచేస్తుందోనన్నా అంధోళనతో ప్రజ వ్యతిరేకత నెలకొనటంతో సియస్ఆర్ సేవలు నిర్లక్ష్యం పై ప్రజలు నిలదీసే పరిస్దితి ఇప్పుడు నెలకొంది. ఏళ్లా తరబడి కాలక్షేపం చేసుకుంటు వచ్చేసింది. కాని స్దానిక గిరిజనులు ఇతరులు మా అవసరాలు తీర్చండి మాకు ఎలాంటి సదుపాయాలు సంస్ద కల్పించటం లేదని ఇప్పుడిప్పుడే మేల్కొంటు అధికారులను నిలదీయటం మొదలెట్టారు.!కారణం! (సి.యస్ ఆర్)సేవలు అంటు ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని జెన్ కొ మాకు ఏ విధంగాను మోళిక సదుపాయాలు కల్పించటం లేదని వాపోటం తో అధికారులకు అనేకపర్యాయాలు విన్నవించుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా చింతూరు ఐటిడిఏ పిఓ అపూర్వభరత్ మంగళవారం నాడు మోతుగూడెం విచ్చేసి గ్రామస్తులతో వారి వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. లికిత పూర్వకంగా వ్రాసి ఇమ్మని తెలిపారు.పరిష్కరించే దిశగా జెన్ కొ యాజమాన్యం నకు తెలియచేస్తానన్నారు.తద్వారా గ్రామాల మోళిక సదుపాయల కల్పనకు అటు ప్రభుత్వంతో పాటు ఇటు జెన్కొ సియస్ఆర్ నిదుల సమికరణ ద్వారా గ్రామాల అభివృద్దికి బాటలు వేద్దామని సూచనలతో నిర్ణయం తీసుకుంటామని తెలిపినట్లు యం.పి.టి.సి వేగి.నాగేశ్వరరావు తెలిపారు.

## స్వర్ణ ఆంధ్ర 2047 లక్ష్యంగా కూటమి అడుగులు

**- సచివాలయాల క్రమబద్ధీకరణకు చర్యలు**

**రాజవొమ్మంగి, మే 21, ప్రభాతవార్త**




స్వర్ణ ఆంధ్ర 2047 లక్ష్యంగా సమర్ధవంతంగా పాలన అమలు చేయడానికి గ్రామ వార్డు, సెక్రటేరియెట్స్ ను జనాభా ప్రాదిపదికన క్రమబద్ధీకరణ చేసేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు ముందుకేస్తోంది. గ్రామ సచివాలయాలను ఏ, బి, సి గ్రేడ్ లుగా విభజించే చర్యలకు ఆదేశాలు జారీ చేసింది. ఏ గ్రేడ్ లో 2,500 కంటే తక్కువ జనాభా, బి గ్రేడ్ 2,500 నుండి 3,500 జనాభా, సి గ్రేడ్ లో 3,501 కంటే ఎక్కువ జనాభాగా విభజించారు. ఏ గ్రేడ్ లో 1. పంచాయతీ సెక్రటరీ లేదా డిజిటల్ అసిస్టెంట్ 2. వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లేదా మహిళా పోలీస్ మాత్రమే ఉండవచ్చు. బి గ్రేడ్ లో పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లేదా మహిళా పోలీస్ ఉండవచ్చు. సి గ్రేడ్ లో పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్ అసిస్టెంట్. మహిళా పోలీస్ ఉంటారు. రెవిన్యూ కూడా క్లస్టర్లు గా విభజన జరుగుతుంది.

## భారత సైన్యానికి మద్దతుగా తిరంగర్ యాత్ర ర్యాలీ

**హుకుంపేట, మే 21, ప్రభాతవార్త**




మండల కేంద్రంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో భారత సైన్యానికి మద్దతుగా బుధవారం తీరంగదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమ కూటమి నాయకులు మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులను అంతం చేయాలని ఆపరేషన్ సింధూర్ పేరుతో మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో పాకిస్తాన్ ఉగ్రవాదులను మట్టుపెట్టే కార్యక్రమాన్ని భారత సైన్యం మొదలుపెట్టిందని ,ప్రపంచం ఎప్పుడు శాంతిగా ఉండాలని భారత్ కోరుకుంటుందని కాని పాకిస్తాన్ మాత్రం ఉగ్రవాదులను పెంచి పోషించడం ప్రపంచానికే చాలా ప్రమాదకరం గా అయిందన్నారు. భారత వీర సైనికులు పాకిస్తాన్ ఉగ్ర వాదుల్ని మట్టుపెట్టే కార్యక్రమాలు చేస్తున్నారని భారత సైన్యానికి భారత ప్రజలు ఎప్పుడు మద్దతుగా ఉంటారని తెలిపారు.ఉగ్రవాదం నశించాలని ఇండియన్ ఆర్మీ భారత్ ప్రభుత్వం జయ కేతనం ఎగరవేస్తుందని ఈ సందర్భంగా కూటమి నాయకులు జాతీయ జెండా పట్టుకొని తిరంగా ర్యాలీలో కూటమి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాంగి రాజారావు, బాకూరు సర్పంచ్, బాకూరు, వెంకటరమణ, దారేలా సర్పంచ్, పాంగి, పాండురంగస్వామి, అండిభ సర్పంచ్, తమర్ల, సత్యనారాయణ, కుమాడా మాజీ, సర్పంచ్, కూడా వెంకట్రావు, గాసన్న, తిరుపతిరావు లక్ష్మణుడు,తదితరులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## అరకులోయలో నేడు ఘనంగా హనుమాన్ జయంతి

**అరకులోయ, మే 21, ప్రభాతవార్త**

అరకులోయ పెట్రోల్ బంక్ సమీపంలో వెలసిన శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో నేడు స్వామివారి జయంతి ఉత్సవం ఘనంగా జరగనుంది. ఈ మేరకు ఆలయ కమిటీ నాయకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి ఉత్సవం సందర్భంగా ఆలయంలో ఉదయం 6 గంటల నుండి 12 గంటల వరకు భక్తుల గోత్రనామాలతో నిత్యపూజలు నిర్వహించబడినని,అలాగే సాయంత్రం ఐదు గంటలకు లక్ష నామ సింధూర పూజ, 1000 తమలపాకుల పూజ నిర్వహించబడునని ఈ సందర్భంగా ఆలయ కమిటీ తెలిపింది. ఆయా పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.

# ఏపీయూడబ్ల్యూజే నూతన ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా ఎల్ బి వెంకటేశ్వరరావు ఏకగ్రీవం

**అరకులోయ, మే 21, ప్రభాతవార్త**

**- నూతన కార్యవర్గం ఎంపిక**



ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) అరకులోయ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎల్ బి వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. బుధవారం స్థానిక ఓ ప్రైవేటు అతిథి గృహం లో అరకులోయ, అనంతగిరి, దుంబ్రిగుడ మండలాలకు చెందిన (ఏపీయూడబ్ల్యూజే) ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విశాఖ ఉమ్మడి జిల్లా రూరల్ మాజీ అధ్యక్షులు సి.హెచ్.బి.ఎల్ స్వామి సమక్షంలో అరకులోయ నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎంపిక జరిగింది. ఎన్నికలో అరకులోయ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు తోపాటు కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో అరకులోయ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎల్ బి వెంకటేశ్వరరావును, ప్రధాన కార్యదర్శిగా రావు పల్లి రవి ని తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షులుగా దురియా గోవర్ధన్, విలియం కేరి, లక్ష్మణరావు, ఎస్ సోమేశ్వరావు ఎంపిక కాగా సంయుక్త కార్యదర్శులుగా ఎస్ ఆనంద్, కృష్ణ బాబు, శ్రీను, కోశాధికారిగా అనిల్, సహాయ కోశాధికారిగా ఓ సంజీవరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ప్రత్యేకంగా జరిగిన ఈ సమావేశంలో ఏపీయూడబ్ల్యూజే అరకులోయ ప్రెస్ క్లబ్ ఎలక్ట్రానిక్ మీడియా సాహ ఉపాధ్యక్షులుగా కె రమేష్ బాబు, ఎస్.కె రెహమాన్, సహా సంయుక్త కార్యదర్శులు గా దూరియా ప్రశాంత్ కుమాం , కె హరిబాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అరకులోయ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు ఎల్ బి వెంకటేశ్వరరావు పాత్రికేయుల సంక్షేమం కొరకు ఏపీయూడబ్ల్యూజే నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఐకమత్యంతో పనిచేసే సమాజంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ, మన యూనియన్ ద్వారా పాత్రికేయుల సమస్యలను కూడా పరిష్కరించుకుందామని చెప్పారు. అరకులోయ ప్రెస్ క్లబ్ కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉమ్మడి జిల్లా ఏపీయూడబ్ల్యూజే రూరల్ మాజీ అధ్యక్షులు సి హెచ్ బి ఎల్ స్వామి , అనకాపల్లి ఏపీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు విజయ్, నీలాద్రి, జిల్లా నాయకులు బి నాగరాజు, సత్యనారాయణ, ప్రభుదాసు, శ్రీనివాస్, రాజేష్ లు మాట్లాడుతూ యూనియన్ పరంగా పాత్రికేయుల సంక్షేమానికి కృషి చేస్తామని చెప్పారు. పాత్రికేయుల మధ్య ఐక్యత ఉండాలని అలా ఉన్ననాడే దేనినైనా సాధించవచ్చునని పేర్కొన్నారు. కాగా ఏపీయూడబ్ల్యూజే అరకులోయ ప్రెస్ క్లబ్ సమావేశానికి నూతన కార్యదర్శి రావుపల్లి రవి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అరకులోయ ప్రెస్ క్లబ్ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు డేవిడ్, కొండ, ఆనంద్, ప్రణీత్ , జగదీష్, రాజు, ఈశ్వర్ రావు, బాబి, అప్పారావు, లెనిన్, కుమార్, వెంకటేష్, చందు, లక్ష్మణ్, సంతోష్, నరేంద్ర, నగేష్, సుధాకర్, ఈసు బాబు, కోటి, మల్లేష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి కేసుల్లో పరారీలో ఉన్న

# ముద్దాయిలను అరెస్ట్ చేయాలి

- ముఖ్యకూడల్లో సిసి కెమెరాలు ఏర్పాటుపై అవగాహన చేయాలి
- పోలీస్ స్టేషన్ల భద్రత లో అప్రమత్తంగా ఉండాలి
- సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్డర్





**పాడేరు,మే21, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆద్వర్యంలో పాడేరు లో ఉన్న పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా లో ఉన్న పోలీసు అధికారులు తో నెలవారీ నేర సమీక్ష సమావేశం బుదవారం నిర్వహించారు.ఈ సమీక్షలో ఎస్పీ అపరిష్కృతంగా ఉన్న వాటి విచారణ,కేసుల గురించి అడిగి తెలుసుకొని తగు సూచనలు సలహాలను చేసారు, పిర్యాదిదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, వారికి తగు భరోసా ఇవ్వాలని, త్వరగా దర్యాప్తు చేసి ఛార్జి షీట్లు కోర్టులో ఫైల్ చేయాలని, పెండింగ్ లో ఉన్న ఎన్.బి.డబ్ల్యూ వెంటనే అమలు చేయాలని, గంజాయి కేసుల్లో పరారిలో ఉన్న ముద్దాయిలను అరెస్ట్ చెయ్యాలని, ఎఫ్.ఎస్.ఎల్, పి.ఎం మరియు ఊండ్ సర్టిఫికెట్స్ తీసుకుని కేసులు దర్యాప్తు పూర్తి చెయ్యాలని ఎస్పీ ఆదేశించారు. డ్రోన్లు లను విశృతంగా వినియోగించి గంజాయి సాగు మరియు రవాణా అరికట్టడానికి డైనమిక్ చెకింగ్ చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. మత్తు పదార్థాలు, సైబర్ నేరాల గురించి విశృతంగ గ్రామాల్లో ప్రచారం చేయాలన్నారు. విద్యా సంస్థలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు, ముఖ్యమైన ప్రదేశాల్లో,కూడలిలో సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకొనే విధంగా ప్రజలకు మరియు వ్యాపారస్తులకు అవగాహన కల్పించాలన్నారు. నేరాలు జరగకుండా క్రైం టీంలతో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయాలని, ప్రక్క రాష్ట్రాల్లో మావోయిస్టులు కదలికలు ఎక్కువగా ఉన్నందున పోలీస్ స్టేషన్ల భద్రత తో సిబ్బంది అప్రమత్తంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు., ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు కదిలికలు దృష్ట్యా రోడ్లు మరియు కల్వర్టులు విస్తృతంగా బాంబ్ డిస్పోజల్ టీంతో మరియు డాగ్ స్క్వాడ్ లతో తనిఖీలు చేయాలన్నారు. మావోయిస్టులు కదలికలు గూర్చి ఇన్ఫర్మేషన్ సేకరించి పై అధికారుల సూచనల మేరకు తగు చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు, మిలిషియా మరియు మావోయిస్టులు ఎక్కువగా సరెండర్ అవ్వుతునందున ఎవరైనా లొంగిపోతే వారికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వంలు సహాయ సహకారాలు అందిస్తామని గ్రామాల్లో అవగాహన కల్పించి భరోసా కల్పించాలని ఎస్పీ అమిత్ బర్దర్ సూచించారు, జిల్లాలో ఉత్తమ సేవలందించిన 8 మంది సిబ్బందికి నగదు రివార్డ్ తో పాటు ప్రశంసా పత్రాలు ఎస్పీ అందజేశారు.ఈ సమీక్షలో ఎడిషినల్ ఎస్.పి (అడ్మిన్) కూనిబిల్లి ధీరజ్, చింతపల్లి, నవ్ జ్యోతి మిశ్రా, చింతూరు ఏ. ఎస్.పి పంకజ్ కుమార్ మీనా, రంపచోడవరం డి.ఎస్.పి, జి.సాయి ప్రశాంత్, పాడేరు డి.ఎస్.పి ఎస్.కె. సహహబాజ్ అహ్మద్, డి.సి. ఆర్.బి ఇన్స్పెక్టర్ సంజీవరావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ బి.అప్పలనాయిడు మరియు జిల్లాలో ఉన్న పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# మలేరియా నివారణకు అధిక ప్రాధాన్యత

- డిప్యూటీ డైరెక్టర్ రామానందం.

**చింతపల్లి మే 21 ప్రభాతవార్త.**



మలేరియా నివారణకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని జాతీయ వాహక సంబంధ వ్యాధుల నియం త్రణ కార్యక్రమం(ఎన్వీబీడీసీపీ) డిప్యూటీ డైరెక్టర్ ఏ.టీ. రామనందం అన్నారు. బుధవారం చింతపల్లి మండలంలో పర్యటించిన ఆయన స్థానిక ఏరియా ఆస్పత్రి, లోతుగెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. చెరుకుంపాక లు గ్రామంలో జరుగుతున్న దోమల మందు పిచికారిని పరిశీలించారు. ఈసందర్భంగా ఎన్వీబీడీసీపీ డిప్యూటీ డైరె క్టర్ మాట్లాడుతూ దోమల వల్ల కలిగే వ్యాధులను నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంద న్నారు. గిరిజన ప్రాంతంలో ప్రధానంగా మలేరియా నిర్మూలనకు చర్యలు చేపట్టిందన్నారు. మలేరియాతో ఒక్కరు మరణించరాదన్నారు. గిరిజన ప్రాంతంలో మలేరియా కేసులను సకాలంలో గుర్తించడం జరుగుతుందన్నారు. రోగు లకు వ్యాధి సోకిన వెంటనే చికిత్స అందిస్తున్నారన్నారు. గ్రామ స్థాయిలోనే మలేరియాను గుర్తించేందుకు ఆశ కార్య కర్తల వద్ద వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచామన్నారు. గత ఏడాది మలేరియా కేసులు నమోదైన గ్రా మాల్లో దోమల మందు పిచికారి జరుగుతుందన్నారు. రెండో విడతలో ప్రతి గ్రామంలోనూ దోమల మందు పిచికారి చేస్తామన్నారు. ప్రజలు దోమ తెరలు వినియోగించడం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంపై వైద్య ఆరోగ్యశాఖ, మలేరియా సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారన్నారు. ప్రధానంగా గృహాలు, వీధుల్లో నీరు నిలువ లేకుండగా చూసుకోవాలన్నారు. ప్రాదమిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆస్పత్రిల్లో మలేరియా రోగులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల న్నారు. జ్వరబాధితులకు సకాలంలో రక్త పరీక్ష చేయడం, వ్యాధి నిర్ధారణ జరిగితే వెంటనే చికిత్స ప్రారంబించాల న్నారు. మలేరియా నిర్మూలనకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, క్షేత్ర స్థాయి వైద్యసిబ్బంది సమన్వయంతో ఏ నిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి(జీఎంవో) తులసి, ఏఎంవో సత్యనారయాణ, సిట్ యూనిట్ అధికారులు బుక్కా చిట్టిబాబు, కన్నబాబు, ఎం.టీ.ఎస్.లు గుమ్మ యుగంధర్, శ్రావణి పాల్గొన్నారు.

ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ

# ఏం. మల్లికార్జున నాయక్‌ను కలిసిన ఆదివాసి జేఏసీ

**పాడేరు,మే21, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ మరియు అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో



బుదవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో సచివాలయంలో ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఏం. మల్లికార్జున నాయక్ ని కలిసి షెడ్యూల్డ్ అడ్వజరీ కౌన్సిల్ ఏర్పాటు చేసి కౌన్సిల్ ద్వారా షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని, మెగా డీఎస్సీలో ఏజెన్సీ ఉపాధ్యాయ పోస్టులను మినహాయించి స్థానిక గిరిజన అభ్యర్థులచే మాత్రమే భర్తీ చేయాలని కోరడం జరిగింది. ప్రిన్సిపల్ సెక్రెటరీ సానుకూలంగా స్పందిస్తూ ఒకటి రెండు రోజుల్లో ట్రైబల్ అడ్వైజర్ కౌన్సిల్ ఏర్పాటుకు జీవో విడుదల చేస్తామని అలాగే మెగా డీఎస్సీలో అన్ని పోస్టులు స్థానిక షెడ్యూల్డ్ ట్రైబ్స్ అభ్యర్థులతో భర్తీ చేయడానికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి ప్రయత్నం చేస్తామని ఈ విషయములో ఆదివాసుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని పాల్గొన్న ప్రతినిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ రాష్ట్ర నాయకులు,మాజీ శాసనసభ్యులు నిమ్మక జయరాజు, ముడియం శ్రీనివాసరావు, జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అల్లూరి జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖ్య శేషాద్రి అల్లూరు జిల్లా ఆదివాసి జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర, గిరిజన ఉద్యోగుల సంఘం అల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం, ఎపిసిపి ఎస్ఇఎ అధ్యక్షులు మాషాడ ఈశ్వరరావు, జేఏసీ న్యాయ సలహాదారులు కే. శ్రీనివాసరావు, మడవి నెహ్రూకంగల శ్రీనివాసరావు, గిరిజన విద్యార్థి సంఘం అల్లూరు జిల్లా అధ్యక్షులు కిరిసాని కిషోర్, నాయకులు మక్కయ్య పాల్గొన్నారు.

# చింతూరు ఐటీడిఏ ఆధ్వర్యంలో యోగ డే





**చింతూరు మే 21 ప్రభాతవార్త**

చింతూరు ఐటీడిఏ అధ్వర్యంలో బుధవారం యోగ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చింతూరు ఐటీడిఏ నుండి ఆశ్రమ బాలికల పాఠశాల చింతూరు వరకు వివిధ శాఖల ఉద్యోగులతో ర్యాలీ గా వచ్చి యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. యోగా ఆంధ్రా 2025 భాగంలో మే 21 నుండి యోగా కార్యక్రమం ప్రారంభించడం జరిగింది అని ప్రాజెక్టు అధికారి అపూర్వభరత్ పేర్కొన్నారు. ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ యోగా వలన ఆరోగ్యంగా ఉండొచ్చు అని యోగ వలన కలిగే ప్రయోజనాలు మరియు ప్రతి ఒకరు వారి ఆరోగ్యం కోసం ఒక ముప్పై నిమిషాలు యోగాకు కేటాయించాలని అని ప్రాజెక్టు అధికారి తెలిపారు. ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ యోగా కు సంబంధించిన ఆసనాలు అందరితో వేయించడం జరిగినది. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ చింతూరు,ఏటీడబ్ల్యూఓ చింతూరు,తహశీల్దార్ చింతూరు,ఎంపీడీవో చింతూరు అధికారులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం

**నర్సీపట్నం,మే 21,ప్రభాతవార్త:**

నర్సీపట్నంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు నంగిన రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు అబీడ్ సెంటర్లో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ అనకాపల్లి జిల్లా ఓబీసీ చైర్మన్ బొంతు రమణ మాట్లాడుతూ ప్రస్తుతం దేశ ప్రజలు అనుభవిస్తున్న సాంకేతికకు రాజీవ్ గాంధీ ఆద్యుడని తెలిపారు. భారతదేశానికి ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. కంప్యూటర్లు,సెల్ ఫోన్లు, టెలికాం, ఐటీ రంగాల్లో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నేత, దేశం కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన నాయకుడన్నారు. ఆయన ఆశయాల కొరకు ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ ముత్యాలు సాంబశివరావుల్, రాజాం రాజు, అధికారి చిన్నిలు, నాయుడు, సిద్ధ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు కూటమి గొప్పలు.. ఇప్పుడు గిరిజనులకు తిప్పలు..!

- మొబైల్ వాహనాల ద్వారా రేషన్ సరఫరా కొనసాగించాలి మాజీ ఎంపీ మాధవి

**కొయ్యూరు, మే 21, ప్రభాతవార్త**



ఎన్నికలకు ముందు ఎన్నో గొప్పలు చెప్పిన కూటమి నేతలు, ఇప్పుడు గిరిజనులను తిప్పలు పాలు చేస్తున్నారని అరకు పార్లమెంట్ మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి ఆవేదన వ్యక్తం చేశారు. అరకు పార్లమెంట్ పరిధిలో రేషన్ డెలివరీ వాహనాలు తీసేస్తే ఎంత ఇబ్బందో ఒకసారి కూటమి ప్రభుత్వం ఆలోచించాలన్నారు. ఏజెన్సీ గ్రామల్లో మొబైల్ వాహనాల ద్వారా రేషన్ సరఫరా కొనసాగాలని డిమాండ్ చేశారు.ఏపీలో రేషన్ దుకాణాల ద్వారానే రేషన్ సరఫరా చేస్తామని,రేషన్ వ్యాన్లను రద్దు చేస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించడంతో గిరిజనులను తీవ్ర ఆందోళన కలిగిస్తుందని వాపోయారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో రేషన్ పంపిణీకి 221 మొబైల్ వాహనాలు ద్వారా 671 డిపోల నుండి 2 లక్షల 90,892 కార్డుదారులకు నెలకు లక్ష 40 వేల టన్నుల రేషన్ బియ్యం అందుతున్నాయన్నారు.ఒక వాహనానికి ఇద్దరు చొప్పున జిల్లా మొత్తంగా 442 మంది ఉపాధి పొందుతున్నారన్నారు. ఈ పద్ధతి రద్దు చేస్తే వారందరూ ఉపాధి కోల్పోతారన్నారు.ప్రతి రేషన్ కార్డు దారుడు 10 నుండి 15 కిలోమీటర్లు నడిచి బియ్యం తెచ్చుకోవలసిన పరిస్థితి తిరిగి ఏర్పడుతుందని,గిరిజనులకు ఇబ్బంది కలిగించే ఈ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం పున: సమీక్షించి యధావిధిగా గిరిజన ప్రాంతాల్లో మొబైల్ వాహనాల ద్వారా సరఫరా చేయాలని ఆమె కోరారు.

## అటవీ అభివృద్ధి పనులను డి.ఎఫ్ఓ పరిశీలన

**రాజవొమ్మంగి, మే 21, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి రేంజ్ పరిధిలో అటవీ అభివృద్ధి పనులను బుధవారం డి.ఎఫ్ ఓ రవీంద్రదామ పరిశీలించారు. వట్టిగడ్డ సమీపంలో 2018 సం. లో ఎనిమిది హెక్టార్లలో పెరుగుతున్న టేకువనాల తిన్నింగ్ పనులను చూసారు. పాపంపేట గ్రామ సమీపంలో గల అటవీ నర్సరీని డి ఎఫ్. ఓ చూసారు. సీజనులో మొక్కలు పంపిణీకి సిద్ధం చేయాలని సెక్షన్ ఆఫీసర్ అర్జునుడుకు సూచించారు. నర్సరీలో పనిచేస్తున్న వారికి ఉపాధి వేతనాలు వస్తున్నాయా అడిగి తెలుసుకొన్నారు. గొండోలు సమీపంలో ఇంకుడు గుంటలను చూసారు. సూరంపాలెం టేకు ప్లాంటేషన్ ను పరిశీలించారు. ఈకార్యక్రమంలో డి. ఎఫ్ ఓ రవీంద్రదామ, సబ్ డి. ఎఫ్. ఓ. జె. వెంకటసుబ్బారెడ్డి, రాజవొమ్మంగి అటవీ క్షేత్రాదికారి ఉషారాణి, సెక్షన్ ఆఫీసర్లు రాము, సుబ్బయమ్మ, అర్జునుడు, బీట్ ఆఫీసర్స్ సూర్యప్రసాద్, నరేష్, బాపిరాజు, బేస్ క్యాంపు సిబ్బంది విధులను నిర్వహించారు.

## యోగా డే కార్యక్రమం

**రాజవొమ్మంగి, మే 21, ప్రభాతవార్త**



బుధవారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో. యోగా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. శరీర, మనస్సు, ఆత్మ సమన్వయం కు యోగా దోహదపడుతుందని ఏ. ఓ చక్రధర్ అన్నారు. శ్వాస మీద ద్యాస ఉంచాలన్నారు. మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు కలిసి యోగా భం గిమలు, శ్వాస పద్ధతులు, ధ్యానం చేశారు. ఈకార్యక్రమంలో యం. పి. డి. ఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఏ. ఓ చక్రధర్, యం. ఇ. ఓ టి. సూరయ్యరెడ్డి, హౌసింగ్ ఏ. ఇ వీర్రాజు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు

## ఉన్నత అధికారుల చేతుల మీదుగా ఎస్సై వెంకటరమణకు ప్రశంసాపత్రం

**చింతపల్లి మే 21 ప్రభాతవార్త.**



పొరుగు రాష్ట్ర గంజాయి స్మగ్లర్లను వెతికి పట్టుకోవడంలో సమర్థవంతంగా పనిచేసిన స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఎం. వెంకటరమణను జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ప్రశంసాపత్రంతో సన్మానించారు. స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ మొత్తంలో గంజాయి పట్టుబడిన కేసులలో తమిళనాడుకు చెందిన గంజాయి స్మగ్లర్లు ప్రధాన నిందితులుగా ఉంటూ ,పరారీలో ఉన్నారు. ఈ సందర్భంలో స్థానిక ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా ఆదేశాలతో ప్రత్యేక బృందంతో ఎస్సై వెంకటరమణ తమిళనాడు కు వెళ్లి చాకచక్యంగా గంజాయి ప్రధాన నిందితులను పట్టుకున్నారు. ఈ మేరకు బుధవారం పాడేరు జిల్లా కార్యాలయంలో ఎస్పీ. అమిత్ బర్దర్ ప్రశంసాపత్రంతో పాటు నగదుని ఎస్సై వెంకటరమణకు అందజేశారు.

## 23న పాడేరు డివిజన్‌లో విద్యుత్ అంతరాయం

**పాడేరు, మే 21, ప్రభాతవార్త**

ఈ నెల 23వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు పాడేరు డివిజన్ లోని జి.మాడుగుల సబ్ స్టేషన్ లో నుర్మతి ఫీడర్ మరమ్మతులు నిమిత్తం నుర్మతి,బీరం,కిలంకోట, సినగర్భ గ్రామాలకు, కొయ్యూరు సబ్ స్టేషన్ లోని కొయ్యూరు రూరల్ ఫీడర్ మరమ్మతులు నిమిత్తం ఆర్. కంటారం, రేవళ్ళు, నిమ్మలపాలెం, బూరుగుపాలెం గ్రామాలకు,హుకుంపేట సబ్ స్టేషన్ లో బాకూరు ఫీడర్ మరమత్తులు నిమిత్తం బాకూరు, అండిబ, చీకుల మద్ది, గన్నేరుపుట్టు గ్రామాలకు మరియు లంబసింగి సబ్స్టేషన్ లో రాజుపాకలు ఫీడర్ మరమత్తులు నిమిత్తం రాజుపాకలు ,మదిగుంట, గొందిపాకలు, పెడబరడ, సమగిరి గ్రామాలకు అంతరాయం ఉండును. వినియోగదారులు గమనించిసహకరించవలసిందిగా పాడేరు విద్యుత్ శాఖ ఇన్చార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్.సిహెచ్ పాత్రుడు బుదవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అందరూ సహకరించాలన్నారు.

## నెగ్గని బీసీ నినాదం
### సిట్టింగ్ ఓసి అభ్యర్థికే టీడీపీ పగ్గాలు

గరివిడి మే,21 ప్రభాతవార్త

గరివిడి మండల టిడిపి అధ్యక్షుడు ఎన్నిక అంశంలో తెరపైకి వచ్చిన బిసి నినాదం చెల్లుబాటు కాలేదు. గత ఆరేళ్ళుగా కొనసాగుతున్న సిట్టింగ్ మండల టిడిపి అధ్యక్షుడు సారేపాక సురేష్ కుమార్ కే మండల తెదేపా అధ్యక్ష బాధ్యతలు అధిష్టానం అప్పగించింది. గరివిడి మండల టీడీపీ అధ్యక్షుడు పదవి బిసిలకు ఇవ్వాలని మాజీ వైస్ ఎంపీపీ, టీడీపీ నాయకుడు బలగం వెంకట రావు వర్గీయులు పట్టుబట్టారు. గరివిడిలో తన వర్గీయులతో బలగం రహస్య సమావేశం నిర్వహించి అధిష్టానం పై వత్తిడి పెంచారు. గత ఆరేళ్ళుగా కొనసాగుతున్న ఓసి నేత సారేపాక ను కాదని బిసి అభ్యర్థికి మండల అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరారు. అయితే ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుండి సారేపాక పార్టీకి సేవలు అందిస్తున్నారని, అలాగే పార్టీకి బద్ధుడుగా ఆయన పనిచేస్తున్నారని అధిష్టానం ఆయనపై నమ్మకంతో రెండోసారి సురేష్‌కి అధ్యక్ష పదవి అప్పగించినట్లు తెలుస్తోంది. గతంలో మండల వైస్ ఎంపీపీ పదవి కూడా బిసి నినాదంతో సారేపాకకు దక్కలేదన్న సానుభూతి కూడా రెండోసారి సురేష్‌కి పదవి దక్కేందుకు కారణంగా కన్పిస్తోంది. అలాగే మాజీ ఎంపీపీ పైల బలరాం, మరికొందరు దేశీయులు సురేష్ కే మద్దతు పలికినట్లు సమాచారం. కాగా మండల టీడీపీ అధ్యక్షుడిగా ఎన్నికైన సురేష్ క్యాడర్‌ని పట్టించుకోవడం లేదన్న అపవాదు ఉంది. మండల కేంద్రం తో పాటు మండలంలో పలు పంచాయతీలకు చెందిన టీడీపీ నాయకులను,కార్యకర్తలని పట్టించుకోరన్న అపవాదు ఆయనపై ఉందని పలువురు దేశీయులు అసంతృప్తితో ఉన్నారు. మండల టీడీపీలో ఇప్పటికే రెండు గ్రూపులు కొనసాగుతున్న వేళ మండల టీడీపీ అధ్యక్ష పదవి బిసి నినాదంతో పార్టీ గ్రూపు రాజకీయాలకు వేదికైంది. అయితే క్యాడర్‌ని పట్టించు కోరన్న అపవాదు తొలగించి కొని, అందర్నీ కలుపు కొని పార్టీని సురేష్ ముందుకు నడిపిస్తారని దేశీయులు నిరీక్షిస్తున్నారు. బిసిలకుకాదని ఓసికి బాధ్యతలు అప్పగించే వేళ అధిష్టానం నిర్ణయాన్ని సురేష్ గౌరవిస్తూ, అందర్నీ కలుపు కొని ముందుకు సాగుతారని దేశం అగ్రనేతలు భావిస్తున్నారు.

## ఉపాధి హామీ పని రెండు పూటల పెట్టొద్దు
### పార్టీ రామభద్రపురం మండల కార్యదర్శి బలస శ్రీను డిమాండ్




రామభద్రాపురం, మే,21 ప్రభాతవార్త

మండలంలో ఉపాధి హామీ పని రెండు పూటల పెట్టొద్దు అని పార్టీ రామభద్రపురం మండల కార్యదర్శి బలస శ్రీను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిటు పార్టీ రామభద్ర పురం మండల కార్యదర్శి బలస శ్రీను మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయన పరిశీలించారు. ఉపాధి కూలీలతో మాట్లాడారు. రెండు పూటల పని వల్ల కూలీలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు ఎండ తీవ్రంగా ఉండడంవల్ల వడదెబ్బలకు గురయ్యే అవకాశం ఎక్కువ ఉందన్నారు. రెండు పూటలు పనిచేసిన సరే సక్రమంగా బిల్లులు పడే పరిస్థితి లేదన్నారు .ఎన్ని పూటలు చేస్తే ఏముంది డబ్బులు రానిది అని ఉపాధి కూలీలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. దాంతోపాటు ఉదయం 6 గంటలకు వచ్చి 12 వరకు పనిచేసి తిరిగి రెండున్నర మూడు గంటలకు వచ్చి ఆరు వరకు పని చేయాలంటే తీవ్ర సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆయన దృష్టికి ఉపాధి కూలీలు తీసుకొచ్చారన్నారు.. భవిష్యత్తులో ఇంకా ఎండ తీవ్రత ఎక్కువ అయ్యే అవకాశం ఉందని దాని వలన వడదెబ్బలు గురయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు రెండు పూటలు పని పెడితే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఆయన అన్నారు. గత కొంత కాలం గా ఉపాది హామీ పనులు వారికి గడ్డపారలు, గుణపాలు, గేమెన్లు , తార్భన్లు ఇచ్చే పరిస్థితి లేదు. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం కలుగచేసుకొని ఉపాధి హామీ పనులవారికి గుణపాలు, గేమెన్లు, గడ్డపారలు , తార్భన్లు అలాగే సమ్మర్ అల్లోవెన్స్ లు మజ్జిగ, మంచి నీరు ప్రభుత్వమే సప్లై చెయ్యాలని సిటు పార్టీ బలస. శ్రీను అన్నారు. ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రతీ ఉపాధి హామీ కూలీకి 307 రూపాయలు ఇవ్వాలని , కుటుంబ సభ్యులకు జాబ్ కార్డు లు ఇవ్వాలని , బకాయి ఉన్న ఉపాధి హామీ కూలీ ల డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధి కొరకు పాటుపడతాను : దేశం మండల పార్టీ అధ్యక్షులు రౌతు కామనాయుడు

చీపురుపల్లి, మే,21 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఎంతో నమ్మకంతో తనపై ఉంచిన బాధ్యతను పూర్తి చేస్తానని తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు రౌతు కామ నాయుడు అన్నారు. బుధవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు తెలుగుదేశం పార్టీ చీపురుపల్లి మండల శాఖ అధ్యక్షులుగా తన నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన బాధ్యతతో మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన వివరించారు 2005లో టౌన్ పార్టీ అధ్యక్షులుగా అనంతరం 2008 నుండి వరుసుగా నేటి వరకు తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షునిగా తనకు పదవి బాధ్యతను అప్పగించడం ఆనందదాయకమన్నారు. పార్టీ అధిష్టానం తమపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతలను పూర్తి చేస్తానని ఈ సందర్భంగా కామునాయుడు వివరించారు. గత 20 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీలో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి జరుగుతున్నానన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్య

పార్వతీపురం, మే 21, ప్రభాతవార్త



యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, కావున ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పిలుపు నిచ్చారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో ఆయుష్, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర మాసోత్సవ కార్యక్రమాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ర్యాలీ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని పచ్చ జెండా ఊపి యోగాంధ్ర ర్యాలీని ప్రారంభించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా అధికారులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని యోగాసనాలను చేశారు. ఈ సందర్భంగా యోగాంధ్ర పోస్టరును, యాప్ ను ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించిన కలెక్టర్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెల రోజుల పాటు జరిగే ఈ మాసోత్సవ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఫిట్ ఆంధ్ర ఉద్యమంలా యోగాను ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా ఆయుష్ వైద్యాధికారి డా.బి. సుశీల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, జిల్లా ప్రోగ్రాం అధికారులు డా. ఎం.వినోద్ కుమార్, డా. టి.జగన్మోహనరావు, మునిసిపల్ కమిషనర్ సీహెచ్.వెంకటేశ్వర్లు, ఆయుష్, వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ అధికారులు, యోగా శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు భవన నిర్మాణంలో అన్ని సౌకర్యాలు ఉండేలా డిజైన్ రూపొందించండి : జిల్లా న్యాయమూర్తి



శృంగవరపుకోట, మే 21, ప్రభాతవార్త

ఎస్.కోటలోని నూతన కోర్టు భవన నిర్మాణంలో అన్ని సౌకర్యాలు ఉండేలా డిజైన్ రూపొందించాలని రోడ్లు భవనాల శాఖ (ఆర్ అండ్ బి) ఇంజినీర్లను జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఎం.బబిత ఆదేశించారు. పట్టణంలో ప్రస్తుతం కొనసాగుతున్న అద్దె కోర్టు భవనం, శిథిలమైన పాత కోర్టు భవనాలు, మేజిస్ట్రేట్ క్వార్టర్ ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బబిత బుధవారం పరిశీలించారు.అనంతరం అండ్ బి ఇంజినీర్లు కోర్టు నూతన భవనం, మేజిస్ట్రేట్ క్వార్టర్ నిర్మాణానికి రూపొందించిన డిజైన్లను జిల్లా జడ్జి పరిశీలించారు.నూతన కోర్టు భవనాలకు రూ.8.5కోట్లు, మేజిస్ట్రేట్ నివాస గృహం కోసం రూ.2.23కోట్లు, పాత భవనాల తొలగింపు కోసం రూ.7లక్షల నిధుల కేటాయింపు కొరకు ప్రస్తుత డిజైన్లు రూపొందించామని ఆర్ అండ్ బి ఇంజినీర్లు ఎస్.కోట సెక్షన్ ఏఈ స్వామి, ఎల్.కోట సెక్షన్ ఏఈ శ్రీనివాస్ వెల్లడించారు.అలాగే ఎస్.కోట నూతన కోర్టు నిర్మాణం జి2 విధానంలో ఉంటుందని కోర్టు ప్రాంగణంలో ఏటీఎం, ప్రత్యేక కక్షిదారుల కోసం బాత్ రూములు, మరుగుదొడ్లు వంటివి డిజైన్ లో రూపొందించినట్టు ఇంజినీరింగ్ అధికారులు జిల్లా జడ్జికి వివరించారు.ఈసందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ఎస్.కోట నూతన కోర్టు భవనాల కోసం రూపొందించిన డిజైన్లను మరోదఫా పరిశీలించిన అనంతరం ఫైనలైజ్ చేసి హైకోర్టుకు నివేదించనున్నట్టు ఆమె స్పష్టం చేశారు. ఎస్.కోట మేజిస్ట్రేట్ బి.కనకలక్ష్మి, సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ జి.అప్పలనాయుడు, సీనియర్ న్యాయవాదులు ఎన్టీవీ దాసు, జి.ప్రకాష్, బి.త్రిమూర్తులు,ఎం.దొరబాబు, డబ్ల్యు.ఎన్. శర్మ, వారాది ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నవధాన్య విత్తనాలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్



కురుపాం, మే21 ప్రభాతవార్త

నవధాన్య విత్తనాలను రైతులకు ప్రభుత్వ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పంపిణీ చేశారు బుధవారం కురుపాం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రం వద్ద మండలం లో రైతులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగ మాట్లాడుతూ మండలంలోని రైతులకు నవధాన్య విత్తనాలను వేసి మంచి పంటలు పండించాలని ఆమె అన్నారు. సేంద్రియ ఎరువులతో పండించే పంటలు ఆరోగ్యానికి మంచిది అని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జె ఉమామహేశ్వరి, మండల కన్వీనర్ కొండయ్య, నాయకులు భారతమ్మ, మాసయ్య, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కర్లాం గ్రామ దేవత పండుగ

చీపురుపల్లి, మే21 ప్రభాతవార్త



విజయనగరం జిల్లా, చీపురుపల్లి మండలం, కర్లాం పంచాయతీ గ్రామంలో 18 సంవత్సరాల తర్వాత గ్రామస్తులు పెద్దలు పిల్లలు అందరు సహాయ సహకారాలతో ఘనంగా జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ ఆసిరితల్లి గ్రామదేవత పండుగ మహోత్సవంలు ఘనంగా గ్రామదేవతను తెచ్చుట సిరిమాను ఉత్సవం అనుపు పండుగ గొప్ప వైభవంగా జరిగింది. కర్లాం గ్రామ దేవత పండగ మహోత్సవ కార్యక్రమంలో చివరి రోజు అంజలి రథం, సిరిమాను గ్రామం మొత్తం తిప్పి అమ్మవారు భక్తులపై కరుణ కటాక్షాలు చల్లని దీవెనలు ఇవ్వాలని కోరుకున్నారు , గ్రామ పెద్ద బాణాన శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న విజయనగరం జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, చీపురుపల్లి ఎంపీపీ ప్రతినిధి ఇప్పిలి అనంతం, జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం అధ్యక్షులు, చీపురుపల్లి జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, చీపురుపల్లి మండలం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీనియర్ లీడర్ మీసాల వరాహల నాయుడు, చీపురుపల్లి నియోజకవర్గ వాలంటరీ విభాగం అధ్యక్షులు బెల్లాన త్రినాధ్ రావు, వైస్సార్సిపి నాయకులు రెడ్డి గోపి, గవిడి సురేష్, గవిడి జీవన్ కల్కి, ప్రభాత్ కుమార్, దన్నాన సత్యం పాల్గొన్నారు.

## విషనరీ ఇండియన్స్ అవార్డు అందుకున్న డాక్టర్ సూర్యప్రకాష్

గరుగుబిల్లి, మే 21, ప్రభాతవార్త




అటు తెలంగాణ ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రముఖ కార్డియాలజిస్ట్ గా గుర్తింపు తెచ్చుకున్న డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ కేంద్ర ప్రసార భారతి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో గడిచిన రెండు రోజుల క్రితం ఢిల్లీలో నిర్వ హించిన అవార్డుల ప్రధానోత్సవంలో విషనరీ ఇండియన్స్ అవార్డును అందుకున్నారు. విభిన్న రంగాలలో చక్కని ప్రతిభ కనబరిచిన వారిని గుర్తిస్తూ కేంద్ర ప్రసార భారతి మంత్రి త్వశాఖ ఆధ్వర్యంలో విషనరీ ఇండి యన్స్ అవార్డులను అందజేస్తోంది. ఈమేరకు హైదరాబాద్ కేర్ హాస్పటల్‌లో ప్రముఖ కార్డియాలజిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్‌కు విషనరీ ఇండియన్స్ అవార్డును అందజేయడం జరిగింది. గడిచిన రెండు రోజుల క్రితం ఢిల్లీలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్స వంలో భాగంగా కేంద్ర ప్రసార భారతి ఆధ్వర్యంలో డాక్టర్ సూర్య ప్రకాష్‌కు ఈఅవార్డును అందజేశారు. విషనరీ ఇండియన్స్ అవార్డు అందుకున్న డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ స్వగ్రామ ము మండల పరిధిలోని రావుపల్లి గ్రామం. అయితే ప్రముఖ కార్డియాల జిస్ట్‌గా అటు తెలంగాణ, ఇటు ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రముఖ కార్డియాలజిస్ట్ గా గుర్తింపు తెచ్చుకున్న డాక్టర్ సూర్య ప్రకాష్ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు చక్కని వైద్యం అందించాలని సదుద్దేశంతో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వందలాది మందికి వైద్య సేవలందించి ప్రజల మన్ననల ను అందుకున్నారు. డాక్టర్ సూర్య ప్రకాష్ విషనరీ ఇండియన్స్ అవార్డు ను అందుకోవడం పట్ల ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, రావుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్), మాజీ సర్పంచ్ గుల్ల కాశినాయుడు, గుల్ల అన్నపూర్ణమ్మ.తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## చినగుడబ అగ్ని ప్రమాద బాధితులకు తోయక పరామర్శ

గరుగుబిల్లి, మే 21, ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా, గరుగుబిల్లి మండలం, చినగుడబ గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు పెంకిటిళ్ళు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గ్రామానికి చెందిన ముడిల కళావతి, సరస్వతి, భాస్కరరావుల ఇళ్ళను పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాద బాధితులకు బియ్యం, చీరలు, 15000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రభుత్వపరంగా సహాయం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ఆమె వెంట గరుగుబిల్లి మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అందరి సహకారంతో పండగా గ్రాండ్ సక్సెస్ : మంత్రి

సాలూరు, మే 21, ప్రభాతవార్త



శ్రీశ్యామలాంబ అమ్మవారి పండుగ అంగరంగ వైభవంగా అందరి సహకారంతో వేడుకగా జరిగినందుకు ప్రతి ఒక్క రికి మంత్రి సంధ్యారాణి ధన్యవాదాలు తెలిపారు. బుధవారం ఆమె సెల్ వాట్సఅప్ ద్వారా పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఆ వివరాలు ఆమె మాటల్లో అమ్మవారి పండుగ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా చక్కగా జరిగినందుకు ఆనందం వ్యక్తపరిచారు. మూడు రోజులు పండగలో ఉయ్యాల కంబాల కన్నుల పండుగగా ఇంకా తొలేళ్ల ఉత్సవం శోభాయమానంగా అలాగే సిరిమానోత్సవం సాంప్రదాయ బద్ధంగా ఘనంగా జరిగిందని పేర్కొన్నారు. అంతేకాకుండా ఉత్సవ కమిటీకి,మున్సిపల్ వారికి, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బందికి అలాగే పాత్రికేయ మీడియా మి త్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండగ సాంప్రదాయ పద్ధతిలో జరపుకోవడంలో ప్రజలందరి భాగస్వామ్యం అనిర్వచ నీయమని వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## గ్రంథాలయానికి కుర్చీలు వితరణ

గజపతినగరం, మే 21, ప్రభాతవార్త



జనసేన పార్టీ నాయ కులు, రైతు సంస్థల నీటి వినియోగ దారుల సంఘం ప్రాజెక్టు కమిటీ డైరెక్టర్ తాళ్ల పూడి సౌమిత్రి త్రివేది బుధ వారం గజపతి నగరం గ్రంధాలయానికి కుర్చీలు తన వంతు వితరణగా అందజేశారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకులు, విద్యార్థులు సౌకర్యార్థం కుర్చీలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం అధికారి స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## 22న హనుమజ్జయంతి



విజయనగరం, మే21 ప్రభాతవార్త

ఈ నెల 22 గురువారం వైశాఖ బహుళ దశమి రోజున హనుమజ్జయంతి జరుపబడునని ప్రాజెక్ట్ చైర్మన్ మడిపల్లి వెంకటచలం తెలిపారు. మంగళవారం దేవాలయం ఆవరణలో జరిగిన విలేఖర్ల సమావేశంలో చలం మాట్లాడుతూ హనుమజ్జయంతి సందర్బంగా ఉదయం 4 గంటల నుండి స్వామి కి ప్రత్యేక పూజలు, అభిషేకం, లక్ష తమలపాకులతో అర్చన నిర్వహించబడునని చెప్పారు. ఉత్సవ కమిటీ చైర్మన్ జి.ఎస్.గుప్త మాట్లాడుతూ సాయంత్రం 5 గంటలకు చిన్నారులతో సింధూరార్చన, 27రకాల పిండివంటల సమర్పణ ఉంటుందని అన్నారు దేవాలయం కన్వీనర్ పెంటపాటి కామరాజు మాట్లాడుతూ భక్తులకోసం మంచినీరు, చల్లని మజ్జిగ, మధ్యాహ్నం 7వేల మందికి అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా జయంతి కరపత్రంలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కలగర్ల నారాయణరావు, రామకృష్ణ, కె.వి.శంకర్రావు,నాదం తదితరులు పాల్గొన్నారు.

## రామతీర్థంలో నేడు హనుమాన్ జయంతి వేడుకలు

నెల్లిమర్ల, మే 21 ప్రభాత వార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి .దేవస్థానంలో ఈ నెల 22వ తేదీన గురువారం హనుమాన్ జయంతి వేడుకలు జరుగనున్నాయి. ఇందుకు సంబందింది దేవస్థానం అధికారులు, వైదిక సిబ్బంది ఏర్పాట్లు పూర్తి చేశారు. ఏటా వైశాఖ బహుళ దశమి పూర్వాభాద్ర నక్షత్రాన హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం రామస్వామి వారి దేవస్థానంలో ప్రాతఃకాలార్చన, బాలభోగం నిర్వహించనున్నారు. తర్వాత. ఆంజనేయస్వామి వారికి పంచామృతాలైన పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదార, పళ్ల రసాలతో అభిషేకం నిర్వహిస్తారు అలాగే అలంకరణ తర్వాత తమలపాకులు, సిందూరంతో ఆంజనేయస్వామికి విశేష అర్చన నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి వక్తులు ఆదిక సంఖ్యలో హాజరు కావాలని దేవస్తానం ఇఓ వైశ్రీనివాసరావు కోరారు.

## యోగాతో మానసిక, శారీరక రోగాలు మటుమాయం
### ప్రముఖ ఆయుర్వేదిక వైద్యులు మాణిక్యేశ్వర రావు




గరివిడి మే,21 ప్రభాత వార్త

యోగా తో మానసిక, శారీరక వ్యాధులు మటుమాయం అవుతాయని విజయవాడకు చెందిన ప్రముఖ ఆయుర్వేధిక వైద్యులు, అంతర్జాతీయ యోగా ఉపన్యాసకులు డాక్టర్ మాణిక్యేశ్వర రావు అన్నారు. స్థానిక పశువైద్య కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేక తరగతి బోధన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన యోగా ప్రాముఖ్యత, ప్రాధాన్యత ను వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో యువత మానసిక సమస్యలు, థైరాయిడ్, గుండె జబ్బులు, ఇతర అనేక సమస్యలు తో బాధపడుతున్నారన్నారు. ఆరోగ్య సమస్యలు అన్నింటికీ యోగా ఒక్కటేమార్గమన్నారు.క్రమం తప్పకుండా యోగా చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన ఉద్బోధించారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కేన శ్రీను,అధ్యాపకులు డాక్టర్ జ్యోతి శ్రీ,డాక్టర్ గంగునాయుడు, డాక్టర్ స్వాతి, డాక్టర్ మనోజ్,ఎన్.ఎస్.ఎస్ సమన్వయకర్తలు యోగా పై ఉపన్యసించారు. ఒత్తిడి నుండి విముక్తి కి యోగా ఉపయుక్తంగా నిలుస్తుందని వక్తలన్నారు. కాగా డాక్టర్ మాణిక్యేశ్వర రావు, రాజేశ్వరిలకు ఏ సందర్భంగా కళాశాల డీన్ మక్కేన శ్రీను, అధ్యాపక బృందం దుస్సాలువ తో ఘనంగా సత్కరించి సేవలను కొనియాడారు.

## నేడు పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం

నెల్లిమర్ల, మే 21, ప్రభాతవార్త

మండలంలోని కొండవెలగాడ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల నిర్వహణ పనులు, చెట్ల తొలగింపు పనుల కారణంగా పలు గ్రామాలకు ఈ నెల 22వతేదీన ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ విజయనగరం టౌన్ డివిజన్ ఇఇ .పి.త్రినాదరావు ఒక ప్రకటనలో తెలిపారు విద్యుత్ లైన్ల నిర్వహణ పనుల కారణంగా నెల్లిమర్ల మండలం చినబూరాడపేట, పారసాం, గెద్దపేట, గుర్ర మండలం నడుపూరు, చూపాలపురం, అనందపురం గ్రామాలకు విద్యుత్ సరఫరా పై సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## జాబ్ మేళాకు అనూహ్య స్పందన

మెరకముడిదాం,మే 21, ప్రభాతవార్త

బుధవారం మండలంలో సామలింగాపురం జూనియర్ కళాశాలలో నిరుద్యోగ యువత కోసం నిర్వహించిన జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించింది. డాక్టర్ రెడ్డీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాబ్ మేళాకు 70 మంది హాజరు కాగా, ఇందులో 23 మందిని ఎంపిక చేశారు. వీరికి శిక్షణ అంతరం ఉపాధి కల్పించడం జరుగుతుందని డాక్టర్ రెడ్డీస్ ప్రతినిధులు తెలిపారు.

## ఒడిస్సా వైపు వెలుతున్న ఏనుగుల గుంపు

కొమరాడ, మే 21, ప్రభాతవార్త



గజరాజుల గుంపు ఒడిస్సా వైపు వెళుతున్న ట్లు అటవీ శాఖ సిబ్బంది తెలిపారు.బుధవారం సాయంత్రం కొమరాడ మండలంలోని జంఝావతి ప్రాజెక్టు మీదుగా 8ఏనుగుల గుంపు ఒడిస్సా లోని నగుళ్ళ వలస గ్రామ సమీపంలోకి చేరుకున్నట్లు చెపుతున్నారు. గతంలో కూడా గజరాజులు ఒడిస్సా వైపు వెళ్లిన వారం రోజుల్లోనే తిరిగి ఆంధ్ర ప్రాంతానికి వచ్చాయి. అయితే ఈ మారు ఒడిస్సా వెళ్లిన ఏనుగులు తిరిగి వస్తాయా లేక ఒడిస్సా లోనే తిష్ఠ వేస్తాయా అన్నది చూడాలి మరి.

## ఎరక్కపోయి వచ్చారు - ఇరుక్కు పోయారు

సాలూరు, మే 21, ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో ఈ రోడ్డు గుండా వెళ్లాలంటే ప్రతి ద్విచక్ర వాహనదారుడు కొద్దిగా ఆలోచించి వెళతారు. పొరపాటున వెళ్లామంటే ట్రాఫిక్ లో ఇరుక్కుపోతామని భయపడుతుంటారు.అలాగే ఎందుకీ తలనొప్పి అని పక్కసందుల గుండా వెళుతూ గమ్యానికి చేరుకుంటారు.రహదారి చూస్తే మూరెడు జనాలు చూస్తే బారెడు అదే మన మామిడిపల్లి దండిగాం బస్టాండ్ రోడ్ జంక్షన్ లో నిత్యం ట్రాఫిక్ అంతరాయంలో భాగమైపోయింది. ఇదిలా ఉంచితే అసలే శ్రీ శ్యామలంబ అమ్మవారి పండగ సమయం మెయిన్ రోడ్ లోనే కిక్కిరిసిన జనాలతో నిండిపోయింది. అలాంటిది ఈ రహదారి పరిస్థితి ఎలా ఉంటుందో మీరే అర్థం చేసుకోండి. ఇదే బుధ వారం జరిగింది ద్విచక్ర వాహనాలు వెళ్లలేని పరిస్థితి కనబడింది. తెలిసే వచ్చారో తెలియక వచ్చారో తెలియదు కానీ మొత్తానికి ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ లో ఇరుక్కుపోయారు. తర్వాత పోలీసులు వచ్చి ట్రాఫిక్ క్లియర్ చేయండంతో తమ టైం బాగుందని ద్విచక్ర వాహనదారులు వారి గమ్యానికి చేరుకున్నారు.

శ్రీకాకుళం వార్త



## జోనల్ బాడీ బిల్డింగ్ పోటీల్లో మండల రోహిత్‌కు డబుల్ విజయం




**కవిటి, మే 20 ప్రభాతవార్త:** మండలం కవిటి గ్రామానికి చెందిన యువకుడు మండల రోహిత్ శ్రీకాకుళంలో మంగళవారం జరిగిన ఐబిబి ఫెడరేషన్ ఆధ్వర్యంలోని జోనల్ బాడీ బిల్డింగ్ పోటీల్లో తన ప్రతిభను చాటాడు. జూనియర్ విభాగంలో మొదటి స్థానం మరియు 75 కేజీల విభాగంలో రెండో స్థానం సాధించి ప్రతిభాపరమైన విజయం సాధించాడు. ఈ విజయంతో పాటు ట్రోఫీ, నగదు బహుమతి, మెరిట్ సర్టిఫికేట్‌లు అందుకున్నాడు. ఈ విజయాన్ని పురస్కరించుకుని శ్రీకాకుళం జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్, కవిటి ఉషోదయ సంఘం సభ్యులు, ఇచ్ఛాపురం బాడీ బిల్డింగ్ సంఘం, కవిటి డియర్స్ ఫిట్నెస్ జిమ్ సభ్యులు రోహిత్‌కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రోహిత్ సాధించిన ఈ విజయంతో కవిటి ప్రాంతానికి మంచి పేరు రావడమే గాక, గ్రామీణ యువతలో స్ఫూర్తి నింపేలా ఉందని కొనియాడారు. భవిష్యత్తులో రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో కూడా విజయం సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.

## కిరాణా దుకాణాల్లో గంజాయి తనిఖీలు

**కవిటి, మే 21 ప్రభాతవార:** కవిటి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం కవిటి గ్రామంలోని మార్కెట్ ప్రాంతంలో ఉన్న అన్ని కిరాణా దుకాణాల్లో గంజాయి విక్రయం మరియు రవాణా పరంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సహాయంతో దుకాణాలు జాగ్రత్తగా వెతకడం జరిగింది. పోలీసులు అనుమానిత సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో ఇప్పటివరకు గంజాయి లభించకపోయినా, ఈ తరహా అక్రమ కార్యకలాపాలను అరికట్టడంలో భాగంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కవిటి ఎస్ఐ మరియు సిబ్బంది స్థానిక జనాల్లో గంజాయి వంటి నిషేధిత పదార్థాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడంతో పాటు, ఎవరైనా గంజాయి విక్రయానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## బదిలీ ఉద్యోగులకు ఘన సన్మానం



**కంచిలి, మే 21 ప్రభాతవార్త** కంచిలి మండలం పెద్ద శ్రీరాంపురం సచివాలయంలో సెక్రెటరీ, కంప్యూటర్ ఆపరేటర్ బదిలీ కావడంతో శ్రీరాంపురం మాజీ సర్పంచ్ మాదిరి రామారావు ఇద్దరికీ శాలువాతో ఘన సన్మానం చేశారు.

## బొగాబెణి గ్రామస్థాయి కెఎపి అవగాహన సదస్సు

**కంచిలి, మే 21 ప్రభాతవార్త:** సోంపేట డివిజన్ కంచిలి మండలంలో గల శ్రీ శ్రీనివాస వివో లో ఖరీఫ్ ప్రణాళిక మరియు నవధాన్యాలు సాగుపై గణప సింహాచలం సర్పంచ్, కొనితి బాబురావు మాజీ సర్పంచ్, బెందాళం శ్రీనివాస్ పంచాయతీ సెక్రెటరీ, రైతుల సమక్షంలో మండల యాంకర్ శివానందం నవధాన్యాలు గూర్చి మరియు పలుపంటల విధానం కోసం రైతులకు వివరించటం జరిగింది. అదే విధంగా మార్కెటింగ్ సర్టిఫికేషన్ కోసం నాటు ఆవుల కొనుగోలు కోసం మాట్లాడడం జరిగింది. గ్రామంలోని ఆదర్శ రైతులు రెడ్డి రేవంత్, కునితి వెంకట్రావుకు సన్మానం చేశారు. ప్రకృతి వ్యవసాయం కోసం వివిఎ రాజేష్, సీసీలు మాట్లాడారు. రైతులతో ఖరీఫ్ ప్రణాళిక కోసం మరియు నవధాన్యాలు అవగాహన కోసం ర్యాలీ నిర్వహించారు. పురిల్ల పూర్ణచంద్ర వివిఎ, రాజేష్ సీసీ, ధనలక్ష్మి విఒఎ, భారతి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది డిఎంఎంటి తులసయ్య ఎల్2, కామరాజు, విజయలక్ష్మి. మీన, పుష్ప, రోహిణి, భవానీ, రేవతి, శ్రీదేవి, రైతులు, లీడ్ ఫార్మర్స్ హాజరు కావడం జరిగింది.



## గిరిజన రైతులకు మహిమ అల్లం విత్తనాలు



**సీతంపేట, మే 21 ప్రభాతవార్త:** సీతంపేట ఐటిడిఎ పరిధిలో ఉన్న హిరమండలం, కొత్తూరు, సీతంపేట మండలాలకు చెందిన గిరిజన రైతులు మహిమ రకానికి చెందిన అల్లం విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్ట్ ఉద్యానవనాల అధికారి వెంకట్ గణేష్ బుధవారం తెలిపారు. ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రం, సీతంపేట గిరిజన అభివృద్ధి సంస్థ సంయుక్తంగా అల్లంలో అధిక దిగుబడి నిచ్చే మహిమ రకం ఈ ప్రాంతంలో మంచి దిగుబడి ఇస్తుందన్నారు. భూతలగూడ, కిసరిగూడ, గొట్టిపల్లి, అడ్డంగి, చాపరాయిగూడ వంటి గిరిజన శిఖరాగ్ర గ్రామాలలో ఉన్న రైతులకు అల్లం విత్తనాలు ఇవ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ వి.హరి కుమార్, ఉద్యాన అధికారి అయంతి కుమారి, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో ఇఎన్‌టి ఎండోస్కోప్ సేవలు

**సీతంపేట, మే 21 ప్రభాతవార్త** సీతంపేట ఏరియా ఆసుపత్రిలో ఇఎన్‌టి ఎండోస్కోప్ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఇఎన్‌టి ఎండోస్కోప్ సేవలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో చెవి గొంతు ముక్కు వంటి వాటి పరీక్షలకు అధికంగా రోగులు వస్తున్నారని వీటిని దృష్టిలో పెట్టుకొని ఎండోస్కోప్ సేవలను అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఎన్‌టి వైద్యాధికారి డాక్టర్ బి.శివకుమార్. చిన్న పిల్లల వైద్యాధికారి డాక్టర్ మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




## నేడు వీరఘట్టంలో శోభాయాత్ర

**వీరఘట్టం, మే 21 ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి సందర్భంగా మండల కేంద్రం వీరఘట్టంలో ఈ నెల 22వ తేదీన శోభాయాత్రను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు హనుమాన్ జన్మ ఉత్సవం సందర్భంగా వీరఘట్టంలో పాత బస్టాండ్ వద్ద ఉన్న శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయ ప్రాంగణం నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామి వారి ప్రాంగణం వరకు శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. కావున వివిధ హిందూ సంఘాలు, రాజకీయ వేత్తలు, కార్యకర్తలు, భజన గురువులు, సత్సంగ గురువులు అలాగే సమరసత సేవా ఫౌండేషన్ కార్యకర్తలు, కన్వీనర్లు ప్రతి హిందూ బంధువులు కూడా తప్పకుండా హాజరై శోభాయాత్రను జయప్రదం చేయాలని వారు కోరారు.

## ఒప్పందానికి ముందే తొలగించడం అన్యాయం

### ఎండియూ ఆపరేటర్ల ఆవేదన... తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేత

**రేగిడి, మే 21 ప్రభాతవార్త** గత ప్రభుత్వం ఒప్పందం ప్రకారం 72 నెలలు సుమారు 2027 వరకు తాము ఎండి యు వాహనాల ఆపరేటర్లుగా కొనసాగించాలని కోరుచున్నాము. కూటమి ప్రభుత్వం అర్ధాంతంగా రద్దు చేయడం బాధాకరమని మండలంలోని ఎండియు వాహనాల ఆపరేటర్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక డిప్యూటీ తహశీల్దార్ రామారావుకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ముందస్తు సమాచారం లేకుండా ఈ నిర్ణయం తీసుకోవడంతో ఎండియూ ఆపరేటర్ల కుటుంబాలు వీధుల పాలు అయ్యారు. ప్రభుత్వం ఈ తప్పుడు నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని మా విధులను మాకు అప్పగించవలసిందిగా కోరుచున్నాము. లేనియెడల మాకు ప్రత్యామ్నాయంగా హౌస్ సోర్సింగ్ పోస్టులను మా ఎండియు ఆపరేటర్‌కు ఇప్పించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండల ఎండియు సంఘం ప్రెసిడెంట్ పొట్నూరు శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ రామ్మోహన్‌రావు, కెంబూరి శ్రీనివాసరావు, అనిల్ కుమార్, మీసాల కుమార్, కామేష్ కృష్ణ, రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## మృతి చెందిన ఉపాధి కూలీ కుటుంబాన్ని ఆదుకోండి

### రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వండి -వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



**వీరఘట్టం మే 21 ప్రభాతవార్త** మండలంలో ఈ నెల 16వ తేదీన జరిగిన ఆటో ప్రమాదంలో గడగమ్మ గ్రామానికి చెందిన ఉపాధి కూలీ అరసాడ ప్రసాదరావు మృతి చెందాడు. ఈయన కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు, జిల్లా అధ్యక్షులు రెడ్డి ఈశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు నారాయణపురం సింహాచలం తడగము గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సందర్భంగా మాట్లాడారు. గడగమ్మ నుండి సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిన్న గోర కాలనీ వద్ద ఉపాధి పని కల్పించడం వల్ల అక్కడికి గడగమ్మ నుండి సుమారు 150 మంది ఉపాధి కూలీలు ప్రతిరోజు రానుపోను వంద రూపాయలు ఆటో చార్జీలు కట్టుకొని ఆటోల పైన వెళ్లి వస్తున్నారని ఇది చాలా దుర్మార్గమని అన్నారు. అంత దూరం ఆటోపై ప్రయాణించి పని చేసుకుని రావడం వలన ఆటో అదుపు తప్పి పెద్దూరు వద్ద 16వ తేదీన పడిపోయిందని ఆ పడిపోయిన సంఘటనలో అరసాడ ప్రసాదరావు మరణించాడని కాబట్టి ప్రసాదరావు కుటుంబానికి 25 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఆటో ప్రమాదంలో పట్ట సంతోషమ్మ, అరసాడ ప్రేమమ్మ, అరసాడ దయానందం, అరసాడ యేసురత్నములు తీవ్రంగా గాయపడ్డారని వారు గత వారం రోజుల నుండి పని చేసుకోలేక గడగమ్మలో వారి ఇంటి వద్ద మంచాల పైనే ఉన్నారని వారికి ఎటువంటి ఆర్థిక సహాయం గాని, వైద్య సదుపాయం గాని అందలేదని అన్నారు. ఇప్పటికైనా మండల ఉపాధి అధికారులు స్పందించి చనిపోయిన ప్రసాదరావు కుటుంబానికి క్లైములు పంపించి వెంటనే 25 లక్షలు నష్టపరిహారం వచ్చే విధంగా చూడాలని అన్నారు. అలాగే 15 కిలోమీటర్ల దూరం కాకుండా గడగమ్మ గ్రామానికి 4 కిలోమీటర్ల పరిధిలో గడగమ్మ గ్రామంలో ఉన్న దళితులకు, పేదలకు ఉపాధి పనులు కల్పించాలని లేకపోతే ఉపాధి కూలీలు అందర్నీ కదిలించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

## సుకుమారన్ కళా సేవలు మరువరానివి

**కోటబొమ్మాళి, మే 21 ప్రభాతవార్త:** సమ సమాజ నిర్మాణానికై, స్నేహభావంతో ఇస్కఫ్ (భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం) జాతీయ కార్యదర్శి టి.యస్. సుకుమారన్ చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు మరువరానివని సీనియర్ పాత్రికేయుడు, డబ్బింగ్ ఆర్టిస్ట్ కె.భాస్కరరావు బుధవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఇస్కఫ్ పేరు వినగానే సుకుమారన్ గుర్తుకొస్తారని, సుకుమారన్‌ని చూడగానే ఇస్కఫ్ కార్యకలాపాలు కళ్ళ ముందు కదలాడుతాయని ఆయన అభివర్ణించారు. ఇస్కఫ్ సంఘంతో ఇంతటి గొప్ప అనుబంధం ఉన్న నాయకుడు, స్నేహశీలి, మృదుస్వభావి సుకుమారన్ నేడు భువిని వీడి దివికేగిపోవడం బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదని, ఆయన చేపట్టిన సామాజిక కళా సేవలు ఇస్కఫ్ సభ్యుల హృదయాలలో చిరస్మరణీయంగా మిగిలిపోతాయని అన్నారు. దేశ, విదేశాలలో స్నేహపూర్వక సంబంధాలను పెంపొందించడం, సమాజాన్ని చైతన్య పరచడంతో పాటు విశ్వశాంతి ప్రధాన ఆశయంగా ఏర్పడ్డ ఈ అంతర్జాతీయ సంఘంలో సుకుమారన్ అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించి ప్రముఖుల మన్ననలు అందుకున్నారని ఆయన గొప్పతనాన్ని తెలియజేశారు. అటువంటి గొప్ప వ్యక్తితో అత్యంత సన్నిహితంగా మెలిగి తనతోపాటు పలు రాష్ట్ర, జాతీయ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గోవడం మరపురాని గొప్ప అనుభూతులని అన్నారు. ఆయా సభల్లో పాటల ద్వారా రంజింపజేసి మన్ననలు అందుకున్న అలనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కాకలు తీరిన కమ్యూనిస్ట్ నాయకులు, సినీ కళాకారులు, కవులు, సీనియర్ పాత్రికేయులు ఇంకా ఎందరెందరో ప్రముఖులు ఉన్న ఈ సంఘంలో తను కూడా ఓ క్రియాశీలక సభ్యుడిగా గుర్తింపు పొందడానికి ముఖ్య కారకులు సుకుమారన్ గారేనని తనని కొనియాడారు. భవిష్యత్తులో ఇస్కఫ్ సంఘం చేపట్టబోయే కార్యకలాపాలలో సుకుమారన్ ఆశయసిద్ధికై చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలియజేశారు.



## మావోయిస్టుల అగ్రనేత కేశవరావు మృతి

### -అధికారికంగా సమాచారం అందలేదంటున్న గ్రామస్థులు

**కోటబొమ్మాళి, మే 21 ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో చోటు చేసుకున్న భారీ ఎన్‌కౌంటర్‌లో 28 మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. వీరిలో మండలం జీయన్నపేట గ్రామానికి చెందిన మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు(67) మృతి చెందినట్లు తెలుస్తోంది. బసవరాజు ఉన్నారన్న సమాచారంతోనే మాధ్ ప్రాంతాన్ని భద్రతా బలగాలు చుట్టిముట్టి మావోయిస్టులు, భద్రతా బలగాలకు ఎదురుకాల్పుల్లో కేశవరావు మృతి చెందాడని సమాచారం. కేశవరావు 1955లో స్వగ్రామం జీయన్నపేటలో నంబాళ వాసుదేవరావు, వరలక్ష్మిలకు జన్మించారు. 1 నుంచి 5వ తరగతి వరకు స్వగ్రామంలో గల ప్రాథమిక పాఠశాల, 6 నుంచి 10వరకు నౌపడలోగల జిల్లా పరిషత్ పాఠశాల, ఇంటర్‌మీడియట్ టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకున్నాడు. తరువాత టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతూ అనంతరం వరంగల్లులోని ఆర్ఈసీ ఇంజనీరింగ్ కళాశాలలో బి టెక్ చేశారు. ఎంటెక్ చదువుతూ 1984లో పిపుల్‌వార్ సిద్ధాంతాలకు ప్రభావితం అయ్యాడు. పెళ్లి చేసుకోకుండా ఆజన్మ బ్రహ్మచారిగా ఉన్న కేశవరావుకు కుటుంబీకులెవరూ ప్రస్తుతం ఆ గ్రామంలో లేరు. తల్లిదండ్రులు మరణించగా, సోదరుడు ఢిల్లేశ్వరరావు ఉద్యోగ రీత్యా వేరే ప్రాంతాల్లో ఉన్నారు. నక్సలిజంలోకి వెళ్లిన తర్వాత కేశవరావు స్వగ్రామానికి ఒక్కసారి కూడా రాలేదంటున్నారు. ఆయన మరణవార్త తెలియగానే గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.





## కర్తలిలో గ్రామీణ వైద్య అవగాహన సదస్సు

**కంచిలి, మే 21 ప్రభాతవార్త:** మండలం కొల్లూరు పంచాయతీ, కర్తలి గ్రామంలో జెమ్స్ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో 'గ్రామీణ వైద్య అవగాహన సదస్సు'ను వాసాల రమేష్‌రెడ్డి ఐటీడీపి అధ్యక్షులు కంచిలి మండలం, మాజీ సర్పంచ్ సూర్య నారాయణ రెడ్డి, గ్రామస్తులు సమక్షంలో ప్రారంభించారు ఈ కార్యక్రమం ద్వారా అనారోగ్య బాధితులకు పలు రకాల పరీక్షలు, కంటి చూపు పరీక్షలు, మందులు ఉచితముగా కల్పిస్తూ బాధితులకు అనారోగ్య ఇబ్బందుల నుండి విముక్తి పొందేందుకు పలు విభాగాల వైద్య నిపుణులు తగు అవగాహన కల్పిస్తున్నారు. ఈ గ్రామీణ వైద్య అవగాహన సదస్సులో పెద్ద ఎత్తున అనారోగ్య బాధితులు పాల్గొన్నారు.



## అయ్యా మంత్రిగారూ... ఇది మీకు తగునా..!

### నిధులు ఉన్నా గ్రామాల అభివృద్ధిని అడ్డుకుంటున్నారు -నిరాహార దీక్షకు దిగుతామంటున్న వైసీపీ నాయకులు

**సంతబొమ్మాళి, మే 21 ప్రభాతవార్త:** అభివృద్ధి కాముకులమని చెప్పుకునే మంత్రి అచ్చె న్నాయుడు గ్రామాల్లో అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటు న్నారని ఇది మీకు తగునా అంటూ పలువురు వైసీపీ నాయకులు ప్రశ్నించారు. సంతబొమ్మాళి జడ్పీటీసీ పాల వసంత రెడ్డి, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు తో పాటు పలువురు సర్పంచ్‌లు ఎంపీటీసీ సభ్యులు బుధవారం ఒక వినతి పత్రం ఎంపీడీఓకు అందించారు. అందులో పలు అంశాలు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలలో నిధులు ఉన్నప్పటికీ వాటిని ఖర్చు చేయనీయకుండా ఎంపీడీఓ, పంచాయతీ అధికారులు అంచనాలు వేయకుండా మీన మీషాలు లెక్కిస్తున్నారని ఈ అధికారులకు మీరు వత్తాసు పలకడం ఎంత వరకు సబబు అంటూ దీనికి మీరు సమాధానం చెప్పాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్థానిక సంస్థలను బలోపేతం చేసి వాటికి స్వేచ్ఛ కల్పించవలసిన కూటమి నాయకులు పంచాయతీ నిధులతో పనులు జరగనీయకుండా అడ్డుపడడం స్థానిక సంస్థలను నిర్వీర్య పరిచే ప్రయత్నం మానుకోవాలని అందులో కోరారు. ఇప్పటికైనా మండలం, పంచాయతీ నిధులు ఖర్చు చేయడానికి అవకాశం కల్పిస్తూ అధికారులు అంచనాలు వేసి తక్షణమే పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మండలంలో 20ఎంపీటీసీ సభ్యులకు గౌరవ వేతనం గత రెండు సంవత్సరాల నుండి అందడం లేదని వాటిని కూడా విడుదల చేయాలని వైసీపీ నాయకులు కోరారు. పై రెండు సమస్యలు తక్షణమే పరిష్కారం అయేటట్లు చుడాలని లేకుంటే ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లో వైసీపీ నాయకులు నిరవదిక నిరాహార దీక్ష చేపడతామని ఎంపీడీఓకు అందించిన వినతిపత్రంలో పేర్కొన్నారు.



## తెలుగుదేశంతోనే రాష్ట్రాభివృద్ధి

### -కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



**ఆముదాలవలస, మే 21 (ప్రభాతవార్త)** టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి జరిగిందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. బుధవారం కొర్లకోట కళ్యాణ మండపంలో నియోజవర్గం ఎమ్మెల్యే, పియుసి ఛైర్మన్ కూన రవికుమార్ అధ్యక్షతన మినీ మహానాడు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రామ్మోనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో అన్ని వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న ఏకైక పార్టీ టిడిపి అని అన్నారు. పేదలకు కూడు, గుడ్డ,నీడ కల్పించే ఉద్దేశంతో ఏర్పడిన తెలుగుదేశంతోనే సంక్షేమ పథకాలు అమలులో అగ్రగామిగా టిడిపి ప్రభుత్వం నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను మొట్టమొదటి ప్రవేశపెట్టిన ఘనత స్వర్గీయ ఎన్టీ రామారావుదని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పడి గడిచిన సంవత్సర కాలంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ విడతల వారీగా అమలు చేయడం జరుగుతుందని వివరించారు. ఎమ్మెల్యే పియుసి ఛైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ తెలుగుదేశంతోనే రాష్ట్రానికి స్వర్ణ యుగమని అన్నారు. గత వైకాపా పాలనలో నియోజవర్గం అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. నియోజవర్గంలో గడిచిన కాలంలో ఏమి అభివృద్ధి చేశారు బహిరంగ చర్చకు రావాలని వైసిపి నాయకులకు సవాల్ విసిరారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక లేనిపోని ఆరోపణలు వైకాపా నేతలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకొని వెళ్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మనమందరం రుణపడి ఉంటామని అన్నారు. మినీ మహానాడులో పలు తీర్మానాలను ప్రవేశపెట్టారు. పాకిస్తాన్ కాల్పుల్లో వీరమరణం పొందిన వీర జవాన్లకు నివాళులర్పించారు. అంతకుముందు స్వర్గీయ తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మినీ మహానాడు పరిశీలకుడు చంద్రశేఖర్, డిసిసి ఛైర్మన్ సివ్వాల సూర్యనారాయణ, ఆనేపు రామకృష్ణ, మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ తమ్మినేని గీత, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, రాష్ట్ర కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, తమ్మినేని విద్యాసాగర్, మొదలవలస రమేష్, నూకరాజు, సనపల డిల్లేశ్వరరావు, తమ్మినేని అమర్నాథ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, శిమ్మ మాధవి, శెట్టి పద్మ, సంపదరావు మురళీధర్, నాగళ్ళ మురళి, చాపర విజయలక్ష్మి బాయ్, నియోజవర్గం కార్యకర్తలు, టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



**ఆముదాలవలస, మే 21 ప్రభాతవార్త:** మండలంలో గాజులకొల్లివలస గ్రామపంచాయతీ కామిరెడ్డిపేట గ్రామంలో శ్రీఅభయఆంజనేయ స్వామి వారి ఆలయ వార్షికోత్సవాలు ధర్మకర్త కామిరెడ్డి నర్సింగరావు ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. మూడు రోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారికి సుప్రభాత సేవ, విఘ్నేశ్వరపూజ, అఖండ దీపారాధన, స్వామివారి పూజా సంకల్పం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో పుణ్యాహవచనం, కలసస్థాపన, సింధూర, తమలపాకులతో అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయం ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఏడాది ఘనంగా నిర్వహించే ఈ ఉత్సవాలు ఈ ఏడాది భక్తుల సహకారంతో వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామ పంచాయతీకి చెందిన భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ధర్మకర్త నర్సింగరావు తెలియజేశారు. ఈ పూజల్లో భక్తులు పాల్గొనాలని కోరారు.

## సర్పంచ్‌ను పరామర్శించిన జెడ్పీ ఛైర్‌పర్సన్

**కవిటి, మే 21 ప్రభాతవార్త:** మండలం రాజపురం పంచాయతీ సర్పంచ్ సనపల జానకిరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తున్నారు. ఈ విషయం తెలుసుకున్న జెడ్పీ ఛైర్‌పర్సన్ పీరియా విజయ బుధవారం రాజపురం సర్పంచ్ స్వగ్రామానికి చేరుకుని అతని యొక్క బాగోగులను తెలుసుకొని ధైర్యం చెప్పారు.



## ఒరిస్సా టు మైసూర్ గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



**ఇచ్ఛాపురం, మే 21 ప్రభాతవార్త** ఒరిస్సా గజపతి జిల్లా మోహనబ్లాక్‌నకు చెందిన గమేష్ నాయక్ అనే వ్యక్తి 9.200 కిలోల గంజాయిని తరలిస్తుండగా టౌన్ ఎస్సై ఎం.ముకుందరావు అరెస్ట్ చేసినట్లు సీఐ ఎం.చిన్నంనాయుడు చెప్పారు. కందమాల్ జిల్లా తిలోరి గ్రామానికి చెందిన అజిత్ ప్రధాన్, సుభాష్ ప్రధాన్‌ల వద్ద కిలో 2వేలు చొప్పున గంజాయి కొని కర్ణాటక రాష్ట్రం మైసూర్ తీసుకు వెళ్లి బబుల్‌కుమార్ అనే వ్యక్తికి కిలో 10వేలుకు అమ్మేందుకు సిద్ధ పడుతుండగా రైల్వేస్టేషన్ వద్ద అదుపులోకి తీసుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

## హేమశిరీషకు షైనింగ్ స్టార్స్ అవార్డు

**జలుమూరు, మే 21 ప్రభాతవార్త:** జలుమూరు మండలం కరవంజ ఏపి మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీ విద్యార్థిని రావాడ హేమశిరీషకి షైనింగ్ స్టార్స్ అవార్డు ఏపి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా సన్మానం మరియు అవార్డు ప్రధానం జరిగింది. 10వ తరగతిలో 592/600 మార్కులు తెచ్చుకున్న సందర్భముగా విజయ వాడలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థిని తల్లిదండ్రులు గోవిందరావు, సత్యవతిలు హాజరయ్యారు. ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గణేష్ పట్నాయక్, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినికి అభినందించారు.



## ఘనంగా చల్లవానిపేటలో రాజీవ్ గాంధీ వర్ధంతి



**జలుమూరు, మే 21 ప్రభాతవార్త:** రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా చల్లవానిపేట జంక్షన్‌లో ఆయన చిత్రపటానికి నరసన్నపేట నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మామిడి సత్య నారాయణ బుధవారం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రాజీవ్ గాంధీ వర్ధంతిని చల్లవానిపేట జంక్షన్‌లో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆదర్శకుడిగా, ముందు చూపు గల నాయకులు, యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తెచ్చారని, ఆయన యువతకు ఆదర్శమని కొనియాడారు. ఇతనితో పాటు మల్లన్న, చింతాడ లింగమూర్తి, కొండపల్లి కృష్ణారావు, సాయికుమార్ పాల్గొన్నారు.

## వేలం పాట వాయిదా

**జలుమూరు, మే 21 ప్రభాతవార్త:** శ్రీముఖలింగేశ్వర స్వామి ఆలయ భూములను ఈ నెల 21 బుధవారం వేలంపాట నిర్వహిస్తున్నట్లు ముందుగా తెలిపినట్లు ఆలయ ఈవో ప్రభాకర్‌రావు చెప్పారు. స్వామివారి భూముల వేలం పాటకు ఎవరు హాజరు కానందున వాయిదా వేసినట్లు ఈవో ప్రభాకరరావు తెలిపారు.



# మహిళలకు ఉపాధి నైపుణ్యాలను కల్పిస్తూ..




కుట్లు, అల్లికలు.. వీటినో వ్యాపకంగానే భావిస్తుంటారు. చాలామంది. కానీ ఇవే నైపుణ్యాల్ని వ్యాపారంలా మార్చుకునే వారు కనిపిస్తారు. ఆ జాబితాలో ముంబయికి చెందిన హీనా పటేల్ ఒకరు. గర్భిణిగా ఉన్నప్పుడు పుట్టబోయే తన కవల పిల్లల కోసం నాణ్యమైన నూలుతో స్వెటర్స్, ఇతర యాక్సెసరీస్ అల్లడం ప్రారంభించిన ఆమె.. ఆపై కూడా తన ఈ అభిరుచిని కొనసాగించింది. ఈ మక్కువే తనను ఓ వ్యాపారవేత్తగా కూడా మార్చింది. ప్రస్తుతం అల్లికలతో కోట్లు సంపాదిస్తున్న హీనా.. తన బిజినెస్‌లో వందల మంది మహిళలకు ఉపాధి కూడా కల్పిస్తోంది. మహిళలుగా మన తోటి వారికీ చేయూత నందించినప్పుడే మహిళాభివృద్ధి సాధ్యమవుతున్న ఈ నిట్టింగ్ లేడీ బిజినెస్ జర్నీ..! బ్యాంకింగ్ కెరీర్ వదిలి! పెళ్లై, పిల్లలు పుట్టాక కొందరు మహిళలు తమ కెరీర్‌కు స్వస్తి పలికి ఇంటికే పరిమితమవ్వాలనుకుంటారు. ఇల్లు, పిల్లల బాధ్యతలు నిర్వర్తించాలనుకుంటారు. ఈ కోరికనే ఖాళీ దొరికినప్పుడల్లా తమ అభిరుచులకు పదును పెడతారు. అలా హీనా కూడా గర్భం దాల్చాక తన 15 ఏళ్ల సుదీర్ఘ బ్యాంకింగ్ కెరీర్‌ను వదిలి.. గృహిణిగా ఉండాలనుకుంది. ఈ సమయంలోనే అల్లికలపై దృష్టి పెట్టానంటోందామె. నేను స్కూల్లో ఉన్నప్పుడు కుట్లు, అల్లికల గురించి మొదటిసారి విన్నా. అది నాకెంతో నచ్చింది. కెరీర్‌లో స్థిరపడ్డాక వీటిపై దృష్టి పెట్టే అవకాశం రాలేదు. అయితే పెళ్లై, గర్భం దాల్చాక ఇంటికే పరిమితమవ్వాలనుకున్నా. గృహిణిగా, అమ్మగా నా బాధ్యతలు నిర్వర్తించాలనుకున్నా. ఈ ఆలోచనే నా 15 ఏళ్ల బ్యాంకింగ్ కెరీర్‌కు స్వస్తి పలికేలా చేసింది. అల్లికలపై దృష్టి పెట్టేందుకు ఇదే సరైన సమయం అనిపించింది. అందుకే గర్భిణిగా ఉన్నప్పుడే పుట్టబోయే నా కవల పిల్లల కోసం స్వెటర్లు, టవల్స్, ఇతర యాక్సెసరీస్.. వంటివి అల్లేదాన్ని ఇక ప్రసవం తర్వాత కూడా నా అభిరుచిని కొనసాగించా. నేను రూపొందించిన దుస్తులు, ఇతర వస్తువుల్ని ఓ ఫేస్‌బుక్ పేజీ క్రియేట్ చేసి.. అందులో ఉంచేదాన్ని. అవి చాలామందికి నచ్చి మాకు ఫలానా అల్లిక కావాలంటూ ఆర్డర్ చేసేవారు. అలా రోజు గడుస్తున్న కొద్దీ నా అల్లికలకు ఆదరణ పెరుగుతూ పోయింది. అలా ఓ సారి ఆసియాలోనే ప్రముఖ కిడ్స్ స్టోర్ మా డిజైన్లను ఎంచుకొని.. వాళ్ల వెబ్‌సైట్‌లో ఉంచింది. అంతేకాదు.. తమకు ఫలానా అల్లిక దుస్తులు, వస్తువులు కావాలంటూ ఆర్డర్ కూడా ఇచ్చింది. ఈ అర్డరే నాలో వ్యాపా ఆలోచనకు ప్రాణం పోసింది..' అంటోంది హీనా.

**దుస్తులు, యాక్సెసరీస్!** మార్కెట్లో తన అల్లికలకున్న డిమాండ్‌ను గ్రహించిన హీనా.. రూ. లక్ష పెట్టుబడి పెట్టి 2020లో 'మ్యాజిక్ నీడిల్స్' అనే సంస్థను ప్రారంభించింది. మి.5 సాధారణంగా అల్లికలంటే స్వెటర్స్, క్యాప్స్, సాక్స్. వంటివే గుర్తొస్తాయి. కానీ మారుతున్న కాలానికి అనుగుణంగా మా అల్లికల్లో మార్పులు తీసుకొస్తున్నాం. ఈ కుట్లు అల్లికలతోనే ఫ్యాషనబుల్ దుస్తులు, ఇతర యాక్సెసరీలు, గృహాలంకరణ వస్తువులు, ఫ్లవర్‌వాజు.. వంటివెన్నో తయారుచేస్తున్నాం. అయితే



మొదట్లో అల్లికల కోసం వాడే నూలు/ ఊలు దారాల్ని నేను విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు అక్కడ కొని తెచ్చుకునేదాన్ని. ఆపై మన దేశంలో నాణ్యమైన నూలు దారాల కొరత ఉందని తెలుసుకున్నాక అల్లికలకు ఉపయోగపడే దారాలు, సూదులు, ఇతర సామగ్రిని ఇక్కడే సరసమైన ధరల్లో అమ్మాలని పించింది. ఈ ఆలోచనతోనే 'హాబీ స్టోర్'కు ప్రాణం పోశా.. అంటోన్న హీనా..తన సంస్థ వేదికగా పిల్లలు, పెద్దల కోసం వివిధ రకాల ఫ్యాషనబుల్ దుస్తులు తయారు చేసి విక్రయిస్తోంది. వీటిలో బ్రా. బ్రాలెట్, స్కార్ఫ్, హ్యాండ్బ్యాగ్స్, కీచెయిన్స్.. స్థిరంగా ఎక్కువమంది ఇష్టపడుతున్నారామె.

**300 మంది మహిళలకు చేయూ!** ప్రస్తుతం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ వేదికగా తన అల్లిక వస్తువులను విక్రయిస్తున్న హీనాకు విదేశాల్లోనూ కస్టమర్లున్నారు. యూకే, యూఎస్‌తో పాటు 35 దేశాలకు తన అల్లికల్ని ఎగుమతి చేస్తున్న ఆమె.. తన చుట్టూ ఉండే మహిళలకూ ఈ నైపుణ్యాలు నేర్పిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చేశారు. మహిళలుగా మనం ఒక్కరమే ఎదగడం కాదు. తోటివారికి చేయూతనందించాలనిపించింది. ఈ ఆలోచనతోనే నా చుట్టూ ఉన్న మహిళలకు కుట్లు, అల్లికల్లో నైపుణ్యాలు నేర్పించి పనిలో చేర్చుకున్నా. అలా ప్రస్తుతం మా సంస్థలో సుమారు 300 మంది మహిళలు పనిచేస్తున్నారు. మరి కొందరు ఇందులో నైపుణ్యాలు సంపాదించి సొంతంగా వ్యాపారాలూ ఉన్నాయి. 'మాకు ఆసక్తి ఉంది' అని మా వద్దకొస్తే చాలు.. వారికి ఉచితంగా నైపుణ్యాలు నేర్పించి మా సంస్థలో ఆయా సంస్థలు అప్పగిస్తున్నాం.. అంటోన్న హీనా.. ప్రస్తుతం తన వ్యాపారం ద్వారా ఎంతోమంది మహిళలను సాధికారత దిశగా నడిపిస్తోంది. అంతేకాదు.. తన సంస్థ ద్వారా ఏడాదికి దాదాపు రూ.8.5 కోట్ల రూపాయలు ఆర్జిస్తోంది. తాను తయారుచేసే ప్రతి వస్తువు/ ఫ్యాషన్ పర్యావరణ హితంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకుంటోన్న ఈ నిట్టింగ్ క్వీన్.. ముంబైలో ఏర్పాటు చేసిన స్టోర్‌కి వెళ్తే.. పెన్ స్టాండ్, కుషన్స్, ఫ్లవర్‌వాజ్, ఆఖరికి అందులో అమర్చిన పువ్వులు, అల్లికల ద్వారా రూపొందించబడినవే కనిపిస్తాయి. □

# జీవన సూత్రాలు పాటిస్తే..



యవ్వనంలోలా ఉండాలని ఏ మహిళకు ఉండదు చెప్పండి. కానీ కొంతమంది ఏళ్లు గడిచినా చిన్న వాళ్లలా కనిపిస్తే.. కొందరినేమో త్వరగా వృద్ధాప్యం పలకరిస్తుంది. ఇది వారి వంశ పారంపర్యమేమో అనుకుంటాం. కానీ కొన్ని జీవన సూత్రాలు పాటిస్తే ఎవరైనా వయసును తగ్గించుకోవచ్చు అంటున్నారు నిపుణులు. అవేంటంటే..

**చన్నీటి స్నానం :** సీజన్ ఏదైనా చల్లటి నీళ్లతో స్నానం చేస్తే వచ్చే లాభాలు అనేకం. ఇది మెటబాలిజాన్ని పెంచటమే కాదు. రక్త ప్రసరణనూ వృద్ధి చేస్తుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచి, యవ్వనంగా కనిపించేలా చేస్తుంది.

**ఉపవాసం..** కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఉపవాసం ఉంటూనే ఉంటాం. వారంలో ఒక రోజు తప్పనిసరి చేసుకోండి. జీర్ణవ్యవస్థకు ఇలా అప్పుడప్పుడే విశ్రాంతినిస్తే.. చర్మంలో కొత్త కణాల వృద్ధి జరుగుతుంది. దీంతో వృద్ధాప్య ఛాయలూ త్వరగా ఏర్పడవు. అలానే మైండ్‌ఫుల్ ఈటింగ్.. అంటే తినే ప్రతి ముద్దనీ ఆస్వాదిస్తూ తినాలట. ఇదీ మనల్ని నిత్య యవ్వనంగా ఉంచుతుంది.

**కళలతో..** మీకు డ్యాన్స్ చేసే అలవాటు ఉందా లేదా సంగీత వాద్యాలేమైనా వాయించగలరా? లేదంటే నేర్చుకోండి. ఎందుకంటే క్రమం తప్పకుండా నాట్యం చేసేవాళ్లు శారీరకంగానే కాదు..మానసికంగానూ ఫిట్‌గా తయారవుతారు. ఇక సంగీతంలో ప్రవేశం ఉంటే.. కాగ్నిటివ్ సామర్థ్యం పెరిగి, కొత్త ఆలోచనలకీ ఆస్కారం ఉంటుంది.

**కృతజ్ఞతలు చెప్పండి..** ఈ తీరు ఆశావహ దృక్పథాన్ని ఏర్పరుస్తుంది. ఉత్సాహంగా ఉరకలు వేసే మనసు యవ్వనానికి ప్రతీకే కదా! పోనీ ఒత్తిడి లేకపోయినా ఆ ప్రభావం శరీరం మీద సానుకూల ప్రభావం చూపుతుంది. ఇదీ మేలు చేసేదే! అందుకే ఎప్పుడూ నవ్వుతూ ఉండండి. కొత్త పరిచయాలు ఏర్పరచుకోండి. నలుగురితోనూ మంచి బంధాలు వారి ఆయుష్షు పెరగటమే కాదు. వృద్ధాప్యమూ త్వరగా దరిచేరదట. □

# ఫ్యాషన్‌లో పర్యావరణహితం !







మనసుకి నచ్చిందల్లా కొనేసి.. కొన్నాళ్లు వాడి పక్కన పడేసే యువతరం తీరు మారింది. మినమలిజాన్ని అనుసరిస్తూనే.. తమ అలవాట్లతో పాటూ ఫ్యాషన్ ఎంపికల్లోనూ పర్యావరణంపై ప్రేమను చాటుకుంటోంది జెన్‌జీ తరం. అందుకేనేమో, రీయూజబుల్, బయోడిగ్రేడబుల్.. అంటూ గత కొన్నాళ్లుగా ఫ్యాషన్ ప్రపంచంలో 'సస్టైనబుల్' రకాల సందడి పెరిగింది. అలాగని ఈ ట్రెండ్ దుస్తులకే పరిమితం కాలేదు. లోలాకులు, గాజులు, గొలుసులు, యాక్సెసరీలు.. ఇలా ఒకటేమిటి అన్నింటికీ ఈ సూత్రమే కొనసాగుతోంది. మెటల్ రకాలకు బదులు త్రెడ్, క్లాత్, వంటివి ఉపయోగించి చేసిన నయా జ్యుయెలరీ ఇప్పుడు వారి మనసు దోచేస్తోంది. తేలిగ్గా ఉండటం, రీయూజ్ చేసుకోగలగడం, భూమిలోనూ త్వరగా కలిసిపోగలగడంతో వీటిని ఎంచుకుంటోందీతరం. అందుకే, నచ్చిన రంగుల్లో ఎంబ్రాయిడరీ, పెయింటింగ్ వంటి సొకులు చేర్చిన ఈ నగల్ని ఎంపిక చేసుకుని మురిసిపోతున్నారు అమ్మాయిలు. మీరూ ఆ డిజైన్లను చూడండి.. నచ్చేస్తాయి మరి.












# అటుకుల కేక్



**కావల్సినవి :...** మైదా పిండి - 3 కప్పులు, అటుకులు-ఒకటిన్నర కప్పులు (నానబెట్టి గుజ్జులా చేసుకోవాలి. అరటిపండు - 2 (ముక్కలు చేసుకోవాలి), పంచదార - 2 కప్పులు పీనట్ బటర్, బటర్ - పావు కప్పు చొప్పున, బేకింగ్ సోడా-2 టీ స్పూన్లు, పాలు- 2 కప్పులు వెనిలా ఎసెన్స్ - అర టీ స్పూన్ .

**తయారీ విధాన మిలా...**

ముందుగా మిక్సీ బౌల్లో పంచదార వేసుకుని పొడి చేసుకుని, అందులో బటర్, పీనట్,అరటిపండు ముక్కలు వేసుకుని మెత్తగా పేస్ట్‌లా చేసుకోవాలి. ఒక బౌల్లోకి ఆ మిశ్రమాన్ని తీసుకుని.. అందులో బేకింగ్ సోడా, పాలు, మైదాపిండి, అటుకుల పేస్ట్ ఒకదాని తర్వాత ఒకటి వేసుకుని బాగా కలపుకోవాలి. అనంతరం నచ్చిన షేప్‌లో కేక్ మేకర్ తీసుకుని.. అందులో ఈ మిశ్రమం వేసుకుని సుమారు 45 నిమిషాల పాటు ఓవెన్ బేక్ చేసుకోవాలి. ఆ కేక్‌ని కాస్త చల్లారనిచ్చి.. నచ్చిన విధంగా క్రీమ్, ఫ్రూట్స్‌తో డెకరేట్ చేసుకుని,కట్ చేసుకుని చేసుకుంటే సరిపోతుంది. □

**చెలి చిట్కా**

బ్రేక్ ఫాస్ట్‌లో పండ్లు పచ్చి కూరగాయలు ఆహారంగా తీసుకోండి. ఇవి ఆకలి మితంగా వుండటానికి జ్ఞాపకశక్తికి, చక్కని శరీరాకృతికి మంచి ఛాయ రావడానికి తోడ్పడు తుంది. □

# ఉద్వేగ లోపాలు సరిదిద్దండి..



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు




**ప్రశ్న** : నా స్నేహితురాలు భర్త మీద కోపంతో మగవారి మీద కక్ష పెంచుకున్నది. ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్త మోసగాడని తెలిసి విడాకులు తీసుకున్నది. ఇప్పుడు ప్రేమ పేరుతో మగవారిని వేధిస్తోంది. మాటల సందర్భంలో ఆమె వ్యవహారం తెలిసి సున్నితంగా మందలించాను. అయినా ఆమె లక్ష్య పెట్టకుండా టెక్నాలజీ ఆసరాతో కొందరిని వేధిస్తోందని తెలిసింది. ఆమె సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటుంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (ట్విట్టర్)లను తన మోసాలకు వేదికగా చేసుకున్నది. కొందరు మగవారితో నెమ్మదిగా స్నేహం చేస్తుంది. వయసుతో సంబంధం లేకుండా వారి పట్ల ఇష్టం ఉన్నట్లు మెసేజెస్ పెడుతుంది. వారి ఆడియోలు, వీడియోలు రికార్డు చేస్తుంది. తరువాత బ్లాక్‌మెయిల్ చేసి డబ్బు గుంజుతుంది. ఇప్పుడు ఆమెకు ఇదొక వృత్తి, వ్యసనంగా మారింది. జీవితాన్ని చేజేతులా నాశనం చేసుకుంటున్నది. ఆమె విజయవాడలో నాతో పాటు ఎంబిఎ చదివింది. కొంత అందంగా చాలా చురుగ్గా ఉంటుంది. ఎం.బి.ఎలో చేరక ముందు నుంచే ఒక అబ్బాయితో ప్రేమలో పడింది. ఇంట్లో తెలిసి తల్లి తండ్రులు మందలించడంతో మారినట్టు నటించింది. జీవితంలో స్థిరపడిన తరువాత తల్లిదండ్రులను ఎదిరించి అతన్ని పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకున్నది. చదువు పూర్తికాగానే బెంగళూరులో ఉద్యోగం సంపాదించింది. అప్పటికి ఆమె ప్రేమించిన వ్యక్తి కూడ బెంగళూరులో ఉద్యోగం చేస్తున్నాడు. అతను ఎం.టెక్ చదివి ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో మేనేజర్‌గా ఉన్నాడు. ఇద్దరికి మంచి ఉద్యోగం, జీతం వస్తుండటంతో పెద్దలను పట్టించుకోకుండా మిత్రుల సహకారంతో గుడిలో పెళ్లి చేసుకున్నారు. మూడేళ్ల క్రితం పెళ్ళి చేసుకుని ఒక అద్దె ఇంటిలో కాపురం పెట్టారు. కాపురం పెట్టిన వారానికే అతను వ్యసనపరుడని తెలిసింది. రోజు తాగి ఇంటికి వచ్చేవాడు. దీనితో ఆమె గొడవపడి తాగుడు మానేయమని హెచ్చరించింది. ప్రేమకు తాగుడు అడ్డుకాదని, తన వ్యక్తిగత విషయాలలో జోక్యం చేసుకోవద్దని తిరగబడ్డాడు. మనసు చంపుకుని సర్దుకుని బ్రతుకున్న సమయంలో అతనికి మరొక ఆమెతో సంబంధం ఉన్నట్టు తెలిసి సహించలేకపోయింది. పోలీసు కేసులు పెట్టి ఆఖరికి రెండున్నర ఏళ్ళ తరువాత పరస్పర అంగీకారంతో విడాకులు పొందింది. ఈ గొడవల వల్ల ఉద్యోగం పోగొట్టుకున్నది. మగవారిని మోసం చేసి బ్రతుకుతున్నది. తెలివి తేటలు,చదువు ఉండి దారితప్పిన ఆమెలో పరివర్తన తీసుకు వచ్చే మార్గం చెప్పండి.

– ఒక సోదరి, విజయవాడ.

**జబాబు :** అమ్మా, చదువు, సంస్కారం, వ్యక్తిత్వం, ప్రవర్తన ఉద్వేగాలు వేరు వేరుగా ఉంటాయి. చదువువల్ల ఇవన్నీ అబ్బుతాయని భావిస్తాము. అయితే కొందరు ఎంత చదువుకున్నా, గొప్ప హోదాలో ఉన్నా వివేకరహితంగా ప్రవర్తిస్తుంటారు. దీనికి పలు కారణాలు దోహదం చేస్తాయి. పెరిగిన వాతావరణం, పెంపకం, పరిసరాలు, ఆలోచనలు, హార్మోన్లు వ్యక్తి చిత్తంపై ప్రభావం చూపుతుంటాయి. మీ స్నేహితురాలిలో ఉద్వేగ లోపాలు ఉన్నాయని భావించాలి. దీనికి హార్మోన్ల లోపం తోడయి ఉండవచ్చు. అందుకే కళ్ళు మూసుకుని ప్రేమించింది. పెద్దలను కాదనుకుని పెళ్ళి చేసుకున్నది. తరువాత భర్తతో సర్దుకోలేక విడాకులు తీసుకున్నది. ఇప్పుడు మగవారిపై కక్ష పెంచుకుని వేధించి ఆనందించడం, మోసం చేసి డబ్బు సంపాదించడం అలవాటు చేసుకున్నది. ఆమెను కన్న తండ్రి కూడ మగవాడే అన్న విజ్ఞాత స్ఫురిస్తే మగవారిలో తండ్రి, సోదరరులు కనిపిస్తారు. మంచి అనుభవం ఉన్న సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయిస్తే మార్పు వస్తుంది. కాగ్నెటివ్ బిహేవియర్ థెరపి చేయిస్తే ఆమెలో వివేకం వికసిస్తుంది. ముందు మీరు ఆమె తల్లితండ్రులతో మాట్లాడి ఆమెను ఇంటికి తీసుకునిరండి. ప్రేమ, ఆదరణ కల్పించి, కొత్త అవకాశాలు చూపండి. జీవితం పట్ల ఆశలు కల్పించి కౌన్సెలింగ్ చేయించండి. □

# ఇంట్లోనే పిండిమర!



పాత తరం పిండిమరకి కొత్తతరం ఎలక్ట్రిక్ టచ్ ఇస్తే ఎలా ఉంటుందీ అనుకున్నారేమో తయారీదారులు ఇదిగో ఇక్కడున్న వుడ్ అండ్ గ్రానైట్ స్టోన్ ఎలక్ట్రిక్ గ్రైన్ మిల్‌ని తీసుకొచ్చారు. దీంతో పప్పులూ, ధాన్యాలూ ఇంట్లోనే పిండి పట్టుకోవచ్చు. మామూలు మిక్సర్, గ్రైండరు అయితే ధాన్యాలూ, పప్పులూ ఆడించి పిండి చేసుకోవడానికి వీలుగా ఉండవు. కానీ ఇంటి అవసరాల కోసమే తయారు చేసిన ఈ ఎలక్ట్రిక్ మిల్‌లో మాత్రం బయట మిల్లులో పట్టించినట్టే పిండి వస్తుంది. ఎన్నిరకాల మిక్సీలు వచ్చినా కొందరు సంప్రదాయ పద్ధతుల్లో పట్టిన పిండే రుచిగా ఉంటుందంటారు. అలాంటి వారికి ఈ హోమ్ మిల్ మెషీన్ మంచి చాయిస్.. బయటికి వెళ్లే పని లేకుండా ఇంట్లోనే పిండిని పట్టుకోవచ్చు. □

# షిరిడీలో ప్రథమ గురుపూర్ణిమ






సాయి ద్వారకమాయిలోని స్తంభాన్ని చూపుతూ "రేపు ఆ స్తంభాన్ని పూజించు" అన్నారు. నూల్కర్ తన బసకు వెళ్లాడు. మరుసటి రోజు శనివారం ఉదయం నిద్ర లేవగానే నూల్కర్‌కు ఆ రోజు గురుపూర్ణిమ అని గుర్తు వచ్చింది. ఇక అందరితోను ఆ విషయం చెప్పాడు. అందరూ వెళ్ళి సాయిబాబాను గురు పూజ చేసుకోవటానికి అనుమతించమని వేడుకున్నారు. అతి కష్టం మీద బాబాను ఒప్పించగలిగారు. ఆ శనివారం నాడే షిరిడీలో ప్రథమ గురుపూర్ణిమ జరిగింది. ఎందుకంటే నాన సాహెబ్ చందోర్కరకు నూల్కర్ ఉత్తరం వ్రాశాడు. శనివారం నాడు నేను నిద్ర లేవగానే, ఆ రోజు గురుపూర్ణిమ అని గుర్తుకు వచ్చింది. వెంటనే అందరం సాన్నాహాలు మొదలుపెట్టం. భిక్ష నుండి తిరిగి రాగానే పూజ చేసుకోవటానికి అనుమతించారు సాయిబాబా. షోడసోపచారాలతో తమను పూజిస్తుంటే అభ్యంతరమేమి చెప్పక మౌనంగా ఉన్నారు. ఆయనకు సమర్పించిన దక్షిణనంతా పూజ పూర్తినకాగానే అందరికి తిరిగి ఇచ్చేసారు. పూజ, ఆరతి జరుగుతున్నాయని రాధాకృష్ణ ఆయీకి దాదాభట్ కబురు చేశాడు. ఆమెతన పూజా సామగ్రిని పంపించింది. తన పూజా సామగ్రితో నానా కూడా వచ్చాడు. నూల్కర్ వ్రాసిన ఉతకతరం ఏ నెలలో, ఏ సంవత్సరంలో వ్రాశాడో తెలియదు. అయితే నూల్కర్ 1909లో షిరిడీని ప్రప్రథమంగా సందర్శించాడు. 1911 మార్చి నెలలో పరమపదించాడు. నూల్కర్ 1908లో మొదటిసారిగా షిరిడీ చేరారని, 1908లోనే ప్రథమ గురుపూర్ణిమ జరిగిందని డాక్టర్ గవాకంకర్ అభిప్రాయాన్ని శ్రీ ఎం.బి.నింబాల్కర్ తమ రచనలలో తెలిపారు. నూల్కర్ ఉత్తరం ప్రకారం శనివారం 1909లో మాత్రమే వస్తుంది. కనుక షిరిడీలో ప్రథమ గురుపూర్ణిమ 1909 జూలై 3న జరిగింది. సాయి జరిపించుకున్నారు.

ఓం సద్గురు సాయినాథాయనమః

- యం.పి.సాయినాథ్

# 'హరి హర వీరమల్లు' నుంచి సాంగ్ రిలీజ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక యోధుడిగా కనువిందు చేయనున్న ప్రతిష్టాత్మక చిత్రం హరి హర వీరమల్లు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్నారు. నిధి అగర్వాల్ కథానాయికగా నటి



స్తున్న హరి హర వీరమల్లులో బాబీ డియోల్ ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానున్న ఈ సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, రెండుగీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి మూడవ గీతంగా అసుర హననం విడుదలైంది. ఈ పాట ఆవిష్కరణ కార్యక్రమాన్ని చిత్ర బృందం ఘనంగా నిర్వహించింది. దేశవ్యాప్తంగా ఉన్న అభిమానులు, ప్రేక్షకుల కోసం తెలుగు, తమిళ, హిందీ వ్యాఖ్యాతలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. అసుర హననం గీతం రోమాలు నిక్కబొడుచుకునేలా ఉంది.అసురులపై పోరాడుతున్న యోధుడి యొక్క వీరత్వాన్ని చాటిచెప్పేలా సంగీతం, సాహిత్యం ఉన్నాయి. శ్రోతలలో పోరాట స్ఫూర్తిని రగిల్చేలా కీరవాణి సంగీతం శక్తివంతంగా ఉంది. ఆ సంగీతానికి తగ్గట్టుగా గీత రచయిత రాంబాబు గోశాల.. తన పదునైన సాహిత్యంతో కట్టిపడేశారు. భరతమాత నుదుటి రాత మార్చు ధీమసం వంటి పంక్తులతో తన కలం బలం చూపించారు. గాయనీగాయకులు ఐరా ఉడుపి, కాల భైరవ, సాయిచరణ్ భాస్కరుని, లోకేశ్వర్ ఈదర, హైమత్ మహమ్మద్ తమ గాత్రంతో గీతాన్ని మరోస్థాయికి తీసుకెళ్ళారు. అసుర హననం గీతావిష్కరణ కార్యక్రమంలో సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి మాట్లాడుతూ, హరి హర వీరమల్లు సినిమాతో నా ప్రయాణం ఐదేళ్ల క్రితం రాధాకృష్ణ(క్రిష్)తో మొదలైంది, ఇప్పుడు జ్యోతికృష్ణతో పూర్తవుతుంది. నేను చాలామంది దర్శకులను చూశాను. కానీ, తక్కువమందిలో ఉండే అరుదైన క్వాలిటీ జ్యోతిలో ఉంది. వేగంగా నిర్ణయం తీసుకుంటాడు, ఆ నిర్ణయానికి కట్టుబడి ఉంటాడు. ఎడిటింగ్, గ్రాఫిక్స్, మ్యూజిక్ అన్ని పనులు ఒక్కడే చూసుకుంటూ నిద్రాహారాలు మాని ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డాడు. ఇండస్ట్రీలో వివాద రహితుడిగా ఎ.ఎం. రత్నం గారికి పేరుంది. లిరిక్ రైటర్‌గా ఆయనకు నేను పెద్ద ఫ్యాన్‌ని. ఈ సినిమా రూపంలో ఎ.ఎం. రత్నంకి మరో భారీ విజయం సొంతం అవుతుందని విశ్వసిస్తున్నాను. అలాగే నిర్మాత దయాకర్ గారంటే నాకెంతో గౌరవం. ఈ సినిమాలో ఆయన పాత్ర ఎంతో ఉంది. రాంబాబు లాంటి మంచి గీత రచయితను నాకు జ్యోతికృష్ణ పరిచయం చేశారు. నిధి అగర్వాల్ తన పాత్రను చక్కగా పోషించింది. పవన్ కళ్యాణ్‌ని మీరందరూ పవర్ స్టార్ అంటారు. నేను మూర్తీభవించిన ధర్మాగ్రహం అంటాను. ఆగ్రహం మనందరికీ వస్తుంది. కానీ సమాజం కోసం వచ్చేది ధర్మాగ్రహం. ఆయనకు మాత్రమే సరిపోయేలా హరి హర వీరమల్లును తీర్చిదిద్దారు. జయాప జయాలతో సంబంధం లేకుండా దూసుకు పోయే కార్చిచ్చు పవన్ కళ్యాణ్ గారు. కార్చిచ్చు మీద ఎంత వాన పడినా అది ఆగదు.

# అద్భుతమైన కథతో రాబోతోన్న 'షష్టి పూర్తి'

డా. రాజేంద్ర ప్రసాద్, అర్చన కాంబినేషన్‌లో రూపేష్, ఆకాంక్ష సింగ్ హీరో హీరోయిన్లుగా పవన్ ప్రభ దర్శకత్వంలో మా ఆయి ప్రొడక్షన్స్ పతాకంపై రూపేష్ నిర్మించిన షష్టిపూర్తి చిత్రం ఈ నెల 30న విడుదల కానుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన పాటలు, టీజర్, ట్రైలర్ అన్నీ కూడా ప్రేక్షకుల్లో అంచనాల్ని పెంచేశాయి. మళ్లీ రావా, దేవదాస్, పరంపర ప్రాజెక్టులతో తెలుగు ప్రేక్షకుల్ని ఆకట్టుకున్న ఆకాంక్ష సింగ్ ఇప్పుడు షష్టి పూర్తి అంటూ రాబోతోన్నారు.ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా హీరోయిన్ ఆకాంక్ష సింగ్ మీడియాతో ముచ్చటించారు. ఆమె సినిమా గురించి చెప్పిన విశేషాలివే..

తెలుగులో నేను చాలా గ్యాప్ తరువాత వస్తున్నాను. కరోనా వల్ల నాకు చాలా గ్యాప్ వచ్చింది. హీరో నాని సోదరి దీప్తి గంటా తెరకెక్కించిన మీట్ క్యూట్ చిత్రాన్ని ముందుగా థియేటర్లో రిలీజ్ చేయాలని అనుకున్నారు. కానీ చివరకు ఓటీటీలో వచ్చింది. ఇక ఇప్పుడు షష్టి పూర్తి సినిమా థియేటర్లోకి రాబోతోంది. ఈ చిత్రం అద్భుతంగా ఉంటుంది. టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌లో ఉంటుంది. ఇళయరాజా సంగీతం అందరినీ మెప్పిస్తుంది. షష్టి పూర్తి సినిమాలో జానకి అనే పాత్రలో కనిపిస్తాను. కథను వినేందుకు హైదరాబాద్‌కు వచ్చాను. కథ విన్న వెంటనే, నా పాత్ర గురించి తెలిసిన వెంటనే ఒప్పుకున్నాను. ఇప్పుడు ఇలాంటి కథలు అవసరం. ఓ గ్రామీణ అమ్మాయి పాత్రను పోషించాను. టెంపుల్ ట్రెజరర్‌గా కనిపిస్తాను. అచ్చమైన తెలుగమ్మాయిగా ఈ చిత్రంలో కనిపిస్తాను. ఇంత వరకు నేను అచ్చమైన తెలుగమ్మాయిలా కనిపించే పాత్రను పోషించలేదు. లంగావోణిలు కట్టలేదు. రాజమండ్రిలో నెల రోజులకు పైగా షూటింగ్ చేశాను. గోదావరి ప్రాంతాల్ని ఎప్పటికీ మర్చిపోలేను. ఎండల్లో అక్కడ ఎంతో కష్టపడి షూటింగ్ చేశాం. పడవల్లో ప్రయాణం చేశాం. అవన్నీ నాకు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. గోదావరి అందాల్ని మరింత అందంగా చూపించారు. బెంచ్ లైఫ్‌లో ఇది వరకు నేను రాజేంద్ర ప్రసాద్ గారితో నటించాను. మళ్లీ ఈ చిత్రంలో నటించాను. ఆయనతో కలిసి పని చేయడం వల్ల ఎంతో నేర్చుకున్నాను. మేం ఇద్దరం ఎప్పుడు కలిసి నటించినా గ్లిజరిన్ వాడలేదు. సహజంగానే ఎమోషనల్ సీన్స్‌ను రక్తి కట్టించేవాళ్లం. షష్టి పూర్తి కోసం పని చేస్తుంటే నాకు యాక్టింగ్ స్కూల్‌కు వెళ్లినట్టుగా అనిపించింది. ఈ చిత్రంతో ఎంతో నేర్చుకున్నాను. షష్టి పూర్తి అనేది కేవలం షష్టి పూర్తి గురించే ఉండదు. అన్ని రకాల అంశాలు ఉంటాయి. ఇక ఇందులో నేను కేవలం రెగ్యులర్ హీరోయిన్ పాత్రలో కనిపించను. నా కారెక్టర్‌లో ఎన్నో షేడ్స్ ఉంటాయి. అవన్నీ నేను ఇప్పుడే చెప్పలేను. అవన్నీ మీరు సినిమాలోనే చూడాలి. మా నిర్మాత రూపేష్ చాలా మంచి వ్యక్తి. సినిమాల పట్ల ఎంతో ప్యాషన్ ఉంది. నటుడిగానే కాకుండా నిర్మాతగానూ ఈ చిత్రానికి న్యాయం చేశారు. అందరినీ ఒకతాటిపైకి తీసుకు వచ్చారు. ఇంత గొప్ప చిత్రాన్ని నిర్మించారు. మా దర్శకుడు పవన్‌కు ఓ క్లారిటీ, విజన్ ఉంది. కథ మీద ఆయనకు చాలా పట్టు ఉంది. ఆయనతో పని చేయడం ఎంతో ఆనందంగా ఉంది. నన్ను ఓ మంచి నటిగానే జనాలు గుర్తు పెట్టుకోవాలని అనుకున్నాను.


హీరోయిన్ ఆకాంక్ష సింగ్

# గ్రిప్పింగ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ 'రక్షక్'

రాకింగ్ స్టార్ మంచుమనోజ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన హీరోగా చేస్తున్న కొత్త సినిమాను అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. గ్రిప్పింగ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి రక్షక్ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. శ్రీనిధి క్రియేషన్స్ బ్యానర్‌పై నూతన దర్శకుడు నవీన్ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. టైటిల్ పోస్టర్ చాలా ఇన్నోవేటివ్‌గా, ఇంటెన్స్‌గా ఉంది. మంచు మనోజ్ పవర్ ఫుల్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై చాలా ఆసక్తిని కలిగించారు. పోస్టర్‌పై కనిపించే (దాచిన నిజం శాశ్వతంగా దాగి ఉండదు) అనే ట్యాగ్‌లైన్ కథలోని మిస్టరీని సూచిస్తుంది. సెకండ్ ఇన్నింగ్స్‌లో చాలా బిజీగా వున్న మంచు మనోజ్ ప్రస్తుతం భైరవం, మిరాయ్ సినిమాల్లో పవర్‌ఫుల్ క్యారెక్టర్స్ చేస్తున్నారు. ఇప్పుడు రక్షక్ చిత్రంతో మళ్లీ హీరోగా అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సినిమాలో ఆయన ఇంటెన్స్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఈ థ్రిల్లింగ్ క్రైమ్ డ్రామా ప్రేక్షకులకు ఎడ్జ్ ఆఫ్ ది సీట్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించబోతోంది. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను మేకర్స్ తెలియజేస్తారు.



# '23' సక్సెస్ మీట్

మల్లేశం, 8 ఎ.ఎం. మెట్రో చిత్రాలతో ప్రశంసలు పొందిన దర్శకుడు రాజ్ ఆర్ లేటెస్ట్ మూవీ 23తో మరో విజయాన్ని అందుకున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమాని స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేసింది. మే 16న గ్రాండ్‌గా రిలీజైన ఈ సినిమా ప్రేక్షకులు విమర్శకుల ప్రశంసలు అందుకొని ఘన విజయాన్ని సాధించి సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు.



సక్సెస్ మీట్‌లో డైరెక్టర్ రాజ్ ఆర్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. 23 సినిమాకి రావలసిన సపోర్ట్, ఆదరణ కంటే ఎక్కువ వచ్చింది. ఒక మూవీ సక్సెస్‌కి చాలా పారామీటర్స్ ఉంటాయి. ఈ సినిమా ఛాలెంజింగ్ అని తెలుసు. ఇలాంటి సినిమాతో స్ఫూర్తి పొంది ఇలాంటి కథలు మరొకరు తీస్తారనే ఒక ఉద్దేశంతో తీసిన సినిమా ఇది. అందుకే ఇలాంటి ప్రయోగం చేశాం. సినిమాకిఆడియన్స్ నుంచి యాక్సెప్టెన్సీ వచ్చింది. అదే మా సక్సెస్. ఒక డైరెక్టర్‌గా నాకు అందరికంటే ఫేవరెట్ క్యారెక్టర్ తేజ చేసింది. మొత్తం తన భుజాల మీద మోసాడు. నేను తనని నమ్మాను. ఆ నమ్మకం నిలబెట్టాడు. అందరూ నటీనటులు చాలా అద్భుతంగా చేశారు. సినిమాకి సపోర్ట్ చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అన్నారు. తన్మయి మాట్లాడుతూ, మీ అందరి సపోర్ట్‌కి థాంక్యూ. తొలి సినిమాకే ఇలాంటి ఒక క్యారెక్టర్ దొరకడం అదృష్టంగా భావిస్తున్నాను. సినిమా అందరికీ నచ్చింది. చూసిన ప్రతి ఒక్కరు సినిమాని ప్రశంసిస్తున్నారు. మంచి రివ్యూస్ వచ్చాయి. ఈ సినిమాకి విజయాన్ని ఇచ్చిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ చాలా మంది అందరూ చూడాలని కోరుకుంటున్నాను. ఇంత మంచిక్యారెక్టర్ ఇచ్చిన మా డైరెక్టర్ రాజ్‌కి థాంక్యూ అన్నారు. తేజ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మీ అందరి సపోర్ట్‌కి థాంక్యూ. ఒక డెబ్యూ యాక్టర్‌కి ఇంత మంచి ఇంటెన్స్ స్టోరీ దొరకడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ రాజ్‌కి థాంక్యూ. 10 ఏళ్ల తర్వాత చేయాల్సిన రోల్ ఇది. నాపై నమ్మకంతో ఆయన ఈ పాత్రను ఇచ్చారు. రాజు నా జీవితానికి ఒక హోప్ ఇచ్చారు. నా జీవితంలో ఆయన్ని ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటాను. ఈ సినిమాలో అందరూ కూడా అద్భుతంగా పెర్ఫాం చేశా రు. ఈ సినిమాకి పనిచేసిన అందరికీ ధన్యవాదాలు.

# ముంబయి గుహల్లో 'మిరాయ్' కొత్త షెడ్యూల్

సూపర్ హీరో తేజ సజ్జా తన పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ హనుమాన్ తరవాత ఇప్పుడు మరొక ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ మిరాయ్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. యాక్షన్ అడ్వెంచర్ జానర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించగా, టీజీ విశ్వప్రసాద్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై భారీగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో తేజ సజ్జా సూపర్ యోధగా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. తాజాగాఈ చిత్రానికి సంబంధించిన కొత్త షెడ్యూల్ ముంబయిలోని చారిత్రక గుహల్లో ప్రారంభమైంది. తేజ సజ్జాతో పాటు కొన్ని ప్రధాన పాత్రల నటీనటులు ఈ షెడ్యూల్‌లో పాల్గొంటున్నారు. సినిమాకు సంబంధించిన పనులు షెడ్యూల్ ప్రకారమే జరుగుతున్నాయి, ఆగస్టులో రిలీజ్ సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో, 2డి, 3డి ఫార్మాట్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. తేజ సజ్జా ఈ చిత్రంలో సూపర్ యోధ పాత్ర కోసం మరోసారి కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు విలన్‌గా, రీతికా నాయక్ కథానాయికగా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన తేజ సజ్జా, మనోజ్ మంచు ఫస్ట్ లుక్ పోస్టర్లు, స్పెషల్ గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంతో పాటు సినిమాటోగ్రఫీ, స్క్రీన్‌ప్లేను కూడా అందించగా, మణిబాబు కరణం డైలాగ్స్ రాశారు. గౌర హరి సంగీతం అందించగా, శ్రీ నాగేంద్రతంగల ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. వివేక్ కుచిభొట్ల కోప్రొడ్యూసర్.




అయేషా ఖాన్ నయా లుక్

# నేడే 'వీరరాజు 1991' విడుదల

రాయల్ స్టార్ ప్రొడక్షన్స్ సమర్పణలో కిరణ్ చెరుకూరి నిర్మాతగా, రుద్ర వీరాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం వీరరాజు 1991. రా అండ్ రస్టిక్‌గా తెరకెక్కిన ఈ చిత్రం మే 22న గ్రాండ్ రిలీజ్ కాబోతున్న సందర్భంగా ప్రిరిలీజ్ ఈవెంట్ జరుపుకుంది. సహనిర్మాత శివాన్విత రావు మాట్లాడుతూ, చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ చిత్రం వాళ్ల అమ్మగారు అయిన నిర్మాత కిరణ్ చెరుకూరికి ఎంతో స్పెషల్ అని చెప్పారు. ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు.రాంబాబు గోసాల మాట్లాడుతూ, వీరరాజ్ సినిమాలో రెండు పాటలు రాశాను. గగన్ అందించిన మ్యూజిక్ చాలా బాగుంది. వీరరాజ్ చాలా కష్టపడ్డారు. నిర్మాత చాలా బాగా చూసుకున్నారు అని చెప్పారు. అజయ్ గోష్, బెనర్జీ నటన చాలా బాగుందన్నారు. సినిమా పెద్ద హిట్ అవుతుందన్నారు. అజయ్‌గోష్ మాట్లాడుతూ, పరిశ్రమకు కొత్తవాళ్లు రావాలని, విజయం సాధించి పదిమందికి ఉపాధి కల్పించాలన్నారు. చిన్న సినిమాలను ఆదరించాలని, ఇలాంటి సినిమాలు ఆడితే భవిష్యత్తులో మంచి ఆర్టిస్టులు, టెక్నిషన్స్ పరిచయం అవుతారు. ముఖ్యంగా నిర్మాత కిరణ్ ఎంతో శ్రద్ధతో, ప్రేమతో టీం చూసుకున్నారు. అలాగే బెనర్జీతో పని చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక కథ విషయానికి వస్తే మత్స్యకారులు జీవితంలో జరిగే మంచి కథను చూపించారు. మత్స్యకారులు జీవితాలను చాలా అద్భుతంగా చూపించారు. ముఖ్యంగా హీరోగా, దర్శకత్వం రెండు పనులను చాలా సమర్థవంతంగా నిర్వహించిన వీరరాజ్ శ్రమను ప్రేక్షకులు ఆదరిస్తారు అని నమ్మకం వ్యక్తం చేశారు. నిర్మాతగా కిరణ్ చెరుకూరి మంచి అభిరుచి ఉన్న వ్యక్తి అన్నారు. బెనర్జీ మాట్లాడుతూ, అజయ్ గోష్‌తో చాలా తక్కువ సినిమాలే చేశాము కానీ మంచి పరిచయం ఉందన్నారు. అలాగే గొప్ప యాక్టర్ అన్నారు. ప్రొడ్యూసర్ కిరణ్మయ్ లేడి ప్రొడ్యూసర్‌గా మంచి భవిష్యత్తు ఉండాలన్నారు. ఆమె మంచితనమే సినిమాను మరో స్థాయికి తీసుకెళ్తున్నారు. ఫస్ట్ టైం సినిమా తీసినట్లు కాకుండా చాలా బాధ్యతగా, చాలా ప్రేమగా చూసుకున్నారు అని చెప్పారు. నిర్మాత, సహ నిర్మాత ఇద్దరు తల్లీ కూతుర్లకు మంచి పేరు వస్తుందన్నారు. ఇక మరో హార్డ్ వర్కర్ హీరో, డైరెక్టర్ గా పని చేసిన వీరరాజ్ చాలా కష్టపడ్డారు అన్నారు. సినిమా తీయడం కాదు సినిమా రిలీజ్ చేయడం పెద్ద సాహసం అన్నారు. వీరరాజ్ 1991 సినిమాలో పనిచేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్ చెప్పారు. నిర్మాత కిరణ్మయ్ చెరుకూరి మాట్లాడుతూ, సినిమా అందరికి నచ్చుతుందని, సినిమాను ఆదరించాలని కోరారు. హీరో రుద్రవీరాజ్ మాట్లాడుతూ, సినిమాకు పని చేసిన ప్రతి ఒక్కరికి థాంక్స్ చెప్పారు. ఈ సినిమాను సింగిల్ షెడ్యూల్‌లో పూర్తి చేయడానికి ముఖ్య కారణం హరిచరణ్ అన్నారు. చాలా సపోర్ట్‌గా నిలబడి పని చేశారు అన్నారు. కృష్ణ కాంత్ ఒక పాట రాశారు, రాంబాబు గోసాల రెండు పాటలు రాశారు. ప్రతీ టెక్నిషన్స్‌కు థాంక్స్ చెప్పారు. ముఖ్యంగా నిర్మాత కిరణ్మయ్ చెరుకూరికి ధన్యవాదాలు చెప్పారు. వారు లేకపోతే ఈ సినిమా లేదన్నారు. బెనర్జీ సపోర్ట్ చాలా ఉందన్నారు. అలాగే అజయ్ గోష్ చాలా స్పెషల్ అన్నారు. ఆయనతో కథ చెప్పిన నాటి నుంచి నేటి వరకు చాలా సపోర్ట్ చేశారు అన్నారు. ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి చాలామంది ప్రోత్సాహం ఉంది అందులో నెల్లూరు అవుట్ డోర్ షూటింగ్లో పోలీస్ పర్మిషన్లు తీసుకున్న నిర్మాత కిరణ్మయి ఫ్రెండ్ గిరి బొల్లినేని గారికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాక్ లయన్ వెంకటేష్, సునీల్ నరెన్, మ్యాంగో మ్యూజిక్ థాంక్స్ చెప్పారు. ఇక వైజాగ్లో తన యాక్టింగ్ నేర్చుకున్న సత్య ఇన్స్టిట్యూట్ కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మే 22 వీరరాజ్ 1991 సినిమా విడుదల అవుతుందని అందరూ కచ్చితంగా సపోర్ట్ చేయాలన్నారు. ముఖ్యంగా మీడియా సపోర్ట్ ఉండాలని కోరారు.

నటీనటులు: రుద్రవీరాజ్, అజయ్ ఘోష్, బెనర్జీ, అర్చన, రాహుల్, గోపారాజ్, కిషోర్ తదితరులు. బ్యానర్: రాయల్ స్టార్ ప్రొడక్షన్స్. నిర్మాత: కిరణ్ చెరుకూరి. స్టోరీస్క్రీన్ ప్లేడైరెక్షన్: రుద్రవీరాజ్.



# కంటెంట్‌ను నమ్మి వస్తున్న మూవీ 'ఒక బృందావనం'

కంటెంట్‌ను నమ్మి రాబోతున్న చిత్రం ఒక బృందావనం. నూతన నటీనటులు బాలు, షిన్నోవాలతో పాటు శుభలేక శుధాకర్, అన్నపూర్ణమ్మ, శివాజీ రాజా, రూపలక్ష్మి, సాన్విత, కళ్యాణి రాజు, మహేంద్ర, డి.డి. శ్రీనివాస్ మరియు ఇతర సీనియర్ నటీ నటులు ఈ చిత్రంలో నటించారు! బొత్స సత్య దర్శ కత్వంలో కిషోర్ తాటికొండ, వెంకట్ రేగట్టే, ప్రహ్లాద్ బొమ్మినేని, మనోజ్ ఇందుపూరు ఈ చిత్రాన్ని నిర్మించారు. మైత్రీ మూవీస్ ద్వారా ఈ నెల 23న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం ప్రీరిలీజ్ వేడుక మంగళవారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ కథా నాయకుడు నారా రోహిత్ ముఖ్య అతిథిగా విచ్చేయగా, నిర్మాత సాహు గారపాటి, దర్శకుడు వీఎన్ ఆదిత్యలు విశిష్ట అతిథిలుగా విచ్చేశారు. ఈ సందర్భంగా నారా రోహిత్ మాట్లాడుతూ, ఈ సినిమా కథనాకు తెలుసు. ఇదొక ఇంట్రెస్టింగ్ అండ్ ఫీల్‌గుడ్ ఫిల్మ్. ఇదొక ఓ అబ్బాయి లైఫ్ జర్నీ. ఆర్టిస్టులు, టెక్నిషియన్స్ ఎంతో ఎఫర్ట్ పెట్టారు. సినిమా మీద పాషన్‌తో యూఎస్‌లో జాబ్ చేస్తూ ఈ సినిమా నిర్మించారు. ఈ సినిమాతో అందరికి మంచి సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నాను. సినిమా పట్ల ఎంతో పాషన్‌తో ఉన్న హీరో బాలు. బాలు పర్‌ఫార్మెన్స్ అందర్ని అలరిస్తుంది. అందరూ ఈ సినిమా తప్పకుండా చూడాలని కోరుకుంటున్నాను. అందరికి ఓ మంచి బ్యూటిఫుల్ సినిమాను చూశామన్న అనుభూతి కలుగుతుంది అన్నారు. వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ, ఈ సినిమా నిర్మాతలతో నాకు మంచి జర్నీ ఉంది. ఈ సినిమా నేను చూశాను. ఈ సినిమా చూసిన వారందరూ హీరో బాలు ప్రేమలో పడతారు. బాలుకు నటుడిగా మంచి భవిష్యత్ ఉంది. నిర్మాతలు ఎంతో నిజాయితీగా ఓ మంచి అటెంప్ట్ చేశారు. సినిమాను ఎలా తీయాలో నేర్చుకుని వచ్చి నిర్మాతలు ఈ సినిమా తీశారు. ఇది ఫ్యామిలీ డ్రామానేకాదు. ఓ మంచి యూత్‌ఫుల్ సినిమా అందర్ని అలరిస్తుంది అన్నారు. సాహు గారపాటి మాట్లాడుతూ ఈ సినిమా అందరి డ్రీమ్స్‌ను నేరవేరుస్తుందనే నమ్మకం ఉంది. హీరో అన్నింట్లో శిక్షణ తీసుకుని చేశారు. అన్ని ఎలిమెంట్స్ ఈచిత్రంలో ఉన్నాయి. తప్పకుండా ఈ చిత్రం అందరికి శుభారాంభాన్ని ఇస్తుందనే నమ్మకం ఉంది అన్నారు. నిర్మాత మనోజ్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి వచ్చేసిన అందరికిథ్యాంక్స్. సినిమా చేసిన వాళ్లంతా టెక్నిషియన్స్ వర్క్ కూడా అప్రిషియేట్ చేస్తారు. అందరూ సినిమాకు బెస్ట్ ఇచ్చారు. అందరూ ఎంజాయ్ చేస్తూ ఈ సినిమా మేకింగ్ ప్రాసెస్‌ను ఫీల్ అయ్యాం అన్నారు.



22-5pg10exT.qxd/p:22-5pg10exT.qxd 1/1/02 7:42 AM Page 1



### ఫ్రెంచ్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో..

## భారత్ నంబర్ వన్ సుమిత్ శుభారంభం



**న్యూఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్ గ్లాండ్‌స్లామ్ టెన్నిస్ క్వాలిఫయింగ్ టోర్నమెంట్‌లో భారత్ నంబర్ వన్ సుమిత్ నగాల్ శుభారంభం చేశాడు. పారిస్‌లో జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో ప్రపంచ 170వ ర్యాంకర్ సుమిత్ 6-1, 6-1తో వరల్డ్ 141వ ర్యాంకర్, అమెరికాకు చెందిన మిచెల్ క్రెగెర్‌పై గెలుపొందాడు. 74 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సుమిత్ ఒక ఏస్ సంధించి, ఒక డబుల్ ఫాల్ట్ చేశాడు. తన సర్వీస్‌ను ఒక్కసారి కూడా కోల్పోని సుమిత్ ప్రత్యర్థి సర్వీస్‌ను 5 సార్లు బ్రేక్ చేశాడు. సుమిత్ నెగ్గిన మొత్తం 59 పాయింట్లలో 22 విన్నర్స్ ఉన్నాయి. 14 అనవసర తప్పిదాలు చేసిన సుమిత్ నెట్ వద్దకు 10 సారులన దూసుకొచ్చి 8 సార్లు పాయింట్లు గెలిచాడు. రెండో రౌండ్‌లో ప్రంచ 225వ ర్యాంకర్, ఆస్ట్రేలియాకు చెందిన జురిజ్ రొడియోనోవ్‌తో సుమిత్ తలపడనున్నాడు. 27 ఏళ్ల సుమిత్ తన కెరీర్‌లో ఎనిమిదిసారులన గ్రాండ్‌స్లామ్ టోర్నీలో మెయిన్ డ్రాకు అర్హత సాధించాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో మూడు సార్లు, ఫ్రెంచ్ ఓపెన్, వింబుల్డన్‌లో ఒక్కసారి, యూఎస్ ఓఎన్‌లో మూడు సార్లు అతను మెయిన్ డ్రాలో పోటీ పడ్డాఉ. 2020 యూఎస్ ఓపెన్‌లో, 2024 ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో రెండో రౌండ్‌కు చేరడం సుమిత్ గ్రాండ్‌స్లామ్ కెరీర్‌లో అత్యుత్తమ ప్రదర్శనగా ఉంది.

## బ్యాడ్మింటన్ టోర్నీ నుంచి సింధు నిష్క్రమణ



**న్యూఢిల్లీ:** మలేషియా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2025లో డబుల్ ఒలింపిక్ పతక విజేత పివి సింధు మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించింది. అయితే పురుషుల సింగిల్స్‌లో మాత్రం హెచ్‌ఎస్ ప్రణయ్, సతీష్ కరుణాకరన్ అద్భుతమైన విజయాలు సాధించి రెండో రౌండ్‌కు చేరుకున్నారు. బుధవారం జరిగిన సూపర్ 500 టోర్నమెంట్‌లో తొలి రౌండ్‌ను క్లియర్ చేయడంలో విఫలమైన సింధు పేలవమైన ఫామ్ కొనసాగింది, వియత్నాంకు చెందిన న్గుయెన్ తుయ్ లిన్హ్ చేతిలో 11-21, 21-14, 15-21 తేడాతో ఓడిపోయింది. కాగా ఈ టోర్నమెంట్‌లో 1 గంటా 22 నిమిషాల పాటు జరిగిన హోరాహోరీ పోరులో ప్రణయ్ మొదటగా కోర్టులో జపాన్‌కు చెందిన ఐదవ సీడ్ కెంటా నిషిమోటో ఢీకొని అతడిని 19-21, 21-17, 21-16 తేడాతో ఓడించాడు. కరుణాకరన్ చైనీస్ తైపీకి చెందిన మూడో సీడ్ చౌ టియెన్ చెన్‌ను 21-13, 21-14 తేడాతో కేవలం 39 నిమిషాల్లో ఓడించడం ద్వారా కూడా నిరాశపరిచాడు. అలాగే కెనడాకు చెందిన బ్రియాన్ యాంగ్‌ను 20-22, 21-10, 21-8 తేడాతో ఓడించిన భారత్‌కు చెందిన ప్లేయర్ ఆయుష్ శెట్టి కూడా పురోగతి సాధించాడు.




### వరల్డ్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్

## ముగిసిన భారత్ పోరాటం

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక టేబుల్ టెన్నిస్ ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో భారత సింగిల్స్ ఆటగాళ్ల పోరాటం ముగిసింది. మహిళల సింగిల్స్‌లో మనిక బాత్రా, దివ్యతో పాటు పురుషుల సింగిల్స్‌లో మానవ్ టక్కర్ రెండో రౌండ్‌కే వెనుదిరిగారు. ఖతార్‌లోని దోహాలో జరిగిన మహిళల రౌండ్ ఆఫ్ 64 మ్యాచ్‌లో రిపబ్లిక్ ఆఫ్ కొరియాకు చెందిన గా హ్యోన్ పార్క్ చేతిలో భారత్ స్టార్ ప్యాడ్లర్ మానికా బాత్రా ఓటమి చెందింది. దీంతో మానికా ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్-2025 నుండి నిష్క్రమించింది. వరల్డ్ ర్యాంక్‌లో 46వ స్థానంలో ఉన్న మానికా తన తొలి రౌండ్ మ్యాచ్‌లో నైజీరియాకు చెందిన ఫాతిమో బెల్లోను ఓడించింది. అయితే తదుపరి మ్యాచ్‌లో హ్యోన్ పార్క్ చేతిలో 4-0 (11-8, 11-7, 11-5, 11-8) తేడాతో ఓడిపోయింది. 144వ ర్యాంక్‌లో ఉన్న పార్క్ 35 నిముషాలకు పైగా కనసాగిన మ్యాచ్‌లో మానికాను ఓడించింది. అలాగే దియా చిటాలే 64వ రౌండ్‌లో చైనీస్ తైపీకి చెందిన మూడుసార్లు ఒలింపియన్ చెంగ్ ఐ చింగ్ చేతిలో ఓటమిపాలైంది. తొలి మూడు గేముల్లో వెనుకబడిన చిటాలే టోర్నమెంట్‌నుండి నిష్క్రమించింది. మొదటి మూడు గేమ్‌లలో ఓడిన తర్వాత నాల్గవ గేమ్‌లో పుంజుకుంది. అయితే చెంగ్ ఐదవ గేమ్‌లో 4-1 (11-3, 11-7, 11-6, 6-11, 11-15)తో చిటాలేను ఓడించింది. కాగా పురుషుల మ్యాచ్‌లో 48వ ర్యాంకర్ మానవ్ 2-4 (11-13, 3-11, 11-9, 6-11, 11-9, 3-11)తో హరిమొటో తొమొకజు (జపాన్) చేతిలో పోరాడి ఓడాడు. మ్యాచ్ ఓడినా మానవ్ పోరాటం ఆకట్టుకుంది. మరో పోరులో దివ్య 1-4 (3-7, 7-11, 6-11, 11-6, 5-11)తో చైనీస్ తైపీ అమ్మాయి చెన్ ఐ చింగ్‌కు తలవంచింది. ఈ ఓటములతో సింగిల్స్ ఈవెంట్‌లో భారతదేశం యొక్క సవాలు ముగిసింది.

# ఐపిఎల్ స్టార్లకు లక్

### టీమిండియాలో చోటు.. అనుకోని ప్లేయర్ల అద్భుత ప్రదర్శన



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025, సీజన్ 18 గుర్తింపులేని ఆటగాళ్లకు వెలుగులోకి వచ్చేందుకు అత్యుత్తమ వేదికగా నిలిచింది. అనుకోని ఆటగాళ్ల అద్భుత ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. కొందరు శక్తివంతంగా మెరిస్తూ, జాతీయ జట్టులోకి ఎక్కి తమ స్థానం పటిష్టం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఐపీఎల్ చివర దశలోకి చేరుతున్న సందర్భంగా, త్వరలోనే భారత టి20 జట్టులో చోటు సంపాదించే అవకాశం కలిగి అద్భుత ప్రదర్శనలు చేస్తున్న నాలుగు ఆటగాళ్లు ఉన్నారు. శుభ్‌మన్ గిల్ టి20 ఫార్మాట్‌లో తన స్థిరతతో ఆకట్టుకుంటున్నాడు. అశుతోష్ శర్మ అత్యుత్తమ ఫినిషర్‌గా ఎదిగిపోతున్నాడు. నేహల్ వాధెరా కష్టకాలంలో ఆటను నిలబెట్టే అంకర్‌గా గుర్తింపు పొందాడు. ప్రసిద్ధ్ క్రిష్ణ బౌలింగ్‌లో శక్తివంతమైన పరిణామాన్ని చూపించి టి20 వరల్డ్ కప్ కోసం గట్టిగా పోటీ పెడుతున్నాడు. గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టెస్ట్ కెప్టెన్సీకి ప్రధాన అభ్యర్థిగా ఉన్నాడు. రోహిత్ శర్మ ఒడిఐల నుండి రిటైర్ అయితే, ఆ ఫార్మాట్‌కు కూడా గిల్ నాయకత్వ బాధ్యతలు తీసుకునే అవకాశం ఉంది. ఈ సీజన్‌లో 12 మ్యాచ్‌ల్లో 601 పరుగులు, 155 స్ట్రైక్ రేట్, 60 సగటుతో గిల్ అదరగొట్టాడు. గత మూడు సీజన్లలో 483, 890, 426 పరుగులతో గిల్ తన స్థిరతను నిరూపించాడు. అతని క్లాసిక్ షాట్లు మరియు స్ట్రోక్‌ప్లే టఫ్ కండిషన్లలో ఇండియాకు ప్లస్ అవుతాయి. ఇక అశుతోష్ శర్మ ఒక ప్రత్యేకమైన ఫినిషర్. కఠిన పరిస్థితుల్లో వచ్చినా మ్యాచ్‌ని తిరగరాయగల సామర్థం అతనిలో ఉంది. 2024లో పంజాబ్ కింగ్స్ తరఫున 11 మ్యాచ్‌ల్లో 189 పరుగులు, 167.2 స్ట్రైక్ రేట్‌తో ఉన్నాడు. ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్‌కు కీలక ఆటగాడిగా ఎదిగాడు. ఈ ఐపీఎల్‌లో 11 మ్యాచ్‌లలో 187 పరుగులు 167.5 స్ట్రైక్ రేట్. ఈ స్థిరత అతన్ని భారత టి20 జట్టులో నెం.5 లేదా 6 స్థానానికి సరిపోయే ఆటగాడిగా నిలబెడుతుంది. అలాగే పంజాబ్ కింగ్స్ ఘనమైన ఐపీఎల్ ప్రదర్శనకు ప్రధానంగా టాప్ ఆర్డర్‌లో శ్రేయాస్ అయ్యర్, ప్రభ్‌సిమ్రన్ సింగ్, ప్రియాంశ్ ఆర్యలు ఉన్నా, మధ్యలో బాటింగ్‌ను నిలబెట్టినది నేహల్ వాధెరానే. బెంగళూరులో టఫ్ పిచ్‌లో 19 బంతుల్లో 33 నాటౌట్, 206 లక్ష్యాన్ని చేధించే సమయంలో 4 వికెట్లు కోల్పోయిన తరువాత 62(41), అలాగే రాజస్థాన్‌పై 70(37) ఇన్నింగ్స్‌లు అతని సామర్థ్యాన్ని చూపించాయి. అతని స్థిరత మరియు ప్రశాంతత కారణంగా అతనికి త్వరలోనే నేషనల్ కాల్‌అప్ రావచ్చు. ఇక ఈ ఐపీఎల్‌లో ప్రసిద్ధ్ క్రిష్ణ తన కెరీర్‌లో జాష్ హాజిల్‌వుడ్ లాంటి ట్రాన్స్‌ఫర్మేషన్ చూపించాడు. అతను వేగాన్ని, లెంగ్త్‌ను, లైన్‌ను తగినట్లు మార్చుకుంటూ బౌలింగ్ చేస్తున్నాడు. ప్రస్తుతం బిగి టేబుల్ టాపర్‌గా ఉన్నా, అతను 12 మ్యాచ్‌లలో 21 వికెట్లు తీసి పర్పుల్ క్యాప్ హోల్డర్‌గా ఉన్నాడు. 17 సగటుతో అతని ఫార్మ్ అద్భుతంగా ఉంది. అతని లైన్లు మరియు లెంగ్త్ అతన్ని గి20 వరల్డ్ కప్ 2026కు అర్హుడిగా నిలబెడుతున్నాయి.



### మాస్టర్స్ వరల్డ్ టోర్నీలో..

## శ్రీకాంత్ ముందంజ

### మెయిన్ డ్రాకు అర్హత.. తరుణ్, అన్‌మోల్ ఓటమి

**న్యూఢిల్లీ:** ఈ ఏడాది ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్న ప్రపంచ మాజీ నంబర్ వన్, భారత్ అగ్రశ్రేణి షట్లర్ కిడాంబి శ్రీకాంత్ మళ్లీ ఫామ్‌లోకి వస్తున్నాడు. కౌలాలంపూర్‌లో ప్రారంభమైన మలేషియా ఓపెన్ మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-500 టోర్నీలో శ్రీకాంత్ మెయిన్ డ్రాకు అర్హత సాధించాడు. క్వాలిఫయింగ్ దశలో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన శ్రీకాంత్ మెయిన్ డ్రాలోకి అడుగు పెట్టాడు. ప్రస్తుతం ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 65వ స్థానంలో ఉన్న శ్రీకాంత్ తొలి రౌండ్‌లో 21-8, 21-13తో చైనీస్ తైపీకి చెందిన కువో కువాన్ లిన్‌పై గెలుపొందాడు. అనంతరం రెండో రౌండ్‌లో 9-21, 21-12, 21-6తో చైనీస్ తైపీ హువాంగ్ యి కాయ్‌పై నెగ్గి క్వాలిఫయర్ హోదాలో మెయిన్ డ్రాలోకి ప్రవేశించాడు. మెయిన్ డ్రా తొలి రౌండ్‌లో ఆరో సీడ్, చైనా ప్లేయర్‌లు గ్వాంగ్ జు తో శ్రీకాంత్ తలపడతాడు. ఇక గత వారం థాయ్‌లాండ్ ఓపెన్‌లో ప్రిక్వార్టర్ ఫైనల్ వరకూ దూసుకెళ్లిన హైదరాబాదీ ప్లేయర్ మన్నెపల్లి తరుణ్ ఈ టోర్నీలో నిరాశ ఎదురైంది. క్వాలిఫయింగ్ తొలి రౌండ్‌లోనే వెనుదిరిగాడు. తరుణ్ 13-21, 21-23తో థాయ్‌లాండ్‌కు చెందిన పనిత్ చఫోన్ తీరారత్‌సకుల్ చేతిలో ఓడిపోయాడు. భారత్‌కే చెందిన మరో ప్లేయర్ శంకర్ ముత్తుస్వామి 20-22, 20-22తో చైనాకు చెందిన జు జువాన్ చెన్ చేతిలో పరాజయం పాలయ్యాడు. కాగా మహిళల సింగిల్స్‌లో భారత్ రైజింగ్ స్టార్ అన్‌మోల్ ఖరబ్ క్వాలిఫయింగ్ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించింది. అన్‌మోల్ 14-21, 18-21తో చైనీస్ తైపీకి చెందిన హుంగ్ యి టింగ్ చేతిలో ఓటమి చవిచూసింది. మిక్స్‌డ్ డబుల్స్ క్వాలిఫయింగ్ తొలి రౌండ్‌లో మోహిత్-లక్షిత జగ్లాన్ ద్వయం 15-1, 16-21తో చైనీస్ తైపీ మింగ్ యాప్ టూ-లీ యు షాన్ జంట చేతిలో ఓడిపోయింది.

# వాణిజ్యం

## యుఎస్ టారిఫ్‌ల ప్రభావాన్ని తట్టుకునే స్థితిలో భారత్: మూడీస్

**వాషింగ్టన్, మే 21:** అమెరికా సుంకాల ప్రభావం, ప్రపంచ వాణిజ్య అంతరాయాల ప్రతికూలతలను తట్టుకునే స్థితిలోనే భారత్ ఉందని ప్రముఖ రేటింగ్ సంస్థ మూడీస్ తెలిపింది. దేశీయ వృద్ధికి ప్రోత్సాహకాలు, ఎగుమతులపై తక్కువ ఆధారపడటం తదితర అంశాలే అందుకు కారణమని వివరించింది. భారత్‌లో తయారీ సామర్థ్యాన్ని విస్తరించడానికి, ప్రైవేట్ వినియోగాన్ని పెంచడానికి, మౌలిక సదుపాయాల కల్పనపై వ్యయాన్ని పెంచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు దోహదం చేస్తున్నాయని మూడీస్ వెల్లడించింది. ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, ఆర్థిక వ్యవస్థను మరింత ప్రోత్సహించడానికి వడ్డీ రేట్ల తగ్గింపు లాంటి చర్యలు చేపడుతోందని తెలిపింది. అమెరికా సుంకాలు, ప్రపంచ వాణిజ్య అంతరాయాలను ఎదుర్కో వడానికి ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల కంటే.. భారత్ మెరుగైన స్థానంలో ఉంది. దీనికి బల మైన అంతర్గత వృద్ధి, గణనీయమైన దేశీయ ఆర్థిక వ్యవస్థ, ఇతర దేశా లపై తక్కువ ఆధారపడటం వంటివి దోహదం చేస్తున్నాయి అని మూడీస్ తన నివేదికలో పేర్కొంది. భారత్ కంటే పాకిస్థాన్ వృద్ధిపైనే ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తాయని మూడీస్ వెల్లడించింది. పాకిస్థాన్‌తో భారత్‌కు ఆర్థిక సంబంధాలు తక్కువ స్థాయిలో ఉన్నాయి. సరిహద్దుల్లో ఉద్రికత్తలు పెరిగినప్పటికీ.. భారత ఆర్థిక కార్యకలాపాలకు పెద్ద అంతరాయాలు ఉండవని మేం ఆశిస్తున్నాం. మరోవైపు భారత్‌లోని వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో ఎక్కువ ఉత్పత్తి చేసే ప్రాంతాలు ఘర్షణ ప్రాంతాలకు దూరంగా ఉన్నాయి అని మూడీస్ వివరించింది. అయితే అధిక రక్షణవ్యయం భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపింది. వాణిజ్య చర్చలు ఫలవంతమైతే భారత ఉత్పత్తులు అమెరికాకు భారీగా ఎగుమతి అవుతాయని అంచనా వేసింది.




## మూడు రోజుల నష్టాలకు బ్రేక్..

**ముంబై, మే 21:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. వరుసగా మూడు ట్రేడింగ్ సెషన్ల నుంచి నష్టాలు చవిచూసిన సూచీలు.. నేడు ఓ మోస్తరు లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఓ దశలో 800 పాయింట్ల మేర లాభపడింది. రియల్టీ, ఫార్మా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఆటో, బ్యాంక్, ఎఫ్ఎంసీజీ షేర్లు కూడా రాణించడం సూచీలకు కలిసొచ్చింది. అయితే, విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలపై ఆందోళన కొనసాగుతోంది. మార్కెట్లు మరింత పైకి వెళ్లేందుకు ఇవి అడ్డంకిగా మారొచ్చన్న విశ్లేషణలు వినవస్తున్నాయి. సెన్సెక్స్ ఉదయం 81,327.61 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,021.64 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 410 పాయింట్ల లాభంతో 81,596.63 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 129.55 పాయింట్ల లాభంతో 24,813.45 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.64గా ఉంది. బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా స్టీల్, సన్‌ఫార్మా, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్ షేర్లు




ప్రధానంగా లాభ పడ్డాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటీసీ, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 66.17 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,314 డాలర్ల వద్ద స్థిరపడింది.

## 15వేల ఉద్యోగులకు యాక్సెంచర్ ప్రమోషన్లు

**ముంబై, మే 21:** ప్రముఖ ఐటీ సేవల సంస్థ యాక్సెంచర్ గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ ఉద్యోగుల్లో 50 వేలమందికి ప్రమోషన్లు ఇవ్వనుంది. భారత్‌లోని 15 వేల మంది ఉద్యోగులకు ఉద్యోగోన్నతి కల్పించనుంది. కన్సల్టింగ్ సేవలకు డిమాండ్ తగ్గుముఖం పట్టడంతో ఇప్పటికే ప్రమోషన్లు ఆరు నెలలు వాయిదా పడ్డాయి. ఉద్యోగుల్లో మనోస్థైర్యాన్ని నింపేందుకు జూన్‌లో ప్రమోషన్లు ఇవ్వనుంది. ఈ మేరకు ఇంటర్నల్ మెమోలు పంపుతోందని ఒక నివేదిక పేర్కొంది. భారత్‌లో 15 వేలు, యూరప్‌లో 11 వేలు, పశ్చిమాసియా, ఆఫ్రికాలో కలిపి 11వేలు, అమెరికాలో 10 వేల మంది చొప్పున ప్రమోషన్లు ఇవ్వనున్నట్లు కంపెనీ తమ సిబ్బందికి పంపిన అంతర్గత సమాచారంలో తెలిపింది. ప్రస్తుతం యాక్సెంచర్‌లో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 8 లక్షల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. మొత్తం సిబ్బందిలో జూన్‌లో 6 శాతం మంది సిబ్బంది ప్రమోషన్లు అందుకోనున్నారు. వాస్తవానికి డిసెంబర్‌లోనే ప్రమోషన్ల ప్రక్రియ జరగాల్సి ఉంది. కీలక విభాగల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు బేస్ పే పెరగనుంది. అయితే బోనస్, పని తీరు ఆధారిత ఈక్విటీపై డిసెంబర్‌లో నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించింది. కొవిడ్ సమయంలో ఐటీ సేవలకు వచ్చిన డిమాండ్‌కు అనుగుణంగా యాక్సెంచర్ కూడా ఇతర కంపెనీల తరహాలో పెద్ద సంఖ్యలో ఉద్యోగుల్ని నియమించుకుంది. ఐటీ సేవలకు ఆశించిన స్థాయిలో డిమాండ్ లేకపోవడంతో 2023లో ఏకంగా 19 వేల మందిని తొలగించింది.




## వ్యాపారంలో తొందరపాటు వద్దు: విశాల్ మార్ట్

**చెన్నై, మే 21:** కోల్‌కతాలోని ఒక సాధారణ కుటుంబంలో జన్మించిన రామ్ చంద్రఅగర్వాల్ నాలుగేళ్ల వయసులో పోలియో బారిన పడ్డాడు. అతని శరీరంలోని ఒక కాలు పనిచేయడం మానేసింది, నడకకు చెక్క కర్రలే ఆధారంగా మారాయి. కానీ రామచంద్ర ఓటమిని అంగీకరించే మన స్తత్వం కాదు. చదువు పూర్తి చేసినా 9 నుండి 5 గంటల ఉద్యోగం తనతో కాదని తెలుసుకున్నాడు. దీంతో అప్పుగా తీసుకున్న డబ్బుతో కోల్‌కతాలో ఒక చిన్న ఫోటో స్టూడియో షాపు ప్రారంభించాడు. ఒక సంవత్సరం పాటు ఫోటో స్టూడియో నడిపినా అది అతనికి సంతృప్తి ఇవ్వలేదు. కూల్ డ్రింక్స్ అమ్మాడు కానీ పెద్దగా లాభాలు రాలేదు. అప్పుడు అతని దృష్టి ఫాబ్రిక్ వ్యాపారం వైపు మళ్లింది. కోల్‌కతాలో చిన్న బట్టల వ్యాపారం ప్రారంభించాడు. దాదాపు 15 సంవత్సరాలు బట్టల వ్యాపారం చేసినా అతని మనసు ఏదైన పెద్దగా చేయాలని కోరుకునేది. అందుకే, అన్నింటినీ వదిలేసి ఢిల్లీకి వచ్చాడు. 2001-02 సంవత్సరంలో రామ్ చంద్ర అగర్వాల్ ఢిల్లీ నుండి తన డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన విశాల్ మెగా మార్ట్ను ప్రారంభించాడు. దేశంలోని మధ్యతరగతి, పేద ప్రజలే లక్ష్యంగా ఒక కొత్త స్టోర్ సృష్టించాడు. కేవలం రూ.99కే నిత్యావసర వస్తువులు, బట్టలు అమ్మడం ద్వారా విశాల్ మెగా మార్ట్ ప్రజల హృదయాల్లో మంచి స్థానం సంపాదించుకుంది. దీంతో విశాల్ మార్ట్ వేగంగా విస్తరించింది. 414 నగరాల్లో 645 స్టోర్లు, 2,50,000 చదరపు అడుగుల రిటైల్ స్థలం, ఐదు గోడౌన్లు విశాల్ మార్టును రోజురోజుకు ముందుకు నడిపించాయి. 2007లో కంపెనీ రూ.2000 కోట్ల విలువైన ఐపీవోను ప్రారంభించింది. స్టాక్ మార్కెట్‌లో కూడా విశాల్ మెగా మార్ట్ పేరు చేరింది. అయితే వేగంగా అభివృద్ధి చెందాలనే పోటీ, తొందరపాటుతో తీసుకున్న తప్పుడు నిర్ణయాలు విశాల్ మెగా మార్ట్‌ను నష్టాల్లోకి నెట్టాయి. ఎటువంటి అంచనా లేకుండానే స్టోర్లు, గోడౌన్లు తెరవడం వల్ల కంపెనీపై అప్పుల భారం పెరిగింది. దానికి తోడు 2008 ఆర్థిక మాంద్యం కంపెనీని తీవ్రంగా దెబ్బతీసింది. స్టాక్ మార్కెట్‌లో వచ్చిన ప్రకంపనలను విశాల్ మెగా మార్ట్‌కు భారీ నష్టాలను కలిగించింది. దీంతో కంపెనీపై అప్పుల భారం రూ.750 కోట్లకు చేరుకుంది. 2011లో విశాల్ మెగామార్ట్ ఆర్థిక సంక్షోభం లో కూరుకు పోయింది. రూ.750 కోట్లకు పైగా అప్పులు పేరుకుపోయాయి. బ్యాంకులకు, అప్పు ఇచ్చినవాళ్ళకి కట్టడానికి కూడా డబ్బు కొరత ఏర్పడింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో విశాల్ మెగా మార్ట్‌ను కాపాడటానికి అగర్వాల్ కంపెనీని అమ్మాలని నిర్ణయించుకున్నాడు. రూ.1100 కోట్ల విలువైన కంపెనీని కేవలం రూ.70 కోట్లకే శ్రీరామ్ గ్రూప్ అండ్ టిపిజి కేపిటల్‌కు అమ్మసాడు.




## భారత్‌లో ఫాక్స్‌కాన్ రూ.12,500 కోట్ల పెట్టుబడులు

**ముంబై, మే 21:** తైవాన్‌కు చెందిన టెక్ దిగ్గజం ఫాక్స్‌కాన్ మరోసారి భారత్‌లో భారీగా పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. ఐఫోన్ తయారీకి కీలక సరఫరాదారుగా ఉన్న ఈ సంస్థ, తాజాగా 1.5 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 12,500 కోట్లు) పెట్టుబడిని భారత్‌లో చేసినట్లు తెలిపింది. ఈ పెట్టుబడిని ఫాక్స్‌కాన్ యొక్క సింగపూర్ కేంద్రితయూనిట్, భారత ఉపకంపెనీ అయిన యూజాన్ టెక్నాలజీ ఇండియాలో 12.7 బిలియన్ షేర్ల కొనుగోలు రూపంలో పెట్టినట్లు వెల్లడించింది. ఇప్పటికే తమిళనాడులో స్మార్ట్‌ఫోన్లకు అవసరమైన విడి భాగాలను తయారు చేస్తోంది. ఆపిల్ సంస్థ కోసం ఐఫోన్ భాగాలను తయారు చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ యూనిట్‌కి ఇప్పుడు మరింత విస్తరణపై దృష్టి సారించింది. చైనాకు ప్రత్యామ్నాయంగా భారత్‌ను తయారీ కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ఆపిల్ వ్యూహంలో భాగంగానే ఈ భారీ పెట్టుబడులను ప్రకటించింది. కాగా గత వారం ఫాక్స్‌కాన్- హెచ్‌సిఎల్ గ్రూప్ జాయింట్ వెంచర్‌కు నోయిడా విమానాశ్రయం సమీపంలో సెమీకండక్టర్ ప్లాంట్ నిర్మాణానికి భారత ప్రభుత్వం అనుమతిని మంజూరు చేసింది. రూ.3,700 కోట్లతో నిర్మించనున్న ఈ ఫ్యాక్టరీలో మొబైల్ ఫోన్లు, ల్యాప్టాప్లు, ఆటోమొబైల్, పీసీలు మొదలైన పరికరాల కోసం డిస్‌ప్లే డ్రైవర్ చిప్‌ల తయారీకి కీలక కేంద్రంగా మారనుంది. ఈ ఫ్యాక్టరీ ప్రతినెల 20,000 వెఫర్లు తయారు చేయగలదు. నెలకు 36 మిలియన్ యూనిట్ల అవుట్‌పుట్ సామర్థ్యం గల కెపాసిటీతో ఉంది. ఇది భారత్‌లో సెమీకండక్టర్ రంగంలో వస్తున్న వేగవంతమైన పురోగతికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ప్రస్తుతం భారతదేశ వ్యాప్తంగా 5 సెమీ కండక్టర్ యూనిట్లు చివరి దశలో ఉన్నాయి. ఫాక్స్‌కాన్ ఈ 6వ యూనిట్‌ను ప్రారంభించడంతో, భారత్ టెక్నాలజీ స్వావలంబన దిశగా మరింత ముందడుగు వేయబోతుందని తెలుస్తోంది. వీటితో




పాటు మెర్క్,లిండే, ఎయిర్ లిక్విడ్, ఐకాక్స్ వంటి కెమికల్, గ్యాస్ సరఫరాదారులు కూడా భారత్‌లో తమ సామర్థ్యాన్ని విస్తరిస్తున్నాయి. ఇక విద్యా, స్టార్టప్ రంగాల్లో శేష చైతన్యం కనిపిస్తోంది.

## టెలిగ్రామ్ సిఇఒ దేశం విడిచి వెళ్లడానికి వీల్లేదు.. ఫ్రాన్స్

**ముంబై, మే 21:** ముందస్తు అనుమతి లేకుండా టెలిగ్రామ్ సిఇఒ పావెల్ దురోవ్ ఫ్రాన్స్ విడిచి వెళ్లేందుకు అధికారులు నిరాకరించాయి. ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్‌తో చర్చల కోసం అమెరికా వెళ్లాని దురోవ్ ఇటీవల అధికారులను విజ్ఞప్తి చేశారు. అయితే ఆయన అభ్యర్థనను పారిస్ ప్రాసిక్యూటర్ కార్యాలయం తోసిపుచ్చింది. పొలిటికో తెలిపిన వివరాల ప్రకారం, దురోవ్ ప్రతిపాదిత యుఎస్ పర్యటనను ఉటంకిస్తూ ఫ్రెంచ్ ప్రాసిక్యూటర్లు ఈ పర్యటనకు కచ్చితంగా వెళ్లాలనేలా ఎలాంటి కారణాలు లేవు అని ఇటీవల తీర్పు ఇచ్చారు. 2024 ఆగస్టులో ఫ్రెంచ్ విమానాశ్రయంలో అరెస్టయినప్పటి నుంచి దురోవ్ ఎదుర్కొంటున్న న్యాయపరమైన అడ్డంకులను అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నారు. అరెస్టు చేసినప్పటి నుంచి ఆయనను కఠినమైన చట్టపరమైన నియంత్రణలో ఉంచారు. దురోవ్ సహ వ్యవస్థాపకుడిగా ఉన్న టెలిగ్రామ్‌లో జరుగుతున్న చట్టవ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించిన తనపై ఆరు క్రిమినల్ అభియోగాలు మోపారు. టెలిగ్రామ్ సిఇఒపై వచ్చిన అనేక అరోపణల్లో ప్రధానంగా టెలిగ్రామ్‌ను మనీలాండరింగ్, పిల్లలపై లైంగిక వేధింపులు వంటివి ఉన్నాయి. రష్యాలో జన్మించిన పారిశ్రామికవేత్త దురోవ్‌కు ఫ్రాన్స్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రెండింటిలోనూ పౌరసత్వం ఉంది. నిర్దిష్ట అనుమతులు లేకుండా ఫ్రాన్స్ విడిచి వెళ్లడానికి వీల్లేదని నిషేధం విధించారు. ఫ్రాన్స్ అధికారులు 2024 ఆగస్టులో ఫ్రెంచ్ విమానాశ్రయంలో దురోవ్‌ను అరెస్టు చేశారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.